తాళ్లపాక పదసాహిత్యం - సంపుటం - 15

# అధ్యాత్మ సంకీర్తనలు

(తాళ్లపాక పెదతిరుమలాచార్య విరచితములు)

పరిష్కర్త

**డా॥ పి.టి. జగన్నాథరావు**

ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు

**1998**

T.T.D. Religious Series - 547

ప్రథమ ముద్రణ : 1974
ద్వితీయ ముద్రణ : 1998

© తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

ప్రతులు : 2,000

వెల : రు. 23-00

ప్రచురణ :
శ్రీ M.K.R. వినాయక్, I.A.S.
కార్యనిర్వాహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

ముద్రణ :
త్రివేణి ఆఫ్‌సెట్ ప్రింటర్స్
14/264, ఈడేపల్లి
మచిలీపట్నం - 1
ఆంధ్రప్రదేశ్

# విన్నపము

*ఇందరికి అభయంబు లిచ్చు చేయి*
*కందువగు మంచిబంగారు చేయి ॥*

కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరుని వైభవాన్ని, మాహాత్మ్యాన్ని తత్త్వాన్ని 32,000 అధ్యాత్మ, శృంగార సంకీర్తనలుగా రచించినవాడు తాళ్లపా అన్నమాచార్యులు. ఇందులో మనకు సుమారు 13,000 సంకీర్తనలు మాత్రా లభించాయి. వీరి పుత్రుడు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, మనుమడు తాళ్లపా చినతిరుమలాచార్యులు పదకవులే ! తాళ్లపాక కవులు క్రీ॥శ॥ 15-16 శతాబ్దాల చెందినవారు. వీరి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని కడపజిల్లా రాజంపేట తాలూ తాళ్లపాకగ్రామం.

క్రీ॥శ॥ 15వ శతాబ్దంలో వైష్ణవమత ప్రచారం కోసం తిరుమలను కేంద్రం చేసుకొని శ్రీ వేంకటేశ్వరాంకితంగా వేలకొలది సంకీర్తనలను, ఇతర సాహిత్య ప్రక్రియల రచించినవారు తాళ్లపాకకవులు. శ్రీ వేంకటేశ్వరస్వామివారి సేవలో తరించి ధన్యమూర్తులు.

తాళ్లపాక పదకవిత్రయంగా కీర్తిగడించిన తాళ్లపాక అన్నమాచార్యుల, తాళ్లపా పెదతిరుమలయ్య, తాళ్లపాక చినతిరుమలయ్యల సంకీర్తనల రాగిరేకులు తిరుమల శ్రీవారి ఆలయంలో 'తాళ్లపాక అర'లో లభించాయి.

తాళ్లపాక కవుల సంకీర్తనల భాండాగారం గూర్చిన మొదటి శాసనం క్రీ॥ 1530 సంవత్సరంలో కనిపిస్తుంది. తదుపరి క్రీ॥శ॥ 1545, 1547, 1554, 15 సంవత్సరాల నాటి శాసనాల్లోను సంకీర్తనభాండాగారం గూర్చిన ప్రస్తావన కనిపిస్తుం ఇవి తిరుమల తిరుపతి దేవస్థానాల శాసనాలు.

తిరుమల తిరుపతి దేవస్థానములవారు క్రీ॥శ॥ 1922 సంవత్సరం ను తాళ్లపాక కవుల సంకీర్తనల ముద్రణకు పూనుకొన్నారు. క్రీ॥శ॥ 1922 సంవత్సరం ను క్రీ॥శ॥ 1992 సంవత్సరం వరకు తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాల ముద్రణ వివిధ దశలు కనిపిస్తాయి.

1922 సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానాలవారు రాగిరేకుల్ తాళ్లపాక కవుల సంకీర్తనలను వ్రాతప్రతుల్లో వ్రాయించటానికి పూనుకొన్నారు.

1935-38 సంవత్సరాల్లో తాళ్లపాక లఘుకృతులు, తాళ్లపాక కవుల సంకీర్తన సంపుటాలుకొన్ని వెలువడ్డాయి.

1947-65 సంవత్సరాల్లో తాళ్లపాక కవుల అధ్యాత్మ, శృంగార సంకీర్తన కొన్ని సంపుటాలు ముద్రించబడ్డాయి.

1947-1965 సంవత్సరాల మధ్యకాలంలో నిరాఘాటంగా కొనసాగిన తాళ్ల పదకవుల సంకీర్తనల ముద్రణ తరువాత ఒక దశాబ్దంపాటు కొనసాగలేదు.

1975-1986 సంవత్సరాల మధ్యకాలంలో తాళ్లపాక పదకవుల సంకీర్తన కొన్ని సంపుటాలు వరకు, మరియు అధ్యాత్మ సంకీర్తనలు కొన్ని సంపుట పునర్ముద్రింపబడ్డాయి.

తదుపరి 1992 సంవత్సరంలో ఒక సంపుటం ముద్రింపబడినది.

ఇంతేకాక తాళ్లపాక అన్నమాచార్యుల జీవిత చరిత్ర, తాళ్లపాక కవుల ఇతర సాహిత్య ప్రక్రియలను ఈ దశల్లోనే తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రించింది.

ఈ వివిధ దశల్లో తాళ్లపాక పదకవుల సంకీర్తనలను రాగిరేకులనుండి పరిష్కరించిన మహాపండితులు కీ॥శే॥ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి, పండిత విజయరాఘవాచార్య, వేటూరి ప్రభాకరశాస్త్రి, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, పి.టి. జగన్నాథరావు, గౌరిపెద్ది రామసుబ్బశర్మ, శ్రీయుతులు ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారలు.

తిరుమల తిరుపతి దేవస్థానములు 1978 సంవత్సరంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ స్థాపించినప్పటినుండి తాళ్లపాక అన్నమాచార్య సంకీర్తనలకు దేశవ్యాప్తంగా విశేషవ్యాప్తి ఏర్పడింది. తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలు సాహితీవేత్తలకు, సంగీత విద్వాంసులకు వరకవిత్వ వాణీవీణా నినాదాలైనాయి. ఈ సంకీర్తనలు భక్తులకు మోక్ష మార్గాన్ని తెలిపే విశిష్టరచనలు. పరిశోధకులకు, సాహిత్యచరిత్రకారులకు కొంగుబంగారమై విలసిల్లుతున్నాయి. తాళ్లపాక కవుల సంకీర్తనలకు సంగీత, సాహిత్య, భక్తలోకంలో నేడువున్న ఆదరణ ఎనలేనిది.

ఈ ఆవశ్యకతను గుర్తించి వివిధ దశల్లో పరిష్కరింపబడి, ముద్రించబడిన తాళ్లపాకకవుల సంకీర్తనలను ఒక్కసారిగా సమగ్రరీతిలో ముద్రించడానికి తిరుమల తిరుపతి దేవస్థానాల యాజమాన్యం సంకల్పించింది.

ప్రథమతః తాళ్లపాక కవుల సంకీర్తనలను సమగ్రంగా 29 సంపుటాలుగా లోకానికి అందిస్తున్నాం.

తాళ్లపాక పదకవుల సంపుటాల పునర్ముద్రణ ప్రణాళిక రూపొందించుటలో సహకరించిన శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారికి (తాళ్లపాక వాఙ్మయపరిష్కర్త) విద్వాన్ శ్రీ సింగరాజు సచ్చిదానందం గారికి (విశ్రాంత తెలుగు అధ్యాపకులు, తిరుమల తిరుపతి దేవస్థానాలు) ఆచార్య కె. సర్వోత్తమరావుగారికి (డీన్, హ్యూమానిటీస్ & ఎక్స్‌టెన్షన్ స్టడీస్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) డా॥ ఆచార్య ఎం. శ్రీమన్నారాయణమూర్తిగారికి (డైరెక్టర్, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాసంస్థ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) మరియు ఈ సంపుటాల ముద్రణలో సాహిత్యపరంగా నిర్మాణాత్మకమైన సూచనలందించిన డా॥ముదివేడు ప్రభాకరరావు M.A.,Ph.D గారికి, (పరిశోధకులు, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయం, తిరుపతి) హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు అర్పిస్తున్నాము.

దీని తర్వాత తాళ్లపాక కవుల లఘుకృతులు, ఇతర కావ్యాలు వెలువరించడానికి ప్రణాళిక సిద్ధంచేస్తున్నాం.

ప్రస్తుతం వెలువడుచున్న తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపా కటాక్షంచే భక్తజనామోదం పొందగలవని విశ్వసిస్తున్నాం.

**M.K.R.** **వినాయక్**
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు

# నివేదిక

క్రీ॥ శ॥ 15వ శతాబ్దంలో భక్తి ప్రపత్తి, దేహాత్మేశ విచారాదులను తెలిపే అధ్యాత్మసంకీర్తనలు; జీవాత్మ, పరమాత్మల ఐక్యాన్నిచాటే అమలిన దివ్య శృంగార సంకీర్తనలు రచించినవారు తాళ్లపాక కవులు. సకల దేవతా స్వరూపమైన శ్రీ వేంకటేశ్వరస్వామి తత్త్వాన్ని ఎన్నోవేల సంకీర్తనలద్వారా లోకవిదితంచేసి ఆత్మకల్యాణంతోపాటు లోక కల్యాణం సాధించిన వారు తాళ్లపాక అన్నమాచార్యులు, వీరి పుత్రుడు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, మనుమడు తాళ్లపాక చినతిరుమలాచార్యులు. శ్రీ వేంకటేశ్వరుని పరతత్త్వంగా భావించి ఉభయ విభూతినాయకుడైన ఆ స్వామి కల్యాణగుణాలను ఎన్నోవేల సంకీర్తనల్లో కీర్తించారు. శరణాగతి తత్త్వాన్ని ప్రబోధించారు.

క్రీ॥ శ॥ 15వ శతాబ్దంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి నందకాంశ సంభూతుడుగా తాళ్లపాక అన్నమాచార్యులు జన్మించాడు. తన పదహారవయేట శ్రీ వేంకటేశ్వరుని సాక్షాత్కారం పొంది స్వామి ఆదేశంతో సంకీర్తనరచనకు శ్రీకారం చుట్టి ఆనాటినుండి జీవితాంతంవరకు దినమునకు ఒక్క సంకీర్తనకు తక్కువ కాకుండా సంకీర్తన రచన సాగించాడు. పల్లవి, చరణాలతో కూడిన సంకీర్తన రచనకితడు మార్గదర్శకుడై 'పదకవితాపితామహుడ'ని కీర్తి గడించాడు. అన్నమయ్య పదాలలో సంగీతం, సాహిత్యం, భగవద్భక్తి త్రివేణీ సంగమంలా మేళవించాయి.

శ్రీ వేంకటేశ్వరుని పరతత్త్వమూర్తిగానే కాకుండా వివిధ ఆగమ సంప్రదాయాల్లో వినుతుడైన వైభవమూర్తిగా కూడా అన్నమయ్య కీర్తించాడు. ఆంధ్రవాగ్గేయకారుల్లో అనేక వైష్ణవ క్షేత్రాలను సందర్శించి ఆయాక్షేత్ర మూర్తులపై వివిధ సంకీర్తనలను రచించిన ఘనత తాళ్లపాక అన్నమాచార్యులదే!

అన్నమయ్య భగవత్తత్త్వాన్ని అనేక జానపదగేయరీతుల్లో రచించి సామాన్యులకు అందించే ప్రయత్నంచేశాడు. అన్నమయ్య గ్రాంథిక, శిష్టవ్యావహారిక, వ్యావహారిక భాషాశైలులలో సంస్కృతాంధ్ర సంకీర్తనల్ని రచించాడు. జానపదుల జీవద్భాషను సర్వతంత్ర స్వతంత్రంగా వాడి సంకీర్తనల రచనాశైలిలో తర్వాతి వాగ్గేయకారులకి మార్గదర్శకుడైనాడు.

అన్నమయ్య పదాలు శ్రీ వేంకటేశ్వరముద్రాంకితాలు. వీరి బాటను అనుసరించిన వారు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, తాళ్లపాక చినతిరుమలాచార్యులు.

ఇహపర శ్రేయోదాయకమైన తాళ్లపాక అన్నమాచార్యులు, ఇతర తాళ్లపాకకవుల సంకీర్తనలను భక్తజనానికి అందించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు 1978 సంవత్సరంలో సంకల్పించి అన్నమాచార్య ప్రాజెక్ట్‌స్థాపించింది. అప్పటినుండి అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే గానంచేయబడిన తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలు ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాక, ఆంధ్రేతర రాష్ట్రాలలో కూడా బహుళ ప్రచారం, ప్రాచుర్యం పొందాయి.

అన్నమాచార్య ప్రాజెక్ట్ తాళ్లపాక అన్నమాచార్య, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనల ప్రచారం-పరిశోధన -రికార్డింగ్ శాఖల సమన్వయంతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే వేలకొలదిగా సంగీత సభలు, పరిశోధకులచే సాహితీసమావేశాలు నిర్వహించింది. మరియు తాళ్లపాక కవుల సంకీర్తనలను ఆడియో క్యాసెట్లుగా విడుదలచేసి బహుజనామోదం పొందింది.

తిరుమల తిరుపతి దేవస్థానంచే 1949 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం అన్నమాచార్య వర్ధంతి ఉత్సవాలు, 1978 సంవత్సరం నుండి అన్నమాచార్య జయంతి ఉత్సవాలు జయప్రదంగా నేటికీ నిర్వహింప బడుచున్నవి. మరియు అన్నమాచార్య సంకీర్తనోత్సవాలు కుగ్రామ స్థాయినుండి మహానగరాలస్థాయివరకు జరుగుచున్నాయి. అన్నమాచార్య ప్రాజెక్ట్ వివిధ విశ్వవిద్యాలయాల

సమన్వయంతో తాళ్లపాక కవుల సాహితీ సదస్సులు నిర్వహిస్తున్నది. తిరుమల తిరుపతి దే
1978సం॥ నుండి తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సాహిత్యంపై వివిధ విశ్వవిద్యాల
పరిశోధన చేసేవారికి ఉపకారవేతనం ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. ఈ ప్రణాళిక క్రింద ఇప్పటివరకు
50 సిద్ధాంతవ్యాసాలు సమర్పింపబడ్డాయి.

తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలపట్ల నానాటికీ పెరుగ
ప్రజాదరణ, మరియు 1935వ సంవత్సరం నుండి వివిధ దశల్లో ముద్రింపబడిన తాళ్లపాక అన్న
తాళ్లపాక పెదతిరుమలయ్య, తాళ్లపాక చినతిరుమలయ్య సంకీర్తనల సంపుటాలు ఏనాడో చెల్లి
కారణంగా నేడు తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు సమగ్రంగా పునర్ముద్రించవలసిన ఆ
ఏర్పడింది.

పూర్వముద్రణ సంపుటాల్లోని పూర్వపరిష్కర్తల పీఠికలు యథాతథంగా ము
బడుచున్నాయి. పరిష్కర్తచే పీఠికలో సూచింపబడిన సంపుటాల సంఖ్యలు పూర్వము
సంబంధించినవి. తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు మొదటిసారిగా సమ
పునర్ముద్రితమవుతున్నందువల్ల ముద్రణ, పాఠకుల సౌకర్యార్థం క్రమపద్ధతిలో వుండాలనే వుద్దే
పూర్వముద్రణ సంపుటాల సంఖ్యలు మార్చబడినవి. సంపుటాల సంఖ్యల మార్పులు ప్రత్యే
పట్టికలో చూపబడింది.

తిరుమల తిరుపతి దేవస్థానానికి రాగిరేకుల్లో లభించిన తాళ్లపాక కవుల సంకీర్తనలు
నేడు ముద్రించబడుచున్నందువల్ల సమగ్రమనే పదం సూచికంగా వాడబడింది.

భక్తిభావ విలసితాలైన తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలను సమగ్రంగా ముద్రించ
ఆమోదించిన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తృత్వమండలి అధ్యక్షులు శ్రీకలి
రామచంద్రరాజాగారికి, మరియు ధర్మకర్తృత్వమండలి సభ్యులకు మా హార్దిక కృతజ్ఞతాంజలి.

ఈ సంపుటాల ముద్రణకు అధికారికమైన ఆమోదాన్ని తెలిపిన తిరుమల తి
దేవస్థానముల కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం.కె.ఆర్.వినాయక్ I.A.S. గారికి కృతజ్ఞతాంజలి.

తాళ్లపాక పదకవుల సంపుటాల పునర్ముద్రణ ప్రణాళికరూపొందించుటలో సహకరి
శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులు గారికి (తాళ్లపాక వాఙ్మయపరిష్కర్త), విద్వాన్ శ్రీ సింగ
సచ్చిదానందంగారికి (విశ్రాంత తెలుగు అధ్యాపకులు, తిరుమల తిరుపతి దేవస్థానాలు) ఆచా
సర్వోత్తమరావుగారికి (డీన్, హ్యూమానిటీస్ & ఎక్స్‌టెన్షన్ స్టడీస్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాల
తిరుపతి) ఆచార్య ఎం. శ్రీమన్నారాయణమూర్తిగారికి (డైరక్టర్, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనా
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) మరియు ఈ సంపుటాల ముద్రణలో సాహిత్యప
నిర్మాణాత్మకమైన సూచనలందించిన డా॥ముదివేడు ప్రభాకరరావు M.A., Ph.D గారికి, (పరిశోధ
శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయం, తిరుపతి) మా హార్దిక కృతజ్ఞతాంజలులు.

ఈ సంపుటాల ముద్రణలో సాంకేతికపరమైన సహకారాన్ని అందించిన తిరుమల తిర
దేవస్థానముల ముద్రణాధికారి శ్రీ ఎం. లక్ష్మణరావుగారికి, వారి సిబ్బందికి, తి.తి.దే పౌరసం
శాఖాధికారి శ్రీ పి. సుభాష్‌గౌడ్ గారికి కృతజ్ఞతాంజలులు.

డా॥ మేడసాని మోహన్ M.A., Ph.D
డైరక్టర్
అన్నమాచార్య ప్రాజెక్ట్
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

తేది : 10-2-98

# తాళ్లపాక పదకవుల సంకీర్తనల సంపుటాలు

## సంఖ్యా వివరణ పట్టిక - 1998

| సంపుటాలు | మునుపటి సంఖ్య | ఇప్పటి సంఖ్య | సంకీర్తనాచార్యుని పేరు |
|---|---|---|---|
| అధ్యాత్మ సంకీర్తనలు | 1 | 1 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ సంకీర్తనలు | 2 | 2 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ సంకీర్తనలు | 3 | 3 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ సంకీర్తనలు | 10+11(1,2భాగాలు) | 4 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 12 | 5 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 4 | 6 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 13 | 7 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 14 | 8 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 15 | 9 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు | 16 | 10 | తాళ్లపాక చినతిరుమలాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 17 | 11 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 18 | 12 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 19 | 13 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 20 | 14 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ సంకీర్తనలు | 21 | 15 | తాళ్లపాక పెదతిరుమలాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 22 | 16 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 23 | 17 | తాళ్లపాక పెదతిరుమలాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 24 | 18 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 25 | 19 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 26 | 20 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 27 | 21 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 28 | 22 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 29 | 23 | తాళ్లపాక అన్నమాచార్యులు |

| | | | |
|---|---|---|---|
| శృంగార సంకీర్తనలు | 30 | 24 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 31 | 25 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 32 | 26 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| *శృంగార సంకీర్తనలు | 33 | 27 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| *శృంగార సంకీర్తనలు | 34 | 28 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| *శృంగార సంకీర్తనలు | 35 | 29 | తాళ్లపాక అన్నమాచార్యులు |

* తాళ్లపాక పదసాహిత్యం మొదటిసారిగా సమగ్రంగా పునర్ముద్రణచేయబడుచున్నది. ఈ సందర్భంగా సంకీర్తనల సంపుటాల సంఖ్యలు క్రమపద్ధతిలో ఉండాలనే వుద్దేశ్యంతో మార్పులు చేయబడి, పై పట్టికలో చూపబడినవి. పై పట్టికలోని మునుపటి సంఖ్య వరుసలో సూచింపబడిన 33, 34, 35 సంపుటాలు ఇంతవరకు ముద్రింపబడలేదు. ఇప్పుడు ప్రథమంగా ప్రచురింపబడుతున్నాయి. అయినప్పటికి ప్రస్తుతం 1998 సం॥లో క్రొత్తగా 1వ సంపుటం నుండి ఇవ్వబడిన క్రమ సంఖ్యలు ఈ ప్రథమ ముద్రణ సంపుటాలకు చేర్చబడినవి. వివిధ దశలలో 5, 6, 7, 8, 9 సంపుటాలు ప్రస్తుతం 1, 2, 3 సంపుటాలుగా గ్రహింప వినతి. వివరములకు ఆయా సంపుటాల పీఠికలు చదువగలరు. ఈ మార్పును సహృదయ పాఠకులు గమనించగలరు.

# మున్నుడి

1964వ సంవత్సరమునకే సిద్ధపరచి.యుంచబడిన యీ సంపుటము "సందోరాజాభవిష్యతి" అని 19వ సంపుటపు పీఠికలో పరిష్కర్త వ్రాసి దీని నొకమూల పడవేసియుంచిరి. అప్పటిలో ఈ తాళ్ళపాక రచనలయందభిరుచి గల్గిన శ్రీయుత చెలికాని అన్నారావుగారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా నుండిరి వారు రిటైర్ అయి పదేండ్లకు పిమ్మట మరల దేవస్థాన ధర్మకర్తల సంఘానికి అధ్యక్షులుగా వచ్చిన పిమ్మట ఈ సంపుటము ముద్రణకు వచ్చినది. వారికిని ప్రస్తుతము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగానున్న శ్రీ పి యస్. రాజగోపాలరాజుగారికిన్ని కృతజ్ఞుడను. అప్పుడు వ్రాసియుంచిన ఉపోద్ఘాతమున్నూ ఇందుగలదు.

## దేవగాంధారి

విన్నపము లేమినేనే వేగినంతాను
మన్నించి రక్షించే నీ మహిమలే ఘనము ॥ పల్లవి ॥

నీవంక నేరమిగద్దా నేనే యపరాధిని
దేవ నేజడుఁడఁగాన తెలుసుకోను
వావాతమాగురుఁడాదేవాక్యమునీ యాధీనము
పావనమైన నీ పలుకెల్లా సత్యము ॥ విన్నప ॥

మంచితనమెల్లా నీదే మాయదారి వాఁడ నేను
చంచలుఁడఁగనక విచారించుకోను
అంచల నీ దాసుని ఆనతి యమోఘము
యెంచ నీ విచ్చిన వరమెందుకలఁపే బలువు ॥ విన్నపము ॥

కరుణెల్లా నీ సొమ్ము కఠినచిత్తము నాది
నరుఁడఁగనక అట్టె అరసుకోను
పరగ మాజనకుని ప్రతిజ్ఞయు నీ పంపు
నిరతి శ్రీవేంకటేశ నీ పంతము పతము ॥ విన్నవ

ఈ కీర్తన అన్నమాచార్యుల శృంగార కీర్తనలలో
సంపుటమున 274వ కీర్తనగానున్నది. 556వ రేకున కడపటి కీ
ఇది అన్నమాచార్యులు రచించినదికాదు. కవిలెలలోని తాటియా
వ్యత్యస్తమున సంభవించిన శిల్పుల పొరబాటుగా నుండవచ్చు
శైలిని పోకడనుబట్టి చూడగా ఇది తాళ్ళపాక పెదతిరుమలాచార
రచించినట్లు తెలియుచున్నది.

సామంతం

నీయంతవాఁడ నా నేను నేరములే మెంచేవు
యీ యెడ నిరుహేతుకకృపఁజూడు నన్నును ॥ పల్ల

విరతి నిన్నెఱుఁగను నీవు నన్నెఱుఁగుదు
ధరయాచకుఁడ నేను దాతవు నీవు
వరుస నీచుఁడ నేను వైకుంఠపతివి నీవు
నరుఁడ నేను నీవు నారాయణుఁడవు ॥ నీయం

పారె నలసుఁడ నేను సర్వశక్తివి నీవు
ధీరుఁడవు నీవతి దీనుఁడ నేను
కారుణ్యమూర్తివి నీవు కఠినచిత్తుఁడ నేను
మేరతో నీ వేలికవు మీ దాసుఁడ నేను ॥ నీయం

జనశీలుఁడ నేను జవకుఁడవు నీవు
ఘనవేదాంతవిధిఐ కర్మిని నేను
అవికము శ్రీవేంకటాచలేంద్రుఁడవు నీవు
పనుల నీసంకీర్తన పరుఁడ నేను ॥ నీయంత ॥

ఈ కీర్తన ఈ సంపుటమున 309 వదిగా నున్నది. ఇదే పోకడలో మతొక కీర్తన 427 వదిగా నున్నది.

అన్నమాచార్యుల శృంగార సంకీర్తనలలోనికి దొర్లినపై అధ్యాత్మ కీర్తన మూడవ చరణమందు "సరగ మా జనకుని ప్రతిజ్ఞయు నీ పంపు" అని యున్నది. ఆదే విధముగ ఈ సంపుటమందలి పెద తిరుమలాచార్యుల కీర్తనలకు ముందుగా "తాళ్ళపాక అన్నమాచార్యులుంగారు తమ కొమారుఁడు తిరుమలాచార్యులను దినమొక సంకీర్తన శ్రీవేంకటేశ్వరునకు అంకితం చేసి చెప్పుమనఁగాను విన్నపముచేసిన సంకీర్తనలు" అనిన్ని వ్రాయబడియుండుటవలన పై కీర్తన తాళ్ళపాక పెద తిరుమలాచార్యులదేనని నిర్ధారణకాఁగలదు. మిగిలిన వివరములు ప్రక్కనగల ఉపోద్ఘాతమందున్నవి.

తిరుపతి,
1—11—74.

ఇట్లు.
పి. టి. జగన్నాథరావు.

# ఉపోద్ఘాతము

శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు సంకీర్తనాచార్యులై మూల పురుషులైరి. వారి చిన్న భార్యయగు అక్కలమ్మకు తిరుమలాచార్యులుదయించిరి. తిరుమలాచార్యులకు భార్యయగు తిరుమలాంబకు జ్యేష్ఠ కుమారుఁడై చినతిరుమలాచార్యు లుదయించిరి. అన్నమాచార్యులవారు తమ యవసానకాలమునఁ దమ కుమారుఁడైన పెద తిరుమలాచార్యులఁ బిలిచి దినమున కొకకీర్తన తనవలెనే శ్రీ వేంకటేశున కంకితముగా నుడువు మని కోరిరి. పెద తిరుమలాచార్యు లానాఁటి నుండియు శ్రీవేంకటేశాంకితముగా కీర్తనల నుడివెను. చిన తిరుమలాచార్యులు తమకు బ్రహ్మోపదేశము చేసిన గురువును. తాతగారు నగు నన్నమాచార్యులును, తమ తండ్రియగు పెద తిరుమలాచార్యులును శ్రీవేంకటేశున కంకితముగా నుడివినట్లు తాము వారి యందుగల భక్తికి ఫలముగా కొన్ని కీర్తనల నవ్విధంబుగనే నుడివిరి. ఈ మువ్వురి కీర్తనలే రాగిరేకులలో మనకు లభ్యములైనవి.

అధ్యాత్మ సంకీర్తనలు గల రాగిరేకులు

| | |
|---|---|
| అన్నమాచార్యులవి | 391 |
| పెద తిరుమలాచార్యులవి | 77 |
| చిన తిరుమలాచార్యులవి | 10 |
| మొత్తము | 478 |

అన్నమాచార్యుల రేకులలో 51 నుండి 60 వఱకుగల 10 రేకులును. 71 నుండి 77 వఱకుగల 7 రేకులును, 121 నుండి 130 వఱకుగల 10 రేకులును. 216వ రేకునుకలిసి మొత్తము 28 రేకులు గాన

రావు. పెద తిరుమలాచార్యుల రేకులలో 11, 30 సంఖ్య
గల 2 రేకులులేవు. 478లో 30 పోగా మిగిలిన 448 రేకుల
క్రమముచేయఁబడినవి. తొలి నూరు రేకులలోని కీర్తనలును, ముం
వెనుకలుగా, 5వ సంపుటమునను.. 11వ సంపుటమున 3వ భాగమునన
మలి 50 రేకులలోని కీర్తనలు 6వ సంపుటమునను; అటుపిమ్మట ప్ర
50 రేకుల కీర్తనలు నొక్కొక్క సంపుటముగా 11వ సంపుటమువఱకున
అన్యధాప్రాప్తములైన కీర్తనలు 11వ సంపుటమున 2వ భాగముగా
ముద్రింపఁబడుటవలన శ్రీ అన్నమాచార్యులవారి అధ్యాత్మ కీర్త
లన్నియు నిశ్శేషముగా ప్రకటింపఁబడిన వగుచున్నవి. చిన తిరుమల
చార్యులవారి అధ్యాత్మకీర్తన లన్నియును 16వ సంపుటమున ముద్రితవ
లయినవి. పెద తిరుమలాచార్యుల అధ్యాత్మ కీర్తన లన్నియు
సంపుటమునఁ బ్రకటితము లగుచున్నవి. ఇంతటితో తాళ్ళపాకవా
అధ్యాత్మకీర్తనలు మనకు లభించిన వఱకు నిశ్శేషముగా ముద్రితమ
లయినవి. ఇటుపై లభింపఁగల అధ్యాత్మ కీర్తనలు అనుబంధముగ
11వ సంపుటమున గల 2వ భాగమునకు చేర్పఁదగును. 1936
సంవత్సరమునఁ బ్రకటింపఁబడిన 2వ సంపుటము పునః ముద్రిం
నవసరము లేదు. అందలి కీర్తనలు 11వ సంపుటమున, నీ సంపుటమున
గలవు. శ్రీ పెద తిరుమలాచార్యుల అధ్యాత్మసంకీర్తనల యందలి
విశేషాంశములు :

"వెన్నలు దొంగిలునాటి వెట్టివా నీవు" అను కీర్తన పెదతిరుమలా
చార్యుల అధ్యాత్మకీర్తనల 4వ రేకున మొదటి పాటగానున్నది. ఇదే
కీర్తన అన్నమాచార్యుల అధ్యాత్మ కీర్తనగా 106వ రేకు 2వ కీర్తనగా
6వ సంపుటమున 32వ పాటగా ముద్రితమై యున్నది. పైవిధముగానే
"వోవో రాకాసులాల" అను కీర్తన పెద తిరుమలాచార్యుల అ. 24వ
రేకున 6వ పాటగా నుండి అన్నమాచార్యుల అ. 350 రేకున 5వ
కీర్తనగా 10వ సంపుటమున 295వ కీర్తనగా ముద్రితమై యున్నది.

A

ఈ సంపుటమున నీ రెండుకీర్తనలును 20; 140, సంఖ్యలు గలిగి యున్నవి.

160, 175, 235 సంఖ్యలుగల కీర్తనలు సంస్కృతమున నున్నవి. 172వ కీర్తనయును 240 నుండి 254 వఱకుఁగలవి శృంగార కీర్తనలఁబోలి యున్నవి.

లిపి దోషములనేకములున్నవి. మచ్చునకుఁ గొన్నింటి నీ క్రింద నుదహరించుచున్నాను

| సంకీర్తన సంఖ్య | తప్పు | ఒప్పు |
|---|---|---|
| 106 | అఱు | అఱ్ఱు |
| 390 | అనయము | అనీయము |
| 309 | ఎఱుఁగ | ఎఱుఁగ |
| 246 | ఏఁట | ఏట |
| 91 | ఏఋక | ఏలిక |
| 308, 443 | రుషులు | ఋషులు |
| 105 | కుఱ | కుఱ్ఱ |
| 148 | కొన్నాళకు | కొన్నాళ్ళకు |
| 153 | కొర | కొఱ |
| 425 | కచ్చుకాయ | గచ్చకాయ |
| 8 | ఘాలి | గాలి |
| 249 | గోళ | గోళ్ళ |
| 9 | చాట | చేట |
| 420 | జిగురుఁగండె | జిగురుగండె |
| 396 | దిడము | దృఢము |
| 192 | దేవిఁడి | దేవిడి |
| 18 | నరకి | నరికి |

| | | |
|---|---|---|
| 384 | నాఁట | నాట |
| 197 | నాఁడె | నాడె |
| 10 | విక్ర్యైము | విక్ర్యము |
| 258 | విగఁదము | విగదము |
| 406 | నెరుసులు | నెరసులు |
| 406 | పరపు | పఱపు |
| 305 | పరుష | పనస |
| 423 | పెరెఁతేగి | పెరదేఁగి |
| 432 | ప్రతిమె | ప్రతిమ |
| 21 | బుధి | బుద్ధి |
| 1 | బ్రంహ్మ | బ్రహ్మ |
| 168 | మచ్చ | మచ్చ |
| 388 | ముదుల | ముదల |
| 236, 241 | మాఁట | మాట |
| 199 | మోఁపు | మోపు |
| 111 | మేడి | మేఁడి |
| 7 | యెముఁడు | యముఁడు |
| 410 | యౌవ్వన | యౌవన |
| 27 | రండు | రెండు |
| 11 | వల్న | వలన |
| 376 | విద్యె | విద్య |
| 12 | వెరతు | వెఱతు |
| 20 | వెఱి | వెఱ్ఱి |
| 148, 157 | వెల్లవిరి | వెల్లి విరి |
| 56 | వేచు | వేఁచు |
| 67, 73 | వేఁదురు | వేఁదుఱు |
| 14, 355 | సమంధము | సంబంధము |

| | | |
|---|---|---|
| 30 | సలిగె | సలిగ |
| 22 | హిజిజి | హిజ్జిజి |

అజ్జు, కుజ్జు, గోళ్ళు, బుద్ధి, వెజ్జి, హిజ్జిజి యను పదములందు గల ద్విత్వములు ఏకత్వములుగ వ్రాయఁబడినవి. ఇట్టి వింకను గలవు.

ఏమఱు, ఒఱటు, కొఱు, చెఱకు, తేఱు, పఱపు, వెఱచు, వేఁదుఱు మొదలయిన పదములందలి శకటరేఫమునకు బదులుగా సాధురేఫము వ్రాయఁబడినది.

మేఁడి, రేఁచు, వేఁచు మొదలగు పదములందలి యర్థానుస్వారము లోపించినది.

అకు, ఏట, గాటము, జిగురుగండె, దేవిడి, నాట, నాతి, నాడె, నిగడము, మాట, మేటి, మోచు, మోపు మొదలగు పదములందు లేని యర్థానుస్వారము కల్పింపఁబడినది.

61వ కీర్తననుండి కర్ణాటక ఴ కు బదులుగాఁ గొన్నిచోట్ల తెలుఁగు క వ్రాయబడినది.

అరుదైన పదములు కొన్ని వాడఁబడినవి.

| | | | |
|---|---|---|---|
| కీ. 154 | అడబాల | = | వంటవాఁడు |
| 117 | ఎడకాటము | = | కాఁపుడు |
| 39 | ఒఱటు | = | దుశ్శీలుఁడు |
| 99 | ఒల్లనె | = | తిన్నఁగ |
| 420 | కడళ్ళు | = | అలలు |
| 53 | కిమ్ముక్త (కిము) | = | సంకల్పము |
| 154 | చానపి | = | పేన్పిళ్ళు |
| 424 | జంగిలి | = | అవుల మంద |

| | | | |
|---|---|---|---|
| 342 | జన్నె | = | నోము, వ్రతము |
| 420 | జిగురుగండె | = | ఉచ్చు |
| 54 | జిబ్బడాయి | = | గబ్బిలము |
| 52 | జునుగు | = | మరుగుపడు |
| 128 | డాగు | = | గురుతు |
| 222 | డింగరీఁడు | = | సేవకుఁడు |
| 113 | తాపపుండ్ర | = | ద్వాదశపుండ్ర |
| 52 | తారము | = | కన్ను, చూపు |
| 53 | తీలు | = | స్తబ్ధము |
| 189 | తెరల | = | ముద్ద, కబళము |
| 191 | దెత్తి | = | భూతము |
| 128 | నట్టు కొట్టు | = | వివరించు |
| 383 | నలువు | = | ఒప్పిదము |
| 128 | పితాళ్ళు | = | పితరులు |
| 29 | పిరువీఁకు | = | బాధ |
| 252 | పులుగు | = | గుర్తుఁజాడ |
| 56 | పోలింప | = | పోల్చఁగ |
| 41 | బాఁతి | = | ప్రీతి, భ్రాంతి |
| 319 | మడ్డు | = | ఇనుప గుండు |
| 95 | మాలిమి | = | సరంగు |
| 51 | మాలు | = | చెడు |
| 99 | మొల్లమి | = | తఱచు |
| 120 | వదరు | = | సొరకాయ |
| 161 | సుగుడి | = | సరసుఁడు |

## కొన్ని ప్రయోగముల పదములు తెలియలేదు.

| కీర్తనలు | పదములు | కీర్తనలు | పదములు |
|---|---|---|---|
| 438 | అరదు | 425 | నుశికేలును |
| 128 | అరిగోరు | 263 | పనివి (పనుకు?) |
| 135 | అపోదము | 120 | పరచు |
| 89 | ఊరకిళ్ళ. దేరకిళ్ళ | 17 | పానిపట్టి |
| 451 | కాకాతమసట | 118 | పెనిపట్టి |
| 136 | కూబలు | 118 | పారి (Suffix) |
| 237 | కోలుముంద్రై | 67 | పొడిఁబడి |
| 283 | గవుక | 111 | బండారించు |
| 163 | గుండెవట్టు | 118 | బడకెళము |
| 260 | చరణాయత | 101 | మొకరి |
| 245 | చీరుమూరాడు | 318 | యిన్నాళ్ళ దనేక |
| 189 | చెరపు | 137 | రేపంతుఁడు |
| 57 | జూబుల కొప్పు | 62 | లగ్గస్తుఁడు |
| 154 | తప్పఁబారు | 194 | వందడి |
| 174 | తిమ్మ్రట | 200 | విరవాదులు |
| 118 | తిరుపణి | 165 | వీదరవెల్లి |
| 237 | తుంగిన | 453 | వెబుచు |
| 189 | తేర్పాముడి | 175 | శుద్ధచేదమణి |
| 25,154.407 | దావతి | 67 | సాత్తించు |
| 121 | దిడువు | 227 | సెరబడివారము |
| 69 | దోమటి | | |
| 61 | నాలికలు గోడయు | | |
| 144 | నింద్రు | | |

చెరపు అను పదము తిరుమలపై నేఁటికిని వాడుకలో నున్నది. ఇది చెరవ పదసంబంధియై యుండనోపు. తిరిగెలకు పర్యాయముగా వాడుకలోనున్నది.

దావతిపడి = దుఃఖపడి యనునర్థము దావంతి శబ్దమునుండి కల్పించుకొనవలసి యున్నది.

పానిపట్టి — పెనిపట్టి పర్యాయ పదములు కావచ్చును.

మొకరి యను పదము విశేష్యముగా జలసూకర మను నర్థమున మొదటి కీర్తనలో గలదు. 101వ కీర్తనలో మొకరి యను పదము విశేషణముగ వాడబడినది.

తిరుపణి, తేర్పాముడి యనునవి యరవ పదములై వైష్ణవ సాంప్రదాయమునకు సంబంధించి యుండవచ్చును.

వ్యాకరణాంశములు :

నీరులో అని (కీ, 6, 35. మొ॥) ఔపవిభక్తికమగు 'టి' వి చేర్చలేదు. ఇదే విధముగ నోరులో అనియును ప్రయోగము గలదు.

వేయు, కోయు, మొదలగు 'యు' అంతమందు గలధాతువులు 'కొను' నకు చేరునపుడు 'యు' 'సి' యగును. కోయు + కొని = కోసికొని 17వ కీర్తనలోఁ దిరిసికొను (తిరియు + కొను) అను సాధు ప్రయోగము గలదు. 13వ కీర్తనలో వేసుకొని (వేయు + కోని) అను ప్రయోగము లక్షణవిరుద్ధముగాఁ గలదు. ఇటువంటివి మఱి కొన్నియును గలవు.

నిశ్చింతగా యను యవ్యయమునకు మారు నిశ్చింతాన (425) నిశ్చింతమున (428) అను ప్రయోగము లున్నవి.

అతుమ, కీరితి, ఘుగితి యనుపదములతోఁబాటు మూరితి, పదుమనాళ, చినుమయ, నిరుహేతుక, మొదలుగాగల పదములును ప్రయోగింపఁబడినవి.

దుర్వాసు. సుగ్రీవు పదములు 'డు' లేకయే వాడుకలోనికిఁ దేఁబడిన

దృతప్రకృతికములకు యడాగమము కల్పింపఁబడినది. జట్టిగా యీ నరకాలు (3) ఒల్లయెచ్చుఁ (24). ఇటువంటివి అనేకము లున్నవి. ఉకారాంత పదములకు నిత్లే యడాగమము కల్పింపఁబడినది.

'నీవు' అను ప్రథమావిభక్తి పదమునకు మారుగా 'నీకు' అను షష్ఠీవిభక్తిపదము వాడఁ బడియున్నది. నిక్కము అనుపదము నిక్కెము అనివాడఁబడియున్నది అయెను' కుబదులు ఆయును, అని సర్వత్ర కలదు

ప్రథమా విభక్తి ము వర్ణకమునకు బదులు బిందుపూర్వక బు హాడఁబడినది. కామంబు. రోషంబు. మొ॥ సత్తువకు బదులు సత్వ అనియు, పుట్టువు మొదలగు శబ్దములందలి యంత్య వు 'గు' గా మారి నది. ఇవి సాధువులు.

లక్షణవిరుద్ధమై పామరుల వాడుకలోనుండునది వ్యావహారికభాష. ఇందు వ్యాకరణ దోషముల పట్టింపు లేదు. 500 సంవత్సరముల క్రిందటి వాడుకలే యీ భాషకుఁ బ్రమాణములు.

ఇచ్చీని, మెచ్చీని, పొయ్యీని, వచ్చేటి, కొలిచేటి. మొదలగు గ్రామ్యపదము లనేకములు గలవు.

## ప్రాసస్థాన కల్పనలు

1. " వోవో రాకాసులాల వొద్దుసుండి వైరము
దేవుని శరణనరో తెలుసుకోరో ॥ కీ. 140

ఇందు ఓ ఓ అనుటకు మారుగ గ్రామ్యముగా వో వో యని వ్రాయుటయే కాక, రెండవపంక్తిలో 'దేవుని' అనుపదమునందుగల రెండవ అక్షరమగు వకారముతో ప్రాస చెల్లింపఁబడినది.

2. " మచ్చకూర్మవరాహ మనుష్యసింహ వామనా
యిచ్చ రామ రామ రామ హితబుద్ధి కలికీ ॥ కే 168

మచ్చ యనుపదమునకు మచ్చ యను తద్భవము లేదు. ఇచ్ఛ యను పదమునకు ఇచ్చ తద్భవమగును ప్రాసస్థానమున నీ ప్రయోగము గమనీయము.

3. " యౌవ్వనపువెఱ్ఱి వట్టి అందరు సతులతోడ
నవ్వి నవ్వి యానలను నటింపించు
యివ్వల శ్రీవేంకటేశుఁ డిన్నిటా మాకుఁ గలఁడు
రవ్వల నాతఁడే మమ్ము రక్షించు నెపుడు కీ. 198

యౌవనము సరియైనపదము. జవ్వనము అనుసాధు పదము నుప యోగింపక, తప్పని తెలిసి యౌవ్వన పదము నుపయోగించి ప్రాస చెల్లించి, జవ్వనమని మార్చుటకు వీలులేనట్లు అకారముతో మైత్రి కొల్పెను.

4. " ఏ వుపాయము నెఱుఁగ యిదె నీకు విన్నపము
శ్రీ వల్లభ నీవే రక్షించుకో నీ బంటను కీ. 392

ఏ యుపాయము అని యుండవలెను. అచ్చు ఉనకు బదులు గ్రామ్యముగా వు నుపయోగించి, దానిని సమర్థించునట్లు ప్రాస చెల్లింపఁ బడినది.

5. "కదుఁ జింతైతే నీవు గలవని వుందుఁగాని
దిడముగా నా బుద్ధి తిప్పఁగ లేను
అదరి శ్రీవేంకటేశ అలిమేలుమంగపతి।
బడివాయ కుందుఁ గాని భయపడ నే నిఁకను॥ కీ. 396

దిడము అను పదము సాధువు కాదు. దృఢములేక దిటము అని యుండవలెను. కదు, అదరి, బడివాయు పదముల ద కారముతో ప్రాసను చెల్లించి దిడము స్థిరము చేయఁబడినది.

6. "సకల వుద్యోగములుఁ జాలించుటే శాంతి
సుకదుఃఖములు విడుచుటే శాంతి
వొకరేమి యిచ్చినాను వొల్లకుండుట శాంతి
ప్రకటించి రచ్చలకుఁ బాయుటే శాంతి"॥ కీ. 428

సుఖదుఃఖములు అని యుండవలెను. సుకము తద్భవము. ద్వంద్వసమాసములందు పూర్వ పరపదంబులు రెండును సంస్కృతపదములు లేక తెలుఁగుపదములే యుండుట వాడుక. కాలుసేతులు అని యుండును గాని కాలు కరము లని ఒక పదము తెలుఁగు మఱొక పదము సంస్కృతము నుండవు. కర్మధారయ సమాసమున పూర్వ పదము తెలుఁగును పరపదము సంస్కృతముగా నుండుట గలదు. ఉదా॥ వాఁడి మయూఖములు. తప్పుగా వాడఁబడిన సుకశబ్దమందలి కకారము ప్రాసయై చెల్లినది.

పై ఉదాహరణములను బట్టి చూడఁగా శ్రీ పెదతిరుమలాచార్యులవారు స్వతంత్రించి ఇచ్ఛాపూర్వకముగా నీ ప్రయోగములను వాడిరని ఋజువగుచున్నది. ఇది వ్యావహారికభాష, దీనియందు దోషములు నెంచవద్దు, భక్తిభావమునే గ్రహింపుఁ డని వారిభావము. బహుజనోపయోగమే లక్ష్యము.

అధ్యాత్మకీర్తనలు. శృంగారకీర్తనలు గాక వైరాగ్యవచన మాలికా గీతాలు. శృంగారదండకము. చక్రవాళ మంజరి. శృంగార వృత్తశతకము. వేంకటేశ్వరోదాహరణము, నీతిసీసశతకము. సుదర్శన రగడ, రేఫఱకారనిర్ణయము. భగవద్గీత తెలుఁగు వచనము. ద్విపద హరివంశము అను గ్రంథములను శ్రీ పెద తిరుమలాచార్యులు రచించిరి. ఈయనకు సంకీర్తనాదికర్త, శ్రీమద్వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య, శ్రీ రామానుజసిద్ధాంతస్థాపనాచార్య, వేదాంతాచార్య, కవితార్కికకేసరి. శరణాగత వజ్రపంజర యను బిరుదులు గలవు. ఈయనకు త్రిపురుష పర్యంతముగా ప్రత్యక్షంబును, సప్తపురుష పర్యంతముగా మోక్షము నొసంగెదనని శ్రీ వేంకటేశుఁడు వరమిచ్చెను. శ్రీ పెద తిరుమలాచార్యులవారు శ్రీ వేంకటేశ్వరస్వామి కైంకర్యమునకుఁ గాను కావనూరు, మరువాకరై, కుప్పం. కీళంకుంద్రం, మనసముద్రం, పూండి, సంగమకోట, రాయలపాడు, సోమయాజులపల్లి, కత్తంవారిపల్లి, ఎఱ్ఱగుంటపల్లి, పల్లిపురం, గండితిమ్మాపురం మొదలగు గ్రామములను శాసనపూర్వకముగా సమర్పించుటయేకాక మఱికొన్ని కైంకర్యములకుఁ గాను రొక్కమును కూడ సమర్పించెను. ఒకపుడు మందెముగ్రామమున శ్రీ పెద తిరుమలాచార్యులవారి నెవరో కత్తితో వ్రేయ నా కత్తి కలువదండయైనట్లు ప్రతీతి కలదు. ఇటువంటి మహానుభావుని రచనలందు తప్పు లెంచుట మహాపచార మగును. భాషకన్న భావము ప్రధానము.

## తాళ్లపాకవారి యధ్యాత్మతత్త్వము

వేదాంతదేశికులగు వేంకటాచార్యుల వడగల సాంప్రదాయము ననువర్తించుచున్న శఠకోపమునియొద్ద, హయగ్రీవోపాసనా బలముచే, సకలవేదవేదాంత శాస్త్రముల నన్నమాచార్యులు అధ్యయనము గావించిరి. అహోబిలమఠ ప్రతిష్ఠాపనాచార్యులైన. యాదివన్ శఠకోపము నీశ్వరులే వీరు, వీరినే తన ఆముక్తమాల్యదలో శ్రీ కృష్ణదేవరాయలు

సన్నుతించిరి. అహూబల నరసింహస్వామిని, వేదాద్రినగసింహస్వామిని శ్రీ అన్నమాచార్యులును, శ్రీ పెదతిరుమలాచార్యులును వారివారి కీర్తనలలో సన్నుతించిరి. అన్నమాచార్యులును పెదతిరుమలాచార్యులును వేదమును ప్రబంధమును తెనుఁగు గావించి ఆంధ్రవేదాంతకర్త లని, పంచమాగమసార్వభౌము లని, పంచమాగమ చక్రవర్తు లనియు నవి పించుకొనిరి. రామానుజమతమగు విశిష్టాద్వైత సిద్ధాంతమునందు పరిపూర్ణానుభవము కలవా రీ యిరువురును. శ్రీ అన్నమాచార్యులవారు తమ కీర్తనలలో శ్రీ రామానుజులవారి నిట్లు కొనియాడిరి.

"ఏమీ నెఱుఁగని మమ్ము నెక్కుడ నేసి
పామరుల దొడ్డఁ జేసే భాష్యకారులు ॥

*　　*　　*　　*　　*　　*

పంకజపుఁ జేయి చాఁచి పాదపుఁ ఒర మిచ్చిన
వేంకటేశు కృపతోడ వెలయఁ దానేఁ
తెంకినే వొడయవరై తిరుమంత్రద్వయాన
పంకమెల్లఁ బోఁగడిగె భాష్యకారులు　　　సం॥ 5 కీ. 10.

"గతులన్ని ఖిలమైన కలియుగమందును
గతి యీతఁడే చూపె ఘనగురుదైవము　　॥ పల్లవి ॥

యీతని కరుణనే కా యిల వైష్ణవుల మైతి
మీతనివల్లనే కంటి మీ తిరుమణి
యీతఁడే కా వుపదేశ మిచ్చె నష్టాక్షరిమంత్ర
మీతఁడే రామానుజులు యిహపరదైవము　　॥ గతు ॥

వెలయించె నితఁడే కా వేదపురహస్యములు
చలిమి నితఁడే చూపె శరణాగతి
నిలిపినాఁ డితఁడే కా నిజముద్రాధారణము
మలసి రామానుజులే మాటలాడే దైవము　　॥ గతు ॥

నియమము లితఁడే కా నిలిపెఁ బ్రపన్నులకు
దయతో మోక్షము చూపెఁ దగ నితఁడే
నయమై శ్రీ వేంకటేశునగ మెక్కె వాకిటను
దయఁ జూచి మమ్ము నిట్టె తల్లితండ్రిదైవము ॥ గతు ॥ సం 7

శ్రీ పెదతిరుమలాచార్యు లిట్లు సంస్తవించిరి

ఉన్నతోన్నతుఁడు వుడయవరు
యెన్న ననంతుఁడే యీ యుడయవరు ॥ పల్లవి ॥

సర్వలోకముల శాస్త్రరహస్యము
లుర్విఁ బొడమె నీ యుడయవరు
పూర్వపు వేదాంతపుణ్య శాస్త్రములు
నిర్వహించె నన్నిటా నుడయవరు ॥ ఉన్న ॥

వెక్కసపు శ్రీవిష్ణుభక్తియే
వొక్కరూపమే వుడయవరు
చక్కనైన సుజ్ఞానమున కిరవై
వుక్కుమీఱె నిదె వుడయవరు

కదిసె మోక్షసాకారము దానై
వుదుటున నిలిచె నీ యుడయవరు
యిదిగో శ్రీ వేంకటేశ్వరు యీడై
పొదలుచు నున్నాఁడు భువి నుడయవరు ॥ ఉన్న ॥ కీ. 220

వైష్ణవక్షేత్రరాజమగు శ్రీరంగమును శ్రీ అన్నమాచార్యులు సందర్శించిన వైనము గానరాదు. శ్రీ పెదతిరుమలాచార్యులు శ్రీరంగ క్షేత్రమును వివరించినరీతినిఁ బట్టి చూడఁగావారు శ్రీరంగమును దర్శించియే యుందురనక తప్పదు.

బ్రహ్మ పూజించే రఘుపతి విభీషణు కిచ్చె
బ్రహ్మణ్యుఁ డీ రంగపతిఁ గొలువరో ॥ పల్లవి ॥

కావేరీమధ్య రంగక్షేత్ర మల్లదిగో
శ్రీవిమాన మదిగో శేషపర్యంక మిదె
దేవుఁ డల్లదె వాఁడే దేవి శ్రీలక్ష్మి యదె
సేవించరో నాభిఁ జిగురించె నలుఁడూ ॥ బ్రహ్మ ॥

యేడుగోడలు నవిగో యెసఁగు పూఁదోఁపు లవె
కూడి దామోదరపుర గోపుర మదె
తోడ వేయిగంబాల దొడ్డమంటప మదిగో
చూడరో పసిఁడిమించుల కంబ మదిగో ॥ బ్రహ్మ ॥

ఆళువారలు వారే యంగరంగవిభవ మదే
వాలు శ్రీవైష్ణవపు వాడ లవిగో
ఆలీల శ్రీవేంకటేశుఁడై వర మిచ్చీని
తాలిముల శ్రీరంగదైవముఁ గొలువరో ॥ బ్రహ్మ ॥ కీ. 125

శ్రీపెద తిరుమలాచార్యులవారు శ్రీరంగమందు రంగనాథుని దర్శించి యాయాలయమున తనపేర తన తండ్రిపేర కొన్ని కీర్తనలను రాగిరేకులపై చెక్కించి యుంచి వానిని గానముచేయు నేర్పాట్లుగావించి యుందురు. అప్పటిరేకు లే కొన్ని యీ నాఁడు లభించినవి.

శ్రీ పెదతిరుమలాచార్యుల కీర్తన లన్నియును విశిష్టాద్వైత సిద్ధాంతముతో నిండియున్నవి. విశిష్టాద్వైతమందు మూడు తత్త్వములు గలవు.

"భోక్తా భోగ్యం ప్రేరితారంచ మత్వా
సర్వం ప్రోక్తం త్రివిధం బ్రహ్మ ఏతత్ ॥ శ్వే ॥ 1—12

కర్మఫల భోక్త యగు జీవాత్మయు, అతనికి భోగ్యంబగు
త్రిగుణాత్మక ప్రకృతియు, వీని రెంటిని నియమించు పరమాత్మయు
నను మూడు తత్త్వములును సమిష్టిగా పరబ్రహ్మ మగుచున్నవి.

" జ్ఞాజ్ఞౌద్వావజావీశ నీశావజా హ్యేకా భోక్తృ
భోగార్థయుక్తా। అనన్తశ్చాత్మా విశ్వరూపో
హ్యకర్తా త్రయం యదా విన్దతే బ్రహ్మ ఏతత్ శ్వేతాశ్వ 1.

అజులిరువురు, ఈశ్వరుఁడు, జీవాత్మ, ఈశ్వరుఁడు సర్వజ్ఞుఁ
ప్రభువు, జీవాత్మ అజ్ఞుఁడు, అధీనుఁడు, జీవాత్మ కర్మఫలముల నను
వించుటకగు మూలము జననరహిత ప్రకృతి.

ఈశ్వరుఁడు అనంతుఁడు, విశ్వాకారుఁడు, అకర్తయు
యుండును. ఈ మూడు తత్త్వముల సమిష్టిజ్ఞానము బ్రహ్మ మనఁబడు
ఈ సిద్ధాంతమున ప్రకృతి జడమైనను మిధ్యగాదు.

| ఈశ్వరుఁడు | జీవుఁడు |
| --- | --- |
| సర్వజ్ఞుఁడు | అల్పజ్ఞుఁడు |
| ప్రభువు, పతి. | అధీనుఁడు |
| స్వాధీనుఁడు (స్వతంత్రుఁడు) | పరాధీనుఁడు (ఈశ్వరాధీనుఁడు |
| శేషి | శేషుఁడు |
| స్రష్ట (సృజించువాఁడు) | సృజ్యుఁడు (సృజింపఁబడువాఁ |
| నియంత (నియమించువాఁడు) | నియామ్యుఁడు (నియమింపఁ వా |
| శుద్ధుఁడు | అశుద్ధుఁడు |
| కల్యాణగుణాకరుడు | హేయగుణాకరుఁడు |
| రక్షకుఁడు | రక్ష్యుఁడు |
| జ్ఞేయుఁడు | జ్ఞాత |
| ఆధారము | ఆధేయము |
| స్వామి | సొమ్ము |
| భోక్త | భోగ్యుఁడు |

ఈ మూఁడు తత్త్వములను శ్రీ పెదతిరుమలాచార్యులవారు తేట
తెలుఁగులో నిట్లు గానముచేయుచున్నారు.

"జీవుఁడు ప్రకృతియును శ్రీపతియుఁ గలఁడని
భావించుకొంటే నిహపరములు గలుగు ॥ పల్లవి ॥

నీటి కడవలో చంద్రునీడ దృష్టాంత మయితే
నాటించి కర్మము దేహిఁ దగుల నేలా
సాటి ప్రతిబింబమైతే చైతన్యము రా నేల
మాటున నప్పటి నీ జన్మములు రా నేలా ॥ జీవుఁడు ॥

జగము కప్పచిప్పరజతభ్రాంతి వలెనైతే
నిగమము లీ యర్థము నిలుప నేలా
పగటున నసత్యము పనికిఁ దెచ్చుకో నేల
అగణితమైన సృష్ట్యాదులు రా నేలా ॥ జీవుండు ॥

చిన్మయపు బ్రహ్మము చిక్కించి మాయ గప్పితే
ననుపమ పరిశుద్ధ మనఁగ నేలా
యెనసి శ్రీవేంకటేశుఁ డితనినే శరణని
ఘనుఁడౌట గాక వట్టి కలఁక లేలా ॥ జీవుఁడు ॥ 29

జీవునికి ఈశ్వరునందిట్టి సంబంధము కలిగిన రీతులలో ననే
భావములలో కీర్తనలు వ్రాయఁబడినవి.

"నీయంతవాఁడనా నేను నేరములే మెంచేవు
యీయెడ నిరుహేతుకకృపఁ జూచు నన్నును ॥ పల్లవి ॥

నిరతి నిన్నెఱుఁగను నీవు నన్నెఱుఁగుదువు
ధర యాచకుఁడ నేను దాతవు నీవు
వరుస నీచుఁడ నేను వైకుంఠపతివి నీవు
నరుఁడ నేను నీవు నారాయణుఁడవు ॥ నీయంత ॥

సాపె నలసుఁడ నేను సర్వశక్తివి నీవు
ధీరుఁడవు నీ వతిదీనుఁడ నేను
కారుణ్యమూర్తివి నీవు కఠినచిత్తుఁడ నేను
మేరతో నీ వేలికవు మీ దాసుఁడ నేను ॥ నీయంత ॥

జననశీలుఁడ నేను జనకుఁడవు నీవు
ఘన వేదాంత నిధివి కర్మిని నేను
అనిశము శ్రీవేంకటాచలేంద్రుఁడవు నీవు
తనుల నీ సంకీర్తనపరుఁడ నేను ॥ నీయంత ॥ 308

"నిక్కము నీవు స్వతంత్రుఁడవు నే మాయా పరతంత్రుఁడను" 11
"ఏలిక బంటు వరుస కిది చెల్లునా" 91
"నీవు లోకేశ్వరుఁడవు నే మెల్లా నీ బంట్లము" 98
"భోగము నాయందు నీకు భోగివి నీవు" 137
"గట్టిగా నే నల్పుఁడను ఘనుఁడవు నీవు" 282
"పరతంత్రులు జీవులు బహుస్వతంత్రుఁడవు నీవు" 312
"నే నొక్క యణుమాత్రము నీవు మహద్రూపుఁడవు" 356
"నేర నేఁ బరతంత్రుఁడ నీవు స్వతంత్రుఁడవు" 356
"నే నీకు బంటను నీవు నా కేలికవు" 399
"పరమాత్ముఁడవు నీవు పరతంత్రుఁడ నేను" 427
"మగనికి నేప్రొద్దుఁ బ్రేమపు టాల నైనట్టు
పగటున నేలికెకు బంట నైనట్టు
నిగిడి యట్టే తండ్రికి నిజపుత్రుఁడ నైనట్టు
తగులాయ మైతిఁ జుమ్మీ దైవమా నీకు"
అన్నిటా భూమేలేవాని కరిగాఁప నైనట్టు

వున్నతి గురునికి శిష్యుఁడ నైనట్టు
కొన్న యజమానునికి కోరి దాసి నైనట్టు
పన్నిన లంకెనేఁ జుమ్మీ పరమాత్మనీకు ॥
పెంచుకొన్నవానికి పెంపుడుఁగుఱ్ఱ నైనట్టు
చంచుల దేవతకుఁ బూజరి నైనట్టు
యెంచఁగ శ్రీవేంకటేశ యెందుఁ జూచినా నేను
అంచితానుబంధిసుమ్మీ ఆదిమూర్తి నీకు ॥ 362

ఈశ్వరుఁడగు శ్రీమన్నారాయణుఁడు సమస్తమందును అంతర్యామియై యుండును.

"సర్వవ్యాపిన మాత్మానం క్షీరే సర్పిరివాన్వితమ్" ॥ శ్వే. 1-16

పాలలోని నెయ్యివలె పరమాత్మ సర్వజీవరాసులందును అంతర్యామియై యుండును.

"యోఽక్షరే సంచరన్ యస్యాక్షరం శరీరం।
ఏష సర్వభూతాంతరాత్మాఽ పహతపాప్మా।
దివ్యో దేవ ఏకో నారాయణః ॥ సుబాలోపనిషత్ - 7210.

ఏ పరమాత్మ, అక్షరుఁడగు జీవాత్మయందు అంతర్యామియై యుండునో, ఏ అట్టిపరమాత్మకు జీవాత్మ శరీరభూతుఁడై యుండునో, ఆ పరమాత్మ సమస్తభూతములకు నంతరాత్మయై, నిత్యనిరస్త దోషుఁడును వైకుంఠవాసియు, అసదృశుఁడు నగు శ్రీమన్నారాయణుఁ డనఁబడును.

ఈ యర్థమున ననేక కీర్తనలు గలవు.

"వేరొక్కటూ లేదు విశ్వమింతా నీ మహిమే
యేరీతి నీవే కలవు యితరము లేదు" ॥ పల్లవి ॥

తల్లివై రక్షింతువు తండ్రివై పోషింతువు
యిల్లాలివై మోహ మిత్తువు నాకు
నొల్లై పెరుగుదువు వొగిఁ బురాకృత మౌదు
యిల్లుముంగిలై వుందు వింతా నీ మహిమే ॥ వేరొక్క ॥

గురుఁడవై బోధింతువు కొడుకవై యీడేర్తువు
అరుదై నిధానమ వౌదు నీవే
దొరవై న న్నేలుదువు దూతవై పని సేతువు
యిరవైన సిరులిత్తు వింతా నీ మహిమే ॥ వేరొక్క ॥

దేవుఁడవై పూజ గొందు దిక్కు ప్రాణ మౌదువు
కావలసిన ట్టౌదు కామించినట్లు
శ్రీవేంకటేశ నీవే చిత్తములోపలనుండి
యీవల వైకుంఠ మిత్తు వింతా నీ మహిమే ॥ వేరొక్క ॥ 14

"కిమ్మల దేహానకు భోగించిన భోగము నీదె
నెమ్మది నంతర్యామివి నీవు గనక "—144.

"నాలోనే నీ వున్నాఁడవు న న్నేల భ్రమియించేవు"—293.

"హృదయములోపల నీ వున్నాఁడవు
యెఱుఁగని యర్థంబిచుక లేదు"—318

"భావింప నీ వొక్కఁడవే బహురూపాల నుండుదువు"—345.

"అంతరంగములో నున్న హరియే గతి గాక
చింతించి మొక్కితేఁ దానే చేకొని రక్షించును"—382

"పురుషోత్తమా అన్నిటిలో పూసలలో దారమవూ
వెరవెఱిఁగి ని న్నెపొద్దును సేవించఁగవలెఁ గాని"—385

"జగన్నాథ నీ కొక్కనికి శరణు చొచ్చితిమి కావఁగదే
అగపడి మాలో నున్నాఁడవుచు నానతి యిచ్చెను మాగురుఁడు"

భౌతిక శరీరము తనకు ప్రాణమైన జీవాత్మను వదలి మన లేదు. జీవాత్మ యీ దేహమును పోషించి కాపాడును. అటులనే ప్రాణమయమ జీవాత్మ సర్వాంతర్యామియగు శ్రీమన్నారాయణునకు భిన్నమైయుండలేదు. శ్రీమన్నారాయణుఁడు జీవాత్మకు ప్రాణమై యుండును. తన యిచ్ఛానుసారము శరీరభూతుఁడగు జీవాత్మని యందు శ్రీమన్నారాయణుఁడు క్రీడించును. అందువలననే "ప్రాణస్యప్రాణః", "నిత్యో నిత్యానాం, చేతనశ్చేతనానాం", అను నుడులు కలిగినవి. "పాత్రీకృతాః స్వీకృతాః" అనునట్లు శ్రీమన్నారాయణుఁడు జీవులను కాపాడి, హితమును గూర్చి, ఉద్ధరించు భారమును తానై వహించియున్నాఁడు. జీవునికి కర్తృత్వము లేనందువ శరణాగతే కర్తవ్యము. ఈ పరమరహస్యము, శ్రీ కృష్ణుని గీతలోఁ గల

"సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః"

అను శ్లోకము, విశిష్టాద్వైత మతమున మంత్రరాజమై శోభిల్లుచున్నది. ఈ యర్థమును విపులీకరించి పెక్కు కీర్తనలు వ్రాయఁబడినవి. "ప్రాణస్యప్రాణః" యనునర్థమున నీ క్రింది కీర్తనను గమనించుఁడు,

వేదాంతవిదులాల వివేకులాల
వోదితోడ నే మింక బుద్ధు లడిగే మయ్యా ॥ పల్లవి ॥

తిత్తిలోని కాఁపురపు దేహి నేను నా
చిత్తములోపలివాఁడు శ్రీవిభుఁడు
నొత్తుఁగా దాఁపరము పూర్వకర్మము
విత్తి విత్తి మొలపించీ వినరయ్యా ॥ వేదాంత ॥

పొదిఁ బంచభూతముల పుర మేలెను నేను
కదిసి న న్నేలేవాఁడు గదాధరుఁడు
యెదిట నా పై పొమ్ము లింద్రియములు
గుదిగొని మించీ నిదిగో చూడరయ్యా ॥ వేదాంత ॥

కొలఁదిజన్మమునకు గుఱి నేను
వెలయ నాకు గుఱి శ్రీవేంకటేశుఁడు
సులభపు నా గుణము సుజ్ఞానము
చెలరేఁగి చెలరేఁగి చిత్తగించవయ్యా ॥ వేదాంత ॥ 33

గీతార్థ మీక్రింది కీర్తనలో పొందింపఁబడినది.

"న మే భక్తః ప్రణస్యతి" యను మాట
అమోఘమై నీ వానతియ్యఁగా
రమారమణుఁడ రతి నీ దాసుల కెల్ల
సమో హి నితరవిచారము లేలా ॥

నాఁడు 'మామేకం శరణంవ్రజ' యనుమాట
పోఁడిమి దిక్కుల నీ వెప్పుడు చాటఁగా
నేఁడు నీ దాసులమై నెరవేరితిమి గాక
వేఁది పేఁడీ కర్మపువిధు లిఁక నేలా ॥

ఆల 'యోగక్షేమం వహామ్యహ' మ్మను మాట
అలరుచు తుదిపదమై వుండఁగా
నెలవై శ్రీవేంకటేశ నిన్నుఁ గొలిచిన మాకుఁ
గలిగె నీ కరుణ యే కథలు నేలా ॥ 45

"శరణాగతినే యెంచఁగ నిత్యులైరి గాక" 31

"అదిగాన యే యుపాయములు నే నొల్లక
కదిసి నీ శరణనేగతి గంటిని" 40

"నిపుణత హరి నే నిను శరణనుటె
తపములు జపములు ధర్మములు" 166

"ఏమిటాఁ బోరాదు దేహి కిందిరానాథుఁడే దిక్కు
ఆముకొ వితని శరణనుటే వుపాయము" 255

"కాదు వివేకము యిది కాదు యవివేకము
సోదించి నీ కే శరణు చొరవలెఁ గాని" 264

"తనమలిన మద్దము తాఁ దోముకొనునా
కనుఁగొనేటి యద్దము గలవాఁడు దోముఁ గాక
పనివడి నా దోషములు పాపుకొన శక్తుఁడనా
విను నాలోనుండిన నీవే పాపుట గాకా ॥

మహి వెఱ్ఱివాఁడు వెఱ్ఱిమాన మందు తాఁగొనునా
వహికెక్క మం దిచ్చేటి వైద్యుఁడు మానుపుఁ గాక
బహుచంచలుఁడను నా భక్తి నీ పైఁ బెట్టేనా
మహిమచేతను నీవే మరపుట గాకా ॥

ధరలోనఁ బెట్టుఁ జెట్టు తా నీరు వోసుకొనునా
బోరిఁ బెంచేవాఁడు నీరువోసి పెంచుఁ గాక
నిరతి శ్రీవేంకటేశ నేనే నన్నుఁ బోషించేనా
హరి నీవు పుట్టించితి వటు రక్షింతు గాకా ॥ 347

"నామస్మరణా దన్యోపాయం న హి పశ్యామో భవతరణే" అను నుడినిఁబోలి శ్రీ పెద తిరుమలాచార్యులు నామస్మరణ ప్రాధాన్యమును ఉపమలతో 281వ కీర్తనయందు దెలిపిరి. 89, 147, 184 మొదలగు కీర్తనలలోను చాటిరి. ముక్తిపొందుటకు అర్హుఁడైన వాని భాగవతలక్షణములను 408వ కీర్తనయందు నుడివిరి. యోగి లక్షణములను 332, 425 కీర్తనలందు పొందించిరి. శాంతిని గూర్చి 428వ కీర్తనయందు ముచ్చటించిరి. అటువలెనే యెఱుకను 81వ

కీర్తనలోఁ జిత్రించిరి. వీరవైష్ణవుని లక్షణములను 328వ కీర్తనలోఁ దెలిపి శ్రీహరియొక్క దాస్యము నిట్లు వర్ణించిరి.

"హరిదాసుఁ డగుటే యది తపము
పరమార్గములను ఫలమే లేదు"-145.

"దట్టపు నీ దాసానుదాసుఁడ నేను"-222.

"నీ దాసులపంచ నీడ నుండితేఁ జాలు"-229.

"సామాన నీ దాసులలో సహవాస మియ్యవే"-15.

కడపటి వాక్యము శ్రీమద్భాగవతములోని విదురుని వాక్యమును, "నీ పాదార్చకులతోడి నెయ్యము", తలఁపునకు తెచ్చుచున్నది. భాగవతులందు జాతిమత భేదము లేదని 205, 285వ కీర్తనలందు గలదు.

ఆచార్యులయొద్ద చక్రాంకిత మగుట యవసరమని వీరి యభిప్రాయముగాఁ దెలియుచున్నది.

"కాలిచితి నీ డాగులు మోచి"-2.

"జాడతో నీ ముద్ర నా భుజముల ధరించితి"-7.

"హరిముద్ర ధరించక అర్చించఁ బాత్రుఁడు గాఁడు"-113.

"యే రీతి భయభక్తి యెంత గలిగినాను
చేరి ముద్రాధారి గాక సిద్ధింపదు"-209

"మూవంక కర్మము దీర్చ ముద్రలే చాలు"-394.

ద్వయమంత్రమును 141వ కీర్తనయందును, చరమ శ్లోకమును 45వ కీర్తనయందును ప్రకాశింపించిరి.

## శ్రీరంగం రాగి రేకులు

శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులవారి సంకీర్తనలయందభిరుచి గల శ్రీయుత చెలికాని అన్నారావుగారు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఇటీవల 1963వ సంవత్సరమున శ్రీరంగం వెళ్ళిన సందర్భమున నచట కొన్ని రాగి రేకులపై తెలుఁగులిపిలో నన్నమాచార్యుల కీర్తన లున్నట్లు విని, తిరిగి పంపించు పద్ధతిపై నా రేకులను తనతో కూడ తిరుపతికి తెచ్చిరి. వానిని పరిశీలించి తగుచర్య గొనునట్లు అక్టోబరు నెలలో నన్ను నియమించిరి.

ఈ రాగి రేకులు 27×16 అంగుళముల దీర్ఘ చతురస్రములుగా నున్నవి. తలపైపున మధ్యభాగము పెంచి రంధ్రమువేసి యొకలావాటి కడియమున నైదు రేకులును, మఱొక కడియమున మూడు రేకులును చేర్చి కట్టఁబడి యున్నవి. అయిదు రేకులును 6,7,8,9,10 సంఖ్యలుగలిగి అన్నమాచార్యుల కీర్తనలని గుర్తింపఁబడినవి. మిగిలిన మూడు రేకులును 18,19,20 సంఖ్యలు గలిగి తిరుమలాచార్యుల కీర్తనలని గుర్తింపఁబడినవి. ఈ రేకులలోని లిపి తిరుపతిలోని సాధారణ రేకులలోని లిపిని బోలి యున్నను వ్రాయసకాని పిలి దోషము లనేకములు గలవు, ఢ, ద, క, ర, టా, టౌ, మి, మె, కృ, శ; అనునక్షరములు వ్యత్యస్తముగా గానవచ్చుచున్నవి. కొన్ని చోట్ల పద్యము లందలి యక్షరములు లోపించినవి. శ్రీ అన్నమాచార్యులవారి కీర్తనలు కొన్ని, శ్రీ తిరుమలాచార్యులవారి కీర్తనలు కొన్ని, యింతవరకుఁ బ్రకటింపఁబడనివి లభించినవి. మిగిలినవి ప్రకటితములైనవి. వాని వివరము లీ క్రింది పట్టికలో నొసఁగఁబడినవి.

అన్నమాచార్యుల కీర్తనలని గుర్తింపఁబడిన నయిదు రేకుల లోను, తిరుపతిలోని మొదటి నూరు రేకుల నుండి యుద్ధరింపఁబడిన కీర్తనలు 5వ సంపుటమునను, 11వ సంపుటమున మూడవ భాగమునను

ముద్రితము లైనవి కొన్నియును, 11వ సంపుటమున రెండవభాగవ
తాళపత్రములవంటి నిడుతేకులనుండి శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశ
గారిచే నుద్ధరింపఁబడి ముద్రితములైన కీర్తనలు కొన్నియును, క్రొ
కీర్తనలు కొన్నియును గలవు. తిరుమలాచార్యుల కీర్తనలని గు ర్తిం
బడిన మూడు తేకులందు వ్యత్యస్తములుగా నన్నమాచార్యుల కీ
లనుపేర 2వ సంపుటమున ముద్రింపఁబడిన తిరుమలాచార్యుల కీర్త
కొన్నియును, తిరుపతి సాధారణ తేకులందు ముద్రితముగాని తిరుమ
చార్యుల కీర్తనలు కొన్నియును, 7వ సంపుటమున ముద్రితము
యన్నమాచార్యుల కీర్తనలు కొన్నియును, క్రొత్త కీర్తనలు కొ
యును గలవు. 2వ సంపుటమునుండి అన్నమాచార్యుల కీర్త
సవరింపఁబడి 11వ సంపుటమున మూడవ భాగమునఁ బ్రకటింపఁబడి
అదే 2వ సంపుటమునఁగల తిరుమలాచార్యుల కీర్తనలను సవరిం
శ్రీరంగం తేకులలోని కీర్తన పాఠములతో సరిచూచి యీ సంపుటమ
నముద్రితములైన వానితోఁ జేర్చి ప్రకటించితిని ఇటుపై
సంపుటము ముద్రించునవసరములేదు.

# శ్రీరంగం రాగిరేకులలోని కీర్తనల వివరములు

| శ్రీరంగం రేకు సంఖ్య | కీర్తన సంఖ్య | కీర్తన మొదలు | తిరుపతి సంపుట సంఖ్య | కీర్తన సంఖ్య | గమనిక |
|---|---|---|---|---|---|
| 6 | 1 | అదె చూడు తిరువేంకటాద్రి | 5 | 130 | |
| | 2 | కడ లుడిపి నీరాడఁగా | 11-3 | 97 | పుట 281 |
| | 3 | వేసరితి మెట్ల నీవెంట | 5 | 134 | |
| | 4 | కూడులేక యాఁకటికి | 5 | 137 | |
| | 5 | కానరో కానరో మీరు | 5 | 140 | |
| | 6 | పాయపు మదముల బంధమా | 5 | 141 | |
| | 7 | కటకటా యిటు చేసె | 5 | 142 | |
| | 8 | ముచ్చుఁ గన్నతలి చేరి | 5 | 143 | |
| | 9 | సోగియునా మటియు | 5 | 145 | |
| | 10 | సకల శాస్త్రజ్ఞాన | 5 | 150 | |
| | 11 | కాకమటి యింతేల కలుగు | 5 | 152 | |
| | 12 | ఇతరులకు నిను నెఱుఁగ | 5 | 155 | |
| | 13 | లేదు బ్రహ్మవిద్యామహో | 5 | 157 | |
| | 14 | పుండు జీవులకెల్లఁ బుట్టక | 5 | 160 | |
| | 15 | కడగనుటే సౌఖ్యము గాక | 5 | 163 | |
| | 16 | ఆదిమునుల సిద్ధాంజన | 5 | 164 | |
| | 17 | ఆపన్నులపాలి దైవ | 5 | 169 | |
| | 18 | ఎచ్చోటి కేఁగిన యెప్పుడు | 5 | 176 | |
| | 19 | ఆదిపురుషా అఖిలాంత | 11-2 | 37 | పుట 187 |
| | 1 | ఎట్టివారికి బోధ ఇట్టి | 5 | 180 | నెల్ల పిట్టపాఠాంతరము |
| | 2 | పరుసము సోఁకియు బ్రదు | 5 | 183 | |
| | 3 | ఇంత సేసెఁటో దైవమింత | 5 | 185 | |
| | 4 | ఎన్ని బాధలఁ బెట్టి యేఁచె | 5 | 187 | |
| | 5 | చాల నొచ్చి సేయునట్టి జన్మ | 5 | 200 | |
| | 6 | అయ్యో మానుపఁ గదవయ్య | 5 | 203 | |

| శ్రీరంగం | | | తిరుపతి | | |
|---|---|---|---|---|---|
| రేకు సంఖ్య | కీర్తన సంఖ్య | కీర్తన మొదలు | సంపుట సంఖ్య | కీర్తన సంఖ్య | గమనిక |
| | 7 | ఏదియును లేని దేటి జన్మ | 5 | 204 | |
| | 8 | ఘనమనోరాజ్యసంగతి | 5 | 208 | |
| | 9 | జీవాత్ముని దీపముగాఁ జేసుక | ఈ | 453 | క్రొత్త కీ |
| | 10 | మరుపలరఁ జేరువైన మంచి | ఈ | 454 | ,, |
| | 11 | మంచం బెక్కిన పిమ్మట మరి | ఈ | 455 | ,, |
| | 12 | మానసిపండ్లు మూసిన | ఈ | 456 | ,, |
| | 13 | ఈ జీవునికి నేది గదపల | 11-2 | 56 | పుట 200 |
| | 14 | ఎన్నాళ్ళున్నా నిదే కదా | 11-2 | 59 | ,, 202 |
| | 15 | పాడైనయెరుకతో బంధ | 11.2 | 16 | ,, 172 |
| | 16 | దొడ్డుతామెరలోన గద్దివయసు | 11-2 | 36 | ,, 186 |
| | 17 | కటకట మీఁజీతివి కలికాలమా | 11-2 | 77 | ,, 214 |
| | 18 | చాలదా బ్రహ్మమిది సంకీ | 11-3 | 131 | ,, 304 |
| | 1 | ఒక్కఁడవె లోకాన కొరయఁడవు | 11-2 | 41 | ,, 189 |
| | 2 | విలువు నా మదిలోన నిజము | ఈ | 457 | క్రొత్త కీ |
| | 3 | కామక్రోధవికారజలపిధికి | ఈ | 458 | ,, |
| | 4 | ఏమి చెప్పేది దిందునేమి | ఈ | 459 | ,, |
| | 5 | అంటు కోకురో యమ్మలాలా | 11-2 | 19 | పుట 174 |
| | 6 | లోకము లోపల లూటిబెటు | 11-2 | 22 | ,, 176 |
| | 7 | పంతల దుఃఖపు జనులాల | 11-2 | 35 | ,, 185 |
| | 8 | ఇట్టె సంసారి కేదియు లేదా | 11-2 | 28 | ,, 179 |
| | 9 | కంటి నఖిలాంతక ర్తనధీశు | 11-2 | 58 | ,, 201 |
| | 10 | కొంచపడితి నొక కొన్నాళ్ళు | 11-2 | 17 | ,, 173 |
| | 11 | తనకేంటి యేతులిందరికోన | 11-2 | 18 | ,, 174 |
| | 12 | దురిత మృత్యువట దొంగలట | 11-2 | 40 | ,, 188 |
| | 13 | తల్లిఁ బాసి బిడ్డ లెల్ల | 11-2 | 31 | ,, 182 |
| | 14 | వాగె బయవు దైవపురాయా | 11-2 | 30 | ,, 182 |
| | 15 | ఎవ్వరుగల రెవ్వరికి | 11-2 | 49 | ,, 195 |

| శ్రీరంగం | | | తిరుపతి | | |
|---|---|---|---|---|---|
| రేకు సంఖ్య | కీర్తన సంఖ్య | కీర్తన మొదలు | సంపుట సంఖ్య | కీర్తన సంఖ్య | గమనిక |
| 8 | 17 | కనుఁగాక పుణ్యాలు కడఁబడె | 11-2 | 50 | ,, 196 |
| | 17 | నెరబిరుదిన్నిటాను నీ | 11-2 | 67 | ,, 208 |
| | 18 | ఇద్దరి జీవుఁడు కామధేనువు | 11-2 | 65 | ,, 206 |
| | 19 | కలుషపు చీకటిగలుగఁగ | 11-2 | 51 | ,, 197 |
| | 20 | త్వమేవ శరణం త్వమేవ శరణం | 11-2 | 33 | ,, 184 |
| 9 | 1 | కొండామూతము రారో | ఈ | 460 | క్రొత్త కీర్తన |
| | 2 | నారాయణ తే నమో నమో | 11-2 | 32 | పుట 183 |
| | 3 | మేలుకొనవే మేలుకొనవే | 11-2 | 21 | ,, 176 |
| | 4 | మొక్కరో మీరు మోసపోక | 11-2 | 62 | ,, 204 |
| | 5 | తవివిదానము గన్నవాఁకా | ఈ | 461 | క్రొత్త కీర్తన |
| | 6 | పాలదొంగవద్ద వచ్చి | 11-3 | 99 | పుట 283 |
| | 7 | ఎక్కుపకులజుఁడైన హీన | 11-3 | 108 | ,, 287 |
| | 8 | విడువదు తన్ను విడువజూపిన | ఈ | 462 | క్రొత్త కీర్తన |
| | 9 | నందనందన వేణునాద | 11-3 | 100 | పుట 283 |
| | 10 | వెలికి వెళ్ళుఁడు చలికి | 11-3 | 101 | ,, 284 |
| | 11 | ఎంత కాలమోకదా యీ | 11-3 | 104 | ,, 286 |
| | 12 | తెలిసినఁ దెలియుఁడు | 11-3 | 105 | ,, 287 |
| | 13 | మనసుఖము జీవుఁ డెఱుఁగ | ఈ | 463 | క్రొత్త కీర్తన |
| | 14 | వీఁడివో యిదె వింత దొంగ | 11-3 | 110 | పుట 290 |
| | 15 | జీవుఁ డెంతటివాఁడు చిత్త | 11-3 | 115 | ,, 293 |
| | 16 | ఏమిగల దిందు నెంత | 11-3 | 116 | ,, 294 |
| | 17 | సతతం శ్రీశం హితం | 5 | 107 | |
| 10 | 1 | కొంచెము మనము గనుఁగొన | 11-3 | 117 | పుట 294 |
| | 2 | చిరంతనుఁడు శ్రీవరుఁడు | 11-3 | 121 | ,, 297 |
| | 3 | ఇందరికి నభయంబు | 11-3 | 122 | ,, 298 |
| | 4 | చదివెఁబో ప్రాణి సకలము | 11-3 | 127 | ,, 301 |
| | 5 | ఎందుఁ జూచినఁ దనకు నిన్ని | 11-3 | 128 | ,, 302 |

శ్రీరంగం

తిరుపతి

| తేదీ సంఖ్య | కీర్తన సంఖ్య | కీర్తన మొదలు | సంపుట సంఖ్య | కీర్తన సంఖ్య | గమ |
|---|---|---|---|---|---|
| | 6 | ఎదుటి నిధానమ వెటు చూచి | 11-3 | 132 | ,, 3 |
| | 7 | దొరకునా యితని కృప | 11-3 | 146 | ,, 31 |
| | 8 | భోగీంద్రులును మీరు | 11-3 | 154 | ,, 3 |
| | 9 | కాలవిశేషమో లోకము | 5 | 63 | |
| | 10 | మః మచ్చరము లేక మనసు | 5 | 59 | |
| | 11 | పదిలము కోట పగవారు | 5 | 61 | |
| | 12 | ఈ విశ్వాసంబు ఎవ్వరికి | 5 | 64 | |
| | 13 | తన కర్మఫలం బింతక | 5 | 65 | |
| | 14 | ఈపాపమే కదా యిలయెల్ల | 5 | 66 | |
| | 15 | ఘోర విదారణ నారసింహ | 11-3 | 2 | పుట 21 |
| | 16 | పోరో పోరో యమ్మలాల | 11-3 | 7 | ,, 22 |
| | 17 | ఎందుఁ బొడమితిమో | 11-3 | 17 | ,, 22 |
| | 18 | అతిదుష్టుఁడనే నలసుఁడ | 11-3 | 12 | ,, 22 |
| | 19 | ఎంత చేసిన తనకేది తుద | 11-3 | 32 | ,, 23 |
| 18 | 1 | వెడవిచారాలు వద్దు విష్ణుండి | 2 | 383 | ,, ఈ |
| | 2 | ఎట్టిదో మీ మాయా విలాస | 7 | 59 | |
| | 3 | అతని నడుగరో చిత్రగుప్త | 7 | 60 | |
| | 4 | ఇటు లైతేఁ బుణ్యము నీకు | 7 | 63 | |
| | 5 | ఏదిగతి నే నొక్కఁడనే | 7 | 66 | |
| | 6 | ఇప్పుడే నే నొడఁబడ | 7 | 68 | |
| | 7 | ఎవ్వరికి నెవ్వ రయ్యేది | 7 | 72 | |
| | 8 | ఇటు నినుఁ దెలిసేఁగ | 7 | 71 | |
| | 9 | హరి నీ దాసుల భాగ్య మెంతని | 7 | 75 | |
| | 10 | దైవమా నీ వొకఁడవే దిక్కైన | 7 | 76 | |
| | 11 | చెప్పితేఁ జాసు వందురు | 7 | 78 | |
| | 12 | ఇటివాఁడవు సులభ మెట్లా | 7 | 77 | |
| | 13 | పరులకైతే నిదే పాపము | 7 | 82 | |

| శ్రీరంగం | | | తిరుపతి | | |
|---|---|---|---|---|---|
| రేకు సంఖ్య | కీర్తన సంఖ్య | కీర్తన మొదలు | సంపుట సంఖ్య | కీర్తన సంఖ్య | గమనిక |
| 18 | 14 | అతఁడు లోకోన్నతుఁడాది | 7 | 79 | |
| | 15 | ఆదినారాయణా నాకు | ఈ | 447 | క్రొత్త కీర్తన |
| | 16 | నీ వెంత నే నెంత నీకృప | ఈ | 448 | —,,— |
| | 17 | ఎట్టు మన్నించేవో యిటు | ఈ | 449 | —,,— |
| 19 | 1 | అందుకే పో నీపై నాన | 7 | 91 | |
| | 2 | అపరాధిని నే నైనాను | 7 | 92 | |
| | 3 | చెప్పవె నన్ను మన్నించి | 7 | 93 | |
| | 4 | నీ వెంత నే నెంత నేఁడు నా | 7 | 96 | |
| | 5 | పసులఁ గాచుట యెట్టు | 7 | 98 | |
| | 6 | నీవే దయదలఁచుక | 7 | 102 | |
| | 7 | ఎపుడూ నీ సేఁతలెల్ల | 7 | 99 | |
| | 8 | ఇంతకంటే మరి లేరు | 7 | 100 | |
| | 9 | తెలియరాదు నీ మాయ | 7 | 101 | |
| | 10 | షఱఁది యనుమ ధర్మ | 2 | 24 | |
| | 11 | నేము నీ కన్యలమా నీవు | 2 | 25 | |
| | 12 | రామచంద్ర రామభద్ర | 2 | 29 | |
| | 13 | ఏమి నడుగ నొల్ల హెచ్చు | 2 | 30 | |
| | 14 | నీ వాఁడనై నేను నిచ్చలు | 2 | 34 | |
| | 15 | ఇది నీకు నుపకార | ఈ | 32 | |
| | 16 | వెన్నల దొంగిలనాటి | 2 | 26 | + 6—32 |
| | 17 | శుభసూకరామయి | 2 | 47 | |
| | 18 | నేడే హరిసేవ లయితే | 2 | 65 | |
| | 19 | విన్నప మిది మే వేవేలకు | ఈ | 450 | క్రొత్త కీర్తన |
| 20 | 1 | గోవింద కేశవ నీకు | ఈ | 76 | —,,— |
| | 2 | శివసుంద మోహాల | 2 | 126 | |
| | 3 | అనుమ రావణునిసేవ | 2 | 164 | |
| | 4 | నమామ్యహం మానవసింహం | 2 | 166 | |

| శ్రీరంగం | | | తిరుపతి | | |
|---|---|---|---|---|---|
| రేకు సంఖ్య | కీర్తన సంఖ్య | కీర్తన మొదలు | సంపుట సంఖ్య | కీర్తన సంఖ్య | గమని |
| 20 | 5 | అచ్చుగా శ్రీహరి కింక | 2 | 173 | |
| | 6 | హరిదాసుల మహిమ లిదివో | ఈ | 451 | క్రొత్త |
| | 7 | చెల్లుబడి కల్ల లట చేచేత | ఈ | 188 | |
| | 8 | జనియించె నిదివో శ్రావణ | ఈ | 191 | |
| | 9 | నీవే నన్ను కరుణింతువు | ఈ | 202 | |
| | 10 | నన్ను నోచకొన నయ్యో | ఈ | 203 | |
| | 11 | మంచి వయసు కాలాన | ఈ | 204 | |
| | 12 | మిన్ను నేల మోచె నిట్టి | ఈ | 208 | |
| | 13 | అది ఎవ్వరికి గోర | ఈ | 212 | |
| | 14 | మేలుకో శృంగారరాయ | 2 | 224 | |
| | 15 | వైకుంఠపతి నన్ను వడి | 2 | 232 | |
| | 16 | వందేహం జగద్వల్లభం | 2 | 244 | |
| | 17 | ఇదే నీచిత్తము లేక నా | ఈ | 318 | |
| | 18 | బుద్ధి చెప్పఁగవచ్చె పురుషో | ఈ | 452 | క్రొత్త |

## రేకు పాఠములందలి రాగ భేదములు

| కీర్తన మొదలు | తిరుపతి | | శ్రీరంగం | |
|---|---|---|---|---|
| | సంఖ్య | రాగము | సంఖ్య | రాగ |
| | ఈ సంపు. | | రేకు 19 | |
| నేము నీ కన్యలమా | 19 | శుద్ధవసంతం | 11 | సౌరా |
| నీ వాఁడనై నేను | 28 | సాళంగనాట | 14 | సా |
| ఇది నీకు నుపకార | 32 | గుజ్జరి | 15 | |
| | | | రేకు 20 | |
| గోవింద కేశవ | 76 | బౌళి | 1 | గుండ |

| సంకీర్తన మొదలు | తిరుపతి సంఖ్య | రాగము | శ్రీరంగం సంఖ్య | రాగము |
|---|---|---|---|---|
| శిర సుండ మోకాల | 120 | లలిత | 2 | శంకరాభరణం |
| వైకుంఠపతి విన్ను | 223 | వరాళి | 15 | సామంతం |
| | | | ఱేకు 19 | |
| వెన్నలు దొంగిలునాటి | 20 | బౌళి | 16 | బౌళి |
| ,, సం. 6 కీ. | 32 | పాడి | | |
| సం. 11-2 | | | ఱేకు 8 | |
| తనకేఁటి యేకు లిఁ | 18 | నాట | 11 | కన్నడగౌళ |
| వాగె బలువు దైవపు | 30 | కాంబోది | 14 | రామక్రియ |
| కంటి నఖిలాండ | 58 | దేశాక్షి | 9 | భూపాళం |

మొదటి ఏడు కీర్తనలును తిరుమలాచార్యులవి. ఏడువది తిరుమలాచార్యుల కీర్తనే యైనను పొరబాటున నన్నమాచార్యుల కీర్తనలలో కలిసినది. కడపటి మూడు కీర్తనలును నన్నమాచార్యులవి. నిఘుఱేకులనుండి యుద్ధరింపఁబడినవి. ఏడవకీర్తన తిరుమలాచార్యుల కీర్తనగా బౌళిరాగముననున్నది. అదే కీర్తన యన్నమాచార్యుల కీర్తనగా పాడిరాగమున 106 ఱేకున 2వదిగా నున్నది.

భగవంతుని కైంకర్యమందేగాక, భాగవతులైన తాళ్ళపాకవారి గేయ రచనలను ప్రచురించుటయందును మిక్కిలి యాదరాభిమానములఁ జూపు తి. తి. దేవస్థాన ధర్మకర్తలు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, పేష్కారు, ముద్రాక్షరశాలాధికారియును స్మరణీయులు. వారి కృషికి శ్రీవేంకటేశ్వరుఁడు తోడ్పడుగాక.

తిరుపతి
1—1—64

ఇట్లు
పి. టి. జగన్నాథ రావు.

# శ్రీ అన్నమాచార్యులు — పురందరదాసులు

(ఈ క్రింద ఉదహరింపబడిన అధ్యాత్మ సంకీర్తన ఎవరిది అని నిర్ధారణ చేయుటకు
పురందరదాసుల కృతులను పరిశోధించుటలో లభించిన మఱికొన్ని అంశములను
ఇందు చేర్చి వ్రాయుట జరిగినది.)

—✱✱✱—

శ్రీ అన్నమాచార్యులును, పురందరదాసులును, క్రీ. శ. 15
శతాబ్దముయొక్క ఉత్తరార్థమున సమకాలికులైన భక్తులు, శ్రీఅన్నమ
చార్యులవారి భాష తెలుగు, భక్తి శృంగారరసభరితము, ఇష్టదైవమ
వేంకటేశ్వరుడు, శ్రీ పురందరదాసులవారి భాష కన్నడము, భ
వాత్సల్యపూరితము. ఇష్టదైవము బాలకృష్ణుడు. శ్రీ పురంద
దాసులు వేంకటేశ్వరస్వామి దర్శనార్థమై తిరుపతి కొండకు వచ్చినపుడ
శ్రీ అన్నమాచార్యులను కలిసికొని, భక్తితాత్పర్యముతో తమ తమ
కీర్తనలను పరస్పరము గానము చేసినట్లు వదంతికలదు. బాలకృష్ణ
సాక్షాత్కారము కలిగిన సందర్భమున తానుపాడిన "ముయ్యాక్కె
ముయ్యా తీరితు" అను కీర్తనను పురందరదాసులు అన్నమాచార్యులక
వినిపించెను. దాని ననుసరించి అన్నమాచార్యులు 'ముయికి ముయి
అను ప్రయోగమును క్రొత్తగా వాడిరి. 'నారాయణతే నమో నమో
అను కీర్తనను అన్నమాచార్యులు పాడగా పురందరదాసులు భక్తిపార
వశ్యమున ఆ కీర్తనను తానును పాడెను. ఈ కీర్తన అన్నమాచార్యుల
కీర్తనలందును, పురందరదాసుల కృతులందును చిఱుమార్పులతోనున్నది

దాసర కృతిగళు అను పురందరదాసులవారి కీర్తనలు
(బెంగుళూరు ముద్రణము) మొదటి భాగమందు 70వ కీర్తనగా
వెలువడిన పాఠము ఈ క్రింద ఈబడినది. * ఈ గుర్తు శ్రీ అన్నమా
చార్యుల కీర్తనల 11వ సంపుటములోని 2వ భాగమునగల 32వ
కీర్తనలోని పాఠ భేదములను తెల్పును. ‡ ఈ గుర్తు అన్నమాచార్యుల

ఉత్సవ కీర్తనల పుస్తకములో 4వ కీర్తనలోని పాఠభేదములను తెల్పును.

పీలు రాగం — ఆది తాళ

* పాడిరాగము.

నారాయణతే నమో నమో
భవ నారద సన్నుత నమో నమో ॥ పల్లవి ॥

(*భవ అనుపదము లేదు)
మురహర నగధర ముకుంద మాధవ
* భవహర
గరుడగమన పంకజనాభ
పరమపురుష భవభంజన కేశవ
* భవబంధ విమోచన
‡ భవభంజనతే నమో
నరహరి శరీర నమో నమో ॥

* ‡ మృగ
జలధిశయన రవిచంద్ర విలోచన
జలరుహభవనుత చరణయుగ
బలి భంజన గోవర్ధన వల్లభ
* బలిబంధన గోపవధూ వల్లభ
‡ బలిబంధన గోవర్ధన వల్లభ
నళినోదరతే నమో నమో ॥

ఆదిదేవ సకలాగమపూజిత
యాదవకుల మోహనరూప
వేదోద్ధార శ్రీ వేంకటనాయక

* వేదోద్ధార శ్రీ
‡ వేదోద్ధార తిరు

పురందరవిఠలతే నమో నమో ॥

*‡ నాదప్రియ

* ఈ గుర్తుగల అన్నమాచార్యుల కీర్తనలోని పాఠభేదము సరియైనవి. రాగము తాళము చెప్పబడి పురందరదాసులవారి కృతులలి సున్నను, యతి ప్రాసల పోకడలవలనను, మూడవ చరణము మూడవ పాదమున స్వామికిగల అంకితమువలనను ఈ కీర్త శ్రీ అన్నమాచార్యులవారిదేనని చెప్పదగియున్నది. పల్లవిలో రెండవ పాదమునందు తొలుతగల 'భవ' శబ్దమువలన ప్రాసభం మగుచున్నది అటువలెనే కట్టకడపటి పాదమందు "పురందరవిఠల యనుటవలనను ప్రాసభంగమగుచున్నది. భక్తిపారవశ్యమున ఈ కీర్తనను పురందరదాసులవారు చిఱుమార్పులతో పాడియుండవచ్చు విన్నవారు దానిని ఆయన కృతులందు చేర్చియుందురు. ఈ కీర్త యొక్క పరమప్రయోజనము సంకీర్తనమే గనుక బాధలేదు.

11వ సంపుటమున పీఠికయందు శ్రీ రాళ్ళపల్లి అనంతకృ శర్మగారిట్లు వ్రాసియున్నారు. "నేఁటికిని దక్షిణదేశమందలి హ భజన సంప్రదాయమున "తోడయ మంగళం" అనఁబడు తొ పాటలలో నొక్కటిగా సర్వత్రవ్యాప్తిలోనున్న 'నారాయణతే నమ నమో' అను సంకీర్తన మనకీ నిడురేకులలోనే దొరకినది, రాగమ మాత్రము మారినది. రేకులలో దీనిది పాడిరాగము, వ్యవహారములో ఇప్పుడిది మధ్యమావతి".

## 2, జడ్డక్కరముల విఱుపులు

సంస్కృత సంయుక్తాక్షరములు తెలుగు, కన్నడము అరవము అను ద్రావిడభాషలలోనికి విఱిగి పలుకబడుచున్నవి. అటువంటి విఱుపుగల పదములను అన్నమాచార్యులు తెలుగులోను పురందరదాసులవారు కన్నడములోను వాడియున్నారు. వీరిరువురి రచనలందునుగల సంయుక్తాక్షర విగ్రహమునందనేక పోలికలున్నవి. ఆకాలముననట్టి యాచారముండియుండవచ్చును. పిమ్మట కాలమున నారూపములు వాడుకలో మృగ్యములగుచుండినవి.

### శ్రీ అన్నమాచార్యుల ప్రయోగములు।

| | |
|---|---|
| అద్దమరాతిరి | 12 సం-1కీ |
| అరుహావు | 19-407 |
| అరుహాలము | 13-18 |
| ఆతుమ | 19-474; 14-164; 8-104/261 |
| దరిశన (దరిసెన) | 9-106 |
| రాతిరి | 8-264, 19-182, 221, 348, 412 |
| లకిమమ్మ | 12-8, 19-206, 471 |
| సుక్కురారము | 14-153 |
| సూరియుడు | 12-169 |
| చనుమానాట | 19-117 |
| విరుహేతుకాన | 7-234 |
| బాలకిసువరాయ | 12-15 |
| మూరితి | 7-237, 19-107, 385 |
| రుకిమిణి | 12-18, 19-244 |
| హరుషించు | 12-159 |

శ్రీ పురందరదాసులవారి ప్రయోగములు:

| | |
|---|---|
| చిమమయరూప | 2 భాగము-28 కీ. |
| దరుశన | 2-92 |
| పదుమనాభ | 1-81, 2-106 |
| పదుమజాంత | 1-92 |
| పదుమాక్ష | 2-42 |
| ముకుతీశ | 2-78, 146 |
| భకుతి | 2-27. 37, 92, 181 |
| భకుత | 2-79 |
| మూరితి | 1-253. 254, 291, 296, 2-<br>62, 71, 76, 101, 159. |
| యుకుతి | 2-146 |
| రుకుమిణి | 1-71, 94 |
| రుకుమాంగద | 1-265 |
| లకుమి | 2-34, 64, 102, 108, 111 |
| షడురసాన్నవ | 1-296 |

వీరికి పిమ్మటకాలాన నుండిన క్షేత్రయ్య:

| | |
|---|---|
| అద్దనురాతిరి | స్వీ-63 |
| తీపరము | పర-20 |
| రాతిరి | స్వీ-2 |

అని మూడు పదములను మాత్రమే ముచ్చటగా ప్రయోగించెను.

3. భావసామ్యము.

కొంత కాలముక్రిందట శ్రీ విస్సా అప్పారావుగారు ఒక వ్యాస
నందు పురందరదాసులకును, క్షేత్రయ్యకునుగల పోకడలోని సామ్య
విట్లుదహరించిరి.

"గంధము కస్తూరిపునుగు-చందదింద పూసికొందురు
మందహాస దిందబంధు-ఇందిరేశను
సింధుశయన తాబందు-మందిరదొళగె పొక్క-
సందుగొందుగళ హుడికి-సరసవాడిపోదనమ్మ"-పురందరదాసు

గంధము కస్తూరిపునుగు-అందముగా పూసికొని
మందహాసముతోవచ్చి-ఇందిరేశుడు
సింధుశయనుడువచ్చి-మందిరములోజొచ్చి
సందుగొందులువెదకి-సరసమాడి పోయెనమ్మ ॥

—తెలుగు అనువాదము.

ఇట్టి భావమునే శృంగారరసముతో క్షేత్రయ్య యీక్రింది విధముగా రచించిరి.

"పట్టపగలు-వాడువచ్చి
బలుదిట్టడయి, నా-యిల్లుచొచ్చినా
డట్టెనన్ను-చెట్టబట్టి కౌగిలించి
గట్టిగా నామోని-గంటుచేసిపోయె"  —క్షేత్రయ్య-పర-19

శ్రీ అన్నమాచార్యుల శృంగార రచనలందు ఇటువంటిభావ సామ్యము ఈక్రింది పాఠమందుగలదు.

"పడుచు గుబ్బెత-పరపుపై పోక
ముడిగొంగు నిద్ర-ముంపునను
వడియుదావద్ద-బవళించినట్టి
తొడుకు దొంగవచ్చె-దోబూచి"—అన్నమయ్య-12 సం-226 కీ

## 4. కన్నడపద ప్రయోగము

"ముయికిముయి" అని శ్రీ అన్నమాచార్యులు తమ కీర్తనలందు ప్రయోగించియున్నారు. ఇది కన్నడభాషకు చెందిన పదము.

కన్నడమందు "ముయిగెముయి" అందురు. ముయి అనుపదమునకు ప్రతీకారము, ప్రతి కృతి, ప్రతి క్రియ మాఱుచేఁత (Requital, Retaliation) అని అర్థము ముయిగెముయి అనునపుడు మాఱుకుమాఱు (Tit for Tat), దెబ్బకు దెబ్బ అని అర్థము. ముయిగెముయి అనున వ్యావహారిక భాషయందు "ముయ్యక్కెముయ్య" అయినది. తెలుగునందు ముయికి ముయి అయినది.

శ్రీ పురందరదాసులవారు కన్నడభాషయందు ముయ్యకె ముయ్య అని ఒక కీర్తనలో ప్రయోగించియున్నారు.

పంతువరాళిరాగ-చాపుతాళ

ముయ్యక్కె ముయ్య తీరితు। జగ
దయ్య। విజయసహాయ। పండరిరాయ॥ ॥ పల్లవి ॥

సణ్ణవనెందు నా నీరు తారెందరె
బెణ్ణెగళ్ళ! కృష్ణ। మరుళుమాడి
చిన్నద గిండిలి నీర తందిత్తరె, నిన్న
కణ్ణుకాణదె నా కాణదె పండరిరాయ॥ ॥ ము ॥

ఎన్న పెసరుమాడి సూళిగె కంకణ
వన్ను నీనెకొట్టు, నిజవమాడి
ఎన్న పిడిసి పరమభండన్నమాడి
నిన్న ముయ్యకె ముయ్య తీరిసికొండయ్య॥ ॥ ము ॥

భక్తవత్సలనెంబ బిరుదు బేకాదరె
భక్తరాధీన నాగిర బేడలె
యుక్తియల నిన్నంథదేర నాకాణె
ముక్తీశ పురందరవిఠల। పండరిరాయ॥ ॥ ము ॥

## ఆంధ్రానువాదము

ముయికి ముయి తీరింది। జగ
న్మయ। విజయసహాయ। పండరిరాయ॥ ॥పల్లవి॥

తిన్నవివాదవని నే నీరుతెమ్మంటే
వెన్నదొంగ। కృష్ణ। మరులుకొలిపి
చిన్నిదపుగిండిని నీరు తెచ్చిచ్చితే, నిన్ను
కన్నుగానక నే మొట్టితి, పండరిరాయ॥ ॥ము॥

నా పేరుకొని నీవే నర్తకికి
నీ పేరులు ఇచ్చి ఋజువుచేసి.
నాపై దూఱువేసి, శిక్షించి
తోపె। ముయికిముయితీర్చుకొంటినయ్య॥ ॥ము॥

భక్తవత్సలుడను బిరుదుకోంటే
భక్తపరాధీనుడవుకావద్దా?
యుక్తిలో నీ యంత దేవుని నేగాన
ముక్తీశ పురందరవిఠల। పండరిరాయ॥ ॥ము॥

ఈ కీర్తనకు సంబంధించిన గాధ తెలిసినచో ముయికిముయి యొక్క ప్రయోగము బోధపడగలదు, ఒకనాడు పురందరదాసుల వారు వేకువజామున లేచి మలవిసర్జనమునకు బహిర్దేశమునకు బోనుద్యుక్తులై శిష్యుని చెంబుతో నీళ్ళు తెమ్మనెను. అపుడు బాలకృష్ణుడు పూజాగృహమందుండు బంగారు (చిన్న) కలశముతో నీరుతెచ్చి దాసులవారికందిచ్చెను. దాసులవారు కోపగించుకొని, తనకు నీరందిచ్చినవారెవరని మబ్బులో చూడక, ఆ బంగారు గిండితో నా బాలుని తలపై మొట్టెను, బాలుడంతర్ధానమయ్యెను. విచారించి తన శిష్యులెవ్వరును తనకు నీళ్ళు ఇవ్వలేదని తెలిసికొని ఆ వచ్చిన బాలరూపము శ్రీ కృష్ణునిదేయని భావించి పరిపరివిధముల దుఃఖించెను.

ఇంతలో పండరంగపురమున విఠలుని దేవాలయమున స్వా
పై నుండు సొమ్ములు కొన్ని మాయమైనవని పూజారులు
అధికారులకు విన్నవించిరి. స్వామి సన్నిధిలో భక్తులందరుక
యుండగా దేవదాసి సర్వాభరణాలంకృతయై నాట్యము చేయవచ్చె
పోయిన ఆభరణములు ఆమెపై నుండుట పూజారులుగమనించి
ఆమెను అధికారులు విచారించిరి. ఆమె ఆ యాభరణములను శ్రీ పు
దరదాసులవారే స్వయముగా తన యింటికి వచ్చి యిచ్చిరని చెప్పె
అధికారులు శ్రీపురంధరదాసులవారిని పిలిపించి, వారిపై నేరారోపణ
చేసి, స్వామి సన్నధిలోగల ఒక స్తంభమునకు పెడరెక్కలు వి
గట్టియుంచిరి. ఒకభక్తుడే ఇట్టిదుశ్చర్యకు పాలుపడినాడేయని ఆయ
ప్రజలందరును తండోపతండములుగా నా దాసులవారిని చూడవచ్చి
తనకేమియును తెలియదని చెప్పి దాసులవారు స్వామిని ధ్యానించుకొ
చుండెను. ప్రజలందరి సమక్షమున గర్భగుడినుండి యశరీరవా
"పురందరదాసు నాకు ప్రియమైన భక్తుడు, అతనిని పరీక్షింప నెంచి
ఈపనిని చేసితిని. అతను నిరపరాధి" అని వినబడెను. ఆ సంద
మున శ్రీ పురందరదాసులవారు ఈ కీర్తన పాడిరి. ఇచ్చట ముం
ముయి అనగా దెబ్బకు దెబ్బ అని అర్థము. మారుకు మారు అని
ననదగును.

శ్రీ అన్నమాచార్యులవారీ క్రిందివిధముగా "ముయికిము
యను దానిని ప్రయోగించియున్నారు.

"మొక్కలాన ముయికిని ముయివంటిది వలపు" 14-1
"మోసపోనివారయితే ముయికిముయి సేతురు" 14-2
"మొకమొకమెదుటనె ముయికి ముయాయ" 15-
"ముట్టితేనే ముయివో నీ మొక్కులు" 15-1
"ముంచిన పలుసోకులె ముయికిముయి" 15-1
"ముట్టితేనే ముయిముచ్చటలూ" 15-2
"ముయికి ముయిగా విన్నుబోగదేమయ్యా" 19-1

వీనియందు సారస్వవిరూపణమునకంటే పదప్రయోగోత్సాహము మెండుగా నున్నట్లు తోచుచున్నది. శ్రీ అన్నమాచార్యులవారి కీర్తనలందు నాయిక భక్తురాలు. నాయకుడు ఏమొనరించినను భక్తురాలైన నాయిక సహించునేకాని ప్రతీకారము చేయ నొల్లదు. పీడెమిచ్చుట, తమ్మనుగొనుట వంటివి ముయికి ముయి యను ప్రయోగమునకు తగిన సందర్భ ఔచిత్యము గలవిగావేమో? మారుకు మారు అనుప్రయోగము సవ్యముగానున్నది.

"మారుకుమారు సేయ మఱచి నీవంతలోనే" 12-170

"మారుకుమారు నిన్నంటే మరి యేమినేసేవు" 8-47

"పొంకమై మారుకుమారు పూఁచి కుమ్మరించినటి
వంకలమాటలేకావా వలపు పుట్టించెను". 19-322

ఇటువంటి పటులలో ముయికి ముయి సరిగా అతుకగలదు. లేక మరేభావమున నీ పదమును ప్రయోగించిరో తెలిసికొనవలసి యున్నది.

శ్రీ తాళ్ళపాక అన్నామాచార్యుల మనుమడు చిన్న తిరుమలాచార్యులు ముయికిముయి అని ప్రయోగించక మారుకుమారు అనియే ప్రయోగించి ఆ ప్రయోగమునకుగల యథార్ధ స్వరూపమును తెలియ పరచెను.

అటువంటివారికి నీ వప్పుడే తలతువు.

అటునిటు నిన్నుఁబొలార్చీనా యేమి ॥ ప ॥

గుట్టున మొగలిరేకు కొమ్మపయ్యెదపై వేయ
పుట్టచెండు పుచ్చుకొని పొలిఁతివేసె
అట్టె నీచేతకుఁ జేత ఆపెనేసె నావలెనే
దట్టించకనీపై దయదలఁచీనా యేమి ॥ అటు ॥

మెత్తని తామెరపువ్వు మెలుఁతపై నీవు వేయ
బొత్తుగాఁ బాదపుటందెఁ బొలిఁతివేసె
మత్తిలియాపె మారుకుమారునేసె నావలెనే
బత్తినేసి నిన్నూరకె పాటించీనా యేమి ॥ అటు ॥

యించుక దగ్గరి నీ వేఁతముచెప్పఁబోతే
లంచముగా నీకుఁదమ్ములము వెట్టెను
నించి శ్రీవేంకటనాథ నిన్నుఁగూడె నావలెనే
మంచి తనమునఁగూడి మన్నించీనా యేమి ॥ అటు ॥

సం॥ 16 కీ 103 శృం

చేతకుచేత! మారుకు మారు అని ప్రయోగించిరేగాని ముం
ముయిఅనలేదు. ఈ యర్థమున నొక మోటు సామెతవాడుకలో మున్న
"తమలపాకుతో తానొకటంటే, తలుపు చెక్కతోనే నొకటంటి"
కోపముతో ప్రతీకారముచేయు సందర్భములందు ఔచిత్యముండును.

శ్రీరస్తు
శ్రీమతే రామానుజాయనమః
శ్రీ తాళ్లపాక

# పెద తిరుమలాచార్యుల అధ్యాత్మ సంకీర్తనలు

"శాలివాహన శక వరుషంబులు ౧౪౨౪ అగు నేఁటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ౧౨ మొదలుగాను తాళ్ళపాక అన్నమాచార్యులుంగారు తమ కొమారుఁడు తిరుమలాచార్యు ననుదిన మొక్క సంకీర్తన శ్రీ వేంకటేశ్వరునకు అంకితం చేసి చెప్పుమనఁగాను విన్నపము చేసిన సంకీర్తనలు." (అన్నమాచార్యులు పరమపదించిన నాఁటి నుండి తిరుమలాచార్యులు చెప్పిన కీర్తనలు.)

1-వ రేకు దేవగాంధారి

అందులకుఁగాదు నిన్నడిగేది
ముందరి పనులకే మొక్కేఁ గాని ॥ పల్లవి ॥

సకలలోకములకు స్వామివైన నీవు
వొకని నన్నేల లేక వొల్ల ననేవా
[1]మొకరివై భూమెల్ల [2]మోచి యుండిన నీవు
అకట నాపరబారా లాఁప ననేవా ॥ అందు ॥

పలుజీవులకు నెల్ల ప్రాణమవైన నీవు
వొలసి నాలో నుండ నొల్ల ననేవా
కలిగి [3]బ్రహ్మాదులను కని పెంచిన నీవు
పిలుచనైన నన్నుఁ బెంచ ననేవా ॥ అందు ॥

---

రాగిరేకులందలి పాఠమునకు తే. పా. అను సంకేతమీఁబడినది.
1. తే. పా. మొకరి = జలసూకరము.
2. తే. పా. — మోఁచి,
3. తే. పా. — బ్రహ్మాదులను

వరుస నందరికిని వరదుండవైన నీవు
యిరవై వరము నాకు నియ్య వనేవా
యెరవు లేక శ్రీ వేంకటేశ నాకు నిహమెల్ల
కరుణతో నిచ్చితివి కడమలు గలవా ॥ అందు ॥ 1

గుండక్రియ

నీవే ఘనుండవు నే నొక దేహిని
యేవలం గాచుట యెన్నిక నీకు ॥ పల్లవి ॥

మొక్కినం దీరును [1]మోచిన తప్పులు, అని
మొక్కెద నీ పాదములకు నిదే
చిక్కినవారపై చేరి దయ గలుగు, అని
చిక్కితి నిటు నీ చేతికి నేను ॥ నీవే ॥

చెప్పినం బాయును నేసిన పాపము, అని
చెప్పెద నా దుష్టచేఁత లివే
యెప్పుడు చనవరి యెంగిలి దిన్నను
చిప్పిలుం బ్రసాద జీవిని నేను ॥ నీవే ॥

కొలిచిన పతి చేకొని రక్షించును అని
కొలిచితి నీ డాగులు మోచి
యెలమి శ్రీ వేంకటేశ్వర నే నీకు
బలువగు సూత్రపు ప్రతిమను నేను ॥ నీవే ॥ 2

బేళ

కరుణించి నీవు గాంగాం గాచితివి గాక
శరణని విన్నవించ సంగతులా నాకు ॥ పల్లవి ॥

1. తే. పా. – మోఁచిన

దిట్టనై నేఁ జేసిన దిమ్మరిచేఁతలకును
[1]జట్టిగా నీ నరకాలు చాలునా నాకు
పుట్టిన నా జన్మములు పొసఁగఁగ వ్రాయఁబోతే
అట్టె వనముల తాటి [2]యాకు లెల్లాఁ జాలునా ॥ కరు ॥

కదిసి నే నాడేటి కల్ల లెంచి చూచితేను
మొదల యీ భూమియైనా మోచునా నన్ను
అదన నే నాచరించే అనాచారపు టెంగిలి
నదులజలాలు పావనము [3]సేయఁగలవా ॥ కరు ॥

తొలుత నేఁ దలఁచిన ద్రోహాలకు మాఁకు లెల్లా
యిలఁ గొఱ్ఱులు సేసినా యిందుఁ బాయునా
అలరి మరి దిక్కు లేరని శ్రీ వేంకటేశ్వర
తెలిసి నీవే నాకు దిక్కై కాచితివి ॥ కరు ॥ 3

## మంగళ కౌశిక

ఈ దేహికి నింకొను
సాదించిన సకలము జయము ॥ పల్లవి ॥

ఏది తుద యెన్నఁడు ముగుసును
ఆదికి ననాది హరిమాయ
సాదించి సుజ్ఞాని యైతే
యీదెస వెదకిన యిహమె పరమూ ॥ ఈదే ॥

బలిమేది భవములఁ బాయఁగ
కలిగి నల్లెల్లాఁ గర్మంబు
నిలుకడలో నిర్మలుఁడైతే
వలసిన చోటనే వాఁడికి సుఖము ॥ ఈదే ॥

1. తే. పా. — జట్టిగా యీ
2. తే. పా. — యాఁకు
3. తే. పా. — కాయ

తని వేది తగుభోగములకు
తనలోపలనే దైవికము
చనవుననూ శరణు చొచ్చితే
వెనుకొనె నిదె శ్రీ వేంకట విభుఁడు ॥ ఈదే ॥

గు జ్జ రి

బలవంతుఁడవు నీవు పట్టినదే యీదేరును
యిల మీ దాసుఁడ నైతి యిఁకఁబోదు సుమ్మీ ॥ పల్లవి ॥

స్వామి నాలోని చంచల గుణము లివి
యేమీ మానవు యెంతైనాను
నీ మాయ మహిమో నీకుఁ బరాకైనదో
నా మనసులోఁ గొంత నలుసున్నదో ॥ బల ॥

దేవా పంచేంద్రియాలు తీదీపులసుఁ బెట్టే
నీవే నా యెదలోను నిండుకుండఁగా
యీవేళఁ దరిగాదో యిది నీ వినోదమో
నా వొళ్లి మంద బుద్ధి నయ మియ్యదో ॥ బల ॥

అప్పా నేఁ దొల్లి అజ్ఞాని నైనదే
తప్పా నేఁడు గావ తగదా నన్ను
చెప్పే నామాట విను శ్రీ వేంకటేశ్వర నీకు
వొప్పినదే యాత్మ వొల్ల ననరాదు ॥ బల ॥ 5

బౌ ళి

అయ్యో యేమరి నే నాఁ దప్పు దేమై వుంటినో
అయ్యెడ నీ దాసి నైతే ఆదరింతుగా ॥ పల్లవి ॥

అల్లనాఁడు బాలుఁడవై అవుఁగాచేవేళ
చిల్లర దూడనైతే చేరి కాతువుగా
వల్లెగా విటుఁడవై రేపల్లెలో నందే నాఁడు
గొల్లెత నయినా నన్ను కూడుకొందుగా ॥ అయ్యో ॥

మేలిమి రామావతారవేళ రాయి రప్పనైనా
తాలు మోపి బదికించి కాతువుగా
వాలి సుగ్రీవులవద్ద వానరమై వుండినాను
యేలి నన్నుఁ బసిగొని యీడేర్తువుగా ॥ అయ్యో ॥

వారిధిలో మచ్చ కూర్మావతారములైన నాఁడు
నీరులో జంతువునైనా నీవు గాతువుగా
యీరీతి శ్రీ వేంకటేశ యేలితివి నన్ను నిట్టే
మోరతోపున నిన్నాళ్ళు మోసపోతిఁగా ॥ అయ్యో ॥ 6

సాళంగనాట

ఎక్కడి పురాకృతము యేమి సేసీని
యెక్కడా బలువు నీ బంట్లైట్టుండినాఁ జెల్లును ॥ పల్లవి ॥

నీ వల్లఁ బుట్టెను బ్రహ్మ నీవు సేసినదే మాయ
భావించి నీ కుక్షిలోనే బ్రహ్మాండాలూ
కావింప నీ వేలికవు కమ్మని వట్టోఁ జనులు
దైవమా యిది యెఱిఁగి నీ దాసుఁడ నేనైతిని ॥ ఎక్కడి ॥

భూమి నీ దేవులు నీవు పుట్టించిన దమృతము
శ్రీమంతుఁడ విన్నిటా నీ సేసినట్టవును
యేమిటివాఁడు యముఁడు యెక్కడి మృత్యువు మరి
సామజ వరద మీ శరణు చొచ్చితిని ॥ ఎక్కడ ॥

ఏడఁ జూచినా నీ దాసు లెక్కడాఁ జెడుట లేదు
యీడు లేదు శ్రీ వేంకటేశ నీకును
యేడ విధి యేడ స్వర్గ మెక్కడిది నరకము
జాడతో నీముద్ర నా భుజముల ధరించితి ॥ ఎక్కడి ॥ 7

2-వ రేకు మాళవిగౌళ

కర్మ మంటా మాకు మాయ గప్పేవు గాక
కర్మము ధర్మము నీ కల్పితమే కాదా ॥పల్లవి॥

బ్రతుకు మంటేఁ జచ్చినపరీక్షిత్తు బ్రతుకఁడా
మతి నారాయణాస్త్రము మానుమంటే మానదా
కతలుగా జలధులు కమ్మంటే రాళ్ళు గావా
యితవు నీకు నైతే యేపని యైనా నౌను ॥కర్మ॥

మలసి బ్రహ్మ మాయకు మారుమాయ [1] సేయవా
అల ద్రౌపదికిఁ జీర లక్షయ మంటేఁ గావా
కులగిరులు నేలతో కుంగు మంటేఁ గుంగవా
యిల నీకు వలసితే యేపనియైనా నౌను ॥కర్మ॥

యిట్టిది విధి యనరా దిది యొఁ గా దనరాదు
పట్టి నీవు దలఁచినయ ట్లౌఁగాన
యిట్టే శ్రీ వేంకటేశ యిందరిలోననుఁ గావు
యెట్టు నీకు వలసిన యేపనియైనా నౌను ॥కర్మ॥

సాళంగనాట

అట్టివాఁడఁ గనకనే హరి నీదాసుఁడ నైతి
వొట్టిన యపరాధము లొడ్డించుకో వళమా. ॥పల్ల॥

యెన్ని నేరాలైనఁ జేసి యేమిటాఁ దీరని తప్పు
వున్నతి నీ లెంక నైతే వూరకె పోవు
పన్ని పగనేసి వచ్చి బలవంతుని మరుఁగు
తన్ను దానే చొచ్చితేను దక్కిపోవుఁ బసులా ॥అ॥

---

1. కాయవా.

వొడ్డిన సొమ్మెల్లాఁ దిని వూనిన ఋణమునకు
[1]బిడ్డపేరు వెట్టితేను బీతి వాసును
అడ్డమై జగడగాని ఆడరానిమాట లాడి
ముడ్డిమీది కెత్తుకొని మొక్కితేనే పోవును ॥ అట్టి ॥

పాపమే కూడుగ నుండి పట్టి నారా యంటేను
చేపట్టి వైకుంఠ మిచ్చి చేరి కాచితి
యేపున శ్రీ వేంకటేశ యిదీ వినే వో నేను
మూఁపున నీ యచ్చు మోచి ముందర నిలిచితి ॥ అట్టి ॥ 9

గుజ్జరి

ఇన్ని యుపాయము లింక నేడ కెక్కు శ్రీహరి
పన్ని నీ [2]మఱఁగు చొచ్చి పాయకుండీఁ గాక ॥ పల్లవి ॥

అనంతకోటి జన్మములందుఁ జేసినపాపములు
మొనసి నే నొకజన్మమున నీఁగినా
ననిచి కర్మానుష్ఠానము నేఁడు సేయఁబోతే
పనివడి ముంతనీట బడబాగ్ని ఆరునా ॥ ఇన్ని ॥

పెక్కు కవిలెలవ్రాఁత కుంభీపాకరౌరవాలు
వొక్క దేహాననే పొంది వుత్తరించేనా
తక్కక నేఁ డీ ఘోరతపములు [3]సేయఁబోతే
గక్కన జలధి బుఱ్ఱకాయ నిండేనా ॥ ఇన్ని ॥

బలువై అనాది వేళ్ల వారిన సంసారము
తలమోచి నేఁ డింతలో తవ్వివేసేనా
నెలవై శ్రీ వేంకటేశ నే నేఁడు పుణ్య మంటితే
చెలఁగి పెను [4]గాలికి చింపి చేఁటలడ్డమా ॥ ఇన్ని ॥ 10

1. బిడ్డంబేరు
2. మరంగు
3. శాయంబోతే
4. ఘాలికి

గుజ్జరి

ఎటువలె సిద్ధించు నీ పనులు యెవ్వరు విన్నా నవ్వుదురు
తటుకువ నుండుట దాలిగుంతయట తలఁపులు మేడా
మాడుగులు ॥ పల్లవి ॥

నీవే బ్రహ్మాండనాథుఁడవు నే నొక మశకమను
యీవల నీ ప్రత్యక్షము గోరెద నెక్కడి కెక్కడ
అసంగతం
ఆవటించి నేఁజేసిన పైతే నపరాధంబులు వేవేలు
కావ వనుచు నే నిన్నుఁ బలికెదను కడు సాహసుఁడఁగా
నేను ॥ ఎటు ॥

నిక్కము నీవు స్వతంత్రుఁడవు నే మాయాపరతంత్రుఁడనూ
యిక్కువ నీపై భక్తి నేసెదను యెక్కడి కెక్కడ అసంగతం
యిక్కడ నే మోచినది కన్గొనఁగ నేడుజానలది శరీరము
కక్కసించి నిను ధ్యానము నేసెద కడుసాహసుఁడఁగా నేను
॥ ఎటు ॥

హెచ్చిన నీ చిత్తము గానా యేచిన నా భాగ్యము దెలియా
యిచ్చల నే బయలకు మొరవెట్టెద యెక్కడి కెక్కడ
అసంగతం
కచ్చు పెట్టి శ్రీ వేంకటనాయక కరుణించితి విటు నన్ను నీవే
గచ్చుల వూరకె నిన్నుఁ బొగడెదను కడుసాహసుఁడగా
నేను ॥ ఎటు ॥

మంగళకౌశిక

దేవ [1]నావలన గుణము తెలిసి కాచే ననేటి
యీ వెఱ్ఱితనము మాని యిట్టే నన్నుఁ గావవే ॥ పల్లవి ॥

1. నా వల్ల

నేఱుపే నాకుఁ [1]గలిగితే నెట్టన నింద్రియముల
బారిఁబడి బంటనై పంపుసేతునా
ఆరీతి నేనే వివేకి నైతే హేయపుమేను
కోరి బ్రహ్మ మని నమ్మి కొంకక గర్వింతునా ॥ దేవ ॥

నాలో బుద్ధి గలిగితే నలిఁ గామక్రోధములు
యీ లీల నాసొమ్ము లని యెన్నుకొందునా
తాలిమి నాయందు మంచితనములు గలిగితే
మూల నున్న నా కర్మములే కట్టివేసునా ॥ దేవ ॥

చిత్తమే కైవసమైతే చేరి సుఖదుఃఖముల
మత్తుఁడనై మఱచి యేమరివుందునా
అత్తిన శ్రీ వేంకటేశ అంతర్యామిని నీవు
తత్తరపు నా పస నీ[2] వెఱుఁగవా ॥ దేవ ॥ 12

దే శి

చదివేవి వేదము లాచారము మదిఁ బట్టదు
మదనాతురుఁడ నాకు మంచి తన మేది ॥ పల్లవి ॥

ముట్ట యోగ్యము గానివి మోచితిఁ దోలు నెమ్ములు
అట్టె బ్రతికేననే ఆసలు బెట్టు
జట్టిగాఁ బ్రాణము తీపు చావంటే వెఱతు నేను
యిట్టి యజ్ఞానికి జ్ఞాన మెట్టు గలిగీని ॥ చదివే ॥

కావలె ననుచుఁ గోరి కడుపు నించిన రుచి
యీపల హేయమై వెళ్లీ యేఁ జూడగానే
దావతి మన సందుకే తగిలీఁ గాని రోయదు
భావించి నన్నెఱుఁగని భావ మెఱిఁగీనా ॥ చదివే ॥

1. గటితే 2. నీ వెరంగవా

యోని గతుఁడనై పుట్టి యోనికి మగ్నుఁడనైతి
పూని లోకబంధుఁ డనే బుద్ధెఱఁగి
నేనా యెంత సిగ్గెబుఁగ నీవే విచారించి కావు
శ్రీనిధి శ్రీ వేంకటేశ చేతిలోని వాఁడను ॥చదివే॥ 13

3-వరేకు దేసాళం

నన్నునింతగా గడించి నాయమా దిగవిడువ
అన్నిటా రక్షించుకోవె అంతర్యామీ ॥పల్లవి॥

సొమ్ము వోవేసినవాఁడు చుట్టి చుట్టి వీధులెల్లా
కమ్మర వెదకీనట కన్న దాఁకాను
నమ్మిన అజ్ఞానములో నన్నుఁ బడ [1]వేసికొని
అమ్మరో వూరకుందురా అంతర్యామీ ॥నన్ను॥

వోడబేరమాడేవాఁడు వొక్కదరి చేరిచి
కూడిన యర్థము గాచికొనీనట
యీడనే ప్రపంచములో యిట్టే నన్ను దరి చేర్చి
వోడక కావఁగరాదా వోయంతర్యామీ ॥నన్ను॥

చేరి [2]వుప్పమ్మేవాఁడు చిల్లు వేఁ గనఁడట
వూరకే శ్రీ వేంకటేశ వోపికతోడ
ఆరయ నన్నుఁ బుట్టించినట్టివాఁ డవు నా
భార మేరీతినైన మోవు మింక నంతర్యామీ ॥నన్ను॥ 14

లలిత

ఇచ్చితివి తొల్లే నాకు యియ్యఁగల వన్నియును
మచ్చిక నీ శరణన్నమాత్రమే చాలూ ॥పల్లవి॥

1. తే. పా.—వేసుకొని 2. తే. పా.—వుప్పంమ్మే

సామీప్యము నడుగ సారూప్యము నడుగ
కామించి సాయుజ్యసాలోక్యము లడుగ
భూమిఁ గాని పాతాళంబునఁ గాని దివిఁ గాని
సామాన నీదాసులతో సహవాస మియ్యవే ॥ ఇచ్చి ॥

కాయసిద్ధి నడుగ కర్మఫల మడుగ
ఆయెడ దేవ పట్టము లవి యడుగ
యీయెడ నేఁడే కాని యింకొక్కనాఁడైనాఁగాని
చేయార నీ దాసులసేవ నాకు నియ్యవే ॥ ఇచ్చి ॥

దేవుఁడవు నీవే మాకుఁ దెలిపె యాచార్యులు
శ్రీ వైష్ణవులే గతి చిక్కినవేళ
శ్రీ వేంకటేశ్వర జీవము బారము నీది
పావన మైతి మింక పలు చింత లేల ॥ ఇచ్చి ॥ 15

## బౌళి

నాగుణాలు దలఁచక నీగుణాలే తలఁచుకో
యేగతినీ మానరాదు యింకనైనాను ॥ పల్లవి ॥

తెచ్చి నా గురుఁడు నిన్ను తిరువారాధన [1] సేయ
నిచ్చినాఁడు తలఁచుకో యింకనైనాను
అచ్చుమోపి దాసునిఁగా నంగవించిరి నీ దాసు
లిచ్చల నన్నుఁ జేపట్టు మిందులకు నైననాను ॥ నాగు ॥

శరణాగతరక్షణ చాటితి నీ భక్తులకుఁగా
యిరవుగాఁ దలఁచుకో యిదియైనాను
తిరుమంత్రమే నన్నుఁ దెచ్చి నీ [2] సొమ్ముగఁ జేసె
యెరవు లేక కాచుకో యిందులకైనాను ॥ నాగు ॥

1. తే. పా. — య 2. తే. పా. — సొము

యిట్టె అభయహస్త మెత్తితి వెవ్వరికిఁగా
యెట్టనెదుటఁ దలఁచు మిదియైనాను
గట్టిగా శ్రీ వేంకటేశ కడు నీ నా సమందమే
యెట్టయినాఁ దలఁచుకో యింకనైనాను ॥నాగు॥ 16

బౌళి

హరి నీవు నాకు లంచ మేమిచ్చేవు అన్ని మర్మములు చెప్పుదునా
దొరవంటా మొక్కి నీ దాసులతోడ తుచ్ఛపు నీ చేఁతచెప్పుదునా ॥పల్ల॥

అల్లనాఁడు నీవు మైలన్న చొక్కయ్య నఁటుకొన్నసుద్దిచెప్పుదునా
గొల్లెతలవాడ చీఁకటి నీ తప్పు కోరి చేసినది చెప్పుదునా
[1]వెల్లివిరిగా రేపల్లెలోపలి వెన్నముచ్చిమలుచెప్పుదునా
తల్లిబిడ్డ నొక్కవానిగఁ జేసిన ధర్మపుతగవు చెప్పుదునా ॥హరి॥

మేటి మీనవై ఆఁకటికిఁ జిన్నమీలఁ దిన్నసుద్ది చెప్పుదునా
పాటించి నీ సరిబావమరఁదికి బండి రొప్పినది చెప్పుదునా
గాటపు టసురకామినులతోడ కల్ల లాడినది చెప్పుదునా
యీటువెట్టుకొని నీవు బోయదాని యెంగిలి దిన్నది చెప్పుదునా ॥హ॥

దీనవృత్తిఁ బోయి బలిచక్రవర్తిఁ [3]దిరిసికొన్నది చెప్పుదునా
ఆనించి శ్రీపతిపాదాలు నీమెడ నంట గట్టుకొంట చెప్పుదునా
దానవాంతక శ్రీ వేంకటేశ్వర దైవమని నిన్నుఁజెప్పుదునా
పానిపట్టి శరణంటేఁ గాచేట పర మేకాంతము చెప్పుదునా ॥హ॥

శుద్ధవసంతం

మఱఁది యనుచు ధర్మజుఁడు భ్రమసునట
యెఱుకతోడి వివేక మెవ్వరియ దున్నది ॥పల్లవి॥

1. తే. పా. – మేంటి. 2. వెల్లవిరిగా 3. దిరుసుకొన్నది.

గరుడవాహన మెక్కి ఘనబాణుని నరికి
తిరిగినా నమ్మరైరి దేవుఁడవని
నరకాసురునిఁజంపి నాతులఁ బదారువేల
వెరసి పెండ్లాడినది వివేకించరైరి ॥మఱఁది॥

బలుశంఖచక్రములు పట్టి బాలకులఁ దెచ్చి
తెలిపినా నమ్మరైరి దేవుఁడవని
సొలసి విశ్వరూపము చూపి అగ్రపూజగొని
వెలయ నీ మహిమలు వివేకించరైరి ॥మఱఁది॥

పక్కన ద్రౌపదిఁ గాచి బ్రహ్మచే మొక్కించుకొని
దిక్కైనా నమ్మరైరి దేవుఁడవని
దక్క శ్రీ వేంకటేశ యిందరికి వరము లిచ్చి
వెక్కస మైతివి నాఁడు వివేకించరైరి ॥మఱఁది॥ 18

## శుద్ధవసంతం

నేము నీ కన్యలమా నీవు మాలో లేవా
యీ మేరలనే మమ్ము యేలుకొందు గాకా ॥పల్లవి॥

ధర విభీషణుఁడు మీ తల్లి కడవాఁడా
నిరతి ఘంటా కర్ణుఁడు నీ తండ్రివాఁడా
యిరవై ధృవుఁడు మీ యిల్లాలి కడవాఁడా
శరణన్న మాటలోనే సరుగఁ గాచితివి ॥నేము॥

మున్నిటి శబరి నీకు ముమ్మనుమరాలా
మిన్నక వుద్ధవుఁడు మీ మేనమామా
పన్నిన [1]వుడుత నీకు పాయగానిచుట్టమా
యెన్నఁగ వీరల నెల్ల నింతలో మెచ్చితివి ॥నేము॥

1. తే. పా. – వురుత.

అహల్య నీ కూతురా అక్రూరుఁడు గొడుకా
విహరించ నీకు శ్రీ వేంకటేశుఁడా
వహి ముత్తాతలా నీచే వరములు గొన్నవారు
మహి నిందులకెపో నీ మఱఁగు చొచ్చితిని ॥ నేము ॥

4-వ రేకు బౌళి

వెన్నలు దొంగిలు నాటి వెట్టివా నీవు
విన్న కన్న జాడ గాదు వెట్టివా నీవు ॥ పల్లవి ॥

మీఱి యజ్ఞానంబున మిమ్మెల్లని జీవుల
వీఱిడివై మోచేవు వెట్టివా నీవు
వేఱే నారపేరు నుడివితే నీ పేరనీవు
వేఱులేని చుట్టమవై వెట్టివా నీవు ॥ వెన్నలు ॥

బంటులైన వారికెల్లాఁ బరతంత్రుఁడవై
వెంట వెంటఁ దిరిగేవు వెట్టివా నీవు
అంటి రెండు కుచేలుని యడుకులకే మెచ్చేవు
వింటే మాకు నవ్వు వచ్చీ వెట్టివా నీవు ॥ వెన్నలు ॥

పావనమై లోకులెల్లా బదుకుఁడంటాఁ బేరులు
వేవేలు పెట్టుకొంటివి వెట్టివా నీవు
శ్రీ వేంకటేశుఁడవై చేరి వరము లిచ్చేవు
వేవేగ నెవ్వరికైనా వెట్టివా నీవు ॥ వెన్నలు ॥ 20

లలిత

సర్వేశ్వరుఁడవు స్వతంత్రుఁడవు నీవు
సర్వోత్తముఁడ వన్నిచ్చటఁ గావవే ॥ పల్లవి ॥

శక్తి కలిగితే నీ సరుస దేవుఁడఁగానా
యుక్తి కలిగితే నే నొడలు మోతునా
యుక్తియు శక్తియు నొకటి లేక నీ
భక్తుఁడ నైతి నన్నుఁ బాలించవే ॥ సర్వే ॥

బహు పుణ్యుఁడ నైతే బ్రహ్మపట్ట మేలనా
సహజవిజ్ఞాని నైతే సంసారి నౌదునా
విహితపుణ్యజ్ఞాన విముఖుఁడఁ గనకనే
సహిశయనుఁడ శరణంటిఁ గావవే ॥ సర్వే ॥

శ్రీ వేంకటేశ నీవు చేసిన ప్రతిమ నింతే
నీ వెఱుఁగనిది లేదు నేరుపు నాయందు నీదే
భావము లోపల నీవే పైకొని బుద్ధి యియ్యఁగా
నీవాఁడ ననుకొంటి నేఁడు గావవే ॥ సర్వే ॥ 21

హిజ్జిజి

నేనైతే నీదేరుదు నీకు లీలా మాత్ర మింతే
మానక నన్నేలు కొమ్మి మాధవ గోవిందా ॥ పల్లవి ॥

నీవు నన్ను మన్నించితే నీ మహిమలోఁ గొంత
యీవల వెలితి యౌనా యీ లోభ మేలా
కావించి పాలజలధికడ నొక్క తుంపురు
వేవేగ విదలించితే వెలితి యెందులకు ॥ నేనై ॥

వెదకర్మ నైనా నన్ను వెనక వేసుకొంటేను
గొడవ నీకు వచ్చినా కొంక నేఁటికి
గడుసుదొంగై నవాఁ డొకఁడు కొండలో దాఁగితే
యెడ మిచ్చినకొండకు హీన మయ్యీనా ॥ నేనై ॥

కందువ శ్రీ వేంకటేశ కరుణారసము నాపై
చిందరాదా అనుమాన చింత లేఁటికి
యిందరిపై సూర్యుఁడు యెండలు గాసితేను
అందుకొన్న కిరణాలు అరగిపోయీనా ॥ నేనై ॥ 22

పా డి

రామచంద్రా రామభద్రా రఘువీరా
నీ మహిమ దెలిసేరా నేఁటి వారు ॥ పల్లవి ॥

అరయ జటాయువున కట్టై మోక్ష మిచ్చితివి
హరునివిల్లు విరిచి అలరితివి
యిరవై రాతికిఁ బ్రాణ మిచ్చితి వింతటి విన్ను
నరుఁ డంటా నుండిరిగా నాఁటి వారు ॥ రామ ॥

నెమ్మది సరయువులో నించితి వైకుంఠము
నమ్మి మారుతికి బ్రహ్మపట్ట మిచ్చితి
దుమ్ములుగ రాక్షసులఁ దుత్తుమురు సేసితివి
నమ్మిరిగా రాజవంటా నాఁటివారు ॥ రామ ॥

యెందునుఁ జెడని పట్ట మిచ్చితి విభీషణుని
కింది పరశురాముని నంగవించితి
యిందునే శ్రీ వేంకటేశ యెఱుఁగక దశరథ
నందనుఁడే యనిరిగా నాఁటివారు ॥ రామ ॥

శుద్ధవసంతం

ఏమీ నడుగ నొల్ల నెచ్చుకొందు లన నొల్ల
కామించి నీ విచ్చితి కైవల్యపదము ॥ పల్లవి ॥

పుట్టుగులకు వెరవ భూమిలోన హరి నీకు
అట్టె నీ దాసుఁడ నే నైతేఁ జాలు
వెట్టికి నేజాతినైనా వెరవ నీనామములు
వొట్టి నా నాలికమీఁద నుండితేఁజాలు ॥ ఏమీ ॥

వెఱవఁ బాపములకు వేయైనా హరి నీ
యఱలేని కైంకర్యమిచ్చితేఁ జాలు
వెఱవ నింద్రియముల వెతలకు నీ వాత్మ
నుఱక బోధనుండవై వుండితేఁ జాలు ॥ ఏమీ ॥

ఏ లోకమైన నెరవ యెక్కు శ్రీవేంకటేశ
పాలించి నీకృప నాపైఁ బారితేఁ జాలు
కాల మెట్టైన నెరవ కర్మ మెట్టైన నెరవ
యేలిన నీదాసుల నన్నియ్యకొంటేఁ జాలు ॥ ఏమీ ॥ 24

భూపాళం

భారము నీపై వేసి బ్రదికియుండుటే మేలు
నారాయణుఁడ నీవే నాకుఁ గలవనుచూ ॥ పల్లవి ॥

శరణన నెరపయ్యీ సామజముఁ గాచినట్టు
వరుస దావతిపడి వచ్చేవంటా
హరి కృష్ణ యన నెరపయ్యీ ద్రౌపదివర
మిరవుగ నిచ్చినట్టు యిచ్చేవో యనుచు ॥ భార ॥

చేత మొక్క నెరపయ్యీ చీర లిచ్చి యింతులకు
బాఁతిపడ్డటే నన్నుఁ బైకొనే వంటా
ఆతల నమ్మఁగ నెరపయ్యీఁ బాండవులవలెఁ
గాతరాన వెంట వెంటఁ గాచియుండే వనుచు ॥ భార ॥

ఆరగించుమన్న నెరపయ్యీ శబరివలె
ఆరయ నెంగిలి యన కంటే వంటా
యేరీతి నన వెఱతు యిచ్చైనట్లఁ గావు
కూరిమి శ్రీ వేంకటేశ గోవులఁ గాచినట్లు ॥ భార ॥ 25

5-వ రేకు బౌళి

రామ రామ రామకృష్ణ రాజీవలోచన నీకు
దీమువంటిబంట ననే తేజమే నాది ॥ పల్లవి ॥

వారిధి దాఁటి మెప్పించ వాయుజ[redacted] నేఁ గాను
సారెఁ జవుల మెప్పించ శబరిఁగాను
బీరాన సీత నిచ్చి మెప్పించ జనకుఁడఁగాను
యేరీతి మెప్పింతు నన్ను యెట్లఁ గాచేవో ॥ రామ ॥

ఘనమై మోచి మెప్పించ గరుడుఁడ నేఁ గాను
కొనఁ గామసుఖ మిచ్చు గోపికఁ గాను
వినుతించి మెప్పించ వేయినోళ్ల భోగిఁ గాను
నినునెట్లు మెప్పింతు ననుఁగాచేదెట్లా ॥ రామ ॥

నవ్వుచుఁ బాడి మెప్పించ నారదుఁడ నేఁగాను
అవ్వలఁ బ్రాణ మియ్య జటాయువు గాను
యివ్వల శ్రీవేంకటేశ యిటు నీకే శరణంటి
రవ్వల నా తెరు విదె రక్షించే దెట్లో ॥ రామ ॥ 2

లలిత

ఉన్నమాట లిక నేల వో దేవా
యెన్నటి కిదేమాట యింకా నింకాను ॥ పల్లవి ॥

కొంత నా కర్మఫలము కొంత నీ రక్షకత్వము
యింతలో [1] రెండు గలవా యేమో దేవా
అంతర్యామివి నీవు ఆడేటిబొమ్మను నేను
చెంతఁ గాచుట నీపని సేవసేయ నాపని ॥ ఉన్న ॥

నే నపరాధి నయ్యేది నీవు వహించు కొనేది
యీ నెపాలు రెండూ నేల యేమో దేవా
మానక యిట్లయితే నీ మహిమకు గురుతేది
అని చింతించే నందుల కపకీర్తి యనుచు ॥ ఉన్న ॥

1. తే. పా. – రండు

మెదలే నా యధమము మీ ఘనత యెంచి కావు
యిదియే నా విన్నపము యేమో దేవా
యెదుట శ్రీవేంకటేశ యిన్నిటా నీ బంటు బంట
పదివేలు నా నేరాలు పట్టకుమీ యిఁకను ॥ ఉన్న ॥ 27

నాళంగనాట

నీ వాఁడనై నేను విచ్చలు సంసారము
యేవిధి నుండిన నీకే యింతా కలవు ॥ పల్లవి ॥

కొమ్మ రాణివాసమై కోరి మూల నుండినాను
నెమ్మది దినాలు మగనికి కలవు
కమ్మి వడ్డించినయట్టి కంచములోని కూర లెల్లా
దొమ్మి విం దారగించేది దొరకే కలవు ॥ నీవా ॥

పంట కొలుచు కొటాయిన పాఁతరలోఁ బెట్టినాను
అంటక రాచముద్రకు అదే కలవు
యింటివాఁడి జన్నె వట్టి యెంత వృద్ధిఁ బెట్టినాను
వెంట వెంటఁ దన యిలువేల్పులకే కలవు ॥ నీవా ॥

పెక్కువ సొమ్ములు దాఁచి పెట్టెలోన నుండినాను
నిక్కము సొమ్ముగలవానికే కలవు
అక్కజపు శ్రీ వేంకటాధిప నీ శరణంటి
మిక్కుటపు నా జన్మము మీకే కలవు ॥ నీవా ॥ 28

శుద్ధవసంతం

ఎంతపరమబంధుఁడవు యేమని నుతింతు మిమ్ము
అంత విన్ను మఱచి నే నపరాధి నైతిని ॥ పల్లవి ॥

దురితములే నేఁజేసి దుఃఖముఁబొందేనాఁడు
తొరలి నన్ను రోసి తొలఁగ వైతి
నరకము చొచ్చేనాఁడు నాకు నంతర్యామివై
పరుఁడు వీఁడేల యని పాయ వైతివి గా ॥ ఎంత ॥

జనని గర్భమునందు చరిఁ బడి వుండేనాఁడు
వెసుబలమవై నన్ను విడువ వైతి
పెనఁగి పంచేంద్రియాల పిరువీఁకు ల ్యనాఁడు
అనుభవింపఁగఁ జేసి అందుకు లోనైతివి ॥ ఎంత ॥

యెట్టు నేఁగోరిన అది యిచ్చి పరతంత్రుఁడవై
మెట్టు కొని నా యిచ్చలో మెలఁగితివి
యిట్టి యీ జన్మమున నన్నేలి శ్రీ వేంకటేశ
పట్టి నీ దాసులలోఁ దప్పక మన్నించితివి ॥ ఎంత ॥ 28

దేసాళం

ఏ యాజ్ఞ అయినఁ బెట్టు యిదివో నా దుర్జనము
యే యపరాధమో కాని యింతేసి నేసితివి ॥ పల్లవి ॥

ఆముకొని నీ దాసుఁడ ననేటి [1]సలిగలను
వేమారుఁ బాపములకు వెరవ నైతివి
నీ మఱుఁగు చొచ్చినట్టి నిజగర్వమే నమ్మి
నేమపు పుణ్యములు మానితి నేను ॥ ఏయా ॥

తగిలి నీ ముద్ర మేన ధరించిన చనవున
పగటున దేవతల పంపు సేయను
నగుతా నీ నామము నాలికనున్న బీరాన
జగతి నిత్య కర్మము జారి పోఁదోసితిని ॥ ఏయా ॥

1. తే. పా. – సలిగె.

హత్తి నాకుఁగలవు నీ వంతర్యామి వనుచు
వృత్తమోపాయము లెల్ల నొల్ల నైతిని
యిత్తల శ్రీ వేంకటేశ యేలితివు నీ వని
మత్తుఁడనై అన్యచింత మఱచితిని ॥ఏయా॥ 30

దేవగాంధారి

శరణాగతినే యెంచఁగ నిత్యులైరి గాక
పరమపురుష నీ పరికర మెల్లను ॥పల్లవి॥

కర్మాచరణఁ గొని కలుగవు నీ వంటే
కర్మ మేమి సేయఁగాను కరిఁగాచితి
ధర్మతపమునఁ గాని తగులవు నీ వంటే
ధర్మమే మెఱుఁగునయ్య తగ సజామిళుఁడూ ॥శర॥

వేదము చదివి నిన్ను వెదకి కనే మంటే
వేదమే మెఱుఁగు నీచవిధి గుహుఁడు
ఆదిమతమునఁ గాని అటు నిన్నుఁగాన మంటే
యే దెసఁ ఘంటా కర్ణుఁడే మతమువాఁడు ॥శర॥

వర్ణాశ్రమమునఁ గాక వడి నిన్నుఁ గనేమంటే
వర్ణాశ్రమము లేవు వాల్మీకికి
పూర్ణ శ్రీ వేంకట పురుషోత్తమ నిన్ను
వర్ణించి ఘనులైరి వరనారదాదులూ ॥శర॥ 31

6—వ రేకు గుజ్జరి

ఇది నీకు నుపకార మింతగా నేఁ జేసితి
కదిసి యీ మే లెంచి కావుమీ నన్ను

భూమి నే నొక్కనీచుఁడఁ బుట్టఁగాఁ గదా నీ దయ
వేమారు నా మీఁదఁ బారి వెల లెట్టెను
నేమపుఁ బుణ్యుఁడ నైతే నీ దయకుఁ బాత్రమేది
యేమిటికి రాక మూల నిట వృధావుండుఁగా ॥ ఇది ॥

పుట్టుదరిద్రవు నాకు పొంచి సంపదలియ్యఁగా
యిట్టె నీ లక్ష్మీపతిత్వ మెన్నికె కెక్కె
నెట్టన శ్రీ వేంకటేశ నీ దాసుల కతానఁనే
రట్టు కెక్కె పంతము మీఱఁగ రాజ వైతివి ॥ ఇది ॥

చిక్కి నే దోషాలు గడుఁ జేయఁగాఁ గా నీ నామము
రొక్కముగా నన్నుఁ గాచి రూఢి కెక్కెను
దిక్కుల మా వంటి వారి తెగువ సేయ కుండితే
యెక్కడ నుండు నీ నామ మే మందునకు వచ్చు ॥ ఇది ॥

## సౌరాష్ట్రం

ఏలిన వారికిఁ బోదు యీడేరించఁ దమసొమ్ము
కాలకాసు సేయకున్న ఘనముగాఁ జేతురు ॥ పల్లవి ॥

పసు లే మెఱుఁగఁగా పట్టి కట్టి మేపు మేపి
దెసలఁ బనులు సేయ దిద్దుకొందురు
వసుధ నన్నటు వంటి వానిఁ దెచ్చి మీ సేవకు
నెసఁగ మెదిపి కావు యేమి నే నెఱుఁగ ॥ ఏలిన ॥

బిడ్డ లేమి యియ్యఁగాను ప్రేమముతోఁ గన్నతల్లి
వెడ్డువెట్టి చన్నిచ్చి పెనఁ బెంచును
యెడ్డనైనా నే నీకు యెందునుఁ గొరక్రాకున్న
వొడ్డిన జ్ఞాన మొసఁగి పూరడించి కావవే ॥ ఏలిన ॥

బావిసలే దొడ్డు గాన పరులు దడవితేను
దానికై వహించుకొని తాము వత్తురు
నేను నీ దాసుఁడ నింతే నెమ్మది శ్రీ వేంకటేశ
పూనుకొని వచ్చి న న్నెప్పుడు గావవే ॥ ఏలిన ॥ 33

సాళంగనాట

మీరు సేసే పనులకు మేము గోరే పను లేమి
నేరుపు నీ దైవికమే నెరపుదు గాకా ॥ పల్లవి ॥

ఎవ్వరు నీకుఁ జెప్పఁగా నిల నపాండవ మంటే
అవ్వలఁ గాకుండుఁ గాక అని యంటివి
నెవ్వగ విభీషణుఁడు నిన్నేమి వేఁడుకొనఁగా
రవ్వగా నప్టే లంకారాజ్య మొసంగితివి ॥ మీరు ॥

రమ్మని యెవ్వరనఁగా రాముఁడవై విచ్చేసి
యిమ్మల నహల్య శాప మిటు దీర్చితి
దొమ్మిలో నేమి చెప్పఁగా దూరి విజయునికై
కమ్మర భీష్మునిపైఁ జక్ర మేల యెత్తితివి ॥ మీరు ॥

చెలఁగి ధ్రువుని కెల్ల చెక్కుల నీ శంఖ మూఁది
పలునుతులు చేకొని పట్ట మిచ్చి తి
యెలమి శ్రీ వేంకటేశ యేమీ నెఱుఁగము
యిల నిరుహేతుకాన నెల్లైనఁ గావవే ॥ మీరు ॥ 34

దేసాళం

ఇదివో మా యజ్ఞాన మెప్పుడును సహజమే
కదిసి నీవేనన్నుఁ గరుణించవయ్యా ॥ పల్లవి ॥

తల్లి చంకనున్న బిడ్డ తమతోఁ జన్ను దాగుతా
వొల్లఁడు తండ్రి యెత్తుకో నొగిఁబోతేను
మల్లడ నీ మాయలో మరిగిన జీవములు
మెల్లనే మీ సేవసేసి మిమ్ముఁ జేరఁ జాలము ॥ ఇది ॥

రెక్కల మరుఁగుపక్షి రెక్కల కిందనే కాని
యెక్కడు వద్దనే మేడ యెంత వున్నాను
పక్కన జన్మమెత్తిన ప్రపంచపు జీవులము
యెక్కుడైన వైకుంఠ మిది గోరఁ జాలమూ ॥ ఇది ॥

నీరులో నుండేటి కప్ప నీటిలోనే వుండుఁగాని
వూరకే పరపుమీద నుండ దెంతైనాను
ఆరయ సంసారములో అజ్ఞానపు జీవులము
బోరన శ్రీ వేంకటేశ బుద్ధి చెప్పి కావవే ॥ ఇది ॥ 35

శంకరాభరణం

అందుకే వెఱఁగయ్యీని ఆహా నాకు
విందుల నీ చేఁత లివె విచారించవయ్య ॥ పల్లవి ॥

నిగమాంతవిదు లెల్ల నీవు పసులఁ గావఁగా
వెగటుగా నాఁడెందు వెదకిరో
జగతి యోగీశ్వరులు సరి నీవు గొల్లెతల
తగిలినవేళ నెట్టు ధ్యానము నేసిరో ॥ అందు ॥

పరమగురువు లెల్లా పాలు నీవు దొంగిలఁగా
అరసి నీమహిమ లేమని చెప్పిరో
సురలు నీవు రేపల్లెచొచ్చి పారియాడఁగాను
ఇరవై నీవెంట వెంట నెట్లా దిరిగిరో ॥ అందు ॥

కోరి మునులెల్లా నీవు గోపాళలతో నాడఁగ
సారెఁబొగడి యేమని చదువుదురో
యీరీతి శ్రీ వేంకటేశ యెదుట నీవుండఁగాను
నేరిచి నీ దాసులెల్ల నిన్నెట్లా మెచ్చిరో ॥ అందు ॥ 36

రామక్రియ

పురుషోత్తమ నీవే బుద్ధిచ్చి కాచుట గాక
శిర సెత్తుకొని నవ్వ సిగ్గుగాదా నాకు ॥ పల్లవి ॥

పొసఁగ పంచేంద్రియాలు పుట్టిన దేహమే మోచి
యెసఁగ జితేంద్రియుఁడ నెట్టయ్యే నేను
వసగావి కోరికల వలలోనఁ జిక్కుకొని
యిసుమంతలో ముక్తుఁడ నెట్టయ్యే నేను ॥ పురు ॥

తొల్లిటి కర్మముచేత దొడ్డయైన పుట్టు వుట్టి
యెల్లవారిలో జ్ఞాని నెట్టయ్యే నేను
మల్లడి సంసారము మరగువాఁడనై యుండి
యిల్లిదివో విరక్తుఁడ నెట్టయ్యే నేను ॥ పురు ॥

పాపపుణ్యపు లోకులపంక్తిలోన నేవుండి
యేపున నీ భక్తివాఁడ నెట్లయ్యే నేను
రాపుల శ్రీ వేంకటేశ రక్షించి కీరితిఁ బొందు
యీపాటి వాఁడ ధీరుఁడ నెట్టయ్యే నేను ॥ పురు ॥ 37

7-వ రేకు బౌళి

ఎక్కడి మానుషజన్మం బెత్తిన ఫలమే మున్నది
నిక్కము నిన్నే నమ్మితి నీ చిత్తం బికనూ ॥ పల్లవి ॥

మఱవను ఆహారంబును మఱవను సంసారసుఖము
మఱవను యింద్రియభోగము మాధవ నీ మాయా
మఱచెద సుజ్ఞానంబును మఱచెద తత్వరహస్యము
మఱచెద గురువును దైవము మాధవ నీ మాయా ॥ ఎక్కడి ॥

విడువనుఁ బాపము పుణ్యము విడువను నా దుర్గుణములు
విడువను మిక్కిలి యాసలు విష్ణుఁడ నీ మాయా
విడిచెద షట్కర్మంబులు విడిచెద వైరాగ్యంబును
విడిచెద నాచారంబును విష్ణుఁడ నీ మాయా ॥ ఎక్కడి ॥

తగిలెద బహులంపటముల తగిలెద బహుబంధంబుల
తగులను మోక్షపుమార్గము తలఁపున యెంతైనా
అగపడి శ్రీ వేంకటేశ్వర అంతర్యామివై
నగి నగి నను నీ వేలితి నాకా యీ మాయా ॥ ఎక్కడి ॥

బౌళి

కొత్తబంట పాఁతబంట కోరినాఁడు నేఁడు నీకు
యిత్తల జీతము సేసే యేలుకోవే శ్రీహరీ ॥ పల్లవి ॥

యిరువదినలుగురి కిటునే గమికాఁడ
అరిదిదేహపుటూరి అమరగాఁడా
సరియక నరసేటి నల్లతెల్లజల్లివాఁడ
యిరవై జీతము సేసి యేలుకోవే శ్రీహరీ ॥ కొత్త ॥

కాముని గరిడిలోని కటారిసామువాఁడ
లేముచూపల పగలు దివ్వెలవాఁడా
గోమున నేకాంగి నారుగురితో [1] నొఱటువాఁడ
యీమేటినైన నన్ను నేలుకో శ్రీహరీ ॥ కొత్త ॥

1. తే. పా — నొరటు

యేడునేడు లోకముల యెక్కి దిగినట్టివాఁడ
మేదెపు సంసారమున మించినవాఁడ
వోఁధక వెదకితి నీ వొక్కఁడవే రాజ వీఁక
యీడనే శ్రీ వేంకటేశ యేలుకోవే శ్రీహరీ ॥కొత్త॥ 39

## ధన్నాసి

హరి నీ దాస్యమునకు నది యేమి సరిగావు
అరయ శుకుఁడు నిన్ను నఁటి నీయం తాయను ॥పల్లవి॥

వగలఁ దపము నేసి వసిష్ఠ నయ్యే నంటే
వొగి వసిష్ఠుఁడు మింట నొక్క చుక్కే
యెగువ యజ్ఞాలు నేసి యింద్రుఁడ నయ్యే నంటే
దిగువ నా యింద్రుఁ దొక్క దిక్పాలుఁడే ॥హరి॥

ఘనమైన యీవు లిచ్చి కర్ణుఁడ నయ్యే నంటే
వొనర నాతఁడు భువి నొక్క రాజే
అనువై దానాలు నేసి అమరత్వ మందే నంటే
కొన నది మేరువు కొండమీఁది బ్రదుకే ॥హరి॥

అదిగాన యే యుపాయములు నే నొల్లక
కదిసి నీ శరణనే గతి గంటిని
యెదుట శ్రీ వేంకటేశ యిట్టి నా దెస చూచి
సదయుఁడవై మమ్ము చక్కఁగ నేలితివి ॥హరి॥ 40

## సాళంగనాట

శునక సూకరాదులు సుక మందే వొందినట్లు
ఘనము గానక మసి కస్తూరాయ నాకు ॥పల్లవి॥

యేపున బ్రహ్మానంద [1]మెఱుఁగని వాఁడఁ గనఁ
బాపపు హేయసుఖమె బాఁతి నాకును
చూపుల వైకుంఠము చూడనివాఁడఁగన
తీపులు ప్రపంచమందు తిరమాయ నాకూ ॥ తనక ॥

చాయల శ్రీహరిభక్తి చాలనివాఁడఁగనక
తోయరాని కర్మములు దొడ్డాయ నాకు
నాయంత నా జ్ఞానము నమ్మనివాఁడఁ గనక
మాయపు సంసారమే మనసాయ నాకు ॥ తనక ॥

శ్రీ వేంకటేశు ధ్యానము [2]సేయనివాఁడఁ గనక
ఆవలఁ బరదేవత లరుదు నాకు
ఈవల యితఁడె నన్ను యింతగా మన్నించెఁ గన
పావనమై జన్మ మిది వచ్చి దోఁచె నాకు ॥ తనక ॥ 41

ధన్నాసి

పరము వేరొకచోటఁ బాఁతి యున్నదా
తిరమైన యీమాయ తెలియరుగాని ॥ పల్లవి ॥

యెప్పుడు దేహాత్మ లెరవులుగాఁ జూచు
యెప్పు డహంకార మిటు మానును
అప్పుడు దైవము అఱచేతిలోనివాఁడు
కప్పినది కీలు గానరు గాని ॥ పరము ॥

యెన్నఁడు సమబుద్ధి నెందఱఁ దాఁ జూచు
నెన్నఁ డానల మీఁద నిటు [3]రోయును
[4]అన్ని పుణ్యములు అండనే సమకూడు
యిన్నిటా నిది విచారించరు గాని ॥ పరము ॥

---

1. తే. పా. — మెరంగని 2. తే. పా — కాయనివాఁడ 3. తే. పా. — రోసును
4. తే. పా. — అన్నిఁబుణ్యములు

యెచ్చోట హరి భక్తి యిరవుగా మతి కబ్బు
యెచ్చోట సంశయ మిటు మానును
అచ్చోట శ్రీ వేంకటాద్రీశు కృప యుండు
మచ్చికె నిది గంటి మానరు గాని ॥ పరము ॥ 42

సాళంగనాట

జపియించరె సర్వజనులు యీ నామము తమ
రపమునో [1] పుణ్యాలకు రామనామము ॥ పల్లవి ॥

శాంతికరము రామచంద్ర నామము
భ్రాంతు లణఁచు రామభద్రనామము
వింతసుఖ మిచ్చు రఘువీర నామమూ, భూమి
చింత దీర్చునదివో శ్రీరామనామము ॥ జపియిం ॥

కలిదోషహరము రాఘవనామము సర్వ
ఫలదము సీతాపతి నామము
కులక శోభనము కాకుత్స్థనామము అని
రలమైన దిదివో రామనామము ॥ జపియిం ॥

గుమిత మైనది రఘుకులనామము అతి
సుముఖము దశరథసుత నామము
అమితమై శ్రీవేంకటాద్రి నాయకుఁడై
రమియించె యీతని రామనామము ॥ జపియిం ॥ 43

8—వ రేకు బౌళి

దైవమా నన్నిందులోతగు మానిసిఁగాఁ జేసి
యీవల రక్షించే మేలు యిది చాలదా ॥ పల్లవి ॥

1. తే. పా—పుణ్యాలకు

అవ్వలఁ దిరిపెములై [1]అంగలార్చే జీవులలో
యెవ్వరిఁ బోలుదు నే నెంచి చూచి తే
రవ్వగాఁ గ్రిమికీటాలై రమియించే జంతువులలో
యెవ్విధి నే సరి గాక యెంతవాఁడ నేను ॥ దైవమా ॥

పాపము సేసి నరకబాధలఁ బడే వారిలో
యేపున నన్నుఁ జూచితే యే నేమి బాఁతి
పైపైనజ్ఞానపు పశుపక్షిమృగాలలో
తోపునూకుడే కాక దొరనా నేను ॥ దైవమా ॥

యేమిటివాఁడనై నిన్ను ఇంకా నేఁ గొసరుదు
పామరుని న న్నింత పాలించితి
యేమని కొనియాడుదు యే నిన్ను శ్రీవేంకటేశ
ఆమంచి నీ దాసులలో అరుహమా నేను ॥ దైవమా ॥ 44

సాళంగనాట

ఇదియే కామనిదాన మిదియే మూలధనము
యిదియే నమ్మిట గాక యితరము లేలా ॥ పల్లవి ॥

'న మే భక్తః ప్రణశ్యతి' యనుమాట
అమోఘమై నీ వానతియ్యఁగా
రమారమణుఁడ రతి నీ దాసుల కెల్ల
నమో హి వితరవిచారము లేలా ॥ ఇదియే ॥

నాఁడు 'మా మేకం శరణం వ్రజ' యనుమాట
పోఁడిమి దిక్కుల నీ చెప్పుదు చాటఁగా
నేఁడు నీ దాసులమై నెరవేరితిమి గాక
వేఁడి వేఁడి కర్మపువిధు లిడ నేలా ॥ ఇదియే ॥

---

2. తే. పా—అంగలాచే

అల 'యోగక్షేమం వహామ్యహ'[1] మ్మను మాట
 అలరుచు తుదిపదమై వుండఁగా
నెలవై శ్రీవేంకటేశ నిన్నుఁ గొలిచినమాకుఁ
 గలిగె నీ కరుణ యే కథలు నేలా ॥ ఇదియే ॥ 45

## బౌళి

పరమ సుజ్ఞానులకు ప్రపన్నులకు
 మరుగురుని మీఁదట మనసుండవలదా ॥ పల్లవి ॥

ఆఁకలిగొన్నవానికి నన్నముపై నుండినట్టు
 యేఁకట వుండవలదా యీశ్వరునిపై
కాఁకల విటులచూపు కాంతలపై నుండినట్టు
 తేఁకువ నుండవలదా దేవునిమీఁదటను ॥ పరమ ॥

పసిబిడ్డలకు నాస పాలచంటిపై నున్నట్లు
 కొసరే భక్తి వలదా గోవిందునిపై
వెసఁ దెరువరి తమి పిడిదలపై నునట్టు
 వసియించ వలదా శ్రీ వల్లభుమీఁదను ॥ పరమ ॥

నెప్పున ధనవంతుఁడు నిధి గాచియుండినట్టు
 తప్పక శ్రీ వేంకటేశుఁ దగులవద్దా
అప్పసమైన భ్రమ అలజాలాలకున్నట్టు
 యిప్పుడే వుండవలదా యీతని మీఁదనూ ॥ పరమ ॥ 46

## సాళంగనాట

ఎట్టు గడించె దైవము యిందరికిని సుఖము
 పట్టిన భ్రమవంటిది పంచేంద్రియ సుఖము ॥ పల్లవి ॥

---

1. తే పా – మనుమాట

పచ్చివలెనే తోఁచు పండ్లు ముక్కలు వోవు
మచ్చికఁ గాంతలతోడి [1]మదన సుఖము
పచ్చి నట్ట నేవుండు పండ పండ నట్లౌను
తచ్చి తా తొల్లి చేసిన దాన ఫలసుఖము ॥ ఎట్టు ॥

మోవని యట్లే వుండు ములిగేపాటిభారము
భావించి యెత్తుకొన్న సంపద సుఖము
కైవసమైనట్లుండు కడదాఁకా వళకులే
తేవల ననుభవించే దేహభోగసుఖము ॥ ఎట్టు ॥

మిక్కిలి తీపై వుండు మీసాల మీఁదట తేనె
చక్కటి నానాఁటి సంసారసుఖము
తక్కక శ్రీ వేంకటేశదాసులకు చిక్కివుండు
అక్కడ నిక్కడను బ్రహ్మానందసుఖము ॥ ఎట్టు ॥ 47

## కొండమలహరి

ఎన్నఁడు దేవునిఁ గనే మెన్నఁడు బ ద్దెఱిఁగేము
తన్నుఁదానే హరి మమ్ము దయఁ జూచెఁ గాకా ॥ పల్లవి ॥

మాటాడు టొక్కటే కాని మాకును బసులకు
చాటువఁ బంచేంద్రియాలు సర్వసమమే
గాటానఁ జరియించుటే కాని రాళ్ళకును మాకు
యీటులేని భవబందా ఎన్నియును సమమే ॥ ఎన్నడు ॥

దొడ్డదేహ మింతే కాని దోమలకు మాకును
జడ్డు లేని జీవాత్మ సర్వసమమే
ఒడ్డిన రుచు లెఱుఁగు దొడ్డవిశేషమే కాని
యెడ్డెతనము మాకైతే నీజంతుసమమే ॥ ఎన్నడు ॥

---

1. తి.పా. – మదసుఖము

చేరి చదువుచే కాని చిలుకలకు మాకును
సారెకు నక్షరములు సర్వసమమే
యీరీతి శ్రీ వేంకటేశుఁ డిటు నన్నుఁ గాచెఁ గాక
నేరమి యిన్నాళ్ళు నాదేనే నిందరి సమమే ॥ ఎన్నఁడు ॥ 48

## గుండక్రియ

వివరించి చూడఁబోతే వెఱఁగయ్యీ నాకు నేఁడు
తవిరి పుట్టని నాఁడు తనువు లెందుండెనో ॥ పల్లవి ॥

జననిగర్భములోన సరినే నుండే నాఁడు
యేనసి [1]యోడ నుండెనో యీ యాస
మునుప నంతకు తొల్లి మునిఁగి పరలోకము
కొనలనుండెడినాఁడు కోపము లెందుండెనో ॥ వివరించి ॥

పొత్తులలోపల నేను పొడలు పెట్టేనాఁడు
యిత్తల జవ్వనమద మెందుండెనో
వి త్తైము నిదురలోన నేఁగలలు గనేనాఁడు
యెత్తి యీ కాఁపురము లివి యెందు నుండెనో ॥ వివరించి ॥

మానక పంచేంద్రియమత్తుఁడనై వున్ననాఁడు
యీ నేటి బ్రహ్మానంద మెందుండెనో
తానే శ్రీ వేంకటేశుఁడు దయఁ జూచెఁ గాక నన్ను
ఆనుకొన్నకర్మము యేమంటాఁ దా నుండెనో ॥ వివరించి ॥ 49

9-వ రేకు

## గుజ్జరి

పాపము చేరువ ప్రాణునికి
యేపునఁ బుణ్యం బేదోకాని ॥ పల్లవి ॥

---

1. తే. పా. - యాడ

ముక్కున నున్నది ముంగోపం బిది
　　యెక్కువ శాంతం బిందున్నదో
　　చిక్కని యాసలు చేతిలో నున్నవి
　　గక్కున విరతే కానము గాని　　॥ పాపము ॥

కన్నుల నున్నది కామాంధకారము
　　యెన్నిక విజ్ఞాన మెందున్నదో
　　వున్నది నాలుక నూరక దైన్యము
　　యిన్నిట ధైర్యం బెఱుఁగము గాని　　॥ పాపము ॥

అవిగో తనువున ననాచారములు
　　యివల సద్ధర్మం బెందున్నదో
　　వివర మొసఁగి శ్రీవేంకటేశ నా
　　తవ మీదేర్పఁగ బదికితిఁ గాని　　॥ పాపము ॥ 5

శుద్ధవసంతం

కలకాల మెవ్వరికిఁగాఁ బాటువడె దేహి
　　వలలఁ బడి తుద నొకరివాఁడుఁ గాఁడాయ　　॥ పల్లవి ॥

పాపకర్మపు మనసు పంచేంద్రియములకై
　　చూపిచ్చెఁ గాని దయఁ జూడ దాయ
　　దీపనపు టన్యాయ దేహంబు రుచులకై
　　వాపించె నను మొకము వడిఁ దనుప దాయఁ　　॥ కల ॥

సిగ్గుమాలిన వయసు చెలుల యెంగిలి మోవి
　　కొగ్గించి దొరతనం బొసఁగ దాయ
　　నుగ్గైన యీ యాస నూరుగురిఁ గొలిపించి
　　తగ్గించి గర్వంబు దరిచేర్ప దాయ　　॥ కల ॥

మాలు గలసిన బదుకు మాయలోనె కలపి
యేలకో ఘనసుఖం బియ్య దాయ
యీలోన శ్రీవేంకటేశ్వరుఁడు ననుఁ గాచె
నాలోని పొందికలు నాకు నరు చాయా ॥ కల ॥ 51

గుజ్జరి

తెలిసి బదుకరో దేహూలాల
వలెనని తలఁచినవారివాఁడే దేవుఁడు ॥ పల్లవి ॥

తనుఁ గొలువకూడితే తారము వెట్టఁ దేలిక
పెనఁగి కొలువకున్నఁ బెట్టు దేవుఁడు
జునుగుచు విమతులు చుట్టాలు దరిద్రులైతే
వెనువెంబా నెంతయినా విడువఁడు దేవుఁడూ ॥ తెలిసి ॥

అంతట ముదిసితేను అంగనలు రోతురు
అంతరాత్మ యెన్నఁడు రోయఁడు దేవుఁడు
వింతగా నన్నుఁ దమ్ముల విహాన(?)కలుగుదురు
పొంతనే తా నలుగఁడు పుట్టించిన దేవుఁడు ॥ తెలిసి ॥

వొదిగి మూల నుండితే వూరివారు మఱతురు
పదల కెందున్నా మఱవఁడు దేవుఁడు
తుదిముట్ట రక్షించు దుఃము లెల్ల నణఁచు
యెదుట శ్రీవేంకటేశుఁ డితఁడె పో దేవుఁడు ॥ తెలిసి ॥ 52

గుజ్జరి

సిగ్గుమాలిన జీవుఁడు దా
మొగ్గినచోటనే ములుగుఁ గాక ॥ పల్లవి ॥

ఆలు బిడ్డలకునై యెల్లకాలము
పాలుమాలక పాటువడి
తీలుగా వచ్చితే దేవుని దూరును
యేలో నాఁడే యిది యెఱుఁగఁడా ॥ సిగ్గు ॥

కిమ్ముల విషయ కింకరుఁడై తా
నమ్ముడు వోయె నందులకే
కమ్మకోవచ్చిన కర్మము దూరును
యిమ్ముల నాఁడిది యెఱుఁగఁడా ॥ సిగ్గు ॥

బ్రతికి యెన్నాళ్ళు భ్రమసి దేహామె
మితి లేక వోమి మిఁదటా
గతి యని శ్రీ వేంకటపతిఁ జేసు
హితవని నాఁడె యెఱుఁగఁడా ॥ సిగ్గు ॥

గౌళ

అప్పుడే కృతార్థుఁడు అప్పుడే లోకపూజ్యుఁడు
తప్పు లేదు ముప్పు లేదు దైవమే గురుతు ॥ పల్లవి ॥

ఎవ్వఁడు పుణ్యుఁడు గాఁడు యెవ్వఁడు పాతకి గాఁడు
యివ్వలఁ దొంటి జన్మము లెంచి చూచితే
నెవ్వగనీ జీవునికీ నేరుపేది నేర మేది
అవ్వల శ్రీహరి శరణన్నదే గురుతు ॥ అప్పుదే ॥

పుట్టని కులము లేవి భుజించని వస్తువేది
యిట్టే యీ జీవుల నెల్లా యెంచి చూచితే
గుట్టు దెలిసితి మిందు కొంచమేది దొడ్డ యేది
అట్టు నిట్టు హరిదాసుఁ డైనదే గురుతు. ॥ అప్పుదే ॥

ఎఱిఁగి నేను టేది యెఱుఁగక మాను టేది
తఱిఁ బ్రపంచమునం దుఁ దలపోసితే
మెఱయ పరుస మంటే మఱి పైఁడే మిను మేమి
గుఱిగా శ్రీ వేంకటేశుఁ గొలుచుటే గురుతు ॥ అప్పుడే ॥ 54

శు ద్ధ వ సం తం

ఏది యిందులో సుఖ మెవ్వరు మంచివారలు
పొదు దెలియని ప్రాణిభ్రమ యింతే కాక ॥ పల్లవి ॥

భోగింపుచు పిండి పిండి పూఁచి రక్తమాంసము
లాగశిఁ బుత్రదారాదు లలయింతురు
వేగదేర వెట్టిగానే చేతుల యిడుమలెల్ల
సాగిన సభలలోన సంసారము ॥ ఏది ॥

వుఱక మేనిలోఁ జొచ్చి వొగి నింద్రియాల కేఁచి
అఱమఱపించఁ జచ్చె నన్నపానములు
యెఱఁగెఱిఁగి యుండగా నేలినవాని కమ్మించె
తఱిఁ దనజన్మ మెల్ల ధనధాన్యములు ॥ ఏది ॥

వొప్ప గుఱిగాక వూరకున్నవాని నతిథుల
కప్పన మప్పించెను గృహారామములు
యిప్పుడే శ్రీ వేంకటేశుఁ డేలి మమ్ముఁ గాచెఁ గాక
పుప్పిగాఁ దినె నిన్నాళ్ళు పుణ్యపాపములు ॥ ఏది ॥ 55

0-వ రేకు శు ద్ధ వ సం తం

హరిభక్తి గలిగితే అన్నియు ముఖ్యము గాక
పరసాచారము లెల్ల వృథావృథా ॥ పల్లవి ॥

మిక్కిలి నీట మునిఁగే మీను కది స్నానమా
కొక్కెరధ్యానము సేసుకోరే యది యోగమా
నిక్కి చేఁక ఆకు మేయు నింద నదే తపమా
చిక్కి తఁకిందు వేలే [1]జిబ్బడాయి సిద్ధుఁడా ॥ హరి ॥

పులులు గుహల నుంటే పోలింప ఋషులా
యెలువు గడ్డము పేచు నింతలోనే యోగ్యుఁడా
యిలఁబక్షు లాకాశాన కేఁగితే[2] దేవతలా
వాలసి కోఁతి యడవి నుంటే వనవాసమా ॥ హరి ॥

మాకులు మాట లాడవు మౌనవ్రతములా
కోక గట్టను బాలులు కోరి దిగంబరులా
పైకొని శ్రీవేంకటేశుభక్తుఁ డేమి సేసినాసు
చేకొని లోకములోన చెల్లుబడులే ॥ హరి ॥ 56

గుజ్జరి

చెప్పఁబోతేఁ బస లేదు శ్రీపతిదాసులు నన్ను
తప్పక చేపట్టితేనే ధన్యుఁడ నే నైతిని ॥ పల్లవి ॥

భ్రమసి పొరలదోలు పై వేసుకొన్నవాఁడ
యెముకల యింటిలో షరవైనాఁడ
తమితోఁడ మలమూత్రంతుఁ బాయనివాఁడ
అమర మా కులగోత్ర మడుగ నేమిటికి ॥ చెప్ప ॥

పుట్టిన చోటడిగితే పూఁచి చెప్పరానివాఁడ
ముట్టరానిచోటనే మునిఁగేవాఁడ
చుట్టుకొన్న వెంట్రుకల జూబుఁకొప్పువాఁడ
లెట్టి మా యిల్లువయసు వెదక నేమిటికి ॥ చెప్ప ॥

1. తే-పా జిబ్బిటము 2. తే-పా దేవతలా

నానుచున్న నోరిలోని నరాల నాలికపాఁడ
యే నిజమూ నెఱుఁగని యెద్దవాఁడనూ
లోనుండి శ్రీవేంకటాద్రి లోకేశుఁడు నమ్మ నేలె
తానకపు మా గుట్టు తలఁచ నేమిటికి ॥ చెప్ప ॥ 57

బౌళి

ఎవ్వరు నన్నుద్ధరించే రిటలిట వెఱవకు మని
యివ్వల నివ్వల శ్రీహరియే కాక ॥ పల్లవి ॥

రావులఁ బంచేంద్రియపు రాచపైరు మేయఁగాను
పాపపుణ్యమనేటి బందెఁ జిక్కితి
వోపి సంసారమనే వొంటముపై నడవఁగాను
కూపపు జన్మముపాలై కూయుచు నున్నాఁడను ॥ ఎవ్వ ॥

ఆసలనేటి పెద్ద అంగిటిగాలాల మింగి
కోనేటి మాయ ఁటింటికుంచేలు నైతి
బాస దప్పి చిత్తమనే బండారము గొల్లలాడి
లాసి కామాదులనే తలారుల చేపడితి ॥ ఎవ్వ ॥

కాంతల మోహమనేటి కారడవిలోఁ జిక్కి
అంతట విజ్ఞానమార్గ మటు దప్పితి
యింతలో శ్రీవేంకటేశు నెఱిఁగించె మా గురుఁడు
మంతు కెక్కించఁగ నేను మంచి మేలు గంటి ॥ ఎవ్వ ॥ 58

సాళంగనాట

నేఁడే హరిసేవ లయితే నిత్యభోగములు
పోఁడిమి దెలుసుకోవో బుద్ధెఱిఁగి జీవుఁడా ॥ పల్లవి ॥

పక్కన మనసులోన పాలు దాగినట్లానే
చక్కని మాయలలో సంసారభోగములు
విక్కి విక్కి నీళ్లలో నీడ చూచినట్లానే
దిక్కుల కర్మఫలము దిచ్చభోగములు ॥ నేఁడే ॥

కన్నులు మూసి మదిలోఁ గలలు గని నట్లానే
పన్ని లోకముల ప్రపంచభోగములు
అన్నిటాఁ దెరలో బొమ్మలాట లాడినట్లానే
వన్నెలఁ బుట్టి పెరిగే జన్మభోగములు ॥ నేఁడే ॥

కడుఁ జందమామ గుటుకలు మింగినట్లానే
తడవి మోహించు చిత్తజభోగములు
యెడయక శ్రీవేంకటేశుఁడు గరుణించితే
అడియాలపు టీవులు ఆత్మభోగములు ॥ నేఁడే ॥

## బౌళి

వ వారికి తెరు విది మరి లేదు
వలినాక్షుఁ బొగడెడి నామములో నున్నది ॥ పల్లవి ॥

ఆకసాన లేదు మోక్ష మటు పాతాళమున లేే
దీకడ భూలోకమందు యెందు లేదు
పైకొని ఆసలెల్ల పారఁదోలి వెదకితే
శ్రీకాంతుఁ బొగడేటి చిత్తములో నున్నది ॥ తెలి ॥

సురలవద్ద లేదు సోదించ నమృతము
సరి దిక్కులందు లేదు జలధిలో లేదు
శరణాగతుల పాతజలములు చేర్చికొనే
హరిదాసులఁ బూజించే అరచేత నున్నది ॥ తెలి ॥

రాజసాన సుఖమేది రాసి కర్మమందు నేది
వోజతోడ నియతుఁడై వుండేవానిది
సాజాన శ్రీవేంకటేశు సరిముద్రలు ధరించే
తేజముతో విజ్ఞానదేహములో వున్నది ॥ తెలి ॥ 60

## భైరవి

హరిశరణాగతి యందుల కౌషధ
మిరవుగ నెఱిఁగిన నెక్కుడు విషము ॥ పల్లవి ॥

చంచున నొడిసేటి సర్పము వంటిది
కంచములో తన కర్మము
అంచే జననమరణాదులే కోరలు
పంచల నాడును పట్టఁగరాదు ॥ హరి ॥

బలుసంసారము పడిగె దీనికిని
పొలసి దేహ మనుపుట్టఁ బడి
నలి నహోరాత్రపు నాలికలు గోరలు
బలిమి నూరకే పట్టఁగరాదు ॥ హరి ॥

మహా సుఖదుఃఖములు మలకలు [పులకలు]
సహజపుఁ బొరలే సంపదలు
యిహమున శ్రీవేంకటేశుఁ డాడించీ
బహుగతి నేమిటఁ బట్టఁగరాదు ॥ హరి ॥ 61

11—వ రేకు లభించలేదు.

12—వ రేకు సాళంగనాట

వట్టియాసల జిక్కి వడిఁబడుటే కాక
కట్టుకొనేటి దేదీ కడ యేది ॥ పల్లవి ॥

జనన మరణశీలి జంతువు
కనుఁగొనఁ దన కేది కాణాచి
తనువు కర్మమునకుఁ దా కట్టు
తనకు వేరే స్వతంత్రము లేవి ॥ వట్టి ॥

లలిఁ జిత్త మింద్రియముల లగ్గస్తుఁడూ (?)
తొలఁగఁ దోయఁగ నేది దొరతనమూ
అలమి కాలము సంసారాధీనము
కొలఁదీ వెట్టఁ దనకు గురి యేది ॥ వట్టి ॥

బతుకెల్లా లోకాను బంధము
గతి గనఁ దన కిఁక గారణమేదీ
యితవై శ్రీ వేంకటేశుఁ దేలెఁ గాక
మితిమీరి యిన్నాళ్ళు మెరయ నేదీ ॥ వట్టి ॥ 62

లలిత

ఎందలివాఁడనో[1] యెఱుఁగను
కందువ నీవే కావవే దేవ ॥ పల్లవి ॥

తలఁచు నూరకే దైవము నొకపరి
తలఁతును సంసారధర్మము నొకపరి
వెలయఁగ సాలిఁడు వేసిన కండెనై
పొలసీఁ గాలము పొద్దుకుఁ బొద్దు ॥ ఎందలి ॥

1. తే. పా. — యెఱంగను.

ఒకపరి యెక్కుడు పుణ్యన( బొడవునకు
వొకపరి దిగుదును వూరకే కిందికి
యెకదిగ(గ కృషికు(డెత్తు యేతమై
అకటా కర్మము లాడించీని ॥ ఎందలి ॥

ఆవల నన్నిట నహంకరించితి
శ్రీ వేంకటేశ్వర సేవించితి నిన్ను
[1]చేవ లేక యిటు [2]చెఱకున( బండై
[3]భావం బిటువలె పరగెను నేడు ॥ ఎందలి ॥ 6

గుజ్జరి

రాజు బోజు(గై గాఖు( గడియ మాట రామ రామ కడునోహ్యములూ
తేజముతోడుత దీపము పట్టుక తెలయక చీకటి దవ్వేదరు ॥ పల్ల

దైవము గల(డట తానె నమ్మెనట తనకు పురాకృత మెక్కడిది
భావములోపల నమ్మని కడమల పాపమింతే కాక
యేవల( జూచిన స్వతంత్రు(డగు హరి యెట్టు సేసినా నట్టేను
ఆవల నాతని మఱ(గు జొచ్చితిని అపరాధంబులు మఱి కలవా ॥ రా

పురుషోత్తము(డట తన్ను సేవీనట పుణ్యము లింకా వెదకెడిదా
యిరవుగ నెఱు(గని అజ్ఞానపు తన యెడ్డతనము గాక
అరయ(గ నాత(డు సర్వేశ్వరు(డట అన్నిటికిని( దా నేర(డా
పరసపుటనుమానము లిక నేటికి వెఱపులు మెఱపులు మఱి కలవా

శ్రీ వేంకటపతి అంతరాత్మ యట చింతలు సిలుగులు [4]యెక్కడివి
ఆవటించి మతి( దెలియని కడమల అజ్ఞానము గాక
శ్రీపతి( డితడె యెంచి చూచినను సృష్టికెల్ల రక్షకు(డు
కైవసమాయను మాకు నితడె కడమలు దొడమలు మఱి కల

1. తే. పా. — చావలేక 2. తే. పా. — చెఱకు 3. తే. పా — పానంబిటు
4. తే. పా. — యక్కడిప

గుజ్జరి

ఏఁటికి నీ కితరమార్గములు యేల తవ్వేదవు చిత్తమా
యీటునఁ బ్రయాసపడి నీ వంతకంటే మరి తెచ్చేవా ॥పల్లవి॥

నానావిధు లేటికి ముని నారదాదు లెఱిఁగిన తెరువు చాలదా
తూనుచఁ బొయ్యేదవు మతములు తొలుత శుకుఁడు వోయినలోకంబులు చాలదా
మానక చదువులె వెదకెదవు మరి ప్రహ్లాదుఁడు కన్నగతి చాలదా
కానక కర్మములే చూచెదవు గజేంద్రుబతుకగి చాలదా ॥ఏటికి॥

ఇంకా నీ వెఱుఁగవా ఈతఁడు లక్ష్మీకాంతుఁడు యితనిఁ గొలుచుట చాలదా
శంకలు యింకా నేటికి శరణాగతబిరు దితనిది యీతనిఁ గొలుచుట చాలదా
పొంకపు సృష్టికి మూలపు బ్రహ్మను బొడ్డునఁ బుట్టించె నితఁడూ
అంకెల శ్రీ వేంకటేశ్వరుఁ డితఁడు అనాదివైకుంఠపది చాలదా॥

బౌళి

ఊరకే పాట్లఁ బడి వాడలే నిత్య మనుచు
ఆరిడి [1]వృధా తిరిగీ న య్యో ప్రాణి ॥పల్లవి॥

నరుఁడు నూరేండ్లవాఁడై నాఁడు చొచ్చె లోకము
నరకమో స్వర్గమో నవిఁ గానఁడు
పొరిఁదనుఁ బొదిగిన పుత్రమిత్రకళత్రాదులు
అరసి యెప్పటివారో అదియూ నెంచఁడు ॥ఊరకే॥

పనితో యిగురుమ పాటువడి గడించిన సొమ్ము
తనకో వారులకో తా నెఱుఁగఁడు
అనుభవించవలసె అన్నిట కర్మఫలాలు
వెనకో ముందరో యిది విచారించఁడు ॥ఊరకే॥

1. వే. పా. – వ్రిథా

సుదుట వ్రాసిన వ్రాలు నోరఁ జేతఁ జుట్టుకొని
తుదకో మొదలికో తొంగి చూడఁడు
యిదివో శ్రీ వేంకటేశుఁ డెదుటనే వున్నాఁడు
కదిసి శరణంటేఁ గాచీనతఁడు ॥ ఊరకే ॥ 66

సాళంగనాట

బుద్ధిమంతుఁడవుటెన్నఁడు భూమెల్లా [1]వెఱ్ఱులు గాక
తిద్దుకొవక సాత్తించి (?) తిరిగేరు గాక ॥ పల్లవి ॥

బాలుఁడై బిత్తలే పీఁచి బరువులు వెట్టేవాఁడు
పీల నీ జీవున కది వెఱ్ఱి గాదా
జాలివట్టి తిరిగేటి జవ్వనమదముచేత
తాలిమి లేకున్నది మదనవెఱ్ఱి గాదా ॥ బుద్ధి ॥

యెడ యెఱఁగి యామీఁద యిల్లు ముంగి లెఱుఁగక
వెడగచ్చకాయలాట వెఱ్ఱి గాదా
పుడుకు [2]వేఁదుఱువలె (?) పొడిఁబడి యాసల
యిడుమపాటు వడేటి దిది వెఱ్ఱి గాదా ॥ బుద్ధి ॥

తల మొల యెఱుఁగక [3]తటి నిద్రించేవేళ
వెలి నోళ్ళెఱుఁగనిది వెఱ్ఱి గాదా
అలరి శ్రీవేంకటేశుఁ డాత్మలో నుండఁగాను
అల ముదిమది తప్పు టది వెఱ్ఱి గాదా ॥ బుద్ధి ॥ 67

13—వ రేకు దేసాళం

మాయలోఁ బడి మాపాటు మఱచితి మెంతయును
పోయినది మాకుఁ దెచ్చి పోగు సేయఁగలరా ॥ పల్లవి ॥

---

1. శే. పా. — వెఱులు 2. రేకు—వేందరు 3. రేకు—తరి

మెట్టైన కిందెడు మీఁదెడు లోకములాల
యిట్టే నా జన్మము లెన్ని యెఱుఁగుదురా
చట్టైడు జలధులాల సప్తమారుతములాల
వొట్టి నా కర్మఫలము లున్నవా మీచేతను ॥ మాయ ॥

నడచేయుగములాల నానాదేవతలాల
చెడని నా భక్తియేదో చెప్పగలరా
జడియవి దిక్కులాల సరిఁగులగిరులాల
విడిదల నాపట్లు వివరించఁ గలరా ॥ మాయ ॥

వెలసిన మునులాల వేదశాస్త్రములాల
సొలసి నాలోని హరినిఁ జూఁపగలరా
యెలమి శ్రీవేంకటేశుఁ డెదుట నున్నాఁడు వీఁడే
తెలిపి మన్నించఁగాను తేటతెల్ల మాయను ॥ మాయను ॥

మలహరి

దాఁటలేను యీ మాయ దైవమా నేను
నీటునఁ జేసేవాఁడవు నీవే నీవే కా ॥ పల్లవి ॥

యీ మురికిదేహమే కా యెంతకాలమైన నేను
వోముకొని భూమిమీఁద నుండఁ గోరేది
దోమటి యింద్రియాలే నా తోడునీడై యుండి నన్ను
వేమరు బోగించఁ జేసే వేసటామైనది ॥ దాఁట ॥

పొంచి నాకర్మము లేకా పుట్టించి పుట్టించి
పంచల నా జన్మములపాలు నేసేది
అంచల యీ చిత్తమే కా ఆసలాసలఁ జిక్కి
సంచితమై నా కీ పొద్దు చనివరి యైనది ॥ దాఁట ॥

చుట్టుకొన్న సంపదేకా సూదియై నానాఁటికి
ఱట్టిగావి లోలోనే చవి సేసేది
అట్టే శ్రీ వేంకటేశ అంతరంగాన నీవెకా
పట్టుఁ గొమ్మవై యుండఁగ బదికితి నేను ॥ దాఁట ॥ 69

శుద్ధవసంతం

ఏమిటఁ గడమ యిఁక హరిదాసులకు
కామధేనువువంటి ఘనముక్తి గలిగె ॥ పల్లవి ॥

భగవన్నామ నిజపారిజాతము గలుగ
గగనఁపు మా కోరికలు ఫలించె
జగదేక పతిరూప చంద్రచంద్రికలు గలుగ
మొగిఁ జకోరపునేత్రములు తనవిఁబొందె ॥ ఏమిట ॥

పరమాత్మచింతనపు భానుఁ డుదయించఁగా
సరుస మా చిత్తజలజంబు లలరే
హరికథాశ్రుతి వసంతాగమము చెలఁగఁగా
వరుసతో విజ్ఞాన వనమెల్ల ననిచె ॥ ఏమిట ॥

చాల శ్రీ వేంకటేశ స్పర్శవేధిచే
కాలజన్మపు టినుము కనక మాయ
పల నా తని కృపాజాలజలనిధి చేత
ఆలోల భక్తియను నమృతంబు వొడమె ॥ ఏమిట ॥ 70

రామక్రియ

[1] అక్కటా లోకోన్నతుఁడు హరిఁజేరి యిట్లయితి
యెక్కువ స్వర్గాని కెక్కి యేకులు వడుకుటా ॥ పల్లవి ॥

---

1. తే. పా. — అక్కడా

హరికి మొక్కిన మొక్కు [1]లల్పసుఖమునకు
వెరవెఱుఁగక తానెచ్చపెట్టుటా
గరిమఁ గొండంత పైఁడి కలగూరకు మూఁక
నరుఁడు విలువ యిచ్చి సరిఁగొనుకొనుటా ॥ అక్కటా ॥

తలఁచే హరిమంత్రము తనభోగములకై
నెలవు [2]నేసికొని తాఁ జెనటి యవుట
పులి బందివేఁట వోయి పూరేడుఁ బట్టి తెచ్చి
మలుచమానవుఁడు ముదమందుటా ॥ అక్కటా ॥

శ్రీ వేంకటేశ్వరుని సేవించి యితరులచే
భావించి యిప్పించుమని పనిగొనుటా
కావించి కల్పవృక్షము గాదిగుంజగాఁ బాఁతి
ఆవల దుర్మదదేహి అజ్ఞాని యవుటా ॥ అక్కటా ॥ 7

టౌ శి

నన్ను నేనే అహహా నవ్వుకొనవలదా
యిన్ని వెలుతుల నేను యెదురి నాదేదుట (?) ॥ పల్లవి ॥

చేరి దిగంబరి యట చీరల దిం డ్లటా
సారెను విరతి యట సంసార మటా
పేరు మౌన వ్రతి యట బిరుదువాదము లటా
యీరీతి నే దొర నట యిందరి వేఁదేదటా ॥ నన్ను ॥

చప్పిడయ్యెఁగా రట పుప్పెరికలు నట
గొప్పయిన తపసి నట కొలువూ నట
అప్పటి నిరాహారి నట ఆరంభము లట
చిప్పిలి మనసు ముడి సింగారా లట ॥ నన్ను ॥

1. తే. పా. – లల్పసుఖమునకు 2. తే. పా. – వేసుకొని

పెంపు జితేంద్రియుఁ డట పెండ్లిశోభనమట
ముంపున మోక్షార్థి యట లంపట మట
యింపుల శ్రీ వేంకటేశ యిన్నిభావములఁ బొంది
తెంపున నీ శరణని తెలిసితి నటా ॥ నన్ను ॥ 72

లలిత

చాలుఁ జాలుఁ దొలఁగవో జాలికోపమా
సోలుచు హరిమఱఁగు చొచ్చితినోకోపమా ॥ పల్లవి ॥

నీవనుఁ బరులు దిట్టితే నాకు వాసు లెక్కించి
వెనకనే వత్తువుగా వెట్టికోపమా
ధనము కొలఁకుగాఁ దగవులఁ బెట్టి పెట్టి
ఘనుల నెఱఁగనీవుగా కోపమా ॥ చాలు ॥

తనిపి నవ్వుచు వచ్చి తల మొల విడఁగాను
శివ మెత్తించితిగా ముంచిన కోపమా
జవళిఁ జదివినట్టి సారపువిజ్ఞాని నైనా
విపరము [1]చెఱుతుగా వేఁదుఱు కోపమా ॥ చాలు ॥

బుద్ధులు వినఁగనీక బూతులందు గెలయించి
పెద్దరికము చెరచే బేలు కోపమా
అద్దో శ్రీ వేంకటేశుఁ డాదరించి నన్ను నేలె
వుద్దండాలు చెల్లవిఁక వుడుగవో కోపమా ॥ చాలు ॥

14-వ రేకు మలహరి

పుట్టఁగఁ బుట్టఁగ పొద్దోక వింతే
యెట్టు గడచే మీ విష్ణుమాయా ॥ పల్లవి ॥

1. తే. పా. — చెరుతుగా

యెత్తిన దేహాల యెమ్ములు చివికే
  చిత్తమొక్కటే చివుకదు
[1]మొత్తము( బుట్టించి ముదిసె బ్రహ్మయు
  కొత్తల జీవు(డేపో ముదియ(డు ॥ పుట్టగ ॥

వ్రాసే చిత్రగుప్తవరు(డు వేసారె
  వేసారే( పాపపువిధి నే(డు
గాసి( బెరరే(చే కాము(డు సమసె
  యీసుల సమయ వింద్రియాదులు ॥ పుట్టగ ॥

వినుకనివంక విజ్ఞానము పుట్టె
  కనుకనే యిక( గైవాలదు
అనుగు శ్రీ వేంకటాధీశుమన్నన
  తనిసినబుద్ధి( తప్ప దిక ॥ పుట్టగ ॥ 74

లలిత

ఇంతే మరేమి లేదు యిందుమీ(దను
  దొంతులకర్మములెల్ల దుమ్ము దూరుపెత్తుటా ॥ పల్లవి ॥

పుల్లములో( బాయకయుండి రక్షించే హరి
  నొల్లకుండుట తన్ను( దా నొల్లకుండుట
బల్లిదు( డాతని మాని పరుల వే(డే దెల్లా
  పొల్లకట్టు దంచి దంచి పోగువేసుకొనుట ॥ ఇంతే ॥

యియ్యెడ( బుణ్యపాపములే మిగిలిన హరి
  కియ్యకుండుటది దైవమియ్య కుండుట
చెయ్యార నాతని కొప్పు సేయని భోగములెల్ల
  చయ్యన( జెఱకుపిప్పి చవిగొనుటా ॥ ఇంతే ॥

---

2. తే. పా. – మొత్తమి

శ్రీకాంతుఁడైనట్టి శ్రీ వేంకటేశ్వరునిఁ
జేకొంచే సిరులెల్లాఁ జేకొనుట
జేకొని హరినామమె నుడుగుచు భక్తిఁ
గైకొనుట అమృతము, గైకొనుటా ॥ ఇంతె ॥ 75

బౌళి

గోవింద కేశవ నీకు కుయ్యో మొఱ్ఱో
వోపల నీపాలఁ జిక్కె దోహో నామనసు ॥ పల్లవి ॥

వొకటిపైఁ గాంక్షించు వొకటిపై వేసారు
వొకవేళ దుర్మాన మొడిగట్టును
వికలుఁడై యంతలోనే విషయపు బారిఁ జిక్కె
అకటా యిన్నిటాఁ దుమురాయఁబో నామనసు ॥ గోవింద ॥

తలపోసు నొకవేళ తమకించు నొకవేళ
వొలుకుఁగోపము చల మొకవేళ
కలగించు నొకవేళ గర్వించు నొకవేళ
పొలసి యిన్నిటా పీదిఁ బోయఁబో నా మనసూ ॥ గోవింద ॥

సంతసించు నొకవేళ జయమందు నొకవేళ
పంతమాడు నొకమట్టు పడినవేళ
యింతలో నీవు శ్రీవేంకటేశ కావకయుండితే
రంతుల నేమిఁ జెప్పరాదువో నామనసూ ॥ గోవింద ॥ 76

శుద్ధదేశి

తక్కిన వెల్లాఁ దహతహలే
విక్కపు శ్రీహరి నిజమగు తెలివి ॥ పల్లవి ॥

ధరణి సమస్తము దైవాధీనము
పోరిఁ బ్రాణుల నేర్పులఁ బడవు
వరుసఁ దమంతనే వచ్చిన వెల్లా
హరికరుణని ముద మందుట తెలివి ॥ తక్కిన ॥

కావలసినపని కర్మాధీనము
వావిరి నది గడవఁగ రాదు
దావతి కుడువక తప్పులఁ బొరలక
భావము సంతసపఱచుట తెలివి ॥ తక్కిన ॥

పుట్టిన తనువుయి భోగాధీనము
లట్టిట్టని తెలియఁగ రాదు
గట్టిగ శ్రీవేంకటపతి సేవే
నెట్టన నమ్ముట నిజమగు తెలివి ॥ తక్కిన ॥

లలిత

హరిబంట హరిబంట హరిబంటను మాపైఁ
దర వేల మమ్ము నీకఁ దడవకురో ॥ పల్లవి ॥

పంచేంద్రియములాల బడి బడి మీ పంపు
కొంచక సేసితి నీక గొలువ నోప
వంచన లేక హరివారకము లందుకొంటి
యించుకంత గడి చిది యియ్యఁగదరో ॥ హరి ॥

కట్టిడి యాసలాల కలకాలము మీకు
వెట్టి సేసి వెట్టి సేసి వేసరితిని
గుట్టుతో నే హరిచేతికొంగుబత్య మందుకొంటి
గట్టిగాఁగ నుత్తరువు కల దించరో ॥ హరి ॥

అనుగుఁ బ్రాయపు మోహములాల యిన్నాళ్ళు
చనవరినై మీపరి నుంటిని
ఘనుఁడైన శ్రీవేంకటపతిఁ గొలిచితి
వెనకకు వీడుకోలువీడె మియ్యరో ॥హరి॥ 78

## గుండక్రియ

అటమీఁద మరి యేమి నావలలేదు సర్వ
ఘటన లన్నియు హరిఁ గన్నదాఁకానే ॥పల్లవి॥

సరవితో వేదములు చదివేటి వెల్లాను
హరినామరుచి గన్నయందాఁకనే
సిరులతో యజ్ఞాలు సేసేటివెల్లాను
హరిసేవపరుఁడు దా నైనదాఁకానే ॥అట॥

చలపట్టి తీర్థాలు చరియించుటెల్లాను
వెలయఁగఁ గర్మాలు బడుదాఁకానే
మొలచిన తపముతో మునులై వుండే దెల్లా
తలఁపులో హరిరూపు తగులుదాఁకానే ॥అట॥

వేవేలుచందాల విజ్ఞాన మెల్లాను
కావించి హరిభక్తి కనుదాఁకానే
భావించే సకలోపాయము లెల్లాను
శ్రీవేంకటేశ్వరుఁ జేరుదాఁకనే ॥అట॥ 79

## గుజ్జరి

ఏమని వున్నదో యీ మనసు
కోమల మెప్పుడు కొరతే మనసు ॥పల్లవి॥

ముదిసేటివారల ములిగేటివారల
కదిసిచూచి కలఁగదు మనసు
వదలక యింద్రియవర్గంబులకే
వెదకీ నిదివో పీఁటిడీ మనసూ ॥ ఏమని ॥

జననమరణముల చరాచరములను
కనియును మీఁ దెఱఁగదు మనసూ
ఘనసంసారపు కాణాచులకే
దినదినకాంక్షల దిరిగీ మనసూ ॥ ఏమని ॥

కలగని యటు మేల్కని చూచి తెలిసి
చెలఁగి రెంట నడచీ మనసు
బలిమి శ్రీవేంకటపతి రక్షింపఁగ
కొలిచి యాతనికి కొసరీ మనసూ ॥ ఏమని ॥

15—వ రేకు లలిత

ఆతుమ సంతోసపెట్టు టది యెఱుక తా
నే తెరువు వొల్లకుండు టదియే యెఱుక ॥ పల్లవి ॥

ముంచినబంధముల మునుఁగువడక తా
నంచల విడఁ దన్నుటది యెఱుక
చంచలపు విషయాల సగ్గుకు ముగ్గుడు గాక
యెంచి హరిఁ దలపోయు టదియే యెఱుక ॥ ఆతుమ ॥

పాయని యర్థములకు బంటుబంటై తిరుగక
ఆయితమై మోసపోని దది యెఱుక
పాయపు కామినులతో పలుమారుఁ జేయువొందు
హేయముగఁ దలపోయు టదియే యెఱుక ॥ ఆతుమ ॥

ధరమీఁదఁ గల ప్రాణితతుల నొప్పించక
అరయఁగ సముఁ డవుట అది యెఱుక
గరిమల శ్రీవేంకటపతి దాసుఁడై
యిరవొంద సుఖియించు టిదియె యెఱుక ॥ అతను ॥ 81

మలహరి

కలకాలము యిందుఁ గల దింతె హరిఁ
దలఁపులోఁ దలఁచని తప్పే కలిగి ॥ పల్లవి ॥

ఎన్ని లేవు పనులు యెంచుకొని నేనేమంటే
పన్నిన జంత్రముల యీ ప్రాణికి
యిన్నిటాఁ దొల్లేమి గంటి మింకాఁ గనే దేమి
అన్నిటా దురాశల ఆలపే కలిగె ॥ కల ॥

లంపటి మెంత లేదు లలిఁ గట్టుకొనే మంటే
తెంపుల తెఱఁగులేని దేహికిని
యింతాల నిన్నాళ్లాయ యీ పాటెవ్వరి కెక్కె
జంపుల మాయలలోవి నటలే కలిగె ॥ కల ॥

యెంత యెడ లేదు యింత కీ సంసారములోన
మంతనపుఁ గోరికలు మనుజునికి
యింతలోనే శ్రీవేంకటేశునిఁ గొలిచి తేను
సంతోసము లెల్లఁ జేరి జయమే కలిగె ॥ కల ॥ 82

శంకరాభరణం

హరిఁ గొలువనిఫల మనుభవించుట గాక
యిరుసందిఁ బడ్డదేహి కేఁటిసుఖ మయ్యా ॥ పల్లవి ॥

తూదరి మోచినమోపు తొమ్మిదిగంతులమేను
కడు సందిఁ గట్టినది కర్మపుఁదాడు
కదిఁ బంచేంద్రియములపై దరవులుఁ బెట్టు
యెడపు సంసారికే నేఁటి సుఖమయ్యా ॥ హరి ॥

వేచి లేచి సేసెది విషయములకు వెట్టి
పేగులలో తీఁట రతిపెరరేఁపులూ
ఆగడుపుఁ దనలోనియాఁకలి ఆరని చిచ్చు
యీగతి నుండే దేహి కేఁటిసుఖమయ్యా ॥ హరి ॥

సామంతం

నారాయణుని దివ్యనామము దలఁచలేక
వూరకిళ్లఁ దేరకిళ్ల (?) కొడిగట్టుఁ బ్రాణి ॥ పల్లవి ॥

వెనక జన్మించేనాఁడు పీసమైనఁ గొనిరాఁడు
తనువు విడుచునాఁడు తారముఁ గొంపోఁడు
మొనచూపి నడుమంత్రమునఁ దిరుగాడేటి
కనకముకు సొమ్మని కాచుకుండుఁ బ్రాణి ॥ నారా ॥

వుండక పొయ్యేటి వెల్లా వొకఁడు నిలుపలేఁడు
అందనె వచ్చేటి వెల్లా అడ్డగిఁచలేఁడు
బందు బంధై యిముకుఁగాఁ బరులు రక్షకులంటా
గుండె లేకెవ్వరికైనాఁ గొంచపడుఁ బ్రాణి ॥ నారా ॥

వడి నిష్టే పనులకు పగవఁగ బని లేదు
జడియు సంసారకమొక్క సరవి గాదు
విడువని విభుఁడు శ్రీ వేంకటేశుఁ డుండఁగాను
తడవి లే పట్టలేక తమకించుఁ బ్రాణి ॥ నారా ॥

సామంతం

పలుయోనులందు పుట్టి భ్రమసితిని
అలర నే నేజాతి ననుకొందునయ్యా ॥పల్లవి॥

వెనక జన్మముల నా వేడుకైన కాంపురాల
యెనయు సతులు సుతు లెందరెందరో
మునుకొని యీ జన్మమునఁ గొందరున్నారు
మనసున నెవ్వరి మా వా రందునయ్యా ॥పలు॥

ఆదికాలముననుండి ఆయా దేహాలు మోచి
ఆదెం యేమేలు నాసొమ్మని వుంటినో
నారించి యిప్పుడు గొన్ని నావి యనుచు నున్నాఁడ
యేది సతమని వుండు యెఱఁగింపవయ్యా ॥పలు॥

అన్నిటా నాబాము చూచి అంతలో శ్రీ వేంకటేశ
యెన్నరాని విజ్ఞాన మిచ్చితి విట్టె
పన్నిన నా మునుపటి పాటెల్లా నెంచుకొంటె
నన్నుఁ జూచి నాలోనే నవ్వు వచ్చీనయా ॥పలు॥ 85

ముఖారి

చీచీ నరుల దేఁటి జీవనము
కాచుకొని హరి నీవే కరుణింతు గాకా ॥పల్లవి॥

అడవిలో మృగజాతియైనాఁ గావచ్చుఁ గాక
వడి నితరులఁ గొలువఁగ వచ్చునా
వుడివోని పక్షియై వుండనైనా వచ్చుఁ గాక
విడువ కెవ్వరినైనా వేఁడవచ్చునా ॥చీచీ॥

పసరమై వెతలేని పాటువడవచ్చుఁ గాక
కసటు వొసరులఁ బొగడవచ్చునా
వుసురు మానై పుట్టివుండనైనావచ్చుఁ గాక
దెసల నెక్కడనైనాఁ దిరుగవచ్చునా ॥ చీచీ ॥

యెమ్మెల పుణ్యాలు సేసి యిల నేలవచ్చుఁ గాక
కిమ్మి హరి దాసుఁడు గావచ్చునా
నెమ్మది శ్రీ వేంకటేశ నీ చిత్తమె కాని
దొమ్ముల కర్మము లివి తోయవచ్చునా ॥ చీచీ ॥

16–వ రేకు గుండక్రియ

పరులసేవలు సేసి బ్రదికిరట
సిరివరుదాసులై సిరులందుబరుదా ॥ పల్లవి ॥

కోరి వొకనరునిఁ గొలిచిన వారలు
దీనులై సలిఁగలఁ దిరిగేరటా
కూరిమి బ్రహ్మాండకోట్లేలెడివాని
వార లిన్నిటాఁ జనవరు లౌటరుదా ॥ పరుల ॥

చేకొన్న తుమ్మెద చేపడ్డ కీటము
లాకడ తుమ్మెద లయ్యీనట
శ్రీకాంతుని పాదసేవకు లగువార
లేకులజుల యిన యెక్కుడౌటరుదా ॥ పరుల ॥

ధరణీశు నాజ్ఞల తమ దేశములందు
సిరుల నాణెపుముద్ర చెల్లీనటా
తిరువెంకటాద్రి శ్రీ దేవునిముద్రములు
ధరియింపఁగ వింతటఁ జెల్లుటరుదా ॥ పరుల ॥

లలిత.

ఏ వుపాయములు యెక్కుడి కెక్కును
శ్రీ వల్లభ నీసేవే ఘనము ॥ పల్లవి ॥

చదివిన బుద్ధులు శాస్త్రపు యుక్తులే
వెదకును జ్ఞానము వెదకను
తుదఁబుణ్యవిధులు దొడ్డపుణ్యములే
యెదుగాఁ జేయించు యెనయదు విరతి ॥ ఏవు ॥

చెవిలోన కతలు చెప్పినంతవడె
తవిలి జ్ఞానము దాఁటదు
భువి శివములు వుబ్బులంభరవశములె
భవహరమగు నీ భక్తికిఁ జొరదు ॥ ఏవు ॥

నరసురులసేవ నామధారికమే
దురిత హారంబై తూరదు
యిరవగు శ్రీ వేంకటేశ్వర నీవే
కరుణించి మముఁ గాతువు గాక ॥ ఏవు ॥ 88

సాళంగనాట

నెమ్మది నిన్నే [1]గొలిచి నిశ్చింతులమె కాక
దొమ్మిఁ దొంటి చేఁతకంటు దొడ్డాయితి ॥ పల్లవి ॥

శ్రీపతి నీనామ ముచ్చరించి కృతార్థులై సర్వ
పాపవిముక్తులైనట్టి ప్రపన్నులకు
యేపునఁ గాల దోషములేవి కర్మదోషమేది
కోపుల లోకముల శకునదోషము లేవి ॥ నెమ్మ ॥

1. తే. పా.—గెనిచి

నారాయణ నీదాసులై నరకము లుత్తరించి
వైరములు దాఁటిన శ్రీవైష్ణవులకు
యీరీతి మంత్రలోపము లేవి క్రియాలోపమేది
ఘోరమైన ఆచారలోపము మరేది ॥నెమ్మ॥

మించి శ్రీ వేంకటేశ్వర మిమ్ముఁ గొల్చి భవములు
తెంచిన శరణాగత దేహులకు
యెంచి చూడ మాయ లేవి యిలఁ గవి బాధ లేవి
అంచల నెందుచూచిన అడ్డాఁక లేవి ॥నెమ్మ॥

శుద్ధవసంతం

పరమలాభము శ్రీపతిభక్తి యుండఁగాను
యిరవైన యెఱుక లే దెవ్వరి నష్టి యయ్యా ॥పల్లవి॥

జడియ నెప్పుడు సంసారజలధిలోన
వోడ లనియేటి పెద్దవోడ యెక్కి
బడిబడి సరకుగా పాపపుణ్యములు నించి
యెడతాఁకేరు జీవులు యిందుల కందులకు ॥పరమ॥

మదమచ్చరములనే మకరమీనములఁదోని
వెదకి వూరుపుగాలి విసరంగాను
పదియైన యింద్రియ పరివారము దొడుక
పొదిగి కోర్కులు గూడపోసేరు జీవులు ॥పరమ॥

మనసనియేటి మంచి మాలిమి నడపఁగాను
ఘనయహంకారమను కంబమెత్తి
మనుపు శ్రీ వేంకటేశు మాయ చాపగా నెత్తి
తనియక చేరమునిఁ దగిలేరు జీవులూ ॥పరమ॥ 96

ముఖారి

ఏలిక బంటువరుస కిది చెల్లునా
ఆలరినై తిరిగెద నపరాధమా ॥ పల్లవి ॥

నీవు దేహ మియ్యఁగాను నంబరము గోరెను
ఆవల నా కిది యొక్క అపరాధము
చేవదేర సంసారిఁ జేయఁగా విజ్ఞాని నయ్యే
ఆవటించి నిదియొక అపరాధము ॥ ఏలిక ॥

పంచేంద్రియముల నాపై పంపు నీవు వెట్టఁగా
అంచనేఁ దోసె ననేది అపరాధము
కంచములోఁ బెట్టి నీవు కర్మము సేయించఁగాను
అంచున దొచ్చి విడిచె నది యపరాధమా ॥ ఏలిక ॥

సన్నిధై నీవుండఁగాను సంతోషానందమున
సన్ను వట్టి యున్నాఁడ నపరాధము
యెన్నిక శ్రీ వేంకటేశ యెదురాడ నీకు నేను
అన్నిటాఁ గాచితివి నా యపరాధమా ॥ ఏలిక ॥ 91

లలిత

దేవుఁడు గలఁడుగా దీనికేమి
కైవసమయ్యేరుగాక కానీ కానీ ॥ పల్లవి ॥

పంచేంద్రియములాల పాపపుణ్యకర్మమా
చంచల చిత్తమా అరిషడ్వర్గమా
యించుకంత జీవుఁడింతై యిందరు దొమ్మి సేసి
ప చుకొంటి రింతట మీ పంత మెక్కెనా ॥ దేవు ॥

యిటు దాపత్రయమా యీషణత్రములాల
బలుసంసారమ అనుబంధములాల
కలిగిన దేహ మిదె కాణాచి మీ రందరు
నెలకొంటి రిందేమీ తనివిఁ బొందెనా ॥ దేవు ॥

సకలతత్వములాల జన్మకోట్లాలవో
ప్రకటపునిజమాయ భాగ్యఫలమా
వొకట శ్రీవేంకటేశు నొద్దికిఁ దీసితిరిమీ
రకలంకమైన మీ కృత ము చెల్లెనా ॥ దేవు ॥

17—వ రేకు గుండక్రియ

రెంటికినిఁ గొరగాని రేవనికత గా కిట్టి
సొంటులు సోదించి నీవు చూచుకో వో జీవుఁడా ॥ పల్లవి ॥

విచారించి చూచితేను విశ్వము కిందనే నూయి
పచరించితే మీఁదు పరబ్రహ్మము
రచించి యీ రెంటికి నిరవు మన సొకటి
సుచారిత్రుఁడవై నీవు చూచుకో వో జీవుఁడాఁ ॥ రెంటి ॥

తట్టి పాఁకఁబోతేను బయలెల్ల బందిలే
కొట్టఁగొన కెక్కితేను కొండిపీఁట
అట్టుగాని రెంటికి నెఱయ దేహామే గుఱి
మట్టెల్ల మాని నీవు చూచుకో వో జీవుఁడా ॥ రెంటి ॥

మఱచి పూరకుండితే మాయలే జన్మము లెల
యెఱిఁగితే శ్రీవేంకటేశుఁడే
తఱితోఁ దాఁగై కొంటే తానే రెంటికి మూలము
చుఱుకు గలిగి నీవే చూచుకో వో జీవుఁడా ॥ రెంటి ॥

కాంబోజి

ముందర( బారెడి దేరు ముంచి వెనకా పులి
యిందిరాపతుఁడే దిక్కు యింక( జేసేదేమి ॥ పల్లవి ॥

దేహము మోచితేను త్రిజగములకులోను
యీహల విరక్తుఁడుగా నెట్టు వచ్చును
సాహసించక లోనైతే సరుస మోక్షము లేదు
శ్రీహరి యెఱుఁగు( గాక సేసెది దేమి ॥ ముంద ॥

బలసంసారి యయితే పాపపుణ్యములకు లో
నెలమి నిర్మలుఁడుగా నెట్టువచ్చును
తలఁచి మానకుండితే తనకు సుఖము లేదు
యిలధరుఁడే యెఱుఁగు యిఁక( జేసేదేమి ॥ ముంద ॥

దైవమువాఁ డైతేను ధర్మములకెల్లలోను
యీవలఁ దప్పులు దారు లెట్టువచ్చును
భావించి తోయకుండితే పనులు తుద కెక్కవు
శ్రీవేంకటేశుఁ డెఱుఁగు సేసేటి దేమి ॥ ముంద ॥ 94

బౌళి

అతిసులభుఁడవు నీ వవి నిన్నుఁ గొలిచి
తతి మేలే కొందుఁ గాని తప్పు మాకు లేదు ॥ పల్లవి ॥

తిట్టే శిశుపాలునకు దివ్యపద మిచ్చితివి
ముట్టి కొలుచువారికి మోక్ష మియ్యవా
వెట్టి బండి రొప్పించిన విజయునిఁ గాచితివి
నెట్టిన నీ కింకరుల నీవు గావ కుందువా ॥ అతి ॥

తన్నినభృగువు నటు తగ సంతోషించితివి
అన్నిటాఁ బూజించువారి నాదరించవా
నిన్ను రోషించు కాళింగు నెమ్మి గరుణించితివి
వున్నతిఁ గొల్చినవారి నొగిఁ గరుణించవా ॥ అతి ॥

అమ్మ మొనకుఁ జిక్కిన అంబుధిమై రాలించితి
నమ్మినవారిమాట వినవా నీవు
యిమ్మల శ్రీవేంకటేశ యింక సరిలేదు నీకు
ఇమ్మి శరణాగతులఁ బాలించకుందువా ॥ అతి ॥

నాటి

వేవేలు పిన్నపాలేల వేగినంతాను
నీపె దయాధర్మములు నీచిత్త మికను ॥ పల్లవి ॥

అరసి చూడక నే శతాపరాధములు చేసి
శరణు నీకుఁ జొచ్చితి సర్వేశ్వరా
సరి శరణాగతరక్షకబిరు దది నీది
నిరతి నా భాగ్యము నీ చిత్త మికను ॥ వేవేలు ॥

అహరహమును సహస్రాపరాధములు చేసి
వహి కెక్కి నీ లెంకపాఁడ నైతిని
బహుగతి భక్తపరిపాలన బిరుదు నీది
నిహితపు నా గతి నీ చిత్త మికను ॥ వేవేలు ॥

సన్నిధి శ్రీవేంకటేశ సర్వాపరాధముల్ చేసి
అన్నిటికి శలవు నీ యచ్చు మోచితి
వున్నతి నార్తత్రాణవుద్యోగబిరుదు నీది
నిన్ను నన్ను విచారించు నీ చిత్త మికను ॥ వేవేలు ॥

సాళంగనాట

నీపల్లఁ గడమ లేదు నిజమూర్తివి
వావిరి సుఖించ నేర్చేవారివారిపుణ్యమూ ॥ పల్లవి ॥

కొలిచే మనేవారికి కోరినయేలికవు
తలఁచే మనేవారికి దైవమవూ
నొలసే మనేవారికి చుట్టమవు నీవు
వలసి నంను భావించేవారివారిపుణ్యము ॥ నీవల్ల ॥

తగిలే మనేవారికి ధనధాన్యమవు నీవు
పగటు కృషికులకు పాఁడిపంటవూ
తగిలిన యోగీంద్రులకు తత్త్వరహస్యము నీవు
వగలఁ దెలుసుకొనేవారివారి పుణ్యము ॥ నీవల్ల ॥

చదివే మనేవారికి సర్వశాస్త్రములు నీవు
మొదల నందరికిని మూలమవు
కదిసి శ్రీవేంకటేశ గతి నా కైతే నీవు
వదలక చేపట్టేవారివారిపుణ్యము ॥ నీవల్ల ॥ 97

గుండక్రియ

తల్లికిఁ గలుగు ముద్దు దాది కున్నదా
చిల్లరప్రియము లేలో చెప్పేముగాకా ॥ పల్లవి ॥

బహువిశ్వకుటుంబవి ప్రాణులెల్ల నీ వారు
యిహ మిచ్చి రక్షింప నీ కిదే పని
విహితపు నీ సొమ్ము నీవు వీక్షింపచేవా
బహువిన్నపా లూరకే పైపైఁ జేసేఁ గాకా ॥ తల్లికి ॥

సర్వవిధబంధుఁడవు సకల కృత్యాలు నీవి
నిర్వహించ నన్నిటాను నీ కిదే పని
పుర్విపై నీకార్యములు వుద్ధరించక మానేవా
చర్వితచర్వణాల వేసరించేము గాకా ॥ తల్లికి ॥

నీవు లోకేశ్వరుఁడవు నేమెల్లా నీ బంట్లము
యీవలఁ గాచుటకు నీ కిదే పని
శ్రీవేంకటేశ మీ పెట్టుఁజెట్ల దయఁ జూడవా
దైవమవు వి న్నూరకే తలఁ బంచేఁగాకా ॥ తల్లికి ॥ 98

18-వ తేకు నాట

ఘుందరి కేది తెరువు ముకుందా యీనతీవయ్యా
అందరిలో నీకు శరణాగతుఁడ నైతిని ॥ పల్లవి ॥

తొల్లి నిన్నుఁ గొలువని ద్రోహమునసే కదా
మెల్లమి నానాజన్మములఁ బుట్టితి
చల్లని నీ నామ ముచ్చరించిన ద్రోహననే
వొల్లనే సంసారవార్ధి నోలలాడెను ॥ ముందరి ॥

వెస నిన్నుఁ బూజించి సేవించని ద్రోహననేకా
పసలేని పంచేంద్రియ బద్ధుఁడ నైతి
కొసరి నిన్నే పొద్దు కొలవని ద్రోహననె
వసము గాని కర్మపువలఁ బడినాఁడను ॥ ముందరి ॥

మని మని నిన్ను నమ్మని ద్రోహమునఁ గదా
అనిశము నిటు నీ మాయకు లోనైతి
యెనలేని శ్రీ వేంకటేశ సర్వ ద్రోహిని
నినుఁ దలఁచి తలఁచి నీకే మొరవెట్టితి ॥ ముందరి ॥ 99

బౌళి

తమ తమ యంతటికి తమవారె
గుమిగూడు కొను టింతె కొసర నేలయ్యా ॥ పల్లవి ॥

తల్లి శ్రీ మహాదేవి తండ్రి పురుషోత్తముఁడు
తొల్లె దేవత లెల్ల తోఁడఁబుట్లూ
పొల్లగారు జీవు లెల్ల పుట్టి పోదురు వత్తురు
చెల్లఁబో యిందులకుఁగా చింత లేఁటికయ్యా ॥ తమ ॥

హరి భక్తు లేలికలు ఆచార్యుఁడొక్కఁడే దాత
వరమాత్మనామములే బంధువులు
సరవి జంతువులకు సంసారమే ధర్మము
పరులకెల్లా వింతేసి భ్రమత లేలయ్యా ॥ తమ ॥

హితులు వేదరాసులు యిల్లాలు వివేకము
సుతుఁడు తనలోపలి సుజ్ఞానము
గతి శ్రీ వేంకటేశుఁడె కలవాఁడుప్రాణులకు
మతిమంతుల కిందులో మఱపు లేదయ్యా ॥ తమ ॥ 100

దేశాక్షి

ఏమిటికి వట్టి చింత యెక్కడివి దుఃఖములు
శ్రీమంతుఁడే మా యరచేత నున్నాఁడు ॥ పల్లవి ॥

సకలలోకేశ్వరుఁడు సర్వాంతరాత్మకుఁడు
అకలంకుఁ డిదివో మా యందు నున్నాఁడు
ప్రకటించి యోలికమై బహు సంపదలై
మొకరిబంధువుఁడై ముందర నున్నాఁడు ॥ ఏమి ॥

పరమపురుషుఁడు భవరోగవైద్యుఁడు
యిరవైన దేవుఁడు మా యింట నున్నాఁడు
పొరుగు పోరచి భువనరక్షకుఁడై
దరిచేర్చి రక్షించ మాదండ నున్నాఁడు ॥ ఏమి ॥

శ్రీ వేంకటేశుఁడే శ్రీ మహాలక్ష్మియై
కైవసపు సుఖమునై కల్గి యున్నాఁడు
వేవేలు సుజ్ఞానములై వింత వింత వేడుకలై
దేవుఁడై మాపాలిటఁ దిరమై యున్నాఁడు ॥ ఏమి ॥ 101

దేవగాంధారి

నీ దయాధర్మమునకు నీ చిత్తమిఁక
యీదెస మానేర్పు లేక యెంచఁగలదా ॥ పల్లవి ॥

యీవల నా యపరాధ మెఱుకతో నీకుఁ జేసి
గావు మని మిమ్మన సంగతులా నాకు
కైవసమై నీకు వేళ గాచి యుండి కొలువక
సేవించ చేయెత్తి మొక్క సిగ్గు గాదా నాకు ॥ నీద ॥

మన్నించిన నీ మన్నన మఱచి మత్తుఁడనై
యిన్నిటా నీవాఁడ నంటే యే మందువో
యెన్నిక ద్రోహినై యిప్పుడిచ్చకాలు సేయఁబోతే
నన్నుఁ జూచి వరులెల్లా నవ్వరా యింకాను ॥ నీద ॥

కొంత సంసారభక్తితో కోరి నీ భక్తుఁడనైతి
వంతుల విజ్ఞాన మెటువలె నుండునో
యింతట శ్రీ వేంకటేశ యిట్టె నన్ను రక్షించితి
వంతర్యామివి నీవు అది నా విన్నపము ॥ నీద ॥ 102

గుజ్జరి

ఇటువంటి దుర్గుణి నన్నెట్టు గాచితవో గాని
సటలాదేవానికి సత్య మెందు లేదు ॥ పల్లవి ॥

మదనాతురునికిని మరి వివేకము లేదు
కదిసి అలసునికి కర్మము లేదు
పొదిగి యాశకునికే పుణ్యపాపము లేదు
మొదలనె మూర్ఖునకు మొగ మోఁట లేదు ॥ ఇటు ॥

కొంచెపు నాస్తికుకిని గురుఁడు దైవము లేఁడు
పొంచిన లోభివానికి భోగమే లేదు
యించుకంత దరిద్రున కియ్యాఁ గొన శక్తి లేదు
చంచల చిత్తునికి నిశ్చయ మెందు లేదు ॥ ఇటు ॥

మత్తుఁడైనవానికి మరి పనులే లేవు
హత్తి వేంటకానికి దయలు లేవు
సత్తుగ శ్రీ వేంకటేశ శరణాగతుఁడ నీకు
యిత్తలఁ దొల్లిటి చింత లిఁక నేమి లేవు ॥ ఇటు ॥ 103

ముఖారి

తెలిసినవారికి తేటాయె
తొలఁగక సిరితో తుద నొకటాయె ॥ పల్లవి ॥

పరబ్రహ్మము ప్రకృతియునుఁగూడి
సరవితో మెలఁగ జగ మాయె
అరయఁగ నిరువది అయిదు తత్త్వముల
పెరుగుచు జీవుల భేదం బాయె ॥ తెలి ॥

జీవులు దేవుఁడు సృష్టియునుఁ గూడి
కావించు కర్మపుగతు లాయె
దేవతల మునుల తెలుఁగుల నడకల
వేవేలు విధుల వేదం బాయె ॥ తెలి ॥

క్రీడలు గాలము క్రియలుఁ జుట్టుగులు
కూడి మాయలకు గురు తాయె
యీడనే శ్రీ వేంకటేశ్వరు శరణము
జాడల నిహపరసాధన మాయె ॥ తెలి ॥ 104

19_వ రేకు శంకరాభరణం

ఏఁటి వివేకము యెరవుల చిత్త మిదె
తాఁటలు దూఁటలలోనె తగిలి యుండుఁ గాకా ॥ పల్లవి ॥

తను నెఱిఁగి రక్షింప దైవమే నేరుచుఁ గాక
మనుజుఁ డే మెఱుఁగు వున్మత్తుఁడె
పెనఁగి పంచేంద్రియపు పెంపుడుఁ గుఱ్ఱ దాను
పొనుగ కందులోననే పొరలాడుఁ గాకా ॥ ఏఁటి ॥

కాల మెఱిఁగి పోఁ పొందను కర్మమె నేరుచుఁ గాక
కూళజీవుఁ డేమెఱుఁగు గుణబద్ధుఁడు
ఆలరి కామాదులకు నరిఁగాపై వుండుఁ దాను
పాలుమాలి వానికి పనిసేయఁ గాకా ॥ ఏఁటి ॥

కొలఁ దెఱిఁగి బోధించ గురుఁడే యెఱుఁగుఁ గాక
యిల దేహి యేమెఱుఁగు హీనశక్తుఁడు
బలిమి శ్రీ వేంకటేశు పరతంత్రుఁడు దాను
చలపట్టి యాతనికి శరణనుఁ గాకా ॥ ఏఁటి ॥ 105

## మంగళకౌశిక

ఇది గాదు తెరువు యీడేరేవారికి
అదన విజ్ఞానియైతే అతఁడే రక్షించును ॥ పల్లవి ॥

తలఁపులు చక్కఁగాక దైవముఁ దలఁచఁబోతే
వెలి దున్ననినేలను విత్తిన యట్లు
పొలసి దాసుఁడుగాక పూజించఁబోవు టెల్ల
బలిమి దేవునిఁ బట్టి బంటకు నాఁగుటా ॥ ఇది ॥

తనవైరాగ్యము లేక తత్త్వము వెదకేనంటే
తనియు కిసుక పాఁతర దవ్వుటా
కొనభక్తిలేక హరిఁగోరి మొక్కు టెల్ల
మొనసి దేవుని సొమ్ము ముచ్చిలించుకొనుటా ॥ ఇది ॥

వెస గురుఁడు లేక శ్రీ వేంకటేశు సాధించితే
అసదై (?) యందనిపంటి కళ్లు చాఁచుట
పసగా నితనిఁ దనపనికిఁగాఁ బొగడుట
యిసుమంత చెలమకు యేఁతము లెట్టుటా ॥ ఇది ॥ 106

## నాట

అనాది జగములు అనాది దేవుఁడు
వినోదములు గని విసుకదు మాయ ॥ పల్లవి ॥

పుట్టేటి జీవులు పోయిన జీవులు
వొట్టిన జీవులు వున్నారు
చుట్టేరు దినములు సూర్యచంద్రాదులు
తెట్టఁ దెరువుననె తెగడు కాలము ॥ అనాది ॥

కలఁడు బ్రహ్మయును కల రింద్రాదులు
కల వనేకములు కార్యములు
ఫలభోగంబులు పైపై నున్నవి
కలియుఁ గర్మముఁ గడవఁగ లేదూ ॥ అనాది ॥

శ్రీ వేంకటేశుఁడు చిత్తములో వీఁడె
భావములోపల భక్తి యిదే
భావించి బ్రదుకుట ప్రపన్నులు వీరిదె
యేవలఁ జూచిన యిహమే పరము ॥ అనాది ॥ 107

బౌళి

తపముల బడలఁగ తమ కేల మునులకు
నెప మిదె సాధించ నియ్యేడకు నింకను ॥ పల్లవి ॥

అడుకులు వెట్టి నీచే నందెను సిరు లొకఁడు
కడు గంపఁ గమ్మి దాఁచి కైవల్య మందె నొ కఁడు
కుడువఁ గూడు దెచ్చి కొందరు నీ వారైరి
వడి నిట్టే యణకించవచ్చుఁబో నిన్నింకను ॥ తప ॥

నీ తల పువ్వులు చుట్టి నిత్యుఁ డాయె నొకఁడు
కాతదాన గంద మిచ్చి కలసె ని న్నొకతె
చేత బలుసాకు వెట్టి సిరులు గనె నొకఁడు
యీతల నిన్ను చెల్లించే దేమి దొడ్డ యింకను ॥ తప ॥

మంద గోపికల కడ మాటాడి మించె నొకఁడు
కందువ నీకు దాసుఁడై కరుణఁ బొందె నొకఁడు
యిందరు వరము లం దిరిదె శ్రీ వేంకటేశుఁడ
సందడి నిన్ను సేవించే సర విదె యింకను ॥ తప ॥ 108

సాళంగనాట

విచారించుకోని వారి వెఱ్ఱితన మింతే కాని
పచారించి నీ కృపను బ్రతికితి నేను ॥ పల్లవి ॥

శ్రీ మహాలక్ష్మి యుండఁ బొంచి దరిద్రమేలయుండు
కామధేను వున్నచోట కరవేల యుండు
కామించి నారాయణ నీ ఘననామ మున్నచోట
తామసాలుఁ బాతకాలు దగ్గరి యేల యుండు ॥ విచా ॥

చెంగట సూర్యుఁ డున్నచో చీఁకట్లేల యుండు
భంగించి గరుఁడుడుండఁ బాము లేల యుండు
ముంగిట గోవిందుఁడ నీ ముద్రలు మేన నుండఁగా
అంగవికారములయిన అజ్ఞాన మేల యుండు ॥ విచా ॥

తానే నిజమై వున్న చెంతఁ జంచల మేల యుండు
కానఁబడి భక్తి యుండ కలఁక యేల యుండు
ఔ నవు శ్రీ వేంకటేశ అంతరాత్మ నీ వున్నచో
ఆనుక శుభము లుండ నల పేల యుండు ॥ విచా ॥ 10

సామంతం

అతఁడే గతి యంటి నన్నిటా మాన్యుఁడే
యితరములు మానఁగా నితనికే శలవు ॥ పల్లవి ॥

మీఱి శ్రీ రమణుని మెప్పించు సేవకులకు
పీఱిడి కర్మముల వెట్టి మాన్యము
ఆఱడి యితని భక్తులైన చనవరులకు
[1]ఆఱితేరి పుణ్యపాపా లడ్డపాటి లేదు ॥ అతఁడే ॥

1. తే. పా. - ఆరితేఱి

తక్కక యితని ముద్ర ధరించే దాసులకు
చొక్కల భవబంధపు సుంకమాన్యము
లెక్కించి యితనికైన లెంకలకు తోడు కల
కొక్కట విధినిషేధా లూహింప లేవు ॥ అతఁడే ॥

సరస శ్రీ వేంకటేశు శరణాగతులకును
పరగ మాయల దొడ్డి బందె మాన్యము
పరమైన యీతని పక్షము కూటివారికి
తరితో జగములోని తప్పొప్పులే లేవు ॥ అతఁడే ॥ 11

20-వ రేకు ముఖారి

నారాయణ నీవే నాథుఁడ వైతి నాకు
గారవించి రక్షించి కరుణించవయ్యా ॥ పల్లవి ॥

అంచల నా కర్మమనే అలుగు బందారించితి
పెంచి యింద్రియాలఁ బంపు వెట్టకుమయ్య
వంచి పుణ్యముల [1]మేఁడి వారము మీ కిచ్చితిమి
మించిన కామాదులనే మేరగాండ్లేలయ్య ॥ నారా ॥

మునుపే ఆసలనేటి మొదలు గడమ చెల్లె
పనివూని పాతకపు పనులేలయ్య
మనసనే మోపు నెమ్మది నీకు నప్పగించితి
ఘన దుఃఖముల తరకాండ్లేలయ్య ॥ నారా ॥

శ్రీ వేంకటేశ నీ భక్తిసీమకు నే నేలికైతి
తావుల చింతల దరిద్రము లేలయ్య
నీవు నాకుఁ గాణాచి నే నీ యాధీనము
వోవల పరధర్మపు దొత్తు కాండ్లేలయ్య ॥ నారా ॥ 111

2. తా. పా. — మేడి

రామక్రియ

వాదమేల సారె సారె వడి ముక్తి లేదంటె
వేదాంతశ్రవణము వెట్టికిఁ జేసేరా ॥ పల్లవి ॥

అరయ ప్రపంచమెల్ల నభేద మయితే
గురుఁడు శిష్యుఁడు లేఁడు కూడ దర్థము
సొరిది నాత్మలోన సోహంభావన యయితే
హరి మును సేవ పూజలు చెల్లవు ॥ వాద ॥

సహజలీలావిభూతి సర్వం మిథ్య యయితే
బహు యాగాదికర్మము పనిలేదు
మహిలోని జననము మరణము మాయ యయితే
విహితాచారము సేయ విధిలేదు ॥ వాద ॥

ఘటన బ్రహ్మము నిరాకార మయితేఁ బఠియింప
యిటు పురుషసూక్తాదు లివి నీకేల
అటు శ్రీ వేంకటేశు దాస్యము లేక బిగిసితే
పటలాడుకొనేటి రాక్షసమత మవును ॥ వాద ॥

గుజ్జరి

హరిముద్ర ధరించక అర్చింపఁ బాత్రుఁడు గాఁడు
వెరవుగా సోదించి వినుకొండో ॥ పల్లవి ॥

అరసి చక్రాంకిత మనిన మాట
ద్వారకలో కృష్ణుఁ డన్న ధర్మము గాదా
భారతములో నున్నదే పంచమవేద మిది
సూరలుగా సోదించి చూచుకొండో ॥ హరి ॥

తేటగా భుజచక్రద్విజాతి నవని
తాటించి పై ఘూనసులు ధరించే ధర్మమిది
నూటొక్క ఋషులిడిన నూటొక్క సంతలందు
ఘాటముగా సోదించి కనుకొండో ॥హరి॥

యెంచఁ దాపపుండ్రనామహిత మంత్ర యాగమని
పంచసంస్కారము చెప్పే పాంచరాత్ర ధర్మ మిది
అంచల శ్రీ వేంకటేశు అనతి నయిదు లక్షలు
సంచితమైన శాస్త్రము చదువు కొండో ॥హరి॥ 11

గుండక్రియ

ఇన్నాళ్ల నందు నిందు యేమి గంటిని
అన్నిటా శరణు చొచ్చి హరి నిన్నుఁ గంటిని ॥పల్లవి॥

అంగనల పసఁ జిక్కి అలయికలే కంటి
బంగారువెంటఁ దగిలి భ్రమ గంటిని
ముంగిటి క్షేత్రము లంటి ముంచి వెట్టి సేయఁ గంటి
అంగవించి నేఁ జూచి అంతరాత్మ గంటిని ॥ఇన్నా॥

చుట్టాలఁ జేరి చూచి సుద్దులవావులు గంటి
మట్టు లేని వయసుతో మదము గంటి
వట్టి కామ్యములు సేసి వరుస మాయలు గంటి
పట్టి నారాయణ యని భక్తి నిన్నుఁ గంటిని ॥ఇన్నా॥

వింత చదువులవల్ల వేరే మతములు గంటి
పంతపు కర్మమువల్ల పాపము గంటి
యింతట శ్రీ వేంకటేశ యిటునా జీవభావము
చింతించి అందులో నీ శ్రీపాదములు గంటి ॥ఇన్నా॥ 114

బౌళి

జగనిబంధము హరిహరి యేమి చెప్పఁ గొలఁది హరిహరి
అతిరహస్యముల హరిహరి అదిగో మనకుఁ జిక్కె హరిహరి॥ పల్లవి॥

ఆదివిష్ణుఁ డితఁడు హరిహరి ఆదె యశోదకొడుకు హరిహరి
వేదమూర్తి ఇతఁడె హరిహరి వెన్నదొంగిలించె హరిహరి
సోదుబండి విఱిచె హరిహరి చంటివిషము చెరిచె హరిహరి ॥ ఇత ॥

పరమపురుషుఁ డితఁడు హరిహరి పసులఁ గాచె నిదివో హరిహరి
సిరికి మగఁడు దాను హరిహరి చెలఁగి రోలఁ దగిలె హరిహరి
పరగఁ జూడరోయి హరిహరి బదుకరోయి కొలిచి హరిహరి॥ ఇత ॥

అమరవంద్యుఁ డితఁడు హరిహరి అణఁచెఁ గంసుని హరిహరి
విమతదానవారి హరిహరి విం[illegible]ద్దులు హరిహరి
అమరె నిదివో హరిహరి శ్రీ వేంకటాద్రిమీఁద హరిహరి
జమళి రామకృష్ణుఁడు హరిహరి సర్వమితఁడు హరిహరి

రామక్రియ

నీ మహిమ లిన్నిటికి నీలకంఠుఁడు సాక్షి
దామోదర మమ్ముఁ గావు దాసులము మీకు ॥ పల్లవి ॥

కాలకూటవిషమైన గక్కున నరగుటకు
తాలిమితో నీ నామత్రయ మంత్రము
బోలిఁ బాముల వాయి కట్టి సొమ్ముగా ధరించుటకు
అలరి గరుడవాహనాయుధ ధారణము ॥ నీమ ॥

పట్టిన బ్రహ్మహత్య ప్రాయశ్చిత్తమునకు
వొట్టినట్టి తారక బ్రహ్మోపదేశము
అట్టికపాలభోజనా శుచి పరిహారము
గట్టిగ నీ పాదతీర్థపు గంగానది ॥ నీమ ॥

చెలఁగి భూతపిశాచసేవ నివారించుటకు
తలఁచేటి నీ మహాతత్త్వ యోగము
బలిమి సర్వమంగళాస్పదమై నిలుచుటకు
యిలపై శ్రీ వేంకటేశ యిదె నీ సాకారము ॥సీమ॥

21—వ రేకు సామంతం

ఎందునుఁ బొందని యెడకాట మిదె యని
యిందిర నాథుని సేవించు మనసు ॥పల్లవి॥

కూడితే సంసారము కొనకెక్కఁ జేయవలె
కూడకుండితే విరతి నెక్కుడు గావలె
తాడుపడి వొక్కఁడు తగు లేమి చేకూడితే
వాడీవాడని పైరువలె నవు మనసూ ॥ఎందు॥

వొందె యిహమువాఁడై వున్నతి బ్రదుకవలె
వొందె పరముగోరే వుపమవలె
రెందు విడువలేక రీతులు వేరేయయితే
వండీవఁడని కూడువలె నవు మనసూ ॥ఎందు॥

తను నెఱుఁగఁగవలె తనలోన నే పొద్దు
యెనయ శ్రీ వేంకటేశు నెఱుఁగవలె
మనసు నిలుపవలె మరి యెన్ని చదివినా
వనధిలోఁ గురిసిన వానవు మనసూ ॥ఎందు॥

రామక్రియ

ఓహోహో యనరో పారి
సాహసానఁ దిరుగరో బంటపారి ॥పల్లవి॥

కోనేటిరాయఁడు కోరి నిద్రించీ వాఁడే
ఆనకమై జాలీయరో ఆఁడు బారీ
పేనిపట్టి వాకిళ్ళ బీగముద్రలాయ నిడి
కానిమ్మని వాయించరో గంట పారి ॥ ఓహో ॥

తిరుపణి మణఁగెను తిరుగరా దెవ్వరికి
మరల నెలుగియ్యరో మగపారి
పరగ దేవత లెల్ల బడకెళ మున్నారు
యిరవాయ సూర్యచంద్రు లెదురు పారి ॥ ఓహో ॥

శ్రీ వేంకటేశ్వరుఁడు చిత్తగించీ లోననదె
కోవర మెన్నికెరో కోటిపారి
ఆవల బంగారుగుడియలు ఘల్లు రనఁగా
తావుల హనుమంతునితలారి పారి ॥ ఓహో ॥ 118

## నాట

నానామహిమల శ్రీ నారసింహము
పూవి మమ్ము రక్షించీ పొగడెద నిదిగో ॥ పల్లవి ॥

కొండవంటి వేదాద్రిగుహలలో సింహము
దండి భవనాశియేటిదరి సింహము
అండ నారుశాశ్రముల అడవిలో సింహము
నిండి అహోబలముపై నిక్కిచూచీ నదిగో ॥ నానా ॥

దిట్ట యోగీంద్రుల మతితెర [1] మఱఁగు సింహము
జట్టిగొన్న శ్రీసతితో జంటసింహము
పట్టి దైత్యుల వేఁటాడే బలుదీము సింహము
మెట్టి అహోబలముపై మెఱసీఁదా నదిగో ॥ నానా ॥

1. తే. పా. – మరంగు

పలుదేవతల పైన బలమైన సింహము
కెలసి కంబానఁ జెనఁగిన సింహము
అలరి శ్రీ వేంకటేశుఁ డైనట్టి సింహము
కొలువై అహోబలాన గురుతాయ నిదిగో ॥ నానా ॥

లలిత

శిర సుండ మోకాల నేసవెట్టినయట్లు
పరమధర్మము మాని పరచు (?) గా వలసె ॥ పల్లవి ॥

కోరి కతారము మాని కోల చేతఁబట్టుకొని
బీరానఁ బోటుకుఁ బోయి పెట్టుపడ్డట్టు
యీరీతి ప్రపత్తి మాని యితరకర్మము నేసి
సారె పుణ్యపాపములసంధిఁ జిక్కవలసె ॥ శిరసు ॥

పైపైన వోడపడిచి పదరు చేపట్టుకొని
పైపుగాక యీఁది యీఁది వడిఁ బడ్డట్లు
యేపున దాస్యము [1] మాని యితరోపాయములు
పూఁపస్వర్గభోగముల పుంగుడు గావలసె ॥ శిరసు ॥

ఘనమాణిక్యము మాని గాజుఁబూస గట్టుకొని
వెనక జాణలచే నవ్వించుకొన్నట్లు
యెనసిన శ్రీ వేంకటేశు శరణనలేక
మున జన్మాదులలోన మునుగఁగ వలసె ॥ శిరసు ॥

లలిత

అనాదిసంసారి పటుగాన
మనోవికార మిది మాన దెంతయినా ॥ పల్లవి ॥

1. తే. పా. — మానితరోపాయములు

కడు చంచలమే కాని కాయములో నిజబుద్ధి
తొడరదు దుర్బుద్ధి తోఁచి నాకు
దిడువై(?) శ్రీహరి నీవు తిద్దితే నేమో కాని
వెడఁగు నా గుణ మిది విడువ దెంతయినా ॥ అనాది ॥

పలుచింతలే కాని పట్టిన నీపై భక్తి
కలుగ దజ్ఞానమే కప్పి నాకు
బలిమి బంధాలు నీవు నాపితే నేమో కాని
తొలఁకు నా మన సిది తొలఁగ దెంతయినా ॥ అనాది ॥

పట్టిన చలమే కాని పైపై విరక్తి నాకు
నెట్టుకోదు నీ కృప నిలిచీ నాకు
యిట్టే శ్రీ వేంకటేశ యేలిన వాఁడవు నీవు
యెట్టైన నీకుఁ బోదు యెఱుఁగ నెంతయినా ॥ అనాది ॥ 121

సామంతం

కత గాదు దృష్ట మిది కలిగె మాకు
సతమంటా నిట్టె ఘోద్దు జరపఁగవలసె ॥ పల్లవి ॥

కాయమనేటి మోహినీగజ మెక్కినారము
పాయపు మోహమదము పట్టెను మమ్ము
తీయరాని బంధపుతీగె తెంచివేయ లేము
యేయెడ విజ్ఞాన మిఁక యెటుఁగేమా మేము ॥ కత ॥

పచ్చల సంసారమనేనిధి దొక్కినారము
పచ్చి మదనభూతము పట్టెను మమ్ము
గచ్చుల యహంకారగర్వము మానఁగ లేము
అచ్చపు మోక్షపుతెరు వబ్బీనా మాకు ॥ కత ॥

రామలరతి కొల్లా పురము చొచ్చినారము
యేమైనా యెగ్గు సిగ్గు లెంచము నేము
శ్రీమంతుఁడై నట్టి శ్రీ వేంకటేశుఁడే నన్ను
యేమరి యుండఁగ నమ్మి యేలినాఁడు వీఁడెవో ॥కత॥

22—వ రేకు దేశాక్షి

చూడఁగఁ జూడఁగ సుడిగొనె మాయలు
వేడుకతో నిన్ను వెదకే దెపుడో ॥పల్లవి॥

కడపఁగఁ గడపఁగఁ గాలము గడచెను
జడిసిన వెనకటి జన్మముల
నడపఁగ నడపఁగ నడచె సంసారము
యెడయక హరి నిన్ను యెఱఁగే దెపుడో ॥చూడఁగ॥

కోరఁగఁ గోరఁగఁ గూడె లంపటము
గారవమగు నిజకర్మముల
మేరలు మీఱఁగ మించెను మమతలు
కూరిమి హరి నిన్నుఁ గొలిచే దెపుడో ॥చూడఁగ॥

నిలుపఁగ నిలుపఁగ నిండెను జ్ఞానము
అలరఁగ శ్రీహరి అమజ్ఞను
యిలలో శ్రీ వేంకటేశ నీమఱఁ
గలరి చొచ్చి కొనియాడితి మిపుడు ॥చూడఁగ॥

బౌళి

అజ్ఞానజంతువ నే నైతిఁ గాక
సుజ్ఞానమూర్తివి నీవు చూచుట తగవా ॥పల్లవి॥

కోరితే రావలెఁ గాన కోరనివి రా నేల
కోరితిమా దుఃఖములు గోవింద విన్ను
అరయ పాపఫలము లవి యంటివా నీవు
యేరీతి నాత్మవు నీవు యిఁక దోషమున్నదా ॥ అజ్ఞాన ॥

అనాథనాథుఁడవు ఆతురబంధుఁడవు
సనాథుఁడను నేను సరి నుండఁగా
వినోద మిది నీకు విశ్వప్రపంచము
మనోగర్మముల నీ మాయ దాఁటఁగలనా ॥ అజ్ఞాన ॥

సరి గజదంతపరీక్షలు చూడ నెంతవాఁడ
ధర శ్రీ వేంకటేశుఁడ దాసుఁడ నీకు
గురువు సే కొప్పగించె కోరి నీకు శర ణంటి
విరతిఁ జేకొంట గాక నేర్పు నేరా లున్నవా ॥ అజ్ఞాన ॥ 124

## ధ న్నా సి

బ్రహ్మ పూజించే రఘుపతి విభీషణు కిచ్చె
బ్రహ్మణ్యుఁడీ రంగపతిఁ గొలువరో ॥ పల్లవి ॥

కావేరీ మధ్య రంగక్షేత్ర మల్లదిగో
శ్రీవిమాన మదిగో శేషపర్యంక మిదె
దేవుఁ డల్లదె వాఁడే దేవి శ్రీ లక్ష్మి యదె
సేవించరో నాభిఁ జిగురించె నతఁడూ ॥ బ్రహ్మ ॥

యేడు గోడలు నవిగో యెసఁగు పూఁదోఁపు లవె
కూడి దామోదరపురగోపుర మదె
తోడ వేయిగంబాల దొడ్డమంటప మదిగో
చూడరో పసిఁడిమించులకంబ మదిగో ॥ బ్రహ్మ ॥

ఆళువారలు వారే యంగరంగవిభవ మదే
వాలు శ్రీవైష్ణవపు వాద లవిగో
ఆలీల శ్రీవేంకటేశుఁడై వర మిచ్చీని
తాలిముల శ్రీరంగ దైవముఁ గొలువరో ॥బ్రహ్మ॥ 1

మలహరి

పట్టిన వారల భాగ్యమిదే
గుట్టు తెలిసితే గురుతు లివీ ॥పల్లవి॥

కామధేనువును కల్పవృక్షమును
దామోదర నీ దర్శనము
భూమీశత్వము భువనేశత్వము
సామజవరద నీ శరణ్యము ॥పట్టిన॥

పరుసవేదియును పరమైశ్వర్యము
హరి నిన్నుఁ గొలిచే అనుభవము
నిరతభోగములు నిధినిధానములు
గరిమ మెఱయు మీ కైంకర్యములూ ॥పట్టిన॥

నిండు భోగములు నిత్యశోభనము
కొండలయ్య నీ గుణకథలు
అండనె శ్రీవేంకటాధిప సర్వము
మెండుకొన్న దిదె మీ కరుణా ॥పట్టిన॥ 1

భూపాళం

కాయ పండు సేయఁబోతే కడు పులుసే కాక
యేమోద తీపు గాదు యిటువంటిదే ॥పల్లవి॥

కోప మెల్లా నొకవంకకూడవేసి మఱి కదా
పైపై హరిఁ దలఁప పాత్రుఁ డయ్యేది
కైపు గాక రుచులపై కాంక్ష మాని మఱి కదా
వోపి లోకముల సద్ద వొల్లకుండేది ॥ కాయ ॥

పంచేంద్రియముల నెల్ల పారఁదోలి మఱి కదా
పుంచపువిరక్తి కెల్ల వొడి గట్టేది
కొంచెపు కోరికెల్ల కోరకుండి మఱికదా
వంచి హరిదాసులలో వహి కెక్కేదీ ॥ కాయ ॥

వేవేలు పనులెల్ల విడిచిన మఱికదా
శ్రీ వేంకటేశ్వరునిఁ జింతించేది
భావించి యితని దాసపరికరమై కదా
త్రోవ చూచి మోక్షము తుద కెక్కేది ॥ కాయ ॥

## దేశాక్షి

కాఁపులము నేము నీకు కర్తవు నీవు మాకు
దాపుదండై బదికించి దయఁ జూడవయ్యా ॥ పల్లవి ॥

గుట్టున నయిదు ప్రాణాలకు డాగు వెట్టేము
పట్టి దేహముల పడుఁబట్టు లివిగో
అట్టె కర్మములనేటి అరిగోయిలు (?) వెట్టేము
[1]నట్టుకొట్టి జీవులకు నరకము లేలయ్యా ॥ కాఁపు ॥

మించిన పితాళ్లకు మేర లేలఁబెట్టేము
పొంచి సంసారములలోఁ గాఁపుర మున్నాము
పంచేంద్రియపుపొలాలపైరు లెల్లాఁ జేసితిమి
అంచె దేహాలకెల్ల అజ్ఞలేద వయ్యా ॥ కాఁపు ॥

1. తే. పా. – నట్టుగొట్టి

కూరిమి విషయముల కొట్నములు దంచేము
చేరి నీచైతన్యమున సేవసేసేము
యారీతి శ్రీ వేంకటేశ యిటు నీకే దాసులము
ఆరయఁ గాచితివి నీయాధీనులమయ్యా ॥కాఁపు॥ 128

28–వ రేకు భూపాళం

పోయిన బంధము లటు పోవుఁ గాక
చీ యవి రోసి యెంగిలి చేకొనేదా ॥పల్లవి॥

తొల్లి చేసినకర్మాలు తొలఁగఁజేసె గురుఁడు
చెల్లఁబో యింకా నవి సేసేనా
వొల్లక విత్తులు తిమ వుముకఁ బాసినమీఁద
మొల్లమిఁ గ్రమ్మఱ నవి మొలచీనా ॥పోయిన॥

వెదజాతిధర్మముల వెళ్లదీసెటిగురుఁడు
మునిఁగి అందునే మఱి మునిఁగేదా
పొడిసి తొడమ వండి పూడినఫలములు
అదరి క్రమ్మర నందు నంటఁబోయీనా ॥పోయిన॥

శ్రీ వేంకటేశ్వరునిఁ జేరఁజూపె గురుఁడు
దావతి యితరులఁ దడవేదా
భావించి పరుసవేది పసిఁడియైన లోహము
వేవేలైన తొల్లిటి విధ మయ్యీనా ॥పోయిన॥ 129

మలహరి

బళి బళి దేవుఁడా బాపు బాపు మాయా
యెలమి యింతేసి సేసి యేమి సేసుకొంటివి ॥పల్లవి॥

కలిమి యొక్కనికి గడు లేమి యొక్కనికి
యిల నిందరు జీవులే యేల వచ్చెను
బలవంతుఁడొకఁడూ బలహీనుఁడొకఁడూ
మొలపించి భ్రమ నేల ముంచేగు మీరు ॥ బలి ॥

వొకచోట రాజసము వొకచోట బంటరికము
అకటా దేహాలు మోచినంతలోననే
పకపక నవ్వులు బయములు వేరెవేరె
సకల జీవులమీఁద చల్లేరుమీరు ॥ బలి ॥

శరణు నీకంటేనె జారె నా పాపములు
సరవుల రెండు నీ జగములోన
గరిమ శ్రీ వేంకటేశ కరుణించితివి నన్ను
దరి చేర్చి నీ మాయ దాసుఁడ నేఁ గనక ॥ బలి ॥ 130

దేశాక్షి

వేదములే నీ నివాస మట విమలనారసింహా
నాదప్రియ సకలలోకపతి నమో నమో నరసింహా ॥ పల్లవి ॥

ఘోరపాతక [1]నిర్హరణా కుటిలదైత్యదమనా
నారాయణ రమాధినాయక నగధర నరసింహా
నీరూపం బింత యంత యని నిజము దెలియరాదు
యీరీతిఁ ద్రివిక్రమాకృతి నేచితి నరసింహా ॥ వేదము ॥

గోవిందా గుణగుణరహితా కోటిసూర్యతేజా
శ్రీ వల్లభ పురాణపురుషా శితనఖ నరసింహా
దేవ మిము బ్రహ్మాదులకును దెలియ నలవి గాదు
భావించఁగ ప్రహ్లాదు నెదుటఁ బరగితి నరసింహా ॥ వేదము ॥

1. తే. పా. – నిరుహరణ

దానవపరికరసులభ తపనచంద్రనేత్రా
వానవమరముఖమునిసేవిత వందితవరసి. హా
భాసురముగ శ్రీ వేంకట గిరిఁ బాయనిదైవమ వటుగానా
వోవర కిపు దేగితి విట్ల నహోబల నరసింహా ॥ వేదము ॥ 1౩

నా ట

చేరి మొక్కరో వరులు శ్రీమంతుఁడీతఁడు
కోరి వరము లిచ్చు కొండవంటి సింహము ॥ పల్లవి ॥

గద్దెమీఁదఁ గూరుచుండి కనకకసిపుఁ జెండీ
గద్దరి ప్రహ్లాదునిపై కరుణవిండీ
వొద్దనె మూఁడుగొండల వుపిదయుఁ దాను నుండీ
తిద్దుకొనె మీసాలు దివ్యనారసింహుఁడు ॥ చేరి ॥

భవనాశిదరి దొక్కి బ్రహ్మాదులలోన నిక్కి
తివిరి ప్రతాపమున దిక్కుల కెక్కి
రవళి నారదాదుల రంగుపాటలకుఁ జొక్కి
చెవు లాలించీ నుతులు శ్రీనారసింహుఁడు ॥ చేరి ॥

ఆదె కంబములోఁ బుట్టి ఆయుధాలు చేతఁ బట్టి
వెదకి అహోబలాన వేడుకఁ బుట్టి
కదిసి శ్రీ వేంకటాద్రికాంతలలో గుంపుగట్టి
వెదచల్లి మహిమల వీరనారసింహుఁడు ॥ చేరి ॥ 1౩2

సా మం తం

అందులోనె వున్నవాఁడు ఆదిమూరితి
అందరాని పదవియైన నందిచ్చు నతఁడు ॥ పల్లవి ॥

ఘన లిండ్ల వాకిళ్లు కావఁ బొయ్యే జీవుఁడా
కని నీ యాత్మవాకిలి కావరాదా
యెనసి పరులరాజ్య మేలఁబొయ్యే జీవుఁడా
అనిశము నీ మనోరాజ్యము నేలరాదా ॥ అందు ॥

చెలుల రూపము లెల్ల చింతించే జీవుఁడా
చెలఁగి నీ రూప మేదో చింతించ రాదా
కెలన సుఖములు భోగించేటి జీవుఁడా
పొలసి సుజ్ఞానము భోగించరాదా ॥ అందు ॥

చేవ సంసారాన బలిసినయటి జీవుఁడా
భావపుటానందాన బలియరాదా
కోవరపు సంపదల కోరేటి జీవుఁడా
శ్రీ వేంకటేశుని సేవ గోరరాదా ॥ అందు ॥ 133

సాళంగనాట

శరణంటేఁ జాలు సర్వేశ్వరునికి
అరయ నిందరిఁ గొట్టి అప్పనఁ గావఁడా ॥ పల్లవి ॥

చేతెఁడు దవ్వే సుఁడీ చేరి మొక్కేవారి కెల్ల
రాతిరిఁ బగలు హరి రక్షించేచోటు
కాతరాన జీవులాల కానలేరు నమ్మలేరు
మాతతో శిశువునకై కంబములో వెళ్లఁడా ॥ శరణం ॥

కూఁతవెట్టుదవ్వే సుఁడీ కోరి పిలువ నేర్చితే
జాఁతి హరినామముండి పాలించేచోటు
లోఁతు గాదు నాఁటు గాదు లోలోన శ్రీపతిపేరు
నాతి మొరాలించి యాతఁడు నాఁడు గావఁడా ॥ శరణం ॥

కనుచూపుదవ్వై సుండీ కప్పి శ్రీ వేంకటపతి
మనసులో అందరివి మన్నించేచోటు
ననిచి యేడనుండి ధ్యానము నేసికొవినాను
వనజాక్షుఁ డితఁడే వో వరము లొసఁగఁడా ॥ శరణం॥ 1

21—వ రేకు శంకరాభరణం

కోరి ధర్మము చాలు కుక్కఁబట్టు మన్నరీతి
యీరీతి నింత నేసితి విుత చాలదా ॥ పల్లవి ॥

చక్కఁగా నన్నొక హీనజంతువుఁగాఁ బుట్టించక
యెక్కువ నరునిఁ జేసి తింత చాలదా
దిక్కుల నిది చాలక దివ్యభోగముగోర
అక్కర నా కొక ఆసోదమా ॥ కోరి ॥

పాతకాలు సేసేటి పరుల బంటుఁ జేయక
యీతల నీ బంటుఁ జేసి తిది చాలదా
ఆతల నీవద్ది సనకాదుల పదవి గోర
ఆతుమలో నా కొక ఆసోదమా ॥ కోరి ॥

నరక మనుభవించ నన్ను నందు నిలుపక
యిరవై యిహ మిచ్చి తిది చాలదా
ధర శ్రీ వేంకటపతి తగ నీకు శరణంటి
పరము గోరను యింకా నప్పటి నాసోదమా ॥ కోరి ॥ 1

సామంతం

తాముఁ దెలియరూ తగఁ జెప్పిన వినరూ
పామరపుఁ దమ కర్మఫలమో హరిమాయయో ॥ పల్లవి ॥

చీఁకటిఁ బెడఁబాపేటి చేరువ సూర్యోదయము
చీఁకటి కూబలకైతే చిమ్మిరేఁచును
యేఁకటతో విజ్ఞానము నందిచ్చే శ్రీహరిభక్తి
కాఁకల దుర్మార్గులకుఁ గాననీదూ ॥ తాము ॥

అందరు రుచిగొనేటి అన్నము బహురోగికి
కందువ నజీర్ణమై కారించును
యెందును శ్రీహరిదైవ మెక్కుడన్న చదువులు
మందమైన జడునికి మఱఁగులై తోఁచును ॥ తాము ॥

ధరఁ గొందరు మూర్ఖులు తగ నొక్కరాజుఁ గొల్చి
పరిచారకునిఁ దిట్టి భంగ పడ్డట్టు
యిరవుగ శ్రీవేంకటేశుఁ గొల్చి వారివారి
విరసాలాడుచుఁ దామె విఫలులై పోదురు ॥ తాము ॥ 136

## సామంతం

భోగము నాయందు నీకు భోగివి నీవు
శ్రీగురుఁడ విన్నటాను చిత్తగించు నన్నును ॥ పల్లవి ॥

చక్కని జన్మపు సంసారవృక్షమునకు
పక్కన ఫలము నీవు భావించఁగా
మిక్కువ కర్మమనేటి మత్తగజమునకును
యెక్కువ మావటీఁడవు యెంచఁగ నీవు ॥ భోగ ॥

నెట్టన దేహమనేటి నిర్మల రాజ్యమునకు
పట్టమేలు చుండిన భూపతివి నీవే
దిటయిన మనసనేటి తేజి గుఱ్ఱమునకు
వొట్టిన రేవంతుఁడవు వుపమింప నీవు ॥ భోగ ॥

సంతసమైన భక్తి చంద్రోదయమునకు
రంతులఁ జెలఁగు సముద్రమవు నీవు
చెంతల శ్రీవేంకటేశ జీవుఁడనే మేదలోన
అంతర్యామివి నీవు అంకెల కూడఁగను ॥ కో౦గ ॥ 137

## శ్రీ రాగం

శ్రీపతియే రక్షించుఁ గాక మరి
యేపున జంతువుల మే మెఱుఁగుదుము ॥ పల్లవి ॥

జలధుల లోఁతును సరి భువి వేఁగును
అలరించిన శ్రీహరి యెఱుఁగు
పొలసిన జ్ఞానము పుణ్యపాపములు
యిలపై జీవుల మే మెఱుఁగుదుము ॥ శ్రీపతి ॥

అనలము తేజము నాకసము విరివి
అనిశము నారాయణుఁ డెఱుఁగు
మునుకొన్న కాలము మొదలి జన్మములు
యెనయఁగఁ బ్రాణుల మే మెఱుఁగుదుము ॥ శ్రీపతి ॥

విసరే గాలియు విశ్వములోపలి
పస శ్రీ వేంకటపతి యెఱుఁగు
సుసరివై శరణము చొచ్చుట యితనికి
యెసఁగిన దేహుల మే మెఱుఁగుదుము ॥ శ్రీపతి ॥ 138

## పాడి

ఎవ్వ రేమి సాదించే రెవ్వరు నే మెఱిఁగేరు
అవ్వల నివ్వల శ్రీహరియే దైవము ॥ పల్లవి ॥

జగములోపల హరి సాత్విక దైవమని
భృగువె సోదించినాఁడు పృథివిఁ దొల్లి
మూఁడువేలుపులలో మొరవెట్టిరితనికె
జిగి మించ దేవతలు క్షీరాబ్ధికాడనే ॥ ఎవ్వ ॥

ధరఁ గాశిలోన హరి తారకబ్రహ్మమని
హరుఁడే బోధించఁ జొచ్చె నందరికిని
అరుదుగా రామనామ మతని పట్టపురాణి
గిరిసుత పార్వతి కీర్తింపఁ దొడఁగె ॥ ఎవ్వ ॥

అదిగో శ్రీ వేంకటాద్రిహరి పరతత్త్వమని
యెదుటనె బ్రహ్మ పుట్టె యితని నాభిని
యిదిగో మన మిందర మితనినే కొల్చి
బ్రదుకుద మిటు రారో ప్రాణులాల మీరు ॥ ఎవ్వ ॥ 139

గౌళ

వోవో రాకాసులాల వొద్దు సుండీ వైరము
దేవుని శరణనరో తెలుసుకోరో ॥ పల్లవి ॥

జగములో రాముఁడై జనియించె విష్ణుఁ డిదె
అగపడి లక్ష్మి సీత యయి పుట్టెను
తగు శేషశంఖచక్ర దైవసాధనము లెల్ల
తగిలి లక్ష్మణ భరత శత్రుఘ్నులయిరి ॥ వోవో ॥

సురలు వానరు లైరి సూర్యుఁడు సుగ్రీవుఁడు
మరిగి రుద్రుఁడు హనుమంతుఁడాయెను
సరుస బ్రహ్మదేవుఁడు జాంబవంతుఁ డైనాఁడు
వెరవరి నలుఁడే విశ్వకర్మ సుండీ ॥ వోవో ॥

కట్టిరి సేతు వప్పుడే ఘను లెల్లా దాఁటిరి
ముట్టిరి లంకా నగరమును దళము
అట్టి శ్రీ వేంకటేశుఁ డాతఁడే యీతఁడై
వొట్టుచు వరము లిచ్చె హనర దాసులకు ॥ వోవో ॥

25-వ రేకు లలిత

కానని యజ్ఞానులాల కర్మజాతులాల మీరు
మానక కర్మములు సేసి మాయఁ జిక్కవలెనా ॥ పల్లవి ॥

తపము సేసితమంటా దాఁటరాని గర్వ మేల
తపము రావణాదులు తగఁ జేయరా
అపురూపమైన నారాయణనామ ముచ్చరించే
ప్రపన్నులతోడి సరియా బ్రహ్మాదులు ॥ కానని ॥

మహిలోఁ బుణ్యములంటా మదియించగ మీ కేల
మహిలోఁ బుణ్యులు గారా నహుషాదులు
సహజపు ద్వయానుసంధాన పరులైన
వహి కెక్కె వైష్ణవులవంటివారా సురలూ ॥ కానని ॥

అందేము స్వర్గలోకమంటా రాజస మేల
అందఁడా స్వర్గము నరకాసురుఁడు
చందపు శ్రీ వేంకటేశు చక్రలాంఛనులతో
పొంది జీవన్ముక్తులకు పురుఁడా సోమపులు ॥ కానని ॥

పాడి

నే రొక్కరూ లేరు విశ్వ మింతా నీమహిమే
యేరీతి నీవే కలవు యితరములేదు ॥ పల్లవి ॥

తల్లివై రక్షింతువు తండ్రివై పోషింతువు
యిల్లాలివై మోహమిత్తువు నాకు
వాళ్లై పెరుగుదువు వొగిఁ బురాకృత మౌదు
యిల్లు ముంగిలై వుందువింతా నీ మహిమే ॥ వేరొ ॥

గురుఁడవై బోధింతువు కొడుకవై యీడేర్తువు
అరుదై నిధానమై వౌదు నీవే
దొరవై నన్నేలుదువు దూతవై పని సేతువు
యిరవైన సిరు లిత్తు వింతా నీ మహిమే ॥ వేరొ ॥

దేవుఁడవై పూజ గొందు దిక్కు ప్రాణ మౌదువు
కావలసిన ట్టౌదు కామించినట్లు
శ్రీ వేంకటేశ నీవే చిత్తములోపల నుండి
యీపల వైకుంఠ మిత్తు వింతా నీమహిమే ॥ వేరొ ॥ 142

## ముఖారి

ఎక్కువ తక్కువ లేక యిందరిలోపల నేను
చిక్కి హరి నీవు పెద్ద సేసితివి గాక ॥ పల్లవి ॥

తెలియ నిందరివంటి దేహమే యిది గాదా
వొలసి దొరతనము వొదిగీఁ గాక
మలమూత్రములు రక్తమాంసము లొక్కటె కావా
కలిమి లేములు ముందు కాననియ్యవు గాక ॥ ఎక్కువ ॥

చేపట్టి యిందరివంటి జీవుఁడ నేఁ గానా
పాపపుణ్యములు నన్ను బరచీఁ గాక
యేపొద్దు లోకములోని యింద్రియము లివే కావా
తీపులు మరపి నన్ను దిమ్మరేఁచీఁ గాక ॥ ఎక్కువ ॥

కైకొని యిందరివంటి కర్మమే సేయఁగఁ గాదా
యీకడ సంపదలు వన్నెఁ బంచీఁ గాక
పైకొని శ్రీ వేంకటేశ భక్తి యెక్కుచె కాదా
యేకడనైనా నన్ను యీడేర్చుఁ గాకా ॥ఎక్కువ॥

## భూపాళం

సర్వశక్తివి నీవే సకలలోకేశ్వరా
నిర్వహించి నన్ను రక్షించఁగ నీవే ॥పల్లవి॥

తండ్రిపైఁ జేసినభక్తి దైవమా నీకే శెలవు
తండ్రికి తండ్రివి నీ వంతర్యామివి
మంత్రాది తల్లిపైఁ జేసే మచ్చి కెల్లా నీది
నింద్రు (?)ఁదల్లిలోవాఁడవు నీవె కనక ॥సర్వ॥

పెండ్లాముపైఁ జేసినప్రేమ లెల్లా నీ సొమ్మే
పెండ్లాములో భావన నీ పెంపే కనక
వెండ్లకై బంగారులకై వెలసే తపసు నీదె
యిండ్లింద సంపదలు నీ వింతాఁ గనక ॥సర్వ॥

కిమ్మల దేహానకు భోగించిన భోగము నీదె
నెమ్మది నంతర్యామివి నీవు గనక
యిమ్మల శ్రీ వేంకటేశ యిన్నియు విన్నవించితి
కమ్మి నా కన్నిటికీ కర్తవు నీవే కాన ॥సర్వ॥ 1

## మలహరి

హరిదాసుఁ డగుటే యది తపము
పరమార్గములను ఫలమే లేదు ॥పల్లవి॥

తిట్టినయప్పుడు దీవించినప్పుడు
అట్టె సమమగునది తపము
వెట్టి నేమములు వేవేలు సేసిన
బట్ట బయలే కాని ఫలమే లేదు ॥హరి॥

యిచ్చినయప్పుడు యియ్యనియప్పుడు
అచ్చుగ నవ్విన దది తపము
యిచ్చల బుణ్యము లెన్ని సేసినా
బచ్చన లింతే ఫలమే లేదు ॥హరి॥

కూడినయప్పుడు గొణగినయప్పుడు
ఆడిక విడిచిన యది తపము
యీడనె శ్రీవేంకటేశుడే శరణము
పాడి పంతముల ఫలమే లేదు ॥హరి॥ 145

## దేశాక్షి

సులభము యిదియే చూచిన దుర్లభ మిదే
అలరు సుజ్ఞానులకు అజ్ఞానులకు ॥పల్లవి॥

తీరు గొన్నాళ్ళకు తెగిన దానఫలము
తీరవు హరిదాసుల దివ్యభోగాలు
జారు గొన్నాళ్ళకు సకల దేవత్వములు
జారదు వైకుంఠపు సాలోక్య మోక్షము ॥సులభ॥

యింతింతనగవచ్చు నింద్రాదుల సంపదలు
యింతనరాదు నీ దాసుల యీ మహామహిమ
పంతాన సాధించవచ్చు బహుకర్మతపములు
యెంతైన సాధించరాదు యీ హరిభక్తి ॥సులభ॥

వుండు తామస గుణము లొక్కొక్క సమయముల
వుండవు శ్రీవైష్ణవులవద్ద నెన్నఁడు
అండనె శ్రీ వేంకటేశుఁ డన్ని మాయలుఁ జూపు
నిండు తనదాసులకు నిజమాయె మాకు ॥ సులభ ॥

26—వ రేకు శ్రీ రాగం

అదియెపో శ్రీహరినామము
తుదిపద మిదియె ధృవమై కలిగె ॥ పల్లవి ॥

తొడరి చిత్రకేతుఁ డే నామము
తడవి లోకమంతయు గెలిచె
విడువక బ్రహ్మయు వెస నే నామము
బడిబడి నుడుగుచు బ్రభుఁడై నిలిచె ॥ అదియె ॥

హరుఁ డేనామము అదె తారకముగ
నిరతిఁ దడవి యెన్నిక మీఱె
ధర నేనామము దలఁచి నారదుఁడు
సురమునియై సంస్తుతులకు నెక్కె ॥ అదియె ॥

ధృవుఁ డేనామము దొరకొని నుతియించి
ధృవపట్టంబున తుద బ్రదికె
జవళి శ్రీ వేంకటేశ్వరుదాసు లెల్లాను
భువి నేనామము భోగించి మనిరి ॥ అదియె ॥

దేశాక్షి

ఇద్దరు దేహసంబంధ మిదిగో మాయ
గద్దించి యేడ నుండునో కడసారి తాను ॥ పల్లవి ॥

తోడఁ బుట్టిన మమత తొడఁగి కొన్నాళ్లకు
వాడిక పుత్రులమీఁదవలె నుండదూ
వేడుక వారెవ్వరో వీరెవ్వరో కాని
కూడపెట్టి వీరికి కొట్లాడి వారికి ॥ ఇద్దరు ॥

తల్లిమీఁదఁ గలభక్తి తనకె కొన్నాళ్లకు
యిల్లాలిమీఁదవలె యింత వుండదు
వెల్లిలరి విది గొంత విచారించనిది గొంత
యిల్లు ముంగి లొక్కరిది యెరవు వొక్కరిది ॥ ఇద్దరు ॥

నీతితో శ్రీవేంకటేశు నిత్యసేవ కొన్నాళ్లకు
యీతల సంసారమెంత యితవు గాదు
ఆతఁ డెట్టు యిదియెట్టు అందరూ నెఱిఁగినదె
చేతులొక్కరియందు చిత్త మొక్కరియందు ॥ ఇద్దరు ॥ 148

సామంతం

కాదని వేరే సేయఁగలవాఁడా తాను
సాదువలె నుండుఁగాక స్వతంత్రుఁడా తాను ॥ పల్లవి ॥

దైవముపై భారము తనపైఁ బెట్టుకోనేల
మోవలేక సంసారాన మునుఁగనేల
జీవుఁడై పుట్టితే నేమి శ్రీపతి నీవాఁడ నని
సేవ సేయుచుండఁగానే చేరి కాచీ నతఁడే ॥ కాదని ॥

యేలిక గూచుండే గద్దె యెక్కఁ దనకది యేల
వీలి అపరాధానకు వెఱవ నేల
ఆలు బిడ్డలకు గుఱి యావుటకు హరిఁజేరి
కాలము గోరుకుండఁగ కరుణించీ నతఁడే ॥ కాదని ॥

శ్రీవేంకటేశు మాయకు చేరి యడ్డాలు రానేల
తోవ గానక యాతని దూఱఁగ నేల
శ్రీవైష్ణవుఁ డవుటకు చిత్తములో విష్ణు నమ్మి
భావించు కొనఁగా దయ పాలించీ నతఁడే ॥ కాదని ॥ 1

పాడి

ఎంత లేదు లోకము మెచ్చేది కుందేది
పంతపు శ్రీహరిభక్తి పట్టవలెఁగాక ॥ పల్లవి ॥

తనువులు మోచేది ధనములు దాఁచేది
ఘనజీవులకు నెల్లఁ గలిగినది
మనసులు రోసేది మమతలఁ బాసేది
వనజాక్షుఁ గొలిచేది వలె నింతె కాక ॥ ఎంత ॥

కాఁపురాలు సేసేది కపటాల లాసేది
తాపపు జీవుల కెల్లాఁ దగిలినదె
కోపములఁ దుంచేది కోరికలఁ దెంచేది
శ్రీపతి కరుణలోనఁ జిక్కవలెఁగాక ॥ ఎంత ॥

ఆఁకటికి బడలేది అన్నములు గొనియేది
తేఁకువ జీవుల కెల్ల బ్రదిష్టమైనదె
యేఁకటతో శ్రీవేంకటేశ్వరు శరణని
కాఁకదేర సుఖియించఁగా వలెఁగాక ॥ ఎంత ॥

పాడి

వేగిర మేఁటికివి వేసట లేఁటికివి విష్ణువి సొలయఁగ నేల
సాగిలి మొక్క నతఁడు మన్ననలు జరపినపాటి జరపీఁగాక ॥

తనవేలే తనకన్ను దాఁకినను తా నెవ్వనిఁ గోపించీని
తనకర్మమే తన్నుఁ జేయఁగ దైవము దూరఁగ నేల
అనుభవింపుచును హరినే కోపించిన అలమట లన్నియు హరిచూ
పొనుఁగక తమలో మద్దోషంబులు పొమ్మనపుడే పోయీఁగాక

కడుపులోపలికి మింగినరత్నము కడుచోట్ల వెదకఁగ నేల
బడిఁ దన యంతర్యామి దా మఱచి పలువేల్పులఁ గొలువఁగ
విడువక శ్రీపతినామమంత్రమే వేడుకఁ దలఁచఁగఁ దలఁచఁగ
చెడకుండా నతఁడు పావనము సేసినప్పుడే సేసీఁగాక ॥ వేగ

కర్మము నతఁడే కార్యము నతఁడే కడఁగిన శ్రీవేంకటవిభుఁడూ
నిర్మించినట్లవు నన్నియు మరి నేఁ దనుమానము లేల
ధర్మం బితనికి యేకాలంబును దాసుల రక్షించే బిరుదు
అర్మిలి నితనిఁ గొలిచినఁ జాలును అందనిపదవులు నందీఁగాక

గుజ్జరి

ఏమి సేయుదును నే నేమి సేయుదును
స్వామిద్రోహమె జరగీని ॥ పల్లవి ॥

నీ యాధీనమై నెగడిన యాత్మకు
నీ యందె బుద్ధి నిలువదు
కాయపుటింద్రియ కల్పిత దేహము
కాయపు విషయాలె కడుఁ గోరీని ॥ ఏమి ॥

నీ సంకల్పమున నెగడిన జగ మిది
నీ సేవారతి నేరదు
ఆసల నీ మాయ నంటిన మన సిది
ఆసబాసలనే అలసీని ॥ ఏమి ॥

హరి నీవే నాలోన నణచిన జ్ఞానము
హరి నీవె చూపక అందదూ
సిరుల నా పాలిటి శ్రీ వేంకటేశ్వర
కరుణానిధి నన్నుఁ గావవే ॥ ఏమి ॥ 15

27-వ రేకు శంకరాభరణం

ఇందు నందు నెంచ భేద మెంతైనఁ గలదు
చిందరవందరగాక చేతికి లోనయ్యీనా ॥ పల్లవి ॥

దేవునిఁ గొలుచువాఁడు దేవునికి కొఱగాక
యీవల సంసారుల కేమి బాఁతి
కావరపు మనుజుల కని కొలిచేవారికి
దైవికము విచారించ తలఁ పున్నదా ॥ ఇందు ॥

పరము గోరేటివాఁడు పరమునకె కొఱగా
కిరవై యింద్రియముల కేమి బాఁతి
వొరసి భోగములలో నోలలాడే వానికి
అరిది మోక్షసుఖము లాసపడనున్నదా ॥ ఇందు ॥

పనిగొన్న భక్తివాఁడు భక్తికి కొఱగాక
యెనసి కర్మవిధుల కేమి బాఁతి
మని శ్రీవేంకటేశు మాయఁ జిక్కిన వానికి
తనిసి భవబంధముల దాఁటఁగఁ జోటున్నదా ॥ ఇందు ॥ 153

శంకరాభరణం

ఎఱుఁగుకోలేని జీవి యెడ్డగాక
గుఱి నెంతయినాఁ గోఁతికొమ్ము దప్పఁ బారునా ॥ పల్లవి ॥

దగ్గర నుండిన మాయఁ దలపించుఁ గాని మది
తగ్గి దవ్వుల జ్ఞానము తడవనీదు
కగ్గు లేక గుల్ల గుల్లె కాక మరి రాయవునా
అగ్గమై తవుడుదిండి కడబాల లేల ॥ ఎఱుఁగు ॥

మక్కువ భోగములనే మరిగించుఁ గాని మేను
అక్కజపు వైరాగ్య మంద నియ్యదు
చిక్కి వి త్తొకటి వెట్ట చెట్టొకటి మొలచునా
అక్కర [1]చానపి చవి అడుగ నేమున్నది ॥ ఎఱుఁగు ॥

శ్రీవేంకటేశు పంపున చిక్కించుఁ గాని కర్మము
దావతి ఆతని యాజ్ఞ దాఁట నియ్యదు
భావింప కాయ పండేలౌ పండు కాయ యే లవును
వావిరి ముందికి మరివాడి వెట్టవలెనా ॥ ఎఱుఁగు ॥ 15

భూపాళం

వట్టి లంపటము వదల నేరదు గాన
పుట్టించిన హరి బుద్ధిలోనె కాఁడా ॥ పల్లవి ॥

దేహాభిమానములు తెగి విడిచినఁ గాని
యీహల దేవుఁడు తన్ను నేల మెచ్చినీ
సాహసించి కోరికెల సంగము మానకుండితే
వోహో పరమపద మూర కేల కలుగు ॥ వట్టి ॥

నిచ్చలును వైరాగ్యనిష్ఠుఁడు గాకుండితేను
యెచ్చిన జన్మాదు లెల్ల యేల విడచు
కొచ్చి కొచ్చి తనలోని కోపముడుగ కుండితే
అచ్చపు బ్రహ్మానంద మది యేల కలుగు ॥ వట్టి ॥

1. తే. పా. – చానిపి = పేన్నిళ్ళు.

శ్రీ వేంకటాద్రి మీఁది శ్రీపతిఁ గొల్వకుండితే
వోవల నా దేవుఁ డిట్టె సులభుఁ డవునా
భావించి తనలోవి భక్తి విలుపకుండితే
తావుల నన్నిటాను సంతత పుణ్యుఁ డవునా ॥ వట్టి ॥ 155

సా రం గ నా ట

ఈతవి కెదురు లేరు యెక్కడ చూచిన విదె
చేతనే ప్రతాపముతో చెలరేఁగీ వితఁడు ॥ పల్లవి ॥

దిక్కులు సాధించుటకు దేవదేవోత్తముఁ డదె
యెక్కెను తేరుమీఁద యెచ్చరికతో
చక్కఁడి దనుజాలను సమరములు గెలిచి
యిక్కువతో వీధి వీధి నేఁగీ నిదిగో[1] ॥ ఈతవి ॥

సకలాయుధములునుఁ జక్రము చేతులఁ బట్టి
వెకలియై శంఖము వేవేగ నాడిఁచె
వికలులై రాకసులు వీఁగి లోఁగి హతులైరి
అకలంకుఁ డీ హరి అన్నిటాను మించెను ॥ ఈతవి ॥

విజయధ్వజము నదె వీఁడె శ్రీవేంకటేశుఁడు
భజవ నలమేలుమంగ పలుమారు మెచ్చె నదె
త్రిజగములు వితఁడె దిక్కై కాచీ నిదె
గజబిజ లింక నుడుగరో రాకసులు ॥ ఈతవి ॥ 156

మ ల హ రి

వాదము లేఁటికి వలసిన వారికి
వేదము గలుగఁగ వెల్లివిరాయ ॥ ల్లవి ॥

1. తే. ప్ర. — నేగీ నివిందిగో

దైవం బొకఁడె తత్త్వజ్ఞానికి
భావింపఁ బలువురు భ్రాంతునికి
వేవేలకు మరి విత్తు వొక్కటే అది
కావఁగఁ బూఁచఁగ ఘనమైనట్లు ॥ వాదము ॥

భువి సాకారము పూర్ణజ్ఞానికి
అవల నిరవయవ మధమునికి
అవని గలిగికా అష్టపుత్రులును
భవములు శ్రీహరిపాలనె కలిగె ॥ వాదము ॥

శరణాగతియే శాస్త్రజ్ఞాని
సరవిఁ గర్మమె జడునికిని
నిరతి శ్రీవేంకటనిలయు మాయ లివి
యిర వెఱుఁగు వారి కిహమే పరము ॥ వాదము ॥ 157

బౌళి

అనుచు రావణుసేన లటు భ్రమయుచు వీఁగె
యినకులచంద్ర నేఁ డిదిగో నీమహిమ ॥ పల్లవి ॥

దదదద దదదద దశరథ తనయా
కదిసితిఁ గకకక కావవె
అదె వచ్చె బాణాలు హా నాథ హా నాథ
పదపద పదపద పారరో పవుంజులూ ॥ అనుచు ॥

మమమమ్మ మమమమ్మ మన్నించుఁడు కపులార
సమరాన చచచచ్చె చావకుండా
మెమెమెమ్మె మెమెమెమ్మె మేము నీ వారమె
మొమొమొమ్మొ మొమొమొమ్మొ మొక్కేము మీకు ॥ అను ॥

తెతెతె త్తై తెతెతె త్తై తెరు వేది లంకకు
తతత త్త తేఁ మని దాఁగుదురూ
గతియైన శ్రీ వేంకటగిరి రఘునాథ
సతమై మమ్మింక నేలు జయ జయ నీకు ॥ అనుచు ॥ 15

23—వ రేకు బౌళి

విదురుని విందా విజయీభవ
హృదయేశ్వర విజయీభవ ॥ పల్లవి ॥

దైవశిఖామణి దానవమర్దన
వేవేలకు నీకు విజయీభవ
శ్రీవల్లభగుణ చింతాసాగర
యీవల నిదె విజయీ భవ ॥ విదురుని ॥

జగదేకవిభుఁడ శతమఖవందిత
వెగటు విజయముల విజయీ భవ
నిగమవినుత సర్వనిలయ నారాయణ
యిగిరించెఁ గృప విజయీ భవ ॥ విదురుని ॥

జలధిమథన సర్వజంతువిహారక
వెలసె నీ మహిమలు విజయీ భవ
కలిత శ్రీ వేంకట కామితవరద నిత్య
యిలధర నీకు విజయీ భవ ॥ విదురుని ॥ 1

సాళంగనాట

నమామ్యహం మానవసింహం
ప్రమదాంక మహోబల నరసింహం ॥ పల్లవి ॥

దానవదైత్య విదారణసింహం
నానాయుధకర నరసింహం
భూనభోంతరాపూరిత సింహం
ఆనన వహ్నిలయాంతక సింహం ॥ నమో ॥

ప్రళయ నృసింహం బహుముఖ సింహం
సలలిత గరుడాచల సింహం
కులిశనఖర ముఖ ఘోషిత సింహం
తిలకిత బహురవి దీపిత సింహం ॥ నమో ॥

శాంత నృసింహం శౌర్య నృసింహం
సంతత కరుణాజయ సింహం
కాంతం శ్రీ వేంకటగిరి సింహం
చింతితఘన సంసిద్ధి నృసింహం ॥ నమో ॥ 160

భూపాళం

హరి విశ్వాత్మకుఁడు అందరిలో నున్న వాఁడు
దరిసించి బ్రదుకరో తప్పు లేదు యింకను ॥ పల్లవి ॥

దారుపాషాణములందు దైవముగా భావించి
కూరిమితో మీకు మీకె కొలిచేవారా
చేరి ప్రాణప్రతిష్టలు సేసేనాఁడు దేవుఁడే
కోరిక వైష్ణవులందు కొలువరో మీరు ॥ హరి ॥

వేదపురాణార్థమందు విశ్వాసము వెట్టుకొని
సోదించి తెలుసుకొనే [1]సుగుణులాల
వేదమె మాటలుగాను వివరించే వైష్ణవులు
ఆదిగురువులు వీరి నడుగరో మీరు ॥ హరి ॥

1 తే. పా. – సుగుడ (సుగుడి = పరమఁడు)

దేవుఁడె పెక్కురూపులై తేరి యెదుట నుండఁగా
ఆవల వెదకఁబొయ్యే [1]ఆసక్తులాల
శ్రీ వేంకటేశుఁడె మతిఁ జిక్కినాఁడు దాసులకు
తావుకొని హరినాత్మఁ దలఁచరో మీరు ॥హరి॥ 16

శంకరాభరణం

తమవుద్యోగము లేల తమకము లేల
సముఁడై పుణ్యపాపాలు సాధించ నేరఁడా ॥పల్లవి॥

పుట్టించ నేర్చిన హరి పూఁచి రక్షింప నేరఁడా
వట్టి చింతతో జీవులు వగవ నేల
జట్టిగొని పదునాల్గు జగము లేలెడి వాఁడు
గట్టిగా నందరిఁ దానె కావ నేరఁడా ॥తమ॥

అంతరాత్మైనవాఁడు అన్నియుఁదా నేరఁడా
వింతలుగా వేరె విన్నవించ నేల
సంతతమై గుణములు జవకట్టినట్టివాఁడు
కొంతనేర్పు నేరాలు కోరి తిద్ద నేరఁడా ॥తమ॥

యేలికై దాసులనెల్ల యేల నేర్చినవాఁడు
యీలీల సంపదలెల్ల యియ్య నేరఁడా
వాలించి శ్రీవేంకటాద్రి ప్రత్యక్షమైనవాఁడు
నోలిఁ దన మహిమలు చూప నేరఁడా ॥తమ॥ 162

రామక్రియ

చేతులెత్తి మొక్కరో జీవకోట్లాల యిదె
యీతలాతల నిండిరిదె నారదాదులు ॥పల్లవి॥

---

2. తే. పా. – ఆపకులాల

దిక్కులు సాధించ హరి తిరుతే రెక్కఁగాను
యిక్కడ రతికెక్కిరి యింద్రాదులు
వెక్కసపు శార్ఙము వెస చేతఁ బట్టఁగాను
పక్కన గుండె పటిరి బ్రహ్మాదులు ॥ చేతు ॥

యెడమచేత శంఖమెత్తినప్పుడు వేదము
కడఁగి మొదలెత్తిరి గౌతమాదులు
కుడిచేతి చక్రము గక్కున మెఱిపించఁగాను
సుడిసియు మెఱసేరు సూర్యచంద్రాదులు ॥ చేతు ॥

అలి శ్రీ వేంకటేశుఁ డలమేలుమంగయుఁ బెండ్లి
సలరఁగ నమరిరి అమరాదులు
వెలయ నితఁ డింతట విశ్వరూపము చూపఁగ
సలిగఁబొడచూపిరి సనకాదులు ॥ చేతు ॥ 163

## భూపాళం

నీదాఁక వలెనా నిఖిలము వారికెల్ల
అది నీ దాసుఁడె చాలు నందరి రక్షించ ॥ పల్లవి ॥

నీ పాదమూలముల నిలిచిన జలములు
మోపుగా మోఁచె రుద్రుఁడు ముందు ముందె
కాపాడు నీ నామమునఁ గలిగిన మహిమచే
పైపై మునులు యిహపరములు గనిరి ॥ నీదా ॥

పండేటి పాలవెల్లి నీ ప్రసాదమునఁ గాదె
దండిగా దేవతలెల్లా ధన్యులైరి
అండనె నీ సాకార మాతుమఁ డలఁచి కాదె
నిండిన యోగీంద్రులు నిత్యముక్తులైరి ॥ నీదా ॥

చేరి నీ నిహారమైన శ్రీ వేంకటాద్రి గాదె
కోరివరము లందరు కొల్లగొవిరి
ఆరీతిఁ దాళ్లపాక అన్నమయ్య ఘనుఁడాయ
వారివారమైన నేము వహికి నెక్కితిమి ॥ నీదా ॥

29-వ ఱేకు గుజ్జరి

కరుణానిధివిగాఁగ కాచేవు గాక
యిరవై నావంటివాని కిది యసంగతము ॥ పల్లవి ॥

నేర నే పుణ్యము సేయ నిత్యానిత్య మెఱఁగి
నేరుతు రిత్తచేతుల నీకు మొక్కేది
యేరీతిఁ బరమిచ్చేవో యేమి గలదు నాయందు
కారణములేని యీవి కడు నసంగతము ॥ కరుణా ॥

లేదు విజ్ఞానము గొంత లేశమైన నాయందు
సాదించఁ [1]గద్దొకటి మీ శరణనేది
ఆదిగొని నన్నుఁ బాయ వంతరాత్మవై నీవు
పీదరవెల్లి (?) పొందులు విన నసంగతము ॥ కరుణా ॥

కాను నే నరుహుఁడను కదిసి పనులకు
నే నవుదు నొకటికి విఘ్నుఁ బాడను
యీ నెపాన శ్రీ వేంకటేశ నన్ను నేలితివి
దానికిఁ దగ్గంతె కాక దాఁజ నసంగతము ॥ కరుణా 1[illegible]

శంకరాభరణం

ఇదియె నాకు మత మిది వ్రతము
పుదుట్లి కర్మము వొల్లా నీకను ॥ పల్లవి ॥

1. తే. పా. — గద్దొగటి

నిపుణత హరి నే నిను శరణను టె
తపములు జపములు ధర్మములు
నేపమున సకలము నీవే చేకొను
వుపమల పుణ్యము లొల్లా నే యింకను ॥ ఇదియె ॥

హరి నీ దాసుఁడ నను కొనుటే నా
పరమును యిహమును భాగ్యమును
ధర నీ మాయల తప్పుఁ దెరువులను
వొరగి సుకృతము లొల్లా నే యింకను ॥ ఇదియె ॥

నారాయణ నీ నామము దలఁచుట
నారపుఁ జదువులు శాస్త్రములు
యీరీతి శ్రీ వేంకటేశ నిన్నుఁ గొలిచితి
వూరక యితరము లొల్లా నే యింకను ॥ ఇదియె ॥ 166

## సామంతం

అచ్చముగా శ్రీహరింక అడ్డమాడ వెఱతు
తెచ్చి నన్ను దిద్దుకొమ్మి దేవుఁడ వీవు ॥ పల్లవి ॥

నెరుసు లెంచేనంటే నేనా నీకు నెదురు
కరుణించి వొకరీతిఁ గాతువు గాక
వొరగంట బంగారు వొరతురు గాని మరి
సరిగాఁ బెం కొరసితే సాటి వచ్చీనా ॥ అచ్చము ॥

మనసు శోదించేనంటే మంచివాఁడనా నేను
ఘనుఁడవు నీవు నన్నుఁ గాతువు గాక
పనికి వజ్రము సానఁ బట్టితే మిం చెక్కుఁ గాక
పెనఁ బిడుక రాచితే పిప్పి గట్టదా ॥ అచ్చము ॥

మొక్కఁగా రక్షించేనంటే మొదల సుజ్ఞానినా
గక్కన శ్రీ వేంకటేశ కాతువు గాక
నిక్కి అద్దము దోమితే నీడ గానవచ్చుఁ గాక
ముక్కమూఁకుడు దోమితే మోము గానవచ్చు నా ॥అ॥

బౌళి

మచ్చ కూర్మ [illegible]ుష్యసింహ వామనా
యిచ్చ రా[illegible]ామ హితబుద్ధి కలికీ ॥పల్లవి॥

నన్నుఁ గావ[illegible]ణ మాధవ
మన్నించు [illegible] విష్ణు మధుసూదన
వన్నెల త్రివిక్రమ వామనా శ్రీధరా
సన్నుతించే హృషికేశ సారకు పద్మనాభ ॥మచ్చ॥

కంటిమి దామోదర సంకరుషణ వాసుదేవ
అంటేజాలు ప్రద్యుమ్నుఁడా అనిరుద్ధుఁడా
తొంటే పురుషోత్తమ అధోక్షజ నారసింహమా
జంటవాయకు మచ్యుత జనార్దన ॥మచ్చ॥

మొక్కేము వుపేంద్ర హరి మోహన శ్రీ కృష్ణరాయ
యెక్కితి శ్రీ వేంకట మిందిరానాథ
యిక్కువ నీ నామములు యివియే నా జపములు
చక్కఁగా నీ దాసులము సర్వేశ అనంత ॥మచ్చ॥

బౌళి

శంకమ నీవు సాక్షి చక్రమ నీవు సాక్షి
వంకలాడ భుజముల వ్రాసుకొంటి మిమ్మును ॥పల్లవి॥

నారాయణా యని యిట్టే నరకములు తరించితి
శ్రీరామా అని పొందితి జీవన్ముక్తి
దూరించి గోవిందా యని తోలితి పాపములెల్ల
ధీరుఁడనై [1]వఱకెల్ల తిద్దుకొంటి నిదిగో ॥ శంకమ ॥

దామోదరా అని తొల్లి దాఁటితి దుఃఖము లెల్ల
వామనా అని కర్మములు వంగఁ ద్రొక్కితి
భూమిరమణా యని పుటుగులు గెలిచితి
వేమరు నితరులకు వెరవ నే నింకను ॥ శంకమ ॥

హరి యచ్యుతా యని ఆపదల నణఁచితి
పురుషోత్తమా యని పుణ్యములెల్లా మీఱితి
అరుదైనా శ్రీ వేంకటేశ యని లోకముల మించితి
తొరలి సంసారపుదూరు చక్కఁ బెట్టితి ॥ శంకమ ॥ 169

దేశాక్షి

శరణాగతుఁడను విచార మింత వలెనా నన్ను
నిరుహేతుకానఁ గావనేరవా యేమి ॥ పల్లవి ॥

నన్నునొక జంతువు మన్నతిఁ గాచుటకుఁగా
పన్నినట్టి కర్మములబారిఁ దోయవలెనా
మన్నన లక్ష్మీపతిని మహి నెల్ల నేలేవు
వెన్నుఁడ నన్నుఁ గావ వేఁగా యేమి ॥ శరణా ॥

పుట్టించినయట్టి నీవు పూరి మేప వెప్పుడును
కట్టిడిపయలఁ జూపి కాకు సేయవలెనా
అట్టె బ్రహ్మఁ గన్నతండ్రి వదె లోకములు కుక్షి
బెట్టుకున్నాఁడవు నన్నుఁ బెనుపవా నీవు ॥ శరణా ॥

1. తే. పా. — వళకెల్ల

అపరాధినై తిఁ టో నీ వన్నిటా న న్నేలితివి
చపలపు టాసలలో సడిఁ బెట్టవలెనా
యిపుడు శ్రీ వేంకటేశ యిన్నిటా న న్నేలితివి
కపురైన మా నుతులు ఘనము గాదయ్యా ॥ శరణా ॥

## 30-వ రేకు లభింపలేదు

31-వ రేకు పాడి

గోవిందా నే నిట్టివాఁడ గురుతు నిన్నెఱిఁగినా
యీ విన్నప మిది నాది యింకా నీ చిత్తము ॥ పల్లవి ॥

పొలఁకుల భావ మనేభూతము సోఁకినవాఁడు
తలఁకక తనమేను తా నెఱిఁగినా
మలసి [1] యౌవనపు వున్మద మెత్తినట్టివాఁడు
వెలయ సన్మార్గము వివేకించీనా ॥ గోవిం ॥

మించులసంపదల వుమ్మెత్తకాయఁ దిన్నవాఁడు
అంచల గురువు దైవమని యెంచీనా
పంచల కర్మమనేటి బలునావెక్కినవాఁడు
చంచలానఁ బొందక చక్క నడచీనా ॥ గోవిం ॥

మాయల సంసారమనే మంకు వట్టినట్టివాఁడు
చాయకు బుద్ధి చెప్పితే సమ్మతించీనా
యీయెడ శ్రీవేంకటేశ యింతట నన్నుఁ గాచితి
నీ యాధీనమైనవాఁడు నేరమి నేసీనా ॥ గోవిం ॥

1. తే. పా. – యెవ్వనపు

ము ఖా రి

నీవే తెలుసుకొమ్మీ నీ సుద్దులు
రావిచిగురంటుకొంటే రాఁ బోను వచ్చునా ॥ పల్లవి ॥

పొందుగాని గొల్లెతల పొందు నీవు సేసితేను
నింద రాక మానునా నీకైనాను
అందముగ నిన్ను వారి యంగములు సోఁకితేను
విందువలె గొల్లముంజు వేయకుండీనా ॥ నీవే ॥

కూడగొట్టువనితల కోరి పెండ్లాడితేను
ఆడుకోకుండుదురా అంగళ్ల నెల్ల
ఆడవారు తమతమ అధరములు మోపీఁగా
యీడులేని నీ మోవి యెంగిలి గాకుండునా ॥ నీవే ॥

యియ్యవి రాచకూఁతు నెత్తుకొని వచ్చితేను
నెయ్యపు శ్రీవేంకటేశ నిన్ను నవ్వరా
యియ్యెడ నన్నుఁ గూడే వీపె నింత సేసితేను
వుయ్యాలగా రొమ్ముదొక్కి వుండ కిట్టే మానునా ॥ నీవే ॥ 172

దే శా క్షి

దైవమా నిన్ను దూర దగవు గాదు నా
భావములో నున్నాఁడ వీ పరిపాటి చాలదా ॥ పల్లవి ॥

పుట్టించిన దైవమవు పూరిమే పేవా
నెట్టన నిహము తొల్లే నీ సంకల్పమూ
పట్టులేక నా మనసు పరువు... వెట్టి నిన్ను
గట్టిగాఁ గొలువని నా కర్మ ముంతే కాక ॥ దైవ ॥

యిచ్చితివి దేహము యింద్రియములఁ బూంచితి
నిచ్చలు నా బ్రదు కెల్ల నీ సూత్రము
యిచ్చ నా స్వతంత్రమంటా యిందు నందుఁ బొరలుచు
కచ్చి నిన్నుఁ దలఁచని కల్ల యింతే కాక ॥దైవ॥

ముందరిజన్మ మానె మున్నిటిపాపము దీరె
సందడి నీ దాసులకు శరణనఁగా
అంది శ్రీ వేంకటేశ్వర ఆచార్యననుమతి
కందువ దెలిసె పుణ్యకర్మ మింతే కాక ॥దైవ॥

శంకరాభరణం

నీవే బోధించి నన్ను నీవే యీదేర్చ్చి గాక
నావంక నేమి గలదు నమో నారాయణా ॥పల్లవి॥

పంచిన నా కర్మములు పనులే బోధించుఁ గాక
పొంచిన శ్రీహరి నిన్ను బోధించీనా
తెంచరాని ఆసలివి తిమ్మటే బోధించుఁ గాక
కంచపు నీ దివ్యనామ కతలు బోధించీనా ॥నీవే॥

పొరలు యింద్రియములు భోగమే బోధించుఁ గాక
పురుషోత్తముఁడ నిన్ను బోధించీనా
సరుస నా యాఁకలిది చవులే బోధించుఁ గాక
నిరతి నీ కైంకర్యము నేఁడు బోధించీనా ॥నీవే॥

గాసిల్ల నామతి యహంకారమే బోధించుఁ గాక
భూసతీశ నిన్నుఁ గాన బోధించీనా
యీసుదీర శ్రీ వేంకటేశ నీకు నా గురుఁడు
దాసి బోధించుఁ గాక తప్పఁగా బోధించునా ॥నీవే॥

సాళంగనాట

సేవే భావే శ్రీ బృందం
శ్రీవల్లభ చింతావందం ॥ పల్లవి ॥

పటుకుతర్కనగ భంజన దీక్షం
కుటిల దురితహరగుణ దక్షం
ఘటితమహాఫల కల్పకవృక్షం
చటుల రామానుజ శమదమభిక్షం ॥ సేవే ॥

కృద్ధమృషామత కుంఠన కుంతం
బౌద్ధాంధకార భాస్వంతం
శుద్ధవేదమణి సునరస్వంతం
సిద్ధాంతీకృత చిన్మయకాంతం ॥ సేవే ॥

చార్వాకగహన చండకుఠారం
సర్వాపశాస్త్ర శతధారం
నిర్వికారగుణ నిబిడ శ్రీవేంక
టోర్వీధర సంయోగ గభీరం ॥ సేవే ॥ 1

సామంతం

ఎంచఁ బోతే మావల్ల నీ కే మున్నది
నించిన యీ పుణ్యమెల్ల నీ దింతే కాక ॥ పల్లవి ॥

పోయిన జన్మ మెఱఁగ పుట్టిన పుట్టు గెఱఁగ
కాయము గరఁగేది యెక్కడో యెఱఁగ
యీయెడ నేమి దలఁచే నెట్టు ధ్యానము సేసేను
నీయంత రక్షించే మేలు నీదింతే కాక ॥ ఎంచ ॥

రేపటిసుద్దు లెఱుఁగ రేతిరిసుద్దు లెఱుఁగ
పైపై సంసారముల భ్రమ యెఱుఁగ
చేపట్టి యెట్టు పూజించే సేవ నీ కేమి సేసేను
నీ పెంపునఁ గాచేమేలు నీ దింతే కాక ॥ ఎంచ ॥

నే నెవ్వఁడనో యెఱుఁగ నిలుక దేదో యెఱుఁగ
అనుకొన్న యీ జగము అంతా నెఱుఁగ
కోనల శ్రీ వేంకటేశ కొలువ నే మెఱుఁగుదు
నే నని కైకొన్న మేలు నీ దింతే కాక ॥ ఎంచ ॥ 176

32-వ రేకు లలిత

ఇట్టివాని నన్ను దైవ మెట్టు గాచెను
నట్టనడుమ నిదియే నాకు [1] వెఱగాయెను ॥ పల్లవి ॥

పరసతి పరధన పరనిందలకు రోయ
యిరవై పెద్దలలోన యెట్టు న్నాఁడనో
హరిసేవ గురుసేవ అవియుఁ జేయుట లేదు
సరవి నింకా నేమి చదివేనో ॥ ఇట్టి ॥

పాపమును కోపమును పట్టిన చలము మాన
యేపున విజ్ఞాని నంటా యేమి సేసేనో
పైపై సన్మార్గము పట్టదు నా మతిలోన
దాపగు తత్త్వము నెట్టు తలపోసెనో ॥ ఇట్టి ॥

మోహమును దాహమును ముందు వెనకా నెఱుఁగ
ఆహా విరక్తుఁడ నే ననుట యెట్టు
వోహో శ్రీ వేంకటేశుఁ దొలిసి మన్నించెఁ గాక
సాహసించి నే నెట్టు శరణంటినో ॥ ఇట్టి ॥ 177

1. తే. పా. — వెరగాయను

లలిత

కైకొనవయ్యా కరివరదా
నీకే శరణము నిలింపవరదా ॥పల్లవి॥

పాండవవరదా పద్మజుని యజ్ఞ
గుండములో నున్న గురువరదా
మెండుగ ధ్రువునివి మెచ్చినవరదా
దండము నీ కిదె ద్రౌపది వరదా ॥కైకొన॥

బలివరదా యంబరీషవరదా
వలనగు నక్రూరవరదా
బలిమి నటించిన ప్రహ్లాదవరదా
కొలిచెద మిదె నిన్నుఁ గుచేలునివరదా ॥కైకొన॥

నారదవరదా నమో శుకవరదా
సారస గుణ విభీషణవరదా
కారుణ్య శ్రీవేంకటగిరివరదా ॥కైకొన॥ 178
చేరి నుతించెద శ్రీపతి వరదా

శంకరాభరణం

పని లేదు పాట లేదు భ్రమించి వీఁడు మా
మనసెల్ల దక్కఁగొనె మాధవ గోవిందుఁడూ ॥పల్లవి॥

పూచిన మానికింద పోఁటి వెట్టుక తా నుండీ
యేచి పిల్లంగోవి యూదీ యేఁటికే వీఁడు
తాచి తన రాగాలకు తానే చొక్కి రేపల్లె
చూచి చూచి బొమ్మలార్చి చూడవే వీఁడు ॥పని॥

కాలిపైఁ గాలు వేసి కడు మువ్వంక నొరఁగి
వేలివుంగరాలు చూపీ వేసాల వీఁడు
నీలమేఘపువర్ణుఁడై నెమలిచుంగులపాగ
తూలిఁ[illegible]డఁ దల వూఁచీ దొడ్డవాఁడే వీఁడు ॥ పని ॥

పీతాంబరము గట్టి పెను సొమ్ము లెల్లఁ బెట్టి
చేతుల శంఖచక్రాల చెలఁగీ వీఁడు
యీతల శ్రీవేంకటేశుఁ డిందరి కిన్ని రూపు
కాతరానఁ గూడీవాఁడు గబ్బిగదె వీఁడు ॥ పని ॥

దేసాళం

ఏవిచారములు వొద్దు యీతఁడు రక్షకుఁడు
శ్రీవల్లభుండె వీఁడు చేకొని కాచీని ॥ పల్లవి ॥

పలుమారు బొడ్డునను బ్రహ్మఁగన్నతండ్రిపేరు
దలఁచిన వారికి సంతాన మిచ్చీని
కలిగి పాదములను గంగవుట్టించినవాని
కొలువరో యీతఁడు కోరిక లిచ్చీని ॥ ఏవి ॥

మొదల నెన్నికతో కాముని గన్నవానినే
కదిసి పూజించరో కరుణించీని
కదలక బ్రహ్మాండము గర్భమున మోచిన
యెదుటి హరికి మ్రొక్కు డిన్నియును నిచ్చీని ॥ ఏవి ॥

గరుడగంభము వద్దగల శ్రీ వేంకటపతి
వరుస సేవించరో వరమిచ్చీని
అరిది విశ్వకుటుంబియైన వీనికి మొక్కరో
పరగ దామరదంపముగాఁ జేసీని ॥ ఏవి ॥

### శుద్ధవసంతం

నీకు నీవే వలసితే నీవునన్నుఁ గాచుకొమ్మ
నాకు వసగావివెల్ల నన్నుఁ బాసీనయ్య ॥పల్లవి॥

పాపములతోడఁ బుట్టె పైకొన్న దేహము
పాపము సేయకుమంటే పక్కన నేల మానును
కోపమే కూడుగాఁ గుడిచినయట్టి బుద్ధి
కోపము విడువమంటే గుణమేల మానును ॥నీకు॥

అప్పు దేర్పించవచ్చిన యట్టి యీసంసారము
అప్పు దీర్చుకోకుమంటే నది యేల మానును
తప్పు వేయ వచ్చి నన్ను తగిలె నీ కర్మము
తప్పులు వేయక సారె తా మేల మానును ॥నీకు॥

పంచమహాపాతక భోగపుటింద్రియములు
పంచమహాపాతకపుదారిఁ దోయ కేల మాను
అంచ శ్రీవేంకటేశ నీవాతుమలో నుండఁగాను
పొంచి నీ కరుణ నన్ను పొదుగ కేల మానును ॥నీకు॥ 181

### దేశాక్షి

తగులు వీరికి గుఱి తాఁ దానే
తగు జీవుఁడు మఱి తాఁ దానే ॥పల్లవి॥

పలుపుపమలచే బ్రహ్మాండకోట్లు
తలఁచే తలఁపులు తనలోనే
వులుకక నానాయోనిబంధముల
తలఁగనియ్య దిది తనలోనే ॥తగులు॥

సతతము భువిపై చవులు సారములు
తతి నిండు కొనెను తనలోనే
రతుల కామినుల రచన లెల్లను స
తతమును భోగించేఁడి దనలోనే ॥ తగులు ॥

ధనధాన్యము లెంతయు నార్జించిన
తనియఁ డింతైన దనలోనే
ఘనుఁడగు శ్రీవేంకటపతి యున్నాఁడు
తనువు దాల్చుకొని తనలోనే ॥ తగులు ॥

33-వ రేకు దేవగాంధారి

నీకేమిటికే గడమ నీకొఱకు నింత యేల
కైకొన్న నీ దాసులకే గడించేవు దేవుఁ ॥ పల్లవి ॥

బ్రతుకేటి బ్రతుకెల్ల పైపై నాలుబిడ్డలకే
గతిగా సంసారులు గడియింతురు
యితవై జగత్తు లెల్ల యేలెడివిధ మెల్ల
తతి నీదాసులకేతలఁపెల్ల దేవుఁడ ॥ నీకే ॥

యెదుటనే తమరాజ్య మెక్కుడుగా నేలుటెల్ల
పదపడి తొత్తులకు బంట్లకేకా
పొదిగి లక్ష్మీపతివై భూపతివై యుండుటెల్ల
కొదలేని నీ దాసులకొఱకే దేవుఁడా ॥ నీకే ॥

బలిమిఁ గైదువ పట్టి పదిలమై కాచే దెల్ల
యిలఁ దనవారు సుఖియించుటకే కా
లలి చక్రమువట్టిన లావు లెల్లా నీ దాసులు
వెలసేటి కొఱకు శ్రీ వేంకటాద్రిదేవుఁడ ॥ నీకే ॥

మలహరి

హరి నారాయణ ఆదిమపురుషుఁడ
సరవి నీ నామమే జనరక్షణము ॥ పల్లవి ॥

భవసాగరమునఁ బడిన జీవునికి
యివల నీ నామం బది దేప
తవిలి క్రోధ మనుతాపపు టెండ్లకు
జవళి నీ నామస్మరణే నీడ ॥ హరి ॥

నెట్టన మాయల విరాదారులకు
పట్టుఁగొమ్మ నీ పరనామము
అట్టె దురాసలను పెను [1] గాలికి
గట్టిగా నీ నామకతలె చాటు ॥ హరి ॥

పండినసంసారబహురాజ్యమునకు
అండనె నీ నామ మటు దిక్కు
నిండు శ్రీవేంకటనిలయ మాకు నీ
దండి నామకీర్తనమే ఫలము ॥ హరి ॥ 184

లలిత

చిత్తజగురుఁడ నీకు శ్రీమంగళం నా
చిత్తములో హరి నీకు శ్రీమంగళం ॥ పల్లవి ॥

బంగారుబొమ్మవంటి పణతి నీ యురముపై
సింగారించిన నీకు శ్రీమంగళం
రంగుమీఱఁ బీతాంబరము మొలఁ గట్టుకొని
చెంగలించే హరి నీకు శ్రీమంగళం ॥ చిత్త ॥

---

1. తే. పా. — ఘాలికి

ంత నీలములవంటి వెలఁదిని పాదముల
చెంతఁ బుట్టించిన నీకు శ్రీమంగళం ॥ చిత్ర ॥

అరిది పచ్చలవంటియాకుల [1]అంగననీ
శిరసుపై నున్న నీకు శ్రీమంగళం
గరిమ శ్రీ వేంకటేశ ఘనసంపదలతోడి
సిరివర నీకు నిదె శ్రీమంగళం ॥ చిత్ర ॥ 1

## ముఖారి

గోవింద ముకుంద కృష్ణ గోపీనాథ నరహరి
పూవు గలుగఁగ పిందె పుట్టె నింతే కాక ॥ పల్లవి ॥

బూమిలో నిద్రించువాఁడు పొద్దువేళ యెఱిఁగీనా
నీమాయలో మునిఁగి నన్ను నెఱిఁగీనా
కామించి నీవు నన్నుఁ గరుణించి యేలుకోఁగా
నీమఱఁగువాఁడ నని నేఁ దంటిఁ గాక ॥ గోవింద ॥

సరి చంటి బిడ్డఁడు సంసారచింత లెంచీనా
[2]గరిమ నజ్ఞానుఁడు కైంకర్య మెంచీనా
నిరతి దయ దలఁచి నీవు పెర రేఁపఁ..
కెరలి నే నీకు మొక్కితిఁ గాక ॥ గోవింద ॥

తుద కెక్క సన్యాసి తొంటి కర్మము సేసిన
యిదివో నిన్నుఁ దలఁచి యీతలఁ దడవేనా
యెదుట శ్రీ వేంకటేశ యిహపరములు నీవై
పొదిగి పాలార్చఁగాను పొడవైతిఁ గాక ॥ గోవింద ॥ 18

1. వే. పా. – లంగన 2. వే. పా. – గరిమె

పాడి

ఇందుఁగల పస యెల్ల యింతే సుండీ
బొందితోనే హరిఁ గొల్చి పొద వెక్కరో ॥ పల్లవి ॥

లోపలికి వెలికిని లోఁగి యెడ ఱాఁకేటి
పూఁపెల ముక్కుకొన వుసు రింతే తనవు
రూపులేని ప్రాయపురుచి చిక్క ట్రతికేటి
పైపూఁతవయసునఁ బచ్చియైన తనువు ॥ ఇందు ॥

నిచ్చలు మాపు రేపు నిదిరించి మెలుకొంటి
దిచ్చరి చావుఁ బుట్టు తెలిపె తనువు
తచ్చి మలమూత్రముల దాఁ పరపుట్టినిట్లు
అచ్చపు హేయములచే అంటరానితనువు ॥ ఇందు ॥

తుంచి సగ మటు వొంగ తోడనే లోనికి వచ్చు
పంచి లోనికి వెలికీ ప్రాణ మొక్కటి
కొంచక శ్రీ వేంకటేశుఁ గొల్చి నేను శరణంటి
మంచిదాయె పను లెల్లా మమ్ముఁ గాచె నితఁడూ ॥ ఇందు ॥ 187

శుద్ధవసంతం

చెల్లుబడీ కల్లలటచేఁత లివి నీవియట
బల్లిదుఁడ హరి మమ్ము భ్రమ దెలుపవయ్యా ॥ పల్లవి ॥

వొకసస్యమునఁ బంట వొకకోటి కొండ లట
వొకపశువునందు పాలూరేదట
అకట కొందరవి అంతలో చవిగొనిన
సకలంబు దీరు నట సటకు నిజ మేదీ ॥ చెల్లు ॥

అన్నంబు గొనెడిదట యప్పటి నాఁకలి యట
తిన్ననై కొంతదడవు తృప్తి నటా
కన్నులనే నిద్ర లట కడఁగి మేల్కనుట యట
యిన్ని బొంకుల జగము యెట్ల నమ్మెడిది ॥ చెల్లు ॥

కాయమట ప్రాయమట కాంతలట పురుషులట
రాయడింపులె మతికి రతిసుఖ మటా
యేయెడల శ్రీవేంకటేశ నీ మాయలివి
పాయునట నీ దాసపరికరములకును ॥ చెల్లు ॥

34-వ రేకు భూపాళం

దేవునిప్రసాదము తెరల లందుకోరో
యీవేళ నారగించె యీశ్వరేశ్వరుఁడు ॥ పల్లవి ॥

వేగు జామునను లేచి వేద విప్రు లెల్లఁ గూడి
ఆగపు ధనుర్మాసమందు పూజించి
రాగమునఁ దేర్పాముడి రంతునేసి చదువఁగ
జాగుతోడ నారగించె సర్వలోకేశ్వరుఁడు ॥ దేవుని ॥

దినసంభ్రమములతో దేవదుందుభులు మ్రోయ
తవ చెరపులు పైపై దాసులు నేయ
నవకాదు లిరువంక సంకీర్తన వాడఁగా
వినుకొంటా నారగించె విశ్వలోకేశ్వరుఁడు ॥ దేవుని ॥

హత్తుకొని వైష్ణవులు అనుష్ఠానములు దీర్చి
యెత్తిచేతుల పుష్పాంజ లియ్యఁగాను
వొత్తుల నలమేలుమంగ [1]బోనము దొడుకఁగాను
చిత్తగించి ఆరగించె శ్రీ వేంకటేశ్వరుఁడూ ॥ దేవుని ॥ 1

1. తే. పా. – బూనము

దేవగాంధారి

తప్పఁ జదువులవార తర్కవాదములవార
ఎప్పుడు నింతట దైవ మింకఁ దెచ్చేరా ॥పల్లవి॥

కోరి వస్త్రములును కొలిచేదైవ మితఁడు
చేరి మహాశేషుఁడు మోచినదైవము
గారవపుటాదిలక్ష్మి కైకొన్నదైవ మితఁడు
మేరతో నింతదైవము మీరు దెచ్చేరా ॥తప్ప॥

అల బ్రహ్మకును దండ్రియైన దైవ మితఁడె
తెలప రుద్రునికిని తాత యితఁడె
వెలయ వేదములెల్ల వెదకే దైవ మితఁడు
యిల నింతటిదైవ మింకఁ దెచ్చేరా ॥తప్ప॥

నారదశుకాదులెల్ల నమ్మినదైవ మితఁడు
కూరిమి భూకాంతకు కులదైవము
ఆరీతి శ్రీ వేంకటాద్రిమీఁది దైవము
నేరితి యింతదైవము నెమకి తెచ్చేరా ॥తప్ప॥ 190

నాట

జనించె నిదిగో శ్రావణబహుళాష్టమిని
ఘన చంద్రోదయవేళ కన్నులపండువగా ॥పల్లవి॥

కాఁగుపాలిటివైరి కంసునినెత్తిపిడుగు
చాలిన పూతన ప్రాణసంహారమూర్తి
గాలి తృణావర్తునికి కాలయమదండము
పేలరి మద్దులకును బిరుదుకుఠారము ॥జనించె॥

శకటాసురుని దె_త్తి బాణూరుని మెడగ_త్తి
బకాసురునిఁ జెండేటి బలుఅంపము
వికటధేనుకాసురు వెసఁ జంపే మెడతాడు
మొకరికుక్కుటదైత్యు మోఁదేటి భూతము ॥ జనించె ॥

గోపికల నిధానము గోకుల కల్పవృక్షము
పాపరాని అక్రూరుని ఫలసారమూ
యేపొద్దు శ్రీ వేంకటాద్రి నిరవై దాసుల కెల్ల
చేపట్టు కుంచమైనట్టి చిన్మయానందము ॥ జనించె ॥ 19

సా ళం గ నా ట

మునులాల జనులాల మంచిన దేవతలాల
పనివూని మొక్కరో పరమాత్మునికి ॥ పల్లవి ॥

కనకాచలమువంటి ఘనదివ్యరథముపై
వనజాక్షుఁ డెక్కి వీధి వచ్చీ వాఁడె
వెనుదళమై నడచె విష్వక్సేనుఁ డిదె [1]దేవిడి
కని విని సేవించరో కన్నులపండుగలు ॥ మును ॥

గగనవాహినివంటి గరుడధ్వజముతోడ
అగడై వీధి వేఁగే చక్రాయుధుఁడు
పగటు విజయముతో పాంచజన్యము వట్టీని
నిగిడికొని యాడరో నిచ్చకల్యాణములు ॥ మును ॥

వరుస భాగ్యదేవతవంటి యలమేలుమంగ
వురమెక్కఁగ శ్రీ వేంకటోత్తముఁడు
తిరమై నెలవుకొనె దివ్యనగరులోనను
శరణని బదుకరో సాక్షాత్కారమున ॥ మును ॥ 19

1. తే. పా. – దేవిఁడి

మలహరి

అనాథులఁ గాచుట అలవాటే తొల్లే నీకు
వినోదములు గావు విభీషణవరదా ॥పల్లవి॥

మలసి నా చిత్తమనే మదమునేనుగ యిదె
జలజావాసపు సంసారములోన
అలయరాజద్వారమను మొసలిచే పడె
కలిగ కావఁగదె కరిరాజవరద ॥అనా॥

తుద పంచప్రాణములతోడఁ బుట్టువు లెగురు
కదిసి దేహమనేటికాంతఁ బెండ్లియాడి
అదె దుస్సంగముఅనే అడవులఁ దిరిగాడి
పఽరెగు కావవే పాండవవరద ॥అనా॥

పరికించ జీవుఁడనే పాషాణ మొకటి
సరుగఁ గర్మమనే శాపము నొంది
నిరతి శ్రీ వేంకటేశ నీపాదధూళి మోపి
అరుదుగా నన్నుఁ గావు మహల్యవరదా ॥అనా॥ 193

శ్రీరాగం

ఏమిటివాఁడ నేను యిందులోన దైవమా
కామించి నీ మాయ లింతే కావవచ్చీ నాకు ॥పల్లవి॥

సాలీఁడనే పురువు జఠరముపొంగువలె
చాలుకొని వచ్చీని సంసారబంధము
కాలము కొలఁది వచ్చి గ్రహచక్రమువలె
పాలుపడి జన్మములు బడీఁ దిరిగి ॥ఏమిటి॥

పొంచి నడవిమృగము పుట్టుతానే చన్నదాగే
స్మరణవలెనే నా విషయభోగాలు
పరగ నీరు వందడి (?) పారే సీదువలె
సిరుల వెంటఁ బారీ నా చిత్తవికారాలు ॥ ఏమిటి ॥

మొదల నీచేఁత లివి మోచు టెంతే కాక
పదరి తలఁచరాదు పలుకరాదు
పొంచిగి శ్రీ వేంకటేశ పూఁచి నీకే శరణని
యెదుట నున్నాఁడ నింతే యింకా నీచిత్తము ॥ ఏమిటి ॥ 194

35-వ తేకు దేవగాంధారి

ఓపికగలవారికి వొడి నుండు నవి రెండు
పైపైఁ జేకొనేటివారిభాగ్యము కొలఁదులు ॥ పల్లవి ॥

సేసినంతపుణ్యము సృష్టిలోనివారి కెల్ల
అసల బహుఫలము హరిదాస్యము
త్రాసువంటిది కర్మము దైవముపై భక్తియైతే
బాస దప్పక పండినపంటవంటిది ॥ ఓపిక ॥

గడించినంతే ధనము కైకొనేటివారికెల్ల
అదరి విజ్ఞానధన మక్షయం
సుడివంటిది సంపద చుట్టఁ బెట్టుచునుంతు
అడఁచి నిరాశ బ్రహ్మానందమువంటిది ॥ ఓపిక ॥

ధర నాడినంతే మాట తగు నక్షరజ్ఞులకు
హరినామోచ్చారణ మక్షయం
యిరవై శ్రీ వేంకటేశుఁ డిందుల కధిదేవత
నిరతి నితనికృప నిధానమువంటిది ॥ ఓపిక ॥ 195

### మలహరి

మఱిగితి మిదె బ్రహ్మానందము
తెర [2]మఱఁ గింతె తెలుపఁ గదయ్య ॥పల్లవి॥

మంచము మీఁదట మఱపు నిద్దురలు
కంచములోపలి కలగూళ్ళు
పొంచిన కాంతల భోగపు సుఖములు
మంచవనుచు నివి మరిగితి నయ్యా ॥మరి॥

భావములోపలి బయలు గోరికలు
ఆవలఁ బంచేంద్రియపు శివము
మోవక మోపగు మొఱఁగుల దేహము
నావి యనుచు నివి నమ్మితి నయ్యా ॥మరి॥

పొత్తులకర్మము పొరుగుల పోరచి
హత్తిన సంసారమగు సంత
యిత్తల శ్రీ వేంకటేశ నీ వియ్యఁగా
బత్తి సేనుకొని బ్రదికితి నయ్యా ॥మరి॥ 196

### సామంతం

దైవమూ నొక్కఁడె తాను నెప్పటివాఁడె
సేవించినకొలఁదినే చేకూడు శుభము ॥పల్లవి॥

మింట సూర్యుఁ డొక్కఁడె మించి యూఁడు గాలముల
అంటి గుణములు వేరులై తోఁచీని
దంట కిరణము లేమీ దాఁచఁడు కొన్ని దేఁడు
వెంట దగ్గరినపాటి వెలుఁగిచ్చు నతఁడు ॥దైవ॥

---

2. తే. పా. – మరఁగితె

అంది దేహ మొక్కటే ఆఁకటి భోజనమున
అందపు రెండు భావములై తోఁచీని
పొందిన ఆఁకలి యెందుఁ బోదు కొత్తగా రాదు
అంది భుజించినపాటి యానందము ॥దైవ॥

తలఁపులోని [1]సాదె తన శ్రీ వేంకటేశుఁడు
కలఁడంటేఁ గలిగి గక్కనఁ దోఁచీని
పిలువ నెందునుఁ బోఁడు పిలువకుండితే రాఁడు
తెలిసిన కొలఁదినే దిక్కయి నిలుచును ॥దైవ॥

దేశాక్షి

దానికిఁగల గుణము తప్ప దెంతయిన
పూనిన నిర్విషమే పో హరినామము ॥పల్లవి॥

మాయవిషయపు నంజు మనుజుల నెల్లాను
యేయెడ ధర్మాధర్మ మెఱుఁగనీదు
కాయపు నిద్రయు ముంచు కన్నులునుఁ దెరపించు
బాయట బహులీలలై భ్రమియింపించును ॥దానికి॥

యింద్రియభూతశివము యిందరి మేనును సోఁకి
మంద్రపు సంసారమున మాల్లాడిపించు
అంద్రించి కామాదులు యఁకటాలాడింపించు
తంద్ర నహంకారమున తన్నుఁ గాన నియ్యఁడు ॥దానికి॥

యావనపు వెఱ్ఱి వట్టి అందరుసతులతోఁడ
నవ్వి నవ్వి యాసలను నటింపించు
యివ్వల శ్రీ వేంకటేశుఁ డిన్నిటా మాకుఁ గలఁడు
రవ్వల నాతఁడే మమ్ము రక్షించు నెపుడు ॥దానికి॥

1 తా. పా. —నాఁదె

దేసాళం

[1] మోపు మోయనే కాని మూలుగఁగఁ బొద్దు లేదు
శ్రీపతి మాపాటు లివి చిత్తగించవయ్యా ॥ పల్లవి ॥

మన సెంతైనాఁ గద్దు మాయలెల్లఁ జింతించ
చొనిపి విరక్తికైతే చోటు లేదు
తను వెంతైనాఁ గద్దు దప్పికి నాఁకటికిని
యెనసి విజ్ఞానమున కెడ లేదు ॥ మోపు ॥

నాలి కెంతైనాఁ గద్దు నాండ్ల సుద్దులు చెప్ప
తాలిమి గోవిందా యన తావు లేదు
కాల మెంతైనాఁ గద్దు కర్మములే పచరించ
వేళమె సంకీర్తనకు వేళ లేదు ॥ మోపు ॥

బలి మెంతైనాఁ గద్దు పాపములు సేయఁగా
చలపట్టి పుణ్యాలకు సత్వ లేదు
యెలమి శ్రీ వేంకటేశ యిదిగో నీ మాయ నీ వే
తెలిపినప్పుడే కాని తెగువ లేదు ॥ మోపు ॥ 19

భూపాళం

మేలుకొనవే నీలమేఘవర్ణుఁడా
వేళ దప్పకుండాను శ్రీ వేంకటేశుఁడా ॥ పల్లవి ॥

మంచముపై నిద్ర దేఱ మల్లెల వేసేరు
ముంచి తురుము ముడువ మొల్లల వేసేరు
కంచము పొత్తారగించ కలువల వేసేరు
పించెపు చిక్కుదేఱ సంపెంగల వేసేరు ॥ మేలు ॥

1. తే. పా. — మోఁపు

కలసిన కాఁక దేఱ గన్నేరుల వేసేరు
వలపులు రేఁగి [1]విరజాజుల వేసేరు
చలువగా వాడుదేఱ జాజుల వేసేరు
పులకించ గురువిందపూవుల వేసేరు ॥ మేలు ॥

తమి రేఁగ గోపికలు తామరల వేసేరు
చెమటార మంచి తులసివి వేసేరు
అమర శ్రీ వేంకటేశ యలమేలుమంగ నీకు
మమత పన్నీటితో చేమంతుల వేసేరు ॥ మేలు ॥ 200

36—వ రేకు భూపాళం

దేవశిఖామణి కామధేను వేకఁల నీకు
వేవేగ సంధ్యాదివిధుల వేళాయె లేవే ॥ పల్లవి ॥

మంచి జలధులే మొగమజ్జనమున కాయితమా
కాంచనపు మేరువే గదెపీఁట
అంచ తుంబురు నారదు లదె మంగళపాటకులు
వుంచానఁ బాడేరు సూర్యుఁ డుదయించె లేవే ॥ దేవ ॥

వుదయరాగపుమేఘ మొగిఁ గుంకుమగంధము
చదలపైఁడి మణుఁగు జాంబూనది
అదన కాంతల చూపు లవిగో మంత్రాక్షతలు
యెదురు చల్లేరు వొ ద్దెక్కినదె లేవే ॥ దేవ ॥

కల్పవృక్షపుటాకులు కాయటా మంచి విడాలూ
కల్పించే పారిజాతమె కమ్మఁబూవులు
పొల్పుఁగ శ్రీ వేంకటాద్రి పురుషోత్తముఁడ భోగి
తల్ప కొలువువేళాయెఁ దగ లేవయ్యా ॥ దేవ ॥ 201

1. తే. పా.— విరవాదుల

## మలహరి

నీవే నను( గరుణింతువు గాక
వేవేలకును నాకు విన్నపం బిదియే ॥పల్లవి॥

మొదల నాశక్తి యిమ్ములఁ బరీక్షించి మరి
చెదర కిటు రక్షించెద నంటివా
అదె యశక్తుఁడ నేను అజాగళస్తనము
అదియె పనికివచ్చు నంతియె నేను ॥నీవే॥

పలు నా స్వరూప స్వభావంబు లెఱిఁగి మరి
చెలఁగి నను రక్షించెద నంటివా
వెలిఁ గప్ప చిప్పందు వెండిభావన మించు
కలిగినంతే నా కల గుణంబు ॥నీవే॥

శ్రీ వేంకటేశ నీసేవ సేయఁగ మరి
జీవంబు నేలి పెంచెద నంటివా
మోవకకె గోపురము మోచే ప్రతిమరీతి
తావులము నా స్వతంత్రము నిట్టిదే ॥నీవే॥ 20

## మలహరి

నన్ను నెంచుకొన నయ్యా నగుఁబాట్ల నేను
కన్నవారి విన్నవారిఁ గాకు నేనేనే ॥పల్లవి॥

మలసి నా గుణములు మంచివైనప్పుడు గదా
యెలమి నెదిరి నేరము లెంచేది
చెలఁగి నే పాపములు వేయకుండె మరి కదా
తొలఁగి పరుల నే దూషించేది ॥నన్ను॥

నడవడి నే లెస్స నడిచినప్పుడు గదా
పొడవై యన్యులకు నే బుద్ధి చెప్పేది
వెడఁగై యితరుల నే వేఁడనియప్పుడు గదా
కడవారి విరక్తి గాదనేది ॥ నన్ను ॥

కామినుల సంగమము కాదని నే మరి కదా
నేమమై యితరుల నే నిందించేది
నామదిలో నన్ను నేను నవ్వుకొని సిగ్గుపడి
నీ మఱఁగు చొచ్చితి నేఁడు శ్రీ వేంకటేశ ॥ నన్ను ॥ 203

దేసాళం

మంచి వయసుకాలము మాయతో నేమరి వుండి
పంచేంద్రియసుఖము పాలాయె బ్రదుకు ॥ పల్లవి ॥

ముదిసే కాలమునాఁడు మోక్షము సాధించే నంటా
మదించి నూరేండ్లు ముది మది దప్పును
కదలలే కంతటను కన్నుల పొరలు గప్పి
అదెవ్వ రిదెవ్వరంటా నడుగుచు నుండును ॥ మంచి ॥

జవ్వనపాయము వోఁగా సన్యాసి నయ్యే నంటాను
నవ్వుతానే నరసి వణఁకఁ జొచ్చును
చివ్వన నెముక వంగి చేత నూఁతకోల వట్టి
వువ్విళ్లూర నెంగిలిలో నోలలాఁడఁ జొచ్చును ॥ మంచి ॥

యింక మీఁదట శ్రీ వేంకటేశ్వరు సేవించే నంటా
సంకె లేక వుండఁగాను సత్వవోవును
అంకెల వీఁడు వెఱ్ఱియైనా నంతరాత్మగాన
మంకు దేర నీమాటకే మంచిగతి వెట్టును ॥ మంచి ॥ 204

భూపాళం

శరణంటే నీవు దిక్కు సర్వేశ్వరా
నిరతి మాయావికిని నిజమేది ॥ పల్లవి ॥

యిన్నిటాఁ బుట్టిన దేహికిఁక కులశీల మేది
చన్నుఁబాలకాని కాచార మేది
పన్నిన సంసారికి పరమాత్మచింత యేది
వున్నతి జంతరపు బొమ్మ కుద్యోగ మేది ॥ శర ॥

పంచేంద్రియబద్ధునికి పట్టి స్వతంత్ర మేది
చంచలచిత్తునికి విజ్ఞాన మేది
యెంచ భూతావాసుని కింకఁ జేసే ధర్మ మేది
నించి మలమూత్రకాయునికి భోగ మేది ॥ శర ॥

కామాతురునకును కర్మానుష్ఠాన మేది
వాముల నిత్యలోభికి వైరాగ్య మేది
శ్రీమంతుఁడైనయట్టి శ్రీ వేంకటేశ్వర నీవే
కామించి కాచితి గాక గతి యేది ॥ శర ॥ ;0

శంకరాభరణం

తలఁపులోపలనే దైవము వీఁడిగో
సులభము సులభము సోదించరో ॥ పల్లవి ॥

యిదే హరినామము యిదే కొననాలికె
వదలక తలఁచితే వైకుంఠము
వెదకఁగ నేఁటికి వెడపుణ్యము లింక
సదరము సదరము సాధించరో ॥ తలఁపు ॥

*కల్గఁదు దేహమిదె కలవివె ముద్రలు
వలెనని చేకొన్న వైకుంఠము
వొలసి కర్మములఁ బొంలఁగ నేఁటికి
కలిగెను కలిగెను కైకొనరో ॥ తలఁపు ॥

శ్రీ వేంకట మదె శ్రీపతి వీఁడిగో
వావిరిఁ గొలిచిన వైకుంఠము
భావించి చూచిన బ్రహ్మాదులకును
త్రోవయిదె త్రోవయిదె తొలఁగకురో ॥ తలఁపు ॥ 206

37-వ రేకు దేవగాంధారి

ఇందులో నే నెవ్వఁడను యెంచి నిన్నుఁ బొగడఁగ
కందువ యింతంతని కానరాదు మహిమ ॥ పల్లవి ॥

యేచి నీ రోమకూంద్రాల నిటువంటి బ్రహ్మాండకోట్లు
కాచినట్లున్నవి నీ కాయమునందు
పూచిన నీ బొడ్డుఁదమ్మి బుట్టిన బ్రహ్మ లెందరో
చేచేత రుద్రు లెందరో చెప్పరాదు మహిమ ॥ ఇందు ॥

నాయవోసనట్లాను నానాదేవకోట్లు
కాయకమ్మీ నిదె నీ సంకల్పమునందు
యీరీతి మను లెందరో యిక వేదరాసు లెన్నో
చేరిన జీవు లెందరో చెప్పరాదు మహిమ ॥ ఇందు ॥

అనలయుఁ జంద్రులు నాదిత్యకోట్లు
జనియించుచున్నవి నీ జలజాక్షుల
యెనయు శ్రీ వేంకటేశ యిన్నిటా నీ దాసుఁడను
చెనకి నలవి గాదు చెప్పరాదు మహిమ ॥ ఇందు ॥ 207

సాళంగనాట

మిన్ను నేల మోచె నదె మేటి దైవము
కన్నులెదుటనే శ్రీ వేంకటరాయఁడు ॥పల్లవి॥

యెత్తినాఁడు గోవర్ధన మింద్రాదిసురలెదుట
వొత్తినాఁడు శంఖము దైత్యుల గెలిచి
మెత్తినాఁడు హిరణ్యుని మెదడు చందనముగా
మెత్తినాఁడు మల్లులను మొగ తియఁగఁగను ॥మిన్ను॥

పట్టినాఁడు చక్రము వుబ్బరి కాలనేమిమీఁద
మెట్టినాఁడు కాళింగుని మెదలమీఁద
పెట్టినాఁడు యేకదాడి పెనుసముద్రదాఁట
కొట్టినాఁడు పౌండ్రకుని కోలాహలముగా ॥మిన్ను॥

తుంచినాఁడు సోమకుని తోయములఁ జొచ్చి చొచ్చి
దంచినాఁడు జరాసంధు దండిపవుఁజుల
యెంచఁగ శ్రీ వేంకటాద్రి నిందిరయుఁ దానుఁ గూడి
మించినాఁడు దాసులను మెచ్చి వరములను ॥మిన్ను॥ 208

పాడి

ధన మెంత గలిగినా తగు సంరక్షణ లేక
కనుఁగొని తనదంటే కైవసము గాదు ॥పల్లవి॥

యేరీతి భుజశక్తి యెంత గలిగినాను
చేరి ముద్రాధారి గాక సిద్ధింపదు
తేరిపారి తా నెంత పతివ్రత యైనాను
కోరి పుస్తెగట్టుకున్న గురుతు గాదు ॥ధన॥

యిరవై దేవుఁడు తనయెదుట నెంత యుండినా
గురువనుమతి లేక కొనసాగదు
ధరలోఁ బుట్టినప్పుడు తా నెంత బ్రాహ్మణుఁడైన
పరగ వంద్యము లేక పాత్రుఁడు గాఁడు ॥ ధన ॥

వావిరిఁ దాఁ గడు వైష్ణవుఁడ ననుకొన్న
దేవతాంతర ముడుగక తిరము గాదు
శ్రీ వేంకటేశ్వర నీ సేవకులైనవారికి
వేవేలు విధులైన వెలితి లేదు ॥ ధన ॥ 209

గౌళ

ఘనసంసారులకెల్ల కర్మమై పొడచూపు
ననిచి యింతకు గురి నరహరి వొక్కఁడు ॥ పల్లవి ॥

యెలమిఁ బుణ్యము లెల్ల యింద్రలోకమై తోఁచు
నలుఁద పాపములే నరకలోకమై తోఁచు
పొలసి రెండు సరియైతే భూలోకమై తోఁచు
కలవాఁ డొక్కఁడే గుఱి కమలావిభుఁడు ॥ ఘన ॥

పరగ రాజసులకు బ్రహ్మమై పొడచూపు
గరిమ తామసులకు కఱకంఠుఁడై యుండు
సిరుల సాత్వికులకు శ్రీకాంతుఁడై మించు
నిరవైనవాఁడు శ్రీహరి యొక్కఁడే ॥ ఘన ॥

ఆయమెఱిఁగినవారి కంతరాత్మయై యుండు
చాయ గన్నవారికి జగమెల్లనై తోఁచు
చేయ గన్నవారికి శ్రీ వేంకటేశుఁడై తోఁచు
యేయెడ వారికి గుఱి యీదేవుఁ డొక్కఁడే ॥ ఘన ॥ 210

### సాళంగనాట

ఏలచెప్పేవి నుద్దు లెందాఁకా నీతోను
పాలుమాలక యింతలో బ్రహ్మచారివైతివి ॥పల్లవి॥

యెలమి గొల్లెతలను యిన్నాళ్లు పొంది పొంది
తొలఁగి మధురలోన దొరవైతివి
కొలఁది యావులఁ గాచి గొల్లవాఁడవై యుండి
వలపంత నేఁడు రాచవాఁడవైతివి ॥ఏల॥

వేడుకలకు వింటింటి వెన్నలు దొంగిలి
ఆడ ద్వారకలో సోమయాజివైతివి
పోడక రుక్మిణిదేవి నూరకే యెత్తుకవచ్చి
పాడితో నగ్రపూజకుఁ బాత్రుఁడవైతివి ॥ఏల॥

రక్కసుల కాఁపురాలు రచ్చల కెక్కఁ జెఱిచి
పెక్కుధర్మములు నిలిపి పెద్దవైతివి
చిక్కువాసి నన్నుఁ గూడి శ్రీ వేంకటాద్రిమీఁద
దిక్కులవిందరిపాలి దేవరవైతివి ॥ఏల॥ 21

### గుజ్జరి

అట యెవ్వరికిఁ గొర నేమ అంతర్యామికి కాక
తటుకున వితఁడే గతి యని యున్నాఁడ తప్పకవనుమన్నించీఁగాక॥

హరిదాసానుదాసుఁడ నట నా కాచార్యత్వము సంగతులా
అరుదుగ విష్ణు? యచ్చు మోచుకొని యన్యులఁ గొలిచిన నమ్మదు
విరతి బొంది యిఁక విషయము గోరిన వెనకటి వగ లివి సాధించ
యిరవుగ నే మొరవెట్టఁగ నిటు నా యేలిక దానే కాచీఁ గాక ॥ అట

సకలపుణ్యముల ఫలము లొల్ల నని స్వర్గము చేర నీకఁ బాడి యౌనా
అకటా తిరుమంత్రము సదువునో రథములఁ బొగడఁగఁజని యౌ.
వికటపు మోహమున నరకెద నని భావించి పారితే వెను కొనదా
[1]మొకమెదుటనె వేలుచునుండఁగ మురహరుఁడే దయఁ జూచీఁ గాక

శ్రీవైష్ణవధర్మము చేపట్టి జిగిఁ బిరికితన మిది యేల
దేవతాంతరము మాని కమ్మటి తెరువు దప్ప హీనము గాదా
వేవేలు చదువులు చదివి ప్రాకృతుల వేఁడుచుఁ దిరిగినను నవ్వ
(శ్రీ)వేంకటేశుఁడే గతి యని యుండఁగ చేరితఁడే రక్షించీఁ గాక

38-వ రేకు సాళంగనాట

ఎదురా రఘుపతికి నీ విటు రావణా నేఁ
డిదేమి బుద్ధి దలఁచి తిట్లాయె బ్రదుకు ॥ పల్లవి

హరుని పూజలు నమ్మి హరితో మార్కొనఁగ
విరసమై కూలితివి వెట్టి రావణా
వరుసతోడ బ్రహ్మవరము నమ్మి రాము
శరణనకుండఁగానే సమసెఁగా కులము ॥ ఎదురా ॥

జపతపములు నమ్మి సర్వేశు విడువఁగా
విపరీత మాయెఁగా వెట్టిరావణా
వుపమలన గడు తా నున్న జలనిధి నమ్మి
కపులపాలై తివిగా కదనరంగమున ॥ ఎదురా ॥

బంటతనము నమ్మి పైకొన్న రాఘవు
వింటఁ బొలిసితివిగా వెట్టిరావణా
యింటనే శ్రీవేంకటేశ్వరునిఁ గొలిచి
వెంటనే సుఖియాయె విభీషణుఁడు ॥ ఎదురా ॥ 2

1. తే. పా. — మొగమెదుటనె

గౌళ

నీకు సరి లే రీనిఖిలలోకములలో
కాకాసురుని వట్లఁ గాచితివి నీవు ॥ పల్లవి ॥

హరి పరమపురుషా యచ్యుతానంతా
కరివరద మురహరా కరుణానిధీ
ధర యాకసము బలి తలయు మూఁ డడుగులను
పరగఁ గైకొన్నయట్టి బలువుఁడవు నీవు ॥ నీకు ॥

మాధవా భూధవా మధుసూదనా కృష్ణ
శ్రీధరా శ్రీపతీ శ్రీనివాస
శోధించి జలధులు చొచ్చి చదువులు దెచ్చి
ఆ ధాత కిచ్చితివి అధికుఁడవు నీవు ॥ నీకు ॥

వామన కేశవ వాసుదేవ ముకుంద
రామ గోవింద చక్రకరాంబుజా
ఆ మహిమ శ్రీవేంకటాద్రిమీఁదట నెక్కి
కామితఫలముల నిచ్చుఘనుఁడవు నీవు ॥ నీకు ॥ 214

భూపాళం

మేలుకో శృంగారరాయ మేటిమదనగోపాలా
మేలుకోవే నా పాల మించిననిధానమా ॥ పల్లవి ॥

సందడించే గోపికల జవ్వన వనములోన
కందువఁ దిరిగే మదగజమవు
యిందుముఖి సత్యభామహృదయపద్మములోని
గందము మరిగినట్టి గండుఁదుమ్మిదా ॥ మేలుకో ॥

గతి గూడి రుకిమిణికొఁగిటపంజరములో
రతి ముద్దుగురిసేటి రాచిలుకా
సతులు పదారువేల జంటకన్నుఁగలువల
కితవై పొడమిన నా యిందు బింబమా ॥ మేలుకో॥

వరుసఁ గొలనిలోనివారి చన్నుఁగొండలపై
నిరతి వాలిన నా నీలమేఘమా
సిరినురమున మోచి శ్రీవేంకటాద్రిమీఁద
గరిమ వరము లిచ్చే కల్పతరువా ॥ మేలుకో॥

భూపాళం

ఏమి చిత్రం బేమి మహిమలు యేమి నీ మాయావినోదము
వామనాచ్యుత విన్నుఁ దెలియఁగ వసుధలో మాతరములా

సకలలోకనివాసనాయక శౌరి మురహర నరహరీ
ప్రకటమాయెను నీ గుణంబులు పాలముచ్చ వటంచును
వికటముగ నినుఁ గన్నతల్లి వేల నీ వదనంబు మీఁటిన
అకట హా యని నోరు దెరచిన యందు లోకము లుండెన

శ్రీసతీపతి దైత్యదానవశిక్ష కామర రక్షక
రాసి కెక్కెను బండిరొప్పిన రవ్వలా నీ చేఁతలు
మోసమున నర్జునుఁడు నీలో ముందు గానక మాటలాడిన
వాసవార్చిత విశ్వరూపము వసుధఁ జూపితి వవుదువు ॥ ఏ

నమో నమో శ్రీవేంకటేశ్వర నారదప్రియ భక్తవత్సల
విమలమగు నీ దాసు లిదె నీ విద్య లెల్లాఁ జూచిరి
సుముఖులై కరి శబరి బలియును శుకధ్రువాదులు విన్నుఁ గొలు
సమత వున్నతపదము లొసఁగితి సర్వమిందునుఁ గంటిమి

ముఖారి

నడచీ లోకము బ్రహ్మనాఁటనుండి సహజము
యెడయక శరణని యియ్యకొంటి సుఖము ॥ పల్లవి ॥

ఉదయాస్తమయములు వొక రన్న ట్టియ్యీనా
చెవరి మేలునఁ గీడు చెప్పినట్టు సేసీనా
యిది దైవకల్పితము యెవ్వరి నేఘన వచ్చు
కదిసి యైనది యయ్యీ కాని దెన్నఁడుఁ గాదు ॥ నడచి ॥

జననములు మరణములు జంతువుల యిచ్చలా
వొనర కలిమిలేము లొక రన్న దౌనా
ఘనమైన హరిమాయకల్పితము లివి తొల్లె
పొనఁగి పొయ్యే లీఁ బోవు పోని వెన్నఁడుఁ బోవు ॥ నడచి ॥

శ్రీవేంకటేశ నీవు సేసినచేఁతలోన
భావించి తెలియలేక భ్రమసితి మిన్నాళ్ళు
సావధానమున నిందు శరణంటిమి నీకు
యేవేళ మమ్ముఁ గాచితి విన్నిటా గెలిచితిమి ॥ నడచి ॥ 217

నాట

సురలకు నరులకు శుభమాయె
హరి నీ చేఁతలు ఆనంద మాయె ॥ పల్లవి ॥

కినిసి రావణుని గెలిచిన గెలుపులు
చెనకి బాణుని గెలిచిన గెలుపు
పెనఁగి హేమకశిపుని గెలిచినగెలుపు
వెనక ముందరికి వేదము లాయె ॥ సుర ॥

కలన కంసునటు గెలిచినగెలుపులు
చెలఁగి బలిని గెలిచినగెలుపు
అలశిశుపాలుని గెలిచినగెలుపులు
బలుపుణ్యకథా భారతమాయె ॥ సురల ॥

కెంలి యసురలను గెలిచినగెలుపుః
సిరుల నందరి గెలిచినగెలుపు
యిరవగు శ్రీవేంకటేశ నీ మహిమలు
సరవితోఁ బురాణము లాయె ॥ సురల ॥

39-వ రేకు రామక్రియ

శరణు శరణు నీకు సర్వేశ్వరా నీ
శరణాగతే దిక్కు సామజవరదా ॥ పల్లవి ॥

వేయిశిరసులతోడి విశ్వరూపమా
బాయట నీ పరంజ్యోతిపరబ్రహ్మమా
మోయుచున్న వేదముల మోహనాంగమ
చేయి చేత అనంతపు శ్రీమూరితి ॥ శరణు ॥

ముగురు వేల్పులకు మూలకందమా
వొగి మునుల ఋషుల వోంకారమా
పగటు దేవతలకు ప్రాణబంధుఁడా
జగమెల్లాఁ గన్నులైన సాకారమా ॥ శరణు ॥

వెలయు సచ్చిదానందవినోదమా
అలరు పంచవింశతి యాత్మతత్వమా
కలిగిన దాసులకు కరుణానిధీ
చెలఁగి వరములిచ్చే శ్రీవేంకటేశుఁడా ॥ శరణు ॥

సామంతం

ఉన్నతోన్నతుఁడు వుదయవరు
యెన్న ననంతుఁడే యీ యుదయవరు ॥ పల్లవి ॥

సర్వలోకముల శాస్త్రరహస్యము
లుర్విఁ బోధమె నీ యుదయవరు
పూర్వపు వేదాంత పుణ్యశాస్త్రములు
నిర్వహించె నన్నిటా నుదయవరు ॥ ఉన్న ॥

వెక్కసపు శ్రీవిష్ణుభక్తియే
వొక్కరూపమే వుదయవరు
చక్కనైన సుజ్ఞానమున కిరవై
వుక్కు మీఱె నిదె వుదయవరు ॥ ఉన్న ॥

కదిసె మోక్షసాకారము దానై
వుదుటున నిలిచె నీ యుదయవరు
యిదిగో శ్రీవేంకటేశ్వరు యీడై
పొదలుచు నున్నాఁడు భువి నుదయవరు ॥ ఉన్న ॥ 220

బౌళి

మొక్కేటి గోపాంగనల మోహనాకారము
చిక్కని నవ్వులు నవ్వీ శ్రీవేంకటేశ్వరుఁడు ॥ పల్లవి ॥

సత్యభామవురముపై చల్లని కస్తూరిపూఁత
తత్తరించే రుక్మిణిచేతామరపూవు
హత్తిన భూకాంతకు యంగపు పయ్యదకొంగు
చిత్తగించరమ్మ వీఁడే శ్రీవేంకటేశుఁడు ॥ మొక్కేటి ॥

పంతపు వదారువేలబంగారువుంగరము
బంతికే కుబ్జగట్టిన పసిఁడితాళి
వింతగా రాధాదేవివేసిన కలువదండ
చెంతలను వీఁడే యమ్మ శ్రీవేంకటేశుఁడు ॥ మొక్కేటి ॥

ఆసల తులసీదేవియఅచేతిలో యద్దము
దాసురపు యిళాదేవి పట్టుగొమ్మ
శ్రీసతి యెక్కినయట్టి సింహాసనపుగద్దె
నేస వెట్టించుకున్నాఁడు శ్రీవేంకటేశుఁడు ॥ మొక్కేటి ॥

## రామక్రియ

ఎట్టు రక్షించేవో కాని యిందిరారమణ నన్ను
ఎట్టపు నీ దాసానుదాసుఁడ నేను ॥ పల్లవి ॥

గాటపు వైరాగ్యము కందువ సుజ్ఞానము
మాటలలోననే కాని మతి నుండదు
నీటున నహంకారపు నీరసగుణములు
మాటునఁ దిరుగు దుర్మానుఁడ నేను ॥ ఎట్టు ॥

నవనవవిధముల నానాపుణ్యము
చెవుల వినుటే కాక సేయుట లేదు
భవజలధులలోన పడి పొరలి మునిఁగి
చవి మరిగిన నిత్యచపలుఁడ నేను ॥ ఎట్టు ॥

శ్రీవేంకటేశ్వర నీ సేవకుఁడ ననియేటి
భావ మెక్కుటె కాని భక్తి యెఱుఁగ
యేవిధులఁ బడలేక యిటు నీకె శరణని
దేవులతో విఱ్ఱవీఁగే డింగరీఁడను ॥ ఎట్టు ॥

వరాళి

వైకుంఠపతి నిన్ను వదిఁ గానవలెఁ గాక
పైకొని తద్విష్ణోః పరమైయుండఁగను ॥ పల్లవి ॥

కాయ మేల బడలీని కడుపునించుకొఱకు
ఆయు రన్నం ప్రయచ్ఛతి యనఁగాను
ప్రాయ మేల తమకించీ పడఁతులకొఱకుఁగా
బాయట రుణానుబంధపశుపత్ని యనఁగా ॥ వైకుంఠ ॥

తలఁ పేల చిక్కుపడీ ధనముకొఱకుఁగాను
అలమి ప్రాప్తవ్య మర్థ మనఁగాను
వెలసి యాతుమ యేల వెఱచీ దోషములకై
మలసి నిర్దోషము సమంబ్రహ్మ మనఁగా ॥ వైకుంఠ ॥

ధర నిన్ని సుద్దు లేల దరి చర్చఁ గూడువెట
నిరతి శ్రీవేంకటేశ నీ వుండఁగా
శరణంటి నే నిట్టే జన్మము లెల్లఁ జింతించ
హరి నీ నామము భవహరమై యుండఁగను ॥ వైకుంఠ ॥ 223

గుండక్రియ

నన్ను నిన్ను నెంచుకోవో నారాయణా
అన్నియు నీ చేతినే అదివో నారాయణా ॥ పల్లవి ॥

నా మన సెఱుఁగవా నారాయణా నేఁడు
నాము లాయె వయసులు నారాయణా
నామదారికపు మొక్కు నారాయణా
ఆముకొని నీ ప్రియము లందునే నారాయణా ॥ నన్ను ॥

నగుతా నే నంటి నింతే నారాయణా యిదె
నగ రెఱిఁగినపని నారాయణా
నగవులు మాకుఁ జాలు నారాయణా
అగడుసేయకు మీఁక నప్పటి నారాయణా ॥ నన్ను ॥

ననలు నీ వినయాలు నారాయణా, మంచి
నను పంటి మిదివో నారాయణా
ఘనుఁడ శ్రీవేంకటాద్రిఁ గలసితి విఱ్ఱైనను
అనుమాన మెల్లాఁ బాసె నందు నారాయణా ॥ నన్ను ॥ 224

40—వ తేకు బౌళి

ఒండె లౌకికమూ వొండె వైదికము
రెండొదలఁ జాఁచ నుండునా పాదములు ॥ పల్లవి ॥

తెగి మోక్షమార్గము తెరువైన దేహికి
మగిడి లోకముచింత మఱి యేల
సగము విత్తులకును సగము పాకమునకు
తగునా వొక్క కాయ తరిగిపెట్టినను ॥ ఒండె ॥

నలువంక దైవము నమ్మిన యట్టివారికి
మలయ మనుష్యబుద్ధి మఱి యేలా
తులఁదూఁగ నొసలు బత్తుఁడు నోరు దోఁడేలు
మెలఁగిన యట్టయితే మెచ్చునా దేవుఁడు ॥ ఒండె ॥

తక్కక శ్రీవేంకటేశు దాసానదాసుఁ డైతే
మక్కువ నవుఁగాములు మఱి యేలా
దిక్కుల యేనుగు నెక్కి దిడ్డి దూరఁ బోతేను
వెక్కసమౌఁ గాక యిది విన సంగతి యౌనా ॥ ఒండె ॥ 225

గుజ్జరి

నాకొఅకే గడించెనో నగి యీలోకము హరి
లోకలై యెటు చూచినా లంపటాలి ట్లున్నవి ॥ పల్లవి ॥

తీరనిమాయ నా వొక దేహసంబంధానకే కా
వూరఁ గూటపు సంసార మొగిఁ జేసేము
ధారుణిలో నాయొక్కతగు బ్రదుకున కే కా
యీరీతి సీమలో యిండ్లు యెక్కడ చూచినను ॥ నాకొ ॥

బంతినే నాకు నానాఁటి పట్టెఁడు గూటికే కా
వంతఁ గృషిగోరక్షవాణిజ్యాదులు
వంతుల నూరేండ్లుండే వట్టియాసలకునే కా
పంతపు బ్రహ్మాండము [1] పిఱుఁదుకొనేది ॥ నాకొ ॥

కొంచెపు దేవరకును కొండంత పత్తిరివలె
ముంచుకొని వున్న దిదె మోచి గర్వము
అంచల శ్రీవేంకటేశుఁ డన్నిటి కొక్కటే కీలు
యెంచి నీ శరణనఁగా నితఁడే మన్నించెను ॥ నాకొ ॥ 226

శ్రీరాగం

చిత్తగించు మా మాటలు శ్రీనరసింహ
చిత్తజజనక వో శ్రీనరసింహ ॥ పల్లవి ॥

చెలరేఁగి యున్నాఁడవు శ్రీనరసింహ నీకు
చెలు లెల్లా మొక్కేరు శ్రీనరసింహ
నెలవుల నవ్వే రిట్టె శ్రీనరసింహ నీకె
నెలవు మా వలపు శ్రీనారసింహ ॥ చిత్త ॥

1. తే. పా. బిరందుకొనేది

చిందీని చెమటలు శ్రీనరసింహా నినుఁ
జెందీ నది కడుజాణ శ్రీనరసింహా
చెందమ్మిరేకుగోళ్ల శ్రీనరసింహా నీపై
చిందు లెల్లఁ బాడేము శ్రీనారసింహా ॥ చిత్త ॥

సిరి నెరగాఁగిటి శ్రీనరసింహా మంచి
సిరుల యహోబల శ్రీనరసింహా
సిర నెత్తు శ్రీవేంకట శ్రీనారసింహా నీ
సెర బడివారము(?) శ్రీనారసింహా ॥ చిత్త ॥ 227

సామంతం

ఇందే కలిగె నీకు విన్ని భోగాలు
అందముగాఁ జిత్తగించు మౌభళేశ్వరా ॥ పల్లవి ॥

భవనాశి యే రనేటి పడఁతి యాలు నీకు
యివల నెదురుగొండ లీపెచన్నులు
జవళి నీపెకౌఁగిలి సరినుండే పెద్దగుహ-
యవధరించఁగదయ్యా అవుభళేశ్వరా ॥ ఇందే ॥

నీడదిరుగని మేరువు నెలఁత కంబుకంఠము
ఆడనే నిచ్చవానలు ఆపె చెమట
వాడనియట్టి శృంగారవనము యీ జవ్వనము
ఆడుకో నీకుఁ జెల్లె నవుభళేశ్వరా ॥ ఇందే ॥

వున్నతి యింధిరపొందు యోగానందము నీకు
కన్నుల కాపె చిత్తము గద్దెరాయి
తిన్నని మోవి నీకు తేనెల యారగింపు
అన్నిటా శ్రీవేంకటాద్రి యవుభళేశా ॥ ఇందే ॥ 228

గౌళ

నీదాసులపంచ నీడ నుండితేఁ జాలు
ఆదినారాయణ నాకు నదియేపో వ్రతము ॥ పల్లవి ॥

హరి నిన్నుఁ బాసినట్టి యమరేంద్రలోక మొల్ల
గరిమ నీవు గూడని కర్మము నొల్ల
పరగ నీ నుతిలేని పలుచదువులు నొల్ల
సరి నీ కథ వినని సభ చేర నొల్ల ॥ నీదా ॥

దేవ నీ దాస్యములేని దేవసంభాషణ యొల్ల
భావించి నీకు మొక్కని ఫలము నొల్ల
ఆవల నీ వారగించని యమృతపానము నొల్ల
శ్రీవిభుఁడ నీవులేని చింత నే నొల్ల ॥ నీదా ॥

అంది నీ సేవ సేయని యగ్రజన్మమైన నొల్ల
పొంది నీ కొప్పనగాని భోగము నొల్ల
యిందునే శ్రీవేంకటేశ యేలితివి మమ్ము నిట్టె
అందితి జీవన్ముక్తి యావ లేమి నొల్లా ॥ నీదా ॥ 229

మలహరి

మునుకొని పయిఁడికి ముద్ర వాసిగతి
పనివడి యివి యేర్పరచఁగ వలెను ॥ పల్లవి ॥

నానాత్మలలో నారాయణుఁడే
హీనాధికములు యిం దేవి
జ్ఞానాధికు లెంచఁగ నిందధికము
యీ నిజ మొకటి యెఱుఁగఁగ వలెను ॥ మును ॥

అన్ని చోటులును యచ్యుతపదమే
యెన్నఁగ విశేష మిందేది
సన్నిధిగల యర్చావతారమిది
వున్నతి ఘన మని వుండఁగవలెను ॥ మును ॥

పలుకు లెల్ల శ్రీపతినామములే
యిలఁ గా దనియెడి దిందేది
యెలమితో శ్రీవేంకటేశ్వరునుతియే
తలఁపున ఘనమని తడవఁగవలెను ॥ మును ॥ 230

41-వ రేకు మాళవి గౌళ

ఇది యొక్కటి వివేకులకు యెంచి చూచి తెలియఁగలది
ఆదన ని న్నంటినవారల నీ యంతలఁ జేతువు గాన ॥ పల్లవి ॥

బ్రహ్మాదిదివిజులకంటె నీ భక్తుఁడధికుఁడని చాటుట గాదా
బ్రహ్మలోకమునకంటెఁ బొడవున పట్టము గట్టితి ధృవునిని
బ్రహ్మ నీకంటెను నీదాస పరికరమె ఘనమను టిది గాదా
బ్రాహ్మణుఁడగు దుర్వాసుఁ డంబరీషు పాదములకు మొక్కఁగఁజేసితివి

కర్మమార్గములనుండే ఋషులకు కడయోగ్యుఁడు నీదాసుఁ డనుచు
నర్మిలి ముందరి బ్రహ్మపట్ట మిది హనుమంతునికి కట్టితివి
ధర్మములోపల నెక్కుడు వైష్ణవ ధర్మమధిక మని తెలుపుట గాదా
మర్మపు రాక్షసుఁడగు నా బలికిని మహిఁ జెడని భోగము లిచ్చితివి

నిఖిలవేదములకంటె నెక్కుడు నీ దాసునిమాటే యనుచు
శిఖరప్రతిష్ఠగా ప్రహ్లాదుని చేచేతనె పొడచూపితివి
సుఖులలోన నీ దాసుఁడే సుఖి యని శుకునకు మోక్షం బొసగితివి
మఖమూరితి శ్రీవేంకటేశ్వరుఁడ మాపాలిటనే దక్కితివి ॥ఇది॥231

కన్నడ గౌళ

అప్పటప్పటివేళలు నన్నియు వివేకించి
తప్పకుండా దైవమునే తలఁచవోయి జీవుఁడా ॥ పల్లవి ॥

తచ్చిన యాహారము తరవాతనే నిద్ర
వచ్చు సురతాంతమున వైరాగ్యము
గచ్చుల కర్మాంతమునఁ గానవచ్చు నల పెల్లా
మెచ్చుల సత్త్వము కొన మించి యుండు ధర్మము ॥ అప్ప ॥

పసిఁడి వెచ్చించునాఁడె పట్టును లోభము తెల్లా
ముసలితనాన వచ్చు విసు వెల్లాను
వెస సంసారపు వేళనే యాసఁ పుట్టు
పొసఁగి యిట్టె జ్ఞానముపొంత నుండు సుఖము ॥ అప్ప ॥

కోపము దేరినమీఁద కూడవచ్చు శాంతము
చేపట్టి భక్తి [1]గలిగితే చేరు మోక్షము
యేపొద్దు శ్రీవేంకటేశు నెడయక శరణంటె
కాపాడి యతఁడే యిచ్చు ఘనబ్రహ్మానందము ॥ అప్ప ॥ 2:32

బౌళి

కిందుపడి మొక్కకుమీ కేశవా
కెందమ్మిరేకుఁగన్నుల కేశవా ॥ పల్లవి ॥

కేలు చాఁచే యింతలోనే కేశవా రతి
కేలికి మాయాడకే రా కేశవా
గేలి సేసేవేల మమ్ము కేశవా నీ
కేలు నా చేత నున్నది కేశవా ॥ కిందు ॥

1. తే. పా. — గలితే.

గెరసు దాఁటకు వోయి కేశవా మంకుఁ
గెరలించేవు వలపు కేశవా
గిరికుచము లివిగో కేశవా నీకు
గిరపు వెట్టు [1]కున్నదాన కేశవా ॥ కిందు ॥

కిలకిల నవ్వనేల కేశవా నీకు
కెలనివారమా నేము కేశవా
గిలిగించి కూడితివి కేశవా నాతోఁ
గెలనేవు శ్రీవేంకటకేశవా ॥ కిందు ॥ 23

శంకరాభరణం

తలఁచి చూడ పరతత్త్వం బితఁడు
వలసినవారికి వరదుఁ డితఁడు ॥ పల్లవి ॥

సిరికి మగఁ డమృతసింధువునకు నల్లుఁడు
సరుస పార్వతికి సయిదోడు
గరిమెల బ్రహ్మకుఁ గన్నతండ్రి యితఁడు
పరగి శివునకు బావ యితఁడు ॥ తలఁచి ॥

అల దేవేంద్రుని యనుజుఁ డితఁడు
మలసి చంద్రుని మఱఁ దితఁడు
కులమున నదితికి కొడుకూ నితఁడు
తలఁప సురాసురలతాతయు నితఁడు ॥ తలఁచి ॥

ప్రాణుల కెల్లా బంధుఁ డితఁడు
వాణికి మామగు వావి యితఁడు
జాణ శ్రీవేంకటాచలరమణుఁ డితఁడు
మాణికపు మన్మథుఁ డితఁడు ॥ తలఁచి ॥ 2

2. తే. పా. —కుందాన

బౌళి

వందేహం జగద్వల్లభం దుర్లభం
మందరధరం గురుం మాధవం భూధవం ॥ పల్లవి ॥

నరహరిం మురహరం నారాయణం పరం
హరి మచ్యుతం ఘనవిహంగవాహం
పురుషోత్తమం పరం పుండరీకేక్షణం
కరుణాభరణం కలయామి శరణం ॥ వందే ॥

నందనిజనందనం నందకగదాధరం
యిందిరానాథ మరవిందనాభం
యిందురవిలోచనం హితదాసవరదం, ము
కుందం యదుకులం గోపగోవిందం ॥ వందే ॥

రామనామం యజ్ఞరక్షణం లక్షణం
వామనం కామినం వాసుదేవం
శ్రీమదావాసినం శ్రీవేంకటేశ్వరం
శ్యామలం కోమలం శాంతమూర్తిం ॥ వందే ॥ 235

ఆహిరి

మా యింటికి రావోయి మాధవా, నీ
మాయలెల్లాఁ గంటి మిదె మాధవా ॥ పల్లవి ॥

మచ్చు చల్లేవు వలపు మాధవా నేను
మచ్చిక లెల్లాఁ జేసితి మాధవా
మచ్చెము నీపైనిదె మాధవా యింక
మచ్చరపు చూపు వలో మాధవా ॥ మాయిం ॥

మఱిఁ గేల యింక నీకు మాధవా
మఱి నాకు దక్కితివి మాధవా
మఱదేవానిచేఁతలు మాధవా మాతో
మఱచు మాటే మనేవు మాధవా ॥ మాయిం ॥

మట్టులేని శ్రీవేంకట మాధవా కట్టు
మట్టుతో మమ్ముఁ గూడితి మాధవా
మట్టేవు మా కాళ్లప్పటి మాధవా
మట్టె లియ్యఁ గద వోయి మాధవా ॥ మాయిం ॥ 236

42-వ రేకు గౌళ

లేరా దేవతలూ లేరా లావరులూ
ఆరీతి నాఁ డెందు వోయి రధికులే [1]కలిగితే ॥ పల్లవి ॥

మొదల సృష్టికి నెల్ల మూలమైన బ్రహ్మదేవుని
యదె నాభిఁ బొడమించే నచ్యుతుఁడే
తుదఁ బ్రళయమునందు దొంతులుగా జగములు
వుదరమునందు నించె నొక్కఁడే నిలిచి ॥ లేరా ॥

మోవలేక దేవతలు మూలుగఁగ మందరము
తోవ మోచి తెచ్చిపట్టె దొరవిష్ణువే
వేవేగ జలధిలోన వేసితే కుంగిన కొండ
ఆవల వీఁపున నెత్తె నాదికూర్మ మితఁడే ॥ లేరా ॥

తనబంటు శేషుని తరితాడు గావించి
కొననాధారమై నిలిచె గోవిందుఁడే
దనుజులు దేవతలు తచ్చి తచ్చి యలసితె
వెనక నంతయుఁ దచ్చె విశ్వరూపుఁడితఁడే ॥ లేరా ॥

---

1. రే. పా.—కలితే

కాలకూటమున కీశుఁ గంచముగాఁ జేసి మింగి
చాలి నీలవర్ణుఁ డాయె శశివర్ణుఁడే
కాలకంఠుఁ డాయెను శంకరుఁడు పాత్రయిన వంక
పోలింప ఋగ్వేద మిదె పొగడీ నితనిని ॥ లేరా ॥

అమరఁ . తనయిచ్చు నమృతము పంచిపెట్టి
నమరుల కెల్లా నారాయణుఁ డితఁడె
నెమకి తా నను వైన నిర్మల కౌస్తుభము
కమలముపై లక్ష్మిఁ గైకొనె నీ ఘనుఁడె ॥ లేరా ॥

మూలమని సుడిగితే మోచివచ్చి కరిఁగాచె
కోలుముందై యిందరిలో గోవిందుఁడే
తూలిన శ్రుతులు దెచ్చి తుంగిన (?) భూమియెత్తె
ఆలరి భస్మాసురుని సడఁచె నీ దేవుఁడే ॥ లేరా ॥

యిందు మౌళిపై నేసి యింద్రియములఁ గట్టిన
కందర్పజనకుఁడైన కమలాక్షుఁడే
కందువ పాదతీర్థపు గంగ హరు శిర మెక్కె
యెందును దైవ మితఁడే యిందిరానాథుఁడు ॥ లేరా ॥

మాయలెల్లా నితనివె మహిలో సంకల్పములు
యేయెడ 'శ్రీవిష్ణురాజ్ఞ' యీతనిదే
తోయరాని చక్రముచే దుర్వాసు వారఁగాచు
దాయి దండై బ్రదికించె తనబంటు చేత ॥ లేరా ॥

సంది నన్నిమతముల సన్యాసులకు గతియై
అందరి నోళ్లకు నారాయణు నామమే
ముందు సంధ్యాజపముల మూలపు టాచమనము
అందుల కితని కేశవాది నామములె ॥ లేరా ॥

వాదుల 'నదైవం కేశవాత్సర' మని తొల్లి
వేదవ్యాసు లనిన విభుఁ డీ హరి
సోదించి వశిష్ఠుఁడును శుకనారదాదులు
పోదితోడ దాసులైరి పురుషోత్తమునికి ॥ లేరా ॥

బాణాసురుని నణకి భంగపడఁగా విడిచె
వేణునాదప్రియుఁడైన విఠ్ఠలుఁడే
బాణమై త్రిపురములు భస్మీకరము చేసె
ప్రాణుల రక్షించే నీ పరమాత్ముఁడే ॥ లేరా ॥

ఆపదలందినవేళ యసురబాధలు మాన్ప
చేపట్టి లోకము గాచే శ్రీపతియే
పైపై నింద్రాదులకు పారిజాతాదిసిరులు
వైపుగాఁ గాయించిన వరదుఁడు నితఁడే ॥ లేరా ॥

భూమి యీతనిసతి యంబుధు లితని వరపు
సోమ సూర్యాదు లితని చూపుఁగన్నులు
వేమరు నూర్పులే గాలి విష్ణుపద మాకాశము
వాములైన హరి నీ వాసుదేవుఁడే ॥ లేరా ॥

హరునిఁ బూజించవలె నంటె నర్జునునకు
సిరులఁ బాదము చాఁచె శ్రీకృష్ణుఁడే
అరిది మార్కండేయుఁ డతని మహిమ చూచి
వరదైవా మితఁ డని వాదించి కొలిచె ॥ లేరా ॥

ధృవపట్ట మితఁ డిచ్చె దొరకొని శరణంటే
వివరింప నిదివో శ్రీవేంకటేశుఁడే
యివల నితనిఁ జెప్ప నెవ్వరివశము లింక
భువిఁ బార్వతి హరినిఁ బొగడేటినాఁడు ॥ లేరా ॥ 237

లలిత

ఆసలు చెరుచకుమీ యచ్యుత
ఆ సుద్దులె యీ సుద్దులు అచ్యుతా ॥ పల్లవి ॥

అలవాటే తొల్లే నీకు నచ్యుతా
అలుగము ఇంక నీతో నచ్యుతా
అలయకు మింక నీవు అచ్యుతా నిన్ను
నలమి పట్టేఁగాని యచ్యుతా ॥ ఆసలు ॥

అలసించఁ బనిలేదు అచ్యుతా
అలిమగనిసంధి నచ్యుతా
ఖాలే నీ విట్టే యచ్యుతా
అలించి మమ్మేలితివి అచ్యుతా ॥ ఆసలు ॥

ఆసము దించకు మింక నచ్యుతా
అసురుసురై చిక్కితి మచ్యుతా
అసలు చెమటఁ గూడి యచ్యుతారతి
యసుదా శ్రీవేంకటాద్రి యచ్యుతా ॥ ఆసలు ॥ 238

వరాళి

చతురుఁడ వన్నిటాను జనార్దనా మమ్ము
సతముగా నేలితివి జనార్దనా ॥ పల్లవి ॥

సమమోహాలు మనవి జనార్దనా యిట్టె
జమళి నున్నార మిదె జనార్దనా
సమకూడెఁగా లెస్స జనార్దనా నీ
సముకవెవ్వరి కబ్బు జనార్దనా ॥ చతు ॥

చవులాయె సరసాలు జనార్దనా పెండ్లి
చవికెలో మనకు జనార్దనా
సవరని వాండవు జనార్దనా మరి
సవతు లేరు నీకు జనార్దనా ॥ చతు ॥

సంకె దీరం గూడితివి జనార్దనా నీకు
చంక లెత్తి మొక్కేము జనార్దనా
జంకించకు శ్రీవేంకట జనార్దనా
శంకుచక్రములచేతి జనార్దనా ॥ చతు ॥ 239

43-వ రేకు

దేశాళం

కొల్లవలపులు చల్లే గోవిందరాజ నిన్ను
గొల్లెతలు నవ్వేరు గోవిందరాజ ॥ పల్లవి ॥

గొప్పలు మా చన్నులివి గోవిందరాజ నిన్ను
కుప్పెలవలె నొత్తీని గోవిందరాజ
కుప్పించి బిగించకు వో గోవిందరాజ మేనం
గుప్పళించీ పెంజెమట గోవిందరాజ ॥ కొల్ల ॥

కొనగోరి సతులము గోవిందరాజ పై
కొనిపాదాలు చాంచేవు గోవిందరాజ
కొసబు మాట లేలోయి గోవిందరాజ నీతో
గునిసి మానే మింక గోవిందరాజ ॥ కొల్ల ॥

కోడెమనసువారము గోవిందరాజ మాపై
గూడలం జల్లేవు సిగ్గు గోవిందరాజ
కూడితి శ్రీవేంకటాద్రి గోవిందరాజ యిట్టె
కోడి గూసెం దెల్లవారె గోవిందరాజ ॥ కొల్ల ॥ 240

శ్రీరాగం

వెట్టి వలపు చల్లకు విష్ణుమూరితి నాతో
వెట్టి దేర మాటాడు విష్ణుమూరితి ॥పల్లవి॥

వినయము సేసేవు విష్ణుమూరితిఁ నీవు
వెనకటివాఁడవే కా విష్ణుమూరితి
వినవయ్య మామాఁట విష్ణుమూరితి మమ్ము
వెనుకొని పట్టకుమీ విష్ణుమూరితి ॥వెట్టి॥

వెరవు గలవాఁడవు విష్ణుమూరితి నేఁడు
వెరగైతి నిన్నుఁ జూచి విష్ణుమూరితి
విరివాయ నీ మాయలు విష్ణుమూరితి నాకు
విరు లిచ్చేవప్పటివి విష్ణుమూరితి ॥వెట్టి॥

వెలసె నీ నేఁత లెల్లా విష్ణుమూరితి మా
వెలువలలోన నివె విష్ణుమూరితి
వెలలేని శ్రీవేంకట విష్ణుమూరితి కూడి
విలసిల్లితివి నాతో విష్ణుమూరితి ॥వెట్టి॥ 241

రామక్రియ

మానరావి చుట్టమవు మధుసూదనా నీ
మానినిఁ జుమ్మీ నేను మధుసూదనా ॥పల్లవి॥

మఱవకుమీ మా పొందు మధుసూదనా యింకా
మఱుఁగులేని మనకు మధుసూదనా
మఱి యేమి చెప్పేవు మధుసూదనా యే
మఱక మ మ్మేలుమీ మధుసూదనా ॥మాన॥

మడచి యా కిచ్చె నింద మధుసూదనా మేన
మడుగులాయె చెమట మధుసూదనా
మడిదోసకులు గావు మధుసూదనా నాకు
మడుక పన్నాయె మేలు మధుసూదనా ॥ మాన

మందెమేళ మాయె రతి మధుసూదనా గొల్ల
మంద లెల్ల నీ సుద్దులే మధుసూదనా
మందు చల్లి కూడితివి మధుసూదనా మా
మందిరము శ్రీవేంకటమధుసూదనా ॥ మాన

ముఖారి

వేగిరించ కంతేసి త్రివిక్రమ
సేగుఁజుక్క రానీ త్రివిక్రమ ॥ పల్లవి

వేసరించఁ జూమ్మీ త్రివిక్రమ నిన్ను
వీసమంతపనికే త్రివిక్రమ
వేసేవు పూవులను త్రివిక్రమా మేని
వేసురుఁ జెమటల త్రివిక్రమ ॥ వేగి

వెన్నెలలో నవ్వకు త్రివిక్రమా కన్న
విన్నవారేమందురో త్రివిక్రమా
విన్నాణపుచేఁతల త్రివిక్రమా
వెన్నగారీ నీ మోవి త్రివిక్రమా ॥ వేగి

వెడజారెఁ దురుము త్రివిక్రమా నన్ను
విడిదిలోఁ గూడితి త్రివిక్రమా
విడువ శ్రీవేంకటత్రివిక్రమా నీ
[1]విడిముడి మెచ్చితి త్రివిక్రమా ॥ వేగి

1. తే. పా. – విడుముడి

పాడి

వద్దు వద్దు సట లింక వామనా నీ
వద్దనే వున్నార మిదె వామనా ॥ పల్లవి ॥

వరుసలు వెదకేవు వామనా నీవు
వరుఁడ విందరికిని వామనా
వరవాత వలపించి వామనా దే
వరవలె నున్నాఁడవు వామనా ॥ వద్దు ॥

వనము కోగిల వైతి వామనా నీకు
వనితలు బాఁతి వామనా
వనరేరు గొల్లెతలు వామనా కా
వను వేళ చూచుకోమీ వామనా ॥ వద్దు ॥

వాడవారు మొక్కేరు వామనా నీకు
వాడుదేరె కెమ్మోవి వామనా
వాడికె శ్రీవేంకటాద్రివామనా
వాడేచెలమవు నీవు వామనా ॥ వద్దు ॥ 244

శ్రీరాగం

చెప్పరానిమహిమల శ్రీధరా నీవు
చెప్పినట్టు చేసేము శ్రీధరా ॥ పల్లవి ॥

చేరఁ దీసి నా కన్నుల శ్రీధరా నీ
జీరల మేను చూచితి శ్రీధరా
చేరువ సంతోష మబ్బె శ్రీధరా
చీరుమూరాడీఁ(?)దమి శ్రీధరా ॥ చెప్ప ॥

చెల్లు నన్నియును నీకు శ్రీధరా నీ
చిల్లరసతులు వారే శ్రీధరా
చెల్లఁబో ఆ సుద్ది విని శ్రీధరా నాకు
చిల్లులాయె వీనులెల్లా శ్రీధరా ॥ చెప్ప ॥

సేవలు సేసేము నీకు శ్రీధరా మమ్ముఁ
జేవదేరఁ గూడితివి శ్రీధరా
చేవల్లకు రావోయి శ్రీధరా
శ్రీవేంకటాద్రిమీఁది శ్రీధరా ॥ చెప్ప ॥

సామంతం

ఇద్దరము నిద్దరమె హృషీకేశ
యిద్దె సనకాన వచ్చె హృషీకేశా ॥ పల్లవి ॥

ఏఁటికోయి మాతో హృషీకేశ
యీటువెట్టేవు సతుల హృషీకేశ
యీటారదు మావొందు హృషీకేశ నీపై
యేటి దియ్యమింక నేము హృషీకేశ ॥ ఇద్ద ॥

ఇచ్చకురాలను నేను హృషీకేశ నిన్ను
నెచ్చుకుందులాడఁ జాల హృషీకేశ
ఇచ్చితి వింత చనవు హృషీకేశ నీకు
నెచ్చరించే మరవకు హృషీకేశ ॥ ఇద్ద ॥

యేల నీకు మఱుఁగులు హృషీకేశ నన్ను
నీలాగునఁ గూడితివి హృషీకేశ
యేలితి శ్రీవేంకటాద్రి హృషీకేశ
యీలీలనే వుండుమీ హృషీకేశ ॥ ఇద్ద ॥

44—వ రేకు శంకరాభరణం

బందుగూడ వన్నిటాను పదుమనాభ వట్టి
 బందెలు గట్టకు మమ్ము పదుమనాభ ॥ పల్లవి ॥

పట్టిన చలపాదివి పదుమనాభ మమ్ము
 బట్టబయ లీఁదించేవు పదుమనాభ
పట్టితి బలిమి నన్నుఁ బదుమనాభ యింకా
 బట్టము గట్టుకొనేవు పదుమనాభ ॥ బందు ॥

పాటలు వాడేవు యీడ పదుమనాభ అ
 పాటివారమా విన పదుమనాభ
పాటిగంప నీళ్ళు నించేవు పదుమనాభ బంది
 బాటలాయె నీగుట్టు పదుమనాభ ॥ బందు ॥

పలికినట్టే యాయె పదుమనాభ
 బలవంతుఁడవు నీవు పదుమనాభ
పలుమారుఁ గూడితివి పదుమనాభ యిదె
 పలమా శ్రీవేంకట పదుమనాభ ॥ బందు ॥ 247

భైరవి

తప్పని బొంకవి యట్టి దామోదర నాకు
 దప్పిదేర మో విమ్యవో దామోదరా ॥ పల్లవి ॥

తరితీపుమాట లెల్ల దామోదరా నీకు
 తరుణులు వేరిపిరా దామోదరా
దరిచేరె సంకు నీచే దామోదరా నీవు
 తరగరివె తగు దామోదరా ॥ తప్ప ॥

తగులు వీరి పందేల దామోదరా నీ
తగవు లేల చెప్పేవు దామోదరా
దగదొట్టి పలికేవు దామోదరా వెను
తగిలితి విందాఁక దామోదరా ॥తప్ప॥

తల యెత్తు మా ముందర దామోదరా నీ
తళుకుమోవి చూచి దామోదరా
తలకొని కూడితివి దామోదరా యింక
తలఁగకు శ్రీవేంకటదామోదరా ॥తప్ప॥

గౌళ

వాడిక లాయె నీ పొందు వాసుదేవుఁడా
వాడుదేరెఁ గెమ్మోవి వాసుదేవుఁడా ॥పల్లవి॥

వాలుకచూపులు మావి వాసుదేవుఁడా మమ్ము
వాలాయించితివి నీవు వాసుదేవుఁడా
వాలారుగోళ్ల నొత్తకు వాసుదేవుఁడా నీకు
వైళమె నవ్వు వచ్చును వాసుదేవుఁడా ॥వాడిక॥

వలపెల్లా మా సొమ్ము వాసుదేవుఁడా యింత
వలెనా మాతోడి రట్టు వాసుదేవుఁడా
వలుములు చన్నులంటా వాసుదేవుఁడా వట్టి
వళుకులఁ బెట్టకుమీ వాసుదేవుఁడా ॥వాడిక॥

వడదేరె శ్రీవేంకటవాసుదేవుఁడా యేల
వడి సేవు తరితీపు వాసుదేవుఁడా
వడిగొనఁ గూడితివి వాసుదేవుఁడా మన
వడు వెవ్వరికిఁ గద్దు వాసుదేవుఁడా ॥వాడిక॥

సాళంగనాట

పంతము దప్పదు నీకు ప్రద్యుమ్నా వొక్క-
బంతిఁ గూడేవు సతుల ప్రద్యుమ్నా ॥ పల్లవి ॥

బలబలఁ దెల్లవారె ప్రద్యుమ్నా యింకా
బలిమి నేయ వచ్చేవు ప్రద్యుమ్నా
పలచనాయె సిగ్గులు ప్రద్యుమ్నా నీ
పలుసోకులవలెనే ప్రద్యుమ్నా ॥ పంతము ॥

పచ్చలాయ కట్టేవు ప్రద్యుమ్నా
బచ్చెన ప్రియాలు చూపి ప్రద్యుమ్నా
బచ్చుబేరాలసటల ప్రద్యుమ్నా నీ
పచ్చడ మంటించేవు ప్రద్యుమ్నా ॥ పంతము ॥

పదరకు మింక నీవు ప్రద్యుమ్నా మా
బదుకు నీచేతిది ప్రద్యుమ్నా
పదనై శ్రీవేంకటాద్రి ప్రద్యుమ్నా నన్నుఁ
బదిమారులు గూడితి ప్రద్యుమ్నా ॥ పంతము ॥ 250

నాట

అంతా నీకు లోనే అనిరుద్ధా మన
యంతరంగ మొక్క- టాయె ననిరుద్ధా ॥ పల్లవి ॥

అడ్డమాడఁ జాలము నీ కనిరుద్ధా
అడ్డెఁ డమ్మినాఁడుఁ బోడి యనిరుద్ధా
అడ్డివెట్ట నింక నేల యనిరుద్ధా
అడ్డాఁక తెంచకుమీ యనిరుద్ధా ॥ అంతా ॥

అప్పటి వేఁడుకొనేవా అనిరుద్ధ నీకు
నప్పణ నే నిచ్చేనా యనిరుద్ధా
అప్పుడే విన్నవించనా అనిరుద్ధ వొద్ద
నప్పనమై వున్నదాన ననిరుద్ధా ॥ అంతా ॥

ఆయ మెఱుఁగుదువోయి అనిరుద్ధా
ఆయెడను ది వచ్చి॰ వనిరుద్ధా
ఆయితమై కూడితివి అనిరుద్ధా
ఆయనాయ శ్రీవేంకట యనిరుద్ధా ॥ అంతా ॥

బంగాళం

పోకు పోకు మంత నీవు పురుషోత్తమా వట్టి
బూకలు మే మెఱుఁగమా పురుషోత్తమా ॥ పల్లవి ॥

పొలసులాడకు నీవు పురుషోత్తమా నీ
పొల జాణతనాలు పురుషోత్తమా
పులుసువేసి నీ చెంత పురుషోత్తమా నేము
పులు గరసితి మింత పురుషోత్తమా ॥ పోకు ॥

పొడవాటి సటకాఁడ పురుషోత్తమా
పొడమె నీ మోవినవ్వు పురుషోత్తమా
పుడిశెఁడే నీ సిగ్గు పురుషోత్తమా
పొడిరాలి రతులలో పురుషోత్తమా ॥ పోకు ॥

పొద్దువొద్దు కొత్త లేల పురుషోత్తమా నీవు
బు ద్దెఱింగినప్పు డ య్యా పురుషోత్తమా
అద్దుకొని శ్రీవేంకటాద్రి పురుషోత్తమా నీది
బొద్దువంటి యాఁగరము పురుషోత్తమా ॥ పోకు ॥

45-వ రేకు మాళవి

అల్లనాఁడే కంటి వింటి నధోక్షజా
అల్లుకొంటి విని చెలుల నధోక్షజా ॥ పల్లవి ॥

అందు నిందు నీ యిర వధోక్షజ
అందాలు చెప్ప వచ్చే వధోక్షజా
అందరు నెఱుఁగుదురు యధోక్షజా మాకు
నందుకొని బా సిచ్చే వధోక్షజా ॥ అల్ల ॥

అంగడి మెుక్కువారమా అధోక్షజా నీకే
యంగము యీా నదవడి యధోక్షజా
అంగజముద్రలు నించే వధోక్షజా నీ
యంగనలు గాదనేరా యధోక్షజా ॥ అల్ల ॥

అసరాదు గాక నిన్ను నధోక్షజా కడు
ననుకాయెఁ బ్రియములు అధోక్షజా
అనుఁగు శ్రీవేంకటాద్రి యధోక్షజా మమ్మ
నవిళమఁ గూడితివి యధోక్షజా ॥ అల్ల ॥ 25

భూపాళం

శిర సెత్తఁగదవయ్య శ్రీనారసింహ నీ
సిరులెల్లా నేనే కానా శ్రీనారసింహ ॥ పల్లవి ॥

చెలుల నంపితివేల శ్రీనారసింహ నాకు
నెలవుల నవ్వు వచ్చె శ్రీనారసింహ
చెలువపు నిన్నుఁ జూచి శ్రీనారసింహ నీపై
ాలికితి మోహమెల్ల శ్రీనారసింహ ॥ శిర ॥

చిత్తాన నిన్నుఁ దలఁచి శ్రీనారసింహ నే
చిత్తరు పతిమ నైతి శ్రీనారసింహ
చిత్తవాన చెమటల శ్రీనారసింహ యేల
చిత్తిణిగుణము నీకు శ్రీనారసింహ ॥ శిర ॥

శ్రీసతి నీ తొడ యెక్కె శ్రీనారసింహ నీవు
నేసవెట్టితి వాపై శ్రీనారసింహ
చేసన్న శ్రీవేంకటాద్రి శ్రీనారసింహ యింత
నేసినన్నుఁ గూడితివి శ్రీనారసింహ ॥ శిర ॥ 25

## శంకరాభరణం

ఏమిటాఁ బోరాదు దేహి కిందిరా నాథుఁడే
ఆముకొ నితని శరణనుటే వుపాయము ॥ పల్లవి ॥

అట్టె కోపగించ నంటేనా నాజ్ఞ నడవదు
పట్టి శిక్షించే నంటే పాపము హింస
తొట్టి యేమీ నొల్ల నంటే తోయదు సంసారము
కట్టుకొంటే బంధము మోక్షమునకు దూరము ॥ ఏమి ॥

నొకరి రక్షించఁబోతే నొకరి కపకారము
సకలము మానితేను జన్మము వృధా
ఆకట దానము నేసే నంటే ధనము లేదు
సుకరపు ధనకాంక్ష సుజ్ఞానరహితము ॥ ఏమి ॥

తనువు పోషించనంటే తగులు నింద్రియములు
ఘనవిరక్తుఁడైతే లోకము మెచ్చదు
మనసు గెలిచేనంటే మర్మము శ్రీవేంకటేశుఁ
డొనర వివేకించక వుడుగుదు మదము ॥ ఏమి ॥ 255

ఆహిరి

ఎక్కడి జాలి యేఁటికి నీకు యెవ్వరివంకా నేమిఁకఁ గలదు
తక్కిన వెల్లాఁ దడవక మాని ధర్మ మెఱిఁగి బ్రదుకవో మనసా ॥పల్లి

పుట్టినయపుడే తమకర్మములు పొదుగకపోవు జీవుల నెల్లా
నెట్టనవిధినిఁ గడచేనంటే నేర్పునఁ బడదు బ్రహ్మకునైనా
అట్టిట్టనకా హృదయములోని హరికే శరణు చొచ్చితి నంటే
గట్టిగ నతఁడే దిక్కయి నిలిచి కావఁగఁ గలఁడు వెఱవకు మనసా॥

సొంపున నీ సంసారంబునకు చొచ్చినయపుడే తగిలెను తొడుసు
దింపఁగరాని మోపులు సుమ్మీ తీపులు రేఁచే సంపద లెల్లా
రంపపుటాన దీనికిఁ దోడు రాతిరిఁ బగలు పెట్టని తరవు
యింపున గోవిందా యని నొడుగు యితఁడే దయరక్షించును మనసా ॥

కావలెనని తాఁ గోరినయపుడే కప్పును మాయ తోయఁగ రాదు
కేవలమైన వుపమలచేత గెలువఁగరాదు తెలియనిచిక్కు
ఆవల నేమీఁ దడవఁగ నేలా యఖిలంబునకు నేలికైనా
శ్రీవేంకటేశుపాదము లెపుడూ సేవింపుచును చెలఁగవో మనసా ॥

లలిత

ఏమని చెప్పుట మా యజ్ఞానము యెఱిఁగి యెఱిఁగి తెలియఁగలేము
శ్రీమాధవ నీ మఱుఁగు చొచ్చితిమి చిత్తగించి దయఁజూడఁగదే ॥ప

నీవు రక్షకుఁడవై భువి నుండఁగ నే గడియించే దీక్ష నేమీ
జీవాంతరాత్ముఁడవై యుండుదువట చేకొని కావక మానేవా
వేవేలుగఁ బుట్టించఁ గర్తవట వెలయించఁగ నీ భారము గాదా
భావించనేరక వట్టి స్వతంత్రము పయివేసికొనుచుఁ బరగేము ॥ఏమని

పలుదెఱఁగుల నీ నామము లుండఁగ పాపములకు వెఱవఁగ
బలిమి నీ ముద్రలు యింతటఁ జెల్లఁగ పైకొనునా యింక న
తలఁక కభయహస్తము నీ వెత్తఁగ దాసుల కిఁక నెక్కటి
ఓపఁగ నేరక మనసు వెంబడినే నిచ్చనిచ్చలునుఁ బొర

అది నీరూపము తిరువారాధన యైయుండఁగ వెదకఁగ నేలా
పదిలపుటాచార్యుఁడు గలుగఁగ నిహ పరముల త్రోవదుగ
వుదుటున వరములు శ్రీవేంకటేశుఁ డొసగఁగ నే కోరఁగ
తుదమొదలెంచక యిన్నాళ్ల నేమఱి దొరకొని యింక నుతి

46-వ రేకు శుద్ధదేశి

అటుగానా యేమి సేసినా యధికుల దూషింపఁగ జనదు
పటుగతి వారల మహాత్మ్యంబులు పరికింపఁగా ననంతముల

ధరలో దుర్వాసుఁడు గోపియైన తపమునకు భంగ మనఁ దగ
పరాశరుఁడు మత్స్యగంధిఁ గోరిన పాపమంటునా యాతని
అరసి వాయుజుఁడు బ్రహ్మపట్టమున కాసగించితే లాఘవమ
సరి జనకుఁడు రాజ్యము చేసితే సద్గతిఁ బొందక తొలంగెన

అనలుఁ డెప్పుడు సర్వభక్షకుఁడైతే నశుచిత్వము గలదా
దినకరుకిరణము హేయము లంటిన దినదీప్తికి నిగడ మగ
వొనర చంద్రునకు కళంకు గలిగిన నుడుగక శైత్యము వ
ఘనుఁడగు శేషుఁడు విషధరుఁడైతే కడుఁ బాండిత్యము ద

అల ప్రహ్లాదుఁడు రాక్షస జన్మంబైనంతనె భక్తికిఁ గొదువా
కులమున గల హరిశ్చంద్రుఁ డంత్యజునిఁ గొలిచిన సత్యము కడ
కలహప్రియుఁడైనా నారదునకుఁ గలిగిన సాత్వికమునఁ గ
యెలమి శ్రీవేంకటేశుఁడు తనదాసుల యిండ్లనున్న నధికుఁ

బౌళి

ఎంత గాలమైనా సిట్టె యీ జీవులకు నెల్లా
పొంతనుండి కావవయ్యా పుట్టించిన దేవుఁడా ॥పల్లవి॥

పండును సస్యము లెల్లా పరగ నేఁడేఁటను
పండదు మనసు వొకపరియైనాను
నిండును తటాకములు నెలకొన్న వానలను
నిండదు వొకరి నడిగే నిరతపు నోరు ॥ఎంత॥

వికసించు విరు లెల్లా వెసఁ దతి వచ్చితేను
వికసించ దెంతైనా విజ్ఞానము
వొకచోట నిలుచును వొద్దికతోఁ గొండ లెల్లా
వొకచోటా నుండవు వొంటి విశ్వాసములు ॥ఎంత॥

వస మౌను మదించిన వనగజ మైనాను
వసము గా దెంతైనా వయోమదము
యెసగ శ్రీవేంకటేశ యేలికవు నీవు మాకు
యెసగదు నీ కృపచే నిఁకఁ బూర్వకర్మము ॥ఎంత॥ 259

లలిత

గోవిందా శ్రితగోకులబృందా
పావన జయ జయ పరమానందా ॥పల్లవి॥

జగదభిరామా సహస్రనామా
సుగుణధామ సంస్తుతనామా
గగనశ్యామా ఘనరిపుభీమా
అగణితరఘువంశాంబుధి సోమా ॥గోవిందా॥

జనసుతచరణా శరణ్యాకరణా
దనుజహగణ లలితస్ఫురణా
అనఘాచర ణాయత భూధరణా
దినకరసన్నిభ దివ్యాభరణా ॥ గోవిందా

గరుడతురంగా కారోత్తుంగా
శరధిభంగ ఫణిశయనంగా
కరుణాపాంగా కమలాసంగా
వర శ్రీవేంకటగిరిపతి రంగా ॥ గోవిందా

గౌళ

తరితీపులఁ బెట్టీని తనముందర నిప్పుడు
హరిమాయ యింకా నెంత అసల ముంచీనో ॥పల్లవి

అన్ని వేడుకలు గల యఖిల ప్రపంచము
కన్నులు మూసితే నెక్కడ నుండునో
చెన్నుమీఱ గృహారామక్షేత్రాదు లవి యెల్లా
యెన్నఁగా నిద్రించేవేళ యేడ నుండునో ॥ తరి

వొసఁగ తా భోగించిన భోగోపకరణములు
యెసగఁ గొన కెక్కితే నేమి సేసునో
వసమైన పుత్రమిత్ర వర్గంబు లెల్లాను
వెస వేరొక్కజన్మపువేళ నెట్టు లుందురో ॥ తరి

పరగఁ దాఁ జేసిన పాపము శ్రీవేంకటేశు
శరణాగతుఁడై తే నే చందమగునో
అరుదైన తనతొంటి యజ్ఞానము లన్నియును
గురుకృపగలవేళ కొంచి యెందు దాఁగునో ॥ తరి

భైరవి

అక్కటా ప్రాణికిని అహంబ్రహ్మాత్వమే కాని
దిక్కుదెస యైనవానిఁ దెలుసుకో నోపఁడు ॥ పల్లవి ॥

కలలోన సృజియించుఁ గర్తయై యంతర్యామి
లలిఁబ్రపంచ మింద్రజాలములవలె
తలపోయు జీవుఁడు తనకృత్యములు గావు
వెలి నెందుఁ బుట్టె నని విచారించుకోఁడు ॥ అక్కటా ॥

యెదుటనే పొదమించు యీరూపు లాత్మేశుఁడు
కదిసి పురాణముల కతలవలె
వదలక జీవుఁ డెవ్వరిని నేమించలేఁడు
పదరక మూలముట్టు భావించుకోఁడు ॥ అక్కటా ॥

కనిపించు మోక్ష మిక్కడ శ్రీవేంకటేశుఁడు
పనివడి తన తపఃఫలమువలె
ఘనతఁ బొందుజీవుఁడే కర్మమువాఁడుగాఁడు
గొనకొన్న మహిమల గుఱు తెంచుకొనఁడు ॥ అక్కటా ॥ 262

సాళంగనాట

తమసత్వ మెఱిఁగియు దాఁచిరి గాక
తము నేలే రాము స్వతంత్రము చూపవలసి ॥ పల్లవి ॥

హనుమంతునితోఁక నసురలందరుఁ గూడి
మును లంకలో నగ్ని ముట్టించే వేళను
అనలము శీతో భవ యన నేరిచిన సీత
పవివి రావణ హతో భవ యన నేరదా ॥ తమ ॥

అంకెల జలధి దాఁటి యట రాముని ముద్రిక
సంకె లేక చేతఁ బట్టి సాహసమునా
లంకాధిదేవతయైన లంకిణిఁ గొట్టినవాఁడు
వుంకించి రావణుఁ జంప నోపఁడా వాయుజుఁడు ॥ తమ ॥

శ్రీవేంకటేశుఁడైన శ్రీరాఘవుని పంపున
వావిరి నంగదముఖ్యవానరులెల్లా
ఆవేళ హేమపాత్ర లగ్నిలో వేసినవారు
రావణునందులో వేసి రా నోపరా ॥ తమ ॥

47-వ రేకు కాంబోది

కాదు వివేకము యిది కాదు యవివేకము
సోదించి నీకే శరణు చొరవలెఁ గాని ॥ పల్లవి ॥

కందువఁ దొల్లిటి జన్మకథ యేమి నెఱుఁగఁడు
ముందరిజన్మమునకు ముంచి పుణ్యము సేసును
యిందేమి గనెనో దేహి యెవ్వరి నమ్మెనో తాను
సందడి భోగములలో సాములు సేసీని ॥ కాదు ॥

గరిమ భూమండలము కడపల గానఁడు
పరము గావలెనని పాట్లఁబడి దేహి
యిరవు దనకు నేదో యెఱిఁగిన యెఱుకేదో
పరగిన యాసలకే పట్టి పెనఁగీని ॥ కాదు ॥

తగ నిదరించేవేళ తన స్వతంత్రము లేదు
మిగులా నుద్యోగించు మేలుకొనేవేళ
నిగిడి శ్రీవేంకటేశ నీ వంతరాత్మ వనక
వెగటుఁ జదువులలో వెదకఁ జూచీని ॥ కాదు ॥

## మధ్యమావతి

ఇప్పుడు నమ్మినవారి కింతకంటె సులభుఁడు
తప్పక తలఁచుకోరో దైవజ్ఞులాలా ॥ పల్లవి ॥

సీతావిరహ మోర్చి శ్రీరామచంద్రుఁడు
భ్రాతయైన లక్ష్మణునిఁ బాయలేఁ డాయ
ఆతుమ బంధువులకంటె నందఁ బాయక కొలిచె
నీతికైంకర్యపరుఁడే నిజబంధుఁ డాయెను ॥ ఇప్పుడు ॥

వడి దశరథుఁ బాసి వచ్చిన రాఘవునికి
కడు సుగ్రీవుచుట్టరికము గలిగె
తడయక కనిపించె తల్లిదండ్రులకంటె
నడరిన సేవకుఁడె యంతరంగుఁ డాయెను ॥ ఇప్పుడు ॥

ముచ్చికతో భరతునిమాట మీఱినరాముఁడు
మెచ్చి విభీషణుభక్తి మీఱలేఁ డాయె
అచ్చపు శ్రీవేంకటేశు అన్నఁదమ్ములకంటెను
తచ్చి శరణాగతుఁడె తగ నిష్టుఁ డాయెను ॥ ఇప్పుడు ॥ 205

## భైరవి

వానివాని స్వభావము వద్దనరాదు
తా నందుఁ దొరల నంటే తప్పులు లేవు ॥ పల్లవి ॥

సొరిది చింతపులుసు చూచితే నోరూరును
వరుసలం జవిగొన్నవాఁడు గాఁడు
పరగ దేహప్రకృతి పదార్థగుణము లవి
తొరల కెఱఁగుకొంటె దోషము లేగ ॥ వాని ॥

నెలకొన్న యింతుల వర్ణించితె బుద్ధి చలించు
వలసి యంటి ముట్టిన వాఁడు గాఁడు
తలఁపు లక్ష్యము గుఱి దాఁకిన భావము లవి
తలఁకక తెలిసితే తగు లేమి లేదు ॥ వా

రీతితో సర్పమును మంత్రించితే కరవదు
వాత సూత్రము గట్టినవాఁడు గాఁడు
యీతల శ్రీవేంకటాద్రి యీశ్వరు మహిమ లివి
యేతులఁ గొలిచితేను యేకర్మము లేదు ॥ వా

బౌళి

ఏమఱఁ జనదు ప్రదికేటి కాలము యెఱిఁగిన మహాత్ములకును
శ్రీమంతుఁడగు హరినే తలఁచిన చీఁకటు లన్నియుఁ బెడఁబా

చేరి వుండెడిది బ్రహ్మలోకమట శ్వేతుఁ డను రాజట భువిమీఁద
కారణముఁ గ నేతెంచి నిత్యమును కళేబరంబట తన కాహార
అరయ సంపదలే పనికివచ్చునట లో కాంతరగతి నే మున్న
శ్రీరమణునికే శరణు చొచ్చినను చెడనిభోగములు చేచేతఁ

చేసన క్రతువులు నూఱట నహుషుఁడు చెలఁగుచు దేవేంద్రపట్ట
దోస మించుకంతకుఁగా భువిపైఁ దూలుచుఁ బామై పడియె
ఆసలఁ గర్మము నెట్టు నమ్మెడిది అమరత్వము ఫలమది యె
వాసుదేవునిఁగొలిచి తా నతనివాఁడై యుండిననెలకొను శు

వెలయఁగ త్రిశంకుఁ డనియెడి రాజట విశ్వామిత్రుని పరిగ్ర
అలరిన చండాలత్వ మొందె నటయంతరిక్షమున నుండెనట
బలుములు యెందాఁక వెంటవచ్చును పాయంబులుమఱి చెప్ప
యిలధరుఁడగు శ్రీవేంకటేశ్వరుని నెఱిఁగి దాసుఁడగుటే సత్

బౌళి

కాదని తోయఁగ నెంతటివారలుఘనసంసారులు నరులును సురలును
నీ దాసులతో సంగతి సేయఁగనిర్మలచిత్తం బయ్యీఁగాక ॥పల్లవి॥

హరి నీ మాయె విజృంభించునట నడఁచే మన నెవ్వరితరము
దరిగొని నీకె మొక్కఁగ తానే మన్నించీఁ గాక
నిరతి నీ యాజ్ఞ జగతిఁ జెల్లునట నెట్టిన నిది గడచేవా రెవ్వరు
ధరణిలోనీ వారమని యాదుకొనఁగ తప్పులు వట్టక కాచీఁ గాకా ॥ కా

ధాత నీసుతుఁడు పుట్టించువాఁడట తగదని తోయఁగ నెవ్వఁ డోపు నిఁక
ఆతుమలో నిను ధ్యానము సేయఁగ నతఁడే మొగమోడీఁ గాక
ఘాతలమదనుఁడు మదము రేఁచునట కాదని గెలువఁగఁగలరాయెవ్వరు
రాతిరిఁ బగలును నిన్నె జపించఁగ రతిఁ గైవస మయ్యీఁ గాక॥కా

నీ కల్పితమగు కర్మ మంటు నట నెఱి విడిపించఁగ సమర్థు లెవ్వరు
చేకొని నీవే గతి యని యుండఁగ చిక్కులఁ బెట్టక చనుఁ గాక
యీకడ శ్రీవేంకటేశ్వర నీవే యెందుఁజూచినా నంతరాత్మ వట
పైకొని నిన్నే నమ్మి వుండఁగాఁ బ్రసన్నుఁడవు నీ వయ్యేవుగాక ॥

48-వ రేకు గుండక్రియ

శ్రీసతికరుణే దిక్కు జీవుల కెల్లా
వాసుదేవుఁ డా రమణీవశమైయుండఁగను ॥ పల్లవి ॥

సీతవద్దనుండ రాముచేఁ గాకాసురునకు
నాతలఁ బ్రాణము నిల్చె నపరాధియైనాను
యేతుల రావణాసురుఁ డిటువంటివాఁడే కాఁడా
ఆతరాన నొంటిఁ జిక్కి పిండతుండా లాయెను ॥ శ్రీసతి ॥

కదిసి రుక్మిణి యుండఁగాఁ గృష్ణునిచే రుక్మికి
అదన బ్రదుకు గల్గె నతిద్రోహి యైనాను
యెదుటనే శిశుపాలుఁ డీకీతివాఁడే కాఁడా
తుద సభలో వదరి తునకలై పడెను ॥ శ్రీసతి ॥

సిరితోడ పైనుండఁగ శ్రీనరసింహుచే దైత్య
గురుపుత్రులు నిలిచిరి క్రూరకర్ము లైనాను
వరగ శ్రీవేంకటేశుపగ గాఁడా హిరణ్యుఁడు
గరిమ నదరిపాటుగాఁగాఁ బొలిసెను ॥ శ్రీసతి ॥

## శుద్ధవసంతం

ఏమఱకు జీవుఁడా యే కాలమూ
నేమముతో నుండితేనే నిలుచును కాలము ॥ పల్లవి ॥

కడఁగి జూజమాడితేఁ గడచీని కాలము
నడుమ వేఁటలాడితే నడచీని కాలము
జడియుచు నిద్రించితే జరగీని కాలము
నిడివి హరిఁ గొల్చితే నిండుకుండుఁ గాలము ॥ ఏమ ॥

సతులసంగడి నున్నసమసీని కాలము
వెతలఁ బొరలినాను వెళ్ళీని కాలము
సతతము దొంగిలినా చనిపోయీఁ గాలము
వ్రతియై యుండితేను పసమౌను కాలము ॥ ఏమ ॥

పాలుమాలి వుండినాను పరివోవుఁ గాలము
కూళగోష్ఠినుండినాను కొంచపడుఁ గాలము
మేలులో శ్రీవేంకటేశు మేటికతలు వినుచు
తాలిమితో నుండినాను దక్కియుండుఁ గాలము ॥ ఏమ

రామక్రియ

కోరి నీ యీవికి దొడ్డఁ గొంచెము లేదు
  ధారుణిలో నీ సరి దాతలు వేరీ ॥పల్లవి॥

వుత్తానపాదునికొడుకొగి నుతియించు టెంత
  బత్తితో నీ విచ్చు ధ్రువపట్ట మెంతా
హత్తి పిలువవచ్చిన యక్రూరుఁడని యెంత
  సత్తుగా నీ రూపు చూపి చన విచ్చు టెంతా ॥కోరి॥

వొట్టి యంబరీషుఁడున్న వుపవాస మది యెంత
  అట్టె చక్రము రక్షగా నంపు టెంతా
గుట్టునఁ గాముకులైన గోపికలు గూడు టెంత
  నెట్టన నిహపరాలు నీ విచ్చు టెంతా ॥కోరి॥

తలఁచి గుహుఁడు వోడ దాఁటించినమాత్ర మెంత
  సులభాన నిందుఁ గృపఁజూచుట యెంతా
బలిమి శ్రీవేంకటేశ పరుషలకా నీ కెంత
  వలసినట్టు నీ విచ్చు వరము లివి యెంతా ॥కోరి॥ 271

గుజ్జరి

ఒకటి కొకటి [1]లంకెయి వుండు నర్థముల కెల్ల
  సకలమున కితరసంగమే కారణము ॥పల్లవి॥

కోరు నేదైనా తనకు కొసరుచు నీ మనసు
  కోరినది రాకుండితే కోపము వుట్టు
ఆరయఁ గోపమువల్ల నజ్ఞానము ముంచుకొను
  పోరచి నజ్ఞానమునఁ బూర్వ మెల్లా మఱచు ॥ఒకటి॥

---

1. తే. పా. లంకె+అయి

చూచు నేదియైనాను సొరిదిఁ గన్నులెదుట
చూచినంతటిలోనే సుడిఁబెట్టు నాసలు
యేచిన యాసలవల్ల యేమియైనా వేఁడఁజూచు
యాచకము కడు దైన్య మందఁజేయు నపుడు ॥ ఒకటి ॥

నేసు నూర కేమియైనా చెలరేఁగి కర్మములు
నేసిన యా కర్మములు చేరి జన్మము నెత్తించు
వేసారక జన్మము శ్రీవేంకటేశుఁ గొలిపించు
రాసి కెక్క నితఁడే రక్షించు జీవుని ॥ ఒకటి ॥

పాడి

ఇందు సాధించని యర్థ మెందును సాధింపరాదు
పొందుగా పంచాశత్కోటిభూమండలమునా ॥ పల్లవి ॥

యెక్కుడు పాపమైతేను హీనజంతువై హితము
మిక్కిలి పుణ్యమైతేను మించి దేవుఁడై జనించు
దిక్కుల రెండు సరియైతే మనుష్యజన్మమౌను
చక్కగా నిందునే ముక్తి సాధించవలయు ॥ ఇందు ॥

మెఱసి బాల్యమునందు మిక్కిలి బుద్ధి వుట్టదు
మఱి వార్ధకమైతేను మందబుద్ధితో నుండు
తఱిఁబ్రౌఢవయసున తగు వివేకము పుట్టు
నెఱి నిందేసుజ్ఞానము నిశ్చయింపవలయు ॥ ఇందు ॥

కాంతల భ్రమఁ బడితే కడు మత్తుఁడై యుండు
అంత ధనకాంక్షలైతే నలమట నలసు
సంతతవిరక్తియైతే సర్వార్థములఁ జేరు
యెంతైనా యిందే శ్రీవేంకటేశుఁ గొల్వవలయు ॥ ఇందు ॥

కన్నడగౌళ

నే నెంత నీచుఁడ నైనా నీకుఁ బోవునా
తానకమై నాలోనుండి తప్పించుకో వచ్చునా ॥పల్లవి॥

సేసవెట్టి పెండ్లాడినచెలి యేరూపుది యైనా
వాసితోఁ బతికి విడువఁగ వచ్చునా
కాసుకుఁ గొచ్చినయట్టి కడుఁ బేదబంటు నైనా
వోసరించి వొకరికి నొప్పగించ వచ్చునా ॥నేనెం॥

చేరి తనవాకిలి గాచే శునకమున కైనా
వూర కాహారము వెట్టకుండ వచ్చునా
ఆరయఁ దాఁ గన్నబిడ్డ అంకె కెంత రాకుండినా
కూరిమిఁ జేకొనక తాఁ గోపగించ వచ్చునా ॥నేనెం॥

పెంచినచిలుక యెంత పేరు కుచ్చి తిట్టినాను
మంచి ముద్దాడుట గాక మొత్త వచ్చునా
వించి శ్రీవేంకటేశుఁడ నీ దాసులందు నేరమి
యించుక గలిగినా మన్నించకుండ వచ్చునా ॥నేనెం॥ 274

49-వ రేకు దేవగాంధారి

ఎంతగాలంబైనఁ దప్పదు యెవ్వరికి నేమనఁగ వచ్చును
దొంతికడవలలోని కొలుచులు తొలుత పుణ్యములు ॥పల్లవి॥

కలిమి గలదని వుబ్బ వలవదు కడఁగి లేదని నగ్గ వలవదు
కలసి కలలోఁ గన్న సుఖదుఃఖముల చందములు
వలనుగా రాట్నంపు గుండ్రలవరుస లీ జన్మంబు లెల్లను
చెలఁగి దైవము మున్నె సృష్టించినది యీవిధము ॥ఎంత॥

నేరనని దైన్యం బదేటికి నేర్తు నని గర్వం బదేటికి
నాదుకొను వడగండ్లగుళ్లవి నమ్మనే రాదు
కోరి మనసునఁ బాలు దాగినగుఱుతు లీ భోగంబు లెల్ల
వారివారికి నాత్మగుణములు వసుధ నిలిచినవి ॥ఎం

పెద్దదొర నని మీఱఁ దగదు పేద నని తా దాఁగఁ దగదు
పొద్దువొద్దును చంద్రబింబముపోల్కి వెలసినది
అద్దుకొని శ్రీవేంకటేశ్వరుఁ డన్నిటికిఁ దను నేలి కావ
బుద్ధి యెఱఁగుచు లోకపూజ్యతఁ బొసఁగుటే శుభము ॥ఎ

## శుద్ధవసంతం

పనిగొన నేర్చువారి భాగ్యముకొలఁది యిది
తనకు నెదిరికి నీ దైవమే గుఱి ॥పల్లవి॥

దిట్టుదిట్టేయందులకు దీవించేయందులకు
నట్టనడుమను వొక్కనాలికే గుఱి
అట్టే సంతోషమునకు నలిగివున్నందులకు
మట్టు మీఱియున్న తన మనసే గుఱి ॥పని॥

పాపకర్మమునకు బలుపుణ్యమునకును
దీపించ రెంటికి నొక్క దేహమే గుఱి
వోపి కొండెము వినఁగ నొగి ధర్మము వినఁగ
యేపునఁ దమ వీనులు యివియే గుఱి ॥పని॥

పూవుల వాసనలకు పొంచి దుర్గంధములకు
చేవమీఱ నొక్కట నాసికమే గుఱి
శ్రీవేంకటేశు సేవించ జీవులను దర్శించ
దైవసమైయున్నతమ కన్నులే గుఱి ॥పని॥

పాడి

ఏమని తలఁచవచ్చు నెవ్వరిఁ గా దనవచ్చు
కామించే వారివారి కర్మఫలమహిమ ॥ పల్లవి ॥

చల్లనే చందురుఁడు సర్వమైన వారికి
వెల్లివిరి విరహికి వెట్టయై తోఁచు
యెల్లవారికి నన్న మిఁక బ్రాణమై వుండు
నల్లన రోగికిఁ దానే యరుచియై తోఁచును ॥ ఏమని ॥

పమ్మిన సంపంగిపూవు పరిమళ మందరికి
తుమ్మిదకే విరసమై తోఁచుఁ గాని
వుమ్మడి సూర్యుఁ డెప్పుడు నొగి. లోకబాంధవుఁడు
కమ్మి కలువలకే కడుఁ బగయి తోఁచును ॥ ఏమని ॥

శ్రీవేంకటేశుఁడు శిష్టకెల్లాఁ బ్రియుఁడు
భావింపఁగ దుష్టకే భయంకరుఁడు
పావనపు హరినామపఠనపుణ్యుల మెచ్చు
యీవలావలిమూర్ఖుల కెరవయి తోఁచును ॥ఏమని॥ 277

గుండక్రియ

తెలిసి చూచినవేళ దేవుఁ డొక్కఁడే వలచి
నలువంక రక్షించఁగ నవ్వీ నీ జీవుఁడు ॥ పల్లవి ॥

నెలవై తండ్రితొడపై నిద్రవోయేటి బాలుఁడు
కలలోనఁ బులిఁ గని కడు మొఱవెట్టినట్టు
లలరి హరి యాధారమై యుండఁగ మాయఁ జిక్కి
బలుసంసారబాధను భ్రమసీని జీవుఁడు ॥ తెలిసి ॥

తటుకున రాజుఁ గొల్చి దఁడసుండే మనుజుఁడు
ఆట యింద్రజాలము చూచి యంబుని యీఁదినట్టు
ఘటన హరి తనకు కర్తయై యుండఁగాను
కుటిలపు టజ్ఞానానఁ గుందీని జీవుఁడు ॥ తెలిసి ॥

దరిద్రుఁడైనవాఁడు తక్కక కన్నులు మూసి
నిరుపమాంజనముచే నిధానము గన్నయట్టు
యిరవై శ్రీవేంకటేశుఁ డిట్టే కరుణించఁగాను
యెరవులేని భక్తిచే నీడేరీ జీవుఁడు ॥ తెలిసి ॥

భైరవి

పరిపూర్ణుఁడవు నీకుఁ బరాకున్నదా నిన్ను
మరిగి వుండనిదే మావల్లఁ దప్పు గాకా ॥ పల్లవి ॥

వినవా నీ వేమియైనా విశ్వమెల్లా వీనులే
యెనసి విన్నవించని యెడ్డతన మింతే కాక
కనవా నీ విన్నియు నీ కన్నులే యెందు చూచినా
పనితో నాభావము చూపని నేరమి గాకా ॥ పని ॥

పలుకవా నీ వేమియైనా బహుశబ్దమయుఁడవు
అలరి పిలువని నా యవివేక మింతే కాక
నిలువవా నా ముందర నిఖిలస్వరూపుఁడవు
తెలిసి చూడలేని సందేహ మింతే కాక ॥ పని ॥

మన్నించవా నీ వేమి మఱఁగు చొచ్చితి నంటే
పన్ని మత్తుఁడనై యున్న నా కర్మము గాక
యిన్నిట శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
యిన్నాళ్ళెఱుఁగని భాగ్యమి ట్టుండెఁ గాకా ॥ పని ॥ 2

లలిత

తనివి లేక చీఁకటి దవ్వీ దేహి
ఘనుఁడై హరిఁ గొల్చితే కైకొని రక్షించఁడా ॥పల్లవి॥

అంది రసవాదమున కాసపడేటి మనసు
గొంది బిలములు చొచ్చి కూడపెట్టేటి మనసు
సందించి మంత్రవాదాన సాదించేటి మనసు
యిందిరేశుపైఁ బెట్టితే నిన్నియు నొసఁగఁడా ॥తనివి॥

నెట్టన నంజనగాఁడై నేల దవ్వించే మనసు
అట్టే కాయసిద్ధికిఁగా నాసపడేటి మనసు
పట్టి సిద్ధమూలికలవసఁ జిక్కేటి మనసు
దిట్టయై కృష్ణుని మీఁదఁ బెట్టితే మన్నించఁడా ॥తనివి॥

చేరి యక్షిణుల పంపు సేయించుకొనే మనసు
ఆరయ రాక్షసమాయ నభ్యసించేటి మనసు
యీరీతి శ్రీవేంకటేశు హృదయములోఁ దలఁచి
పేరుకొని నుతించితే పెంపున నీడేర్చఁడా ॥తనివి॥ 280

50-వ రేకు

ధన్నాసి

తతిగొని యేమఱక తలఁచఁగవలెఁ గాక
హితమై నీ నామ మున్న దిఁక నేల చింతా ॥పల్లవి॥

దప్పిగొన్నవానికి శీతలోదకమువలె
కప్పి పతివ్రతకు మంగళసూత్రమువలె
ముప్పిరి దరిద్రునకు ముంగిటిధనమువలె
నెప్పుడు నీ నామ మున్న దిఁక నేల చింతా ॥తతి॥

నలిరేఁగి విషదగ్ధునకు నిర్విషమువలె
యిల నెండ దాఁకినదేహికి మంచి నీడవలె
చెలఁగి జాత్యంధునికి సిద్ధాంజనమువలె
నెలమి నీ నామ మున్న దిఁక నేల చింతా ॥తతి॥

పట్టభద్రునోరికిఁ గప్రఁపుఁబలుకువలె
గుట్టునఁ దంద్రికి ముద్దుఁగొడుకువలె
గట్టిగా శ్రీవేంకటేశ కడఁగి నా నాలికెకు
యిట్టె నీ నామ మున్న దిఁక నేల చింతా ॥తతి॥ 281

## సామంతం

ఇట్టె నా సేవలును యిచ్చేటి నీ యీవులును
గట్టిగా నే నల్పుఁడను ఘనుఁడవు నీవు ॥పల్లవి॥

చిన్ననిమ్మపండే కాదా చేతి కిచ్చి రాజులచే
యెన్నరాని భూములకు నేలికయ్యేది
పన్ని పేరుకొని యొకపద్యము చెప్పే కాదా
సన్నల సర్వార్థములు బాగము గొనేది ॥ఇట్టె॥

గవ్వవేసి తూఁచి కాదా ఘనమైనవజ్రము
చివ్వనను విలువలు చేసుకొనేది
అవ్వల జుట్టెఁడు తాఁటియాకువాసి వేసి కాదా
యెవ్వరిచే ధనమైనా నిప్పించుకొనేది ॥ఇట్టె॥

కసవుకట్టలు వేసి కాదా గోవులచేత
కొసరుచుఁ బాలిప్పించుకొనియెడిది
యెసఁగ శ్రీవేంకటేశ యిట్టె నేను మొక్కి కాదా
పసగల నీ కృపకుఁబాత్రుఁడ నైనది ॥ఇట్టె॥ 282

కాంభోది

ఈపాట సుఖమూ యిలలోని జీవునికి
చేపట్టి యింత నేసిన శ్రీపతి నెఱుఁగఁడు ॥ పల్లవి ॥

నిరతిఁ గట్టివేసినవాని విడిచి మోపెత్తితే
పరువువారి సంతోషపడినయట్లు
దరిద్రుఁడయినవాని తగు రాజుఁగాఁ జేసితే
మురిసి వేడుకె కాని ముందర యెఱుఁగడు ॥ ఈపాటి ॥

గుండు మోచేయట్టివాని గొప్ప [1]యేఁత మెత్తించితే
అందనే పాడుచు నలపాఱ్పుకొన్నట్లు
పండని తపసిఁ దెచ్చి బలుసంసారిఁ జేసితే
దండితనమే కాని యందలి పాట్లెంచఁడు ॥ ఈపాటి ॥

పట్టి దున్నేయెద్దుఁ దెచ్చి బంతి గట్టి నూరిపితే
నెట్టె గవుక మేసి మల్లాడినయట్లు
గట్టిగా శ్రీవేంకటేశ కష్టునిఁ బుణ్యుఁ జేసితే
వట్టియహంకారియై యెవ్వరినిఁ గైకొనఁడు ॥ ఈపాటి ॥ 283

గుజ్జరి

ఎవ్వరు నాకు దిక్కు యేమని చెప్పుదు నిఁక
అవ్వలికి నివ్వలికి హరి నీవే కాకా ॥ పల్లవి ॥

యెన్నటిప్రతిబంధమో యెంచఁ గామక్రోధములు
వెన్నాడి నేఁ బుట్టితేనే వెంటఁ బుట్టీని
మున్నిటికాల మెట్టిదో మొగి మదమత్సరము
లన్నిలోకములఁ జొచ్చి నందుఁ జొచ్చీని

1. తే. పా. –యాఁత

యెక్కడి ఋణమో నాకు నీ దేహభోగములు
పక్కన నేడనుండినా బడివాయవు
తక్క కేనాటికర్మమో తగఁ బుణ్యపాపములు
చిక్కులై కలలోనఁ జిమ్మి రేఁచీని ॥ ఎవ్వరు ॥

యెందరిపగో కాని యీ తమోరాజసములు
సందడించి చలములు సాదించీని
యిందునే శ్రీవేంకటేశ యింతలో న న్నేలితివి
కిందుపడి యీవే నన్ను గెలిపించీని ॥ ఎవ్వరు ॥ 284

## శ్రీ రాగం

తలమేల కులమేల తపమే కారణము
యెలమి హరిదాసులు యే జాతి యైన నేమి ॥ పల్లవి ॥

కాకమువల్లఁ బుట్టదా ఘనమైన యశ్వత్థము
దాకొని గుల్లలోఁ బుట్టదా ముత్తెము
చౌకైన విషలతనే జన్మించదా నిర్విషము
యేకడ మహానుభావు లెందు పుట్టి రేమి ॥ తలమే ॥

బిడిపిరాళ్ళఁ బుట్టవా చెలువైన వజ్రములు
పుడమి సీఁగలవల్లఁ బుట్టదా తేనె
వెడఁగుఁ బిల్లిమేనను వెళ్ళదాయెనా జవ్వాది
పుడివోని పుణ్యు లెందు నుదయించి రేమి ॥ తలమే ॥

పంకములోఁ బుట్టదా పరిమళపుఁ దామెర
పొంకపుఁ గీటకములందు పుట్టదా పట్టు
కొంకక శ్రీవేంకటేశుఁ గొలిచినదాసులు
సంకలేని జ్ఞాను లెందు జనియించి రేమి ॥ తలమే ॥ 285

కాంభోది

చూచేవారికిఁ గలిమి సుఖమే తోఁచుఁ గాని
యేచి కావడి మోచేవాఁ డెఱుఁగునా వేఁగు ॥ పల్లవి ॥

పక్కెరగుఱ్ఱముఁ గంటే పరులకే సింగారము
గుక్కక దానికే మోపు గుడ్లకొలఁది
కిక్కిఱిసి యధికువాకిట నుండు సిరు లెల్లా
వెక్కసమై యానుకొన వేసటేను నాతనికి ॥ చూచే ॥

గడా టాడేవానిఁ గంటే కన్నవారికి వేడుక
అడుగడుగు ప్రయాస మటు వానికి
బడినుండుఁ జతురంగబలములుదొరకును
చిడిముడి శత్రులపై చింతే యాతనికి ॥ చూచే ॥

పాములవానిఁ గంటే పడుచుల కానందము
వోముచుఁ బ్రాణము వట్టుకుండు నాతఁడు
యీమేర శ్రీవేంకటేశ యిల్లెల్లాఁ బైఁడి ఘనున
కామెయి భోగించ దీర దాతని కేపొద్దును ॥ చూచే ॥ 286

51-వ రేకు లలిత

అట్టె నీ సుకృతము ఆపన్నుని రక్షించితే
చుట్టమవు నీవే కృపఁ జూడఁగదవయ్యా ॥ పల్లవి ॥

వఱత మునిఁగేవాని దరి నుండేవాఁడు
వెఱవక చే యిచ్చి వెళ్లఁదీసును
మఱచి యజ్ఞానములో మగ్గుచు నుండేటి నన్ను
యెఱిఁగిన సర్వేశ్వర యెత్తి కావవయ్యా ॥ అట్టె ॥

చులకఁగాని వానికి సుఖియైన వైద్యుఁడు
బలువైన మం దిచ్చి బ్రదికించును
కొలయైన పాపములఁ గుంగుచు నుండేటి నన్ను
యిలధరనామామృత మిచ్చి కావవయ్యా ॥ అప్పై ॥

నిరుఁబేద యైనవాని నిండిన ధనవంతుఁడు
అరసి లేములు మాన్పి యాదరించును
సరి ననాథుఁడనై శరణు చొచ్చితి నిన్ను
హరి శ్రీవేంకటేశ మే లందిచ్చి కావవయ్యా ॥ అప్పై ॥ 287

లలిత

నే నన్నిటాఁ గ్రూరుఁడ నీవేగతిగా వచ్చితి
మానక నన్నేలుకొని మన్నించవలెను ॥ పల్లవి ॥

నేరమి సేసినవాఁడు నెమ్మి యింటికి వచ్చితే
మారుకొన కన్నియును మఱవవలె
కారులు పల్కినవాఁడు గక్కునఁ బంత మిచ్చితే
నేరుపుల నేస్తములే నెరపఁగవలెను ॥ నేన ॥

పగవాఁడైనవాఁడు బంట నని మొక్కితే
పొగిసి లోఁ గొని కృపఁ జూడవలెను
వెగటున నాన దోసి వెఱపుమాలినవాఁడు
అగపడి యాజ్ఞ వెట్టు మంటే మానవలెను ॥ నేన ॥

ధన మెత్తుకొన్నవాఁడు తానే వచ్చి పనివేళ
ననిమొన నిల్చితేఁ జేకొనవలెను
వనరి యజ్ఞానపువాఁడ నిన్ను నుతించితి
ఘనుఁడ శ్రీ వేంకటేశ కావవలె నన్నును ॥ నేన ॥ 288

పాడి

నీవే నియామకుఁడవు నీవు దయానిధివి
జీవులకు స్వతంత్ర మిచ్చితి విందుకొరకా ॥ పల్లవి ॥

అసురులకుఁ బాపము అమరులకుఁ బుణ్యము
వసగానే పంచిపెట్టి వనిగొనేవు
వసుధ నీ లీల కింతవలెవా తొల్లేకర్మము
పొసగ మంచిదిగానే బుద్ధి పుట్టించరాదా ॥ నీవే ॥

కౌరవులకు నోటమి కౌంతేయులకు జయము
యేరుపరచి చూచితివి యిరుదెసలా
సారెకు భూభారము దించఁగ నింతవలెనా
పోరు లేనివారినే పుట్టించరాదా ॥ నీవే ॥

జడుల కజ్ఞానము సజ్జనులకు విజ్ఞానము
అదరించి యేలితివి యందు నిందును
బడి శ్రీవేంకటేశ పాపపుణ్యముల కింతేల
కడకూ మంచిదిగానే కరుణించరాదా ॥ నీవే ॥ 289

బౌళి

జీవుఁడు ప్రకృతియును శ్రీపతియుఁ గలఁడవి
భావించుకొంటే నిహపరములు గలుగు ॥ పల్ల ॥

నీటికడవలో చంద్రునీడ దిష్టాంత మయితే
తాటించి కర్మము దేహిఁ దగుల నేలా
సాటి ప్రతిబింబమైతే చైతన్యము రా నేల
మాటున నప్పటి నీ జన్మములు రా నేలా ॥ జీవుఁడు ॥

జగము కప్పచిప్పరజతభ్రాంతివలె నైతే
నిగమము లీ యర్థము నిలుపనేలా
పగటున నసత్యముపనికిఁ దెచ్చుకో నేల
అగణితమైన సృష్ట్యాదులు రా నేలా ॥ జీవుఁడు ॥

చినుమయపుబ్రహ్మము చిక్కించి మాయ గప్పితే
ననుపమ పరిశుద్ధ మనఁగ నేలా
యెనసి శ్రీవేంకటేశుఁ డితనినే శరణని
ఘనుఁడౌట గాక వట్టి కలఁక లేలా ॥ జీవుఁడు ॥ 290

నాట

కంటి మిదె యీ యర్థము ఘననిధానమువలె
నంటెను నీ కృపవల్ల నాతుమలో నాకును ॥ పల్లవి ॥

కన్నులెదిటే జగము కాణాచి గడించేమంటే
నెన్ని బ్రహ్మాండము లేగె నింతక తొల్లి
పన్నిన కాణాచి నీ పాదములందు గడించి
యున్నవారు సనకాదియోగీంద్రవర్యులు ॥ కంటి ॥

గొందినే బ్రహ్మపట్టము గోరి జపియించు మంటే
నెందరు బ్రహ్మలు చని రింతక తొల్లి
యిందు నందు నీ లోకమే యరవుగా జపియించి
అందిరి నీపదము ప్రహ్లాదనారదాదులు ॥ కంటి ॥

కాంతులు మించినయట్టి కాయసిద్ధి గోరే మంటే
నెంత సృష్టి చనెనో యింతక తొల్లి
చెంత శ్రీవేంకటేశ్వరు సేవాసిద్ధి యదిగి
సంతోషమునఁ బొందిరి సర్వనిత్యముక్తులు ॥ కంటి ॥ 291

నాట

నిన్నుఁగొలిచితేఁ జాలు నీయంతవానిఁ జేతువు
పన్ని నారాయణ నీవు బ్రహ్మాదివంద్యుఁడవు ॥ పల్లవి ॥

భూపతిఁ జేరితేఁ గొంత భూ మియ్యనోపుఁ గాని
యేపున నున్నతపద మియ్యలేఁడు
తీపుః నింద్రుని నారాధించితే స్వర్గమే కాని
యేపొద్దుఁ జెడని భోగ మియ్యలేఁడు ॥ నిన్ను ॥

గరళకంఠుఁ గొల్చితే కైలాస మీ నోపుఁ గాని
గరిమ ధ్రువపట్టము గట్టలేఁడు
సరి విరించిఁ గొల్చితే సత్యలోకమే కాని
విరజానది దాఁటఁగ వెళ్ళవేయలేఁడు ॥ నిన్ను ॥

అన్నిటా మాయాశక్తి నాశ్రయించి చూచితేను
నిన్ను నాశ్రయించక కాన్పించనీదు
కన్నులెదుట శ్రీవేంకటేశ నీ శరణంటే
యెన్నఁగా నీ విచ్చే యీవి యెవ్వఁడూ నీలేఁడు ॥ నిన్ను ॥ 292

52-వ రేకు బౌళి

నాలోనే నీ వున్నాఁడవు న న్నేల భ్రమయించేవు
యీలీల చూచి మఱపై యిటువలె నున్నది ॥ పల్లవి ॥

దైవమా ని న్నెఱుఁగుదు తప్పక కొలువ నోప
భావించుకొందు ధర్మము పట్టఁగ నోప
కావలెనందు విరక్తి కడకూ నడప నోప
కావరానఁ బగలు చీఁకటి ద వ్వేమిటిదో ॥ నాలో ॥

యెఱుఁగుదు సుజ్ఞాన మిట్టే మదిలో నుండదు
వెఱతు సంసార మట్టే విడువలేను
మఱవను నీపై భక్తి మట్టుపెట్టరాదు బుద్ధి
తఱిలో నేటిలోనుండే దప్పిగొనే మిదివో ॥ నాలో ॥

చదువుదు శాస్త్రములు సార మందు గ్రహించను
వెదకుదు మోక్షచింత విస్తరించను
యెదుట శ్రీ వేంకటేశ యింతలో న న్నేలితివి
నఁ బైఁడికి వాసన వచ్చె నిదివో ॥ నాలో ॥ 293

బౌళి

విచారించుకొనేవారి వెఱ్ఱితన మింతేకాక
యెచట బంగారుతోడ యినుము సరి యౌనా ॥ పల్లవి ॥

బహు జన సమ్మతపు పనులే యీడేరుఁ గాక
మహికి వేఁగైన పని మనఁబోయీనా
విహితపు టగ్రపూజ విష్ణునికి చెల్లెఁగాక
సహజపు శిశుపాలు చలములు చెల్లినా ॥ విచారి ॥

సర్వజన హితుఁడైన జనుఁడే వర్ధిల్లుఁ గాక
గర్వియైన కంటకుఁడు కడతేరీనా
పూర్వమందు ధర్మజుఁడు భూమికి రా జాయెఁ గాక
నిర్వహించి కౌరవుఁడు నెరవేరెనా ॥ విచారిం ॥

పొందుగాఁ జేసినయట్టి పుణ్యమే మే లిచ్చుఁగాక
కందుకొన్నపాపము సుఖము విచ్చీనా
చెంది శ్రీ వేంకటేశ్వరు సేవించి గెల్చెఁ బ్రహ్లాదుఁ
డిందరిలోన హిరణ్యుఁ డీడేరఁ గలిగెనా ॥ విచారిం ॥ 29

శుద్ధవసంతం

అన్నిటికి మూలము శ్రీహరియె సుండి
విన్నవార కన్నవార విచారించు కొనుఁడీ ॥ పల్లవి ॥

దైవమునుఁ దలఁచక తత్వమును నెఱుఁగక
భావించుధ్యానము బట్టబయలు సుండీ
తోవ దెలుసుకొనక దొడ్డమతస్థుఁడు గాక
కావలెనంటే మోక్షము కలుగదు సుండీ ॥ అన్నిట ॥

అతిభక్తి నిలుపక హరిఁ గొనియాడక
వెతకేటి చదువులు వృథా సుండీ
యితరము లుడుగక యిన్నిటిపై రోయక
జితకాముఁడు గాఁబోతే చిక్కఁదు సుండీ ॥ అన్నిట ॥

పాపములు విడువక పరిశుద్ధుఁడు గాక
యేపున జన్మఫల మీడేరదు సుండీ
దాపుగా శ్రీవేంకటేశుదాసుఁడ నంటేఁ గాక
తీపుల బ్రహ్మానందము తిరము గాదు సుండీ ॥ అన్నిట ॥ 295

సామంతం

ఎచ్చరి బ్రదుకవలె యెఱిఁగినవారికి
తెచ్చుకొనేమంటే బట్టి తేరాదు కాలము ॥ పల్లవి ॥

చేసినపుణ్యము దక్కఁ జెల్లుబడి గల నాఁడే
వేసాల సంపద లెల్ల వెంట రావు
ఆసలాసలనుఁ జిక్కి యవి దనవిగాఁ జూచి
మోసపోతే మఱి లేదు మొనయకు జన్మము ॥ ఎచ్చరి ॥

కైకొన్నవ్రత మీదేరు కాయముతో నున్నప్పుడే
కాకరిసంసారపుఁజింతి కాణాచి గాదు
లోకమువారలఁ జూచి లోలుఁడై చవులకు లాచి
కాకైతే మఱి లేద గరిపడు జన్మము ॥ఎచ్చరి॥

సర్వము సాధించవచ్చు జ్ఞానముతో నున్నవాఁడే
నిర్వహించఁబోతే మఱి నిలుపరాదు
పుర్వి శ్రీవేంకటేశ్వర వూహించ నేరక
గర్వి యైతే మఱి లేదు కడ మవును జన్మము ॥ఎచ్చరి॥ 296

దేశాక్షి

ఇంతేసివారలకంటే నెక్కుడా తాము
సంతతము గోవిందుదాస్యమే మూలధనము ॥పల్లవి॥

అరసి యెఱుఁగఁడా బ్రహ్మజ్ఞాన మింద్రుఁడు
సరిలేని వేదాంతము చదువఁడా
హరినే ప్రార్థన చేసి యాపద గడచినాఁడు
యిరవై స్వతంత్రమున యింతా మిథ్య యనెనా ॥ఇంతేసి॥

కమలజుఁ డెఱుఁగఁడా కడు బ్రహ్మజ్ఞానము
నెమకి శాస్త్రార్థము నిశ్చయింపఁడా
విమలపు విష్ణుఁ గొల్చి వేదములు వడయఁడా
తమితో నాతఁ డేమైనాఁ దానె బ్రహ్మమనెనా ॥ఇంతేసి॥

శివునకు లేదా మించిన బ్రహ్మజ్ఞానము
తవిలి పరతత్వము దలపోయఁడా
జవళి శ్రీ వేంకటేశు జపించి వారణాశిలో
రవళి తాఁ జెప్పేమంత్రము గల్ల యనెనా ॥ఇంతేసి॥ 297

గుజ్జరి

ఇన్నిఁ దమ కల్పితము లీశ్వరసమ్మతు లౌనా
వున్నది వున్నటువలె నొనరింపవలదా ॥ పల్లవి ॥

చెప్పఁ గాక ప్రకృతిని చేరి నాల్గువేదముఁ
గప్పి యనిర్వాచ్య మని కద్దా కొంత
అప్పటి వుపనిషత్తు లన్ని ముఖ్యము గాక
తప్పి కొన్ని యతత్త్వావేదకము లున్నదా ॥ ఇన్ని ॥

దేవతాయజ్ఞములు బోధించుఁ గాక శాస్త్రములు
వ్యావహారికనిత్యత్వ మందు నున్నదా
భావింప జగత్తు లెల్లా బ్రహ్మమయ మంద్రు గాక
ఆవలఁ బురాణాల మిథ్యావాచక మున్నదా ॥ ఇన్ని ॥

మోక్షఫలాసక్తు లని మునులు వున్నారు గాక
వీక్షింప విఫలు లని వింటిమా ధాత్రి
రక్షించి శ్రీవేంకటేశ రమణతో జీవులను
కుక్షిఁ బెట్టుకొన్నాఁ డది గుణము నసత్యమా ॥ ఇన్ని ॥ 298

53-వ రేకు గౌళ

నాయంత జ్ఞానము లేదు నాకు మావారు చెప్పిన
చాయపాటుబుద్ధులకే శరణంటి నిన్నును ॥ పల్లవి ॥

విన్నపము నేనేనంటే వేళ నీ కేదో యెఱుఁగ
మన్నించుకొలఁదీ నీ మన సెఱుఁగ
సన్నుతించే నంటేను చక్కనిమాట లెఱుఁగ
నన్ను నెట్టు రక్షించేవో నమ్మితి నే మిమ్మును ॥ నాయంత ॥

సేవచేసి నిన్ను మెప్పించేనంటే భక్తి నేర
నీ వాఁడనై కొల్చేనంటే నేమము నేర
పూవులఁ బూజించేనంటే పొందగు మంత్రము నేర
దైవమా నీవే దిక్కు ధరించితి ముద్రలు ॥ నాయంత ॥

హితవరి నయ్యేనంటే నేకాంతము దెలియ
మతిఁ దలఁచేనంటే మర్మము దెలియ
సతమై శ్రీవేంకటేశ్వర నీవే నాకు
గతి యని మొక్కితిఁ గరుణించే దెట్లో ॥ నాయంత ॥ 299

కేదారగౌళ

ఒరుల కొప్పించరాదు వోపనంటే నప కీర్తి
మరలక రక్షించుటే మగపాడి యిఁకను ॥ పల్లవి ॥

సేయరాని తప్పులెల్లాఁ జేసి వచ్చి నిన్నుఁ గొల్చి
యేయెడా బలువుఁడనై యెసగితిని
రాయడి నరకము చొఱక నీ మఱుఁగు చొచ్చి
తోయరాని వెల్లాఁ దోసి దొర నైతిని ॥ ఒరుల ॥

వెడమాయ మరునికి వీఁగి వచ్చి నీకు మొక్కి
కడు బిరుదుబంటనై గర్వించితి
నడిఁ బుట్ట బతిమాలి వచ్చి నీ నామధారినై
బడిఁ బాపముల గెలిచి పంతగాఁడ నైతిని ఒరుల ॥

పొట్టిన కర్మములకు నోడి వచ్చి నీ వాఁడనై
దిట్ట నీ దాసులఁ గూడి ధీయుఁడ నైతి
యిట్టె శ్రీవేంకటేశ యేలితి విందే నన్ను
నెట్టుకొని నిన్నుఁ బాడి నిర్మలుఁడ నైతిని ॥ ఒరుల ॥ 300

ముఖారి

నేనింక వెఱపను నీవు నాకుఁ గలవు
శ్రీనాథ నిన్నెఱిఁగితి చేకొని రక్షింతువు

మొల్లమి నే నొకజన్మమున నిన్నుఁ గొలువఁగా
తొల్లి జన్మము లెత్తిన దుఃఖము వాసె
యిల్లిదే యీ దేహమున యిటు నీ యచ్చు మోపఁగా
చిల్లరదేహములు మోచినచింత లుడిగె ॥ నేనింక ॥

యిల నిన్నొకనిమిష మిటు ధ్యానము సేయఁగా
నలిఁ బోయిన కాలము నష్టి దీరెను
చలపట్టి నీ దాసులసహవాసము గల్గఁగా
నల మాయలో నీఁదిన యల పెల్లఁ బొలిసె ॥ నేనింక ॥

కనుఁగొని వేడ్కతో నీ కన్నులెదుటఁ బడఁగా
ఘననరక మందిన కాఁక మానెను
యెనలేక శ్రీవేంకటేశ నిన్నుఁ దలఁచఁగా
వెనకటి యజ్ఞానపు వెగ టెల్లాఁ గడచె ॥ నేనింక ॥ 301

మలహరి

ఎక్కడిమాటలు యేఁటి విచారము
చిక్కక హరినే సేవించవలదా ॥ పల్లవి ॥

బొందితోఁ జేసినపుణ్యము లన్నియు
గొందిఁ జచ్చి మఱి కుడిచేదటా
కంది కుంది తా గడియించిన ధన
మంది సుతులపా లయ్యేదటా ॥ ఎక్కడి ॥

బిరుదుశాస్త్రమునఁ బెండ్లియాడినసతి
మరలిపుట్టువున మఱి వేరట
పెరిమె బహుగతులఁ బెంచుకొన్న తను
వరయఁగఁ దనవెంట నరుగదట ॥ఎక్కడి॥

చెలఁగి యిచ్చి యార్జించిన కీరితి
పిలిచే యాజన్మపుపేరిది యట
బలిమి శ్రీవేంకటపతి యంత కాత్మ
గఁ డని కొలిచినఁ గలుగును ఫలము ॥ఎక్కడి॥ 302

సాళంగనాట

హరి నీవే దిక్కు గాని యట వుపాయము లేదు
కరుణానిధివి నన్నుఁ గావవే యింకను ॥పల్లవి॥

కర్మము లనుభవించి కడతేర దాయెను
ధర్మములు సేసియుఁ గ్రోధము వోదాయె
నర్మిలి బొందులు మోచి యలయిక లేదాయె
నిర్మల మౌట యెన్నఁడు నెట్టన నా బ్రదుకు ॥హరి॥

చుట్టి నానాలోకములు చొచ్చి సిగ్గు గాదాయె
పొట్టువార్తె చదివి నొబ్బుద్ధి గాదాయె
వొట్టిన రాత్రుల నిద్ర నొందియుఁ దవియదాయె
గట్టియై విల్చుట యేకాలము నాబ్రదుకు ॥హరి॥

తపముల బడలినా దర్పము విడువదాయె
వుపమ నెందరిఁ గొల్చి వొప్పు గాదాయె
యిపుడు శ్రీవేంకటేశ యిటు నీకు మొక్కఁగాను
కృపచేసితి వీదేరెఁ గిందటి నా బదుకు ॥హరి॥ 303

సౌ ళ ం గ నా ట

కాలమందే నీ దాసులై కడు ధీరులౌట గాక
యీలాగున మోసపోతి నేమిటా నే మున్నది ॥ పల్లవి ॥

పొడిఁగి యింద్రునినైనాఁ బోసీదు కోపము
మునుకొని రుద్రునైనా ముంచుఁ గోపము
వెనుకొని బ్రహ్మనైనా విడువదు కోపము
మనికియైన దేవత్వమహిమ యే మున్నది ॥ కాల ॥

వడి విశ్వామిత్రునంతవానికి రేఁగెఁ గోపము
కెడపి దుర్వాసునిఁ జిక్కించెఁ గోపము
యెడనెడ మునులను యేమరించుఁ గోపము
బడిఁ దపసుల బల్మి పలుక నే మున్నది ॥ కాల ॥

కచ్చుపెట్టి ధర్మజునిఁ గనలించెఁ గోపము
కొచ్చి కార్తవీర్యుఁ బురికొల్పెఁ గోపము
నిచ్చలు శ్రీవేంకటేశ నీవే శాంత మిచ్చితి గా
కిచ్చల రాజ్యపదవి యెంచ నే మున్నది ॥ కాల ॥ 304

54—వ రేకు భై ర వి

ఏమి చెప్పేది నీ సుద్దు లిటువంటివి
గోమున లోకరక్షణకొఱకు నిట్లైతివి ॥ పల్లవి ॥

అట్టె నాఁడు వేదచోరు నద టడంచిన నీవు
నెట్టన నేఁ డెట్టు నవనీత చోరుఁడ వైతివి
జట్టిగా బ్రహ్మాదులకు జనకుఁడవైన నీవు
గుట్టున వసుదేవునికొడుక వెట్లైతివి ॥ ఏమి ॥

చేముంచి జితకాములచేతికి లోనైన నీవు
    యేమీ రేపల్లె జారుఁడ వైతివి
ఆమీఁద జగద్గురుఁడవై వుండిన యట్టి నీవు
    నీమలో సాందీపనికి శిష్యుఁడ వైతివి ॥ ఏమి ॥

కోటుల బ్రహ్మాండములు కుక్షి నిడుకొన్న నీవు
    ఆటలకు బలి నేల యాచించితివి
వాటమై శ్రీవేంకటేశ వరము లిందరి కిచ్చి
    నీటుఁ బరుషల కానికె లేల కొంటివి ॥ ఏమి ॥ 305

పాడి

ఇవి నమ్మి గర్వించ నేమిటికి
    వివేకించి కొలిచితే విష్ణుఁడే సతము ॥ పల్లవి ॥

కల రిందరుఁ జుట్టాలు కాయముతో నున్నన్నాళ్ళు
    వెలయ నంతటిమీఁద వింతవారే
నిలుచును విద్యలెల్లా నేరుపు గలన్నాళ్ళు
    తలఁపు మఱచితేను తనలోనే యడఁగు ॥ ఇవి ॥

యెక్కుడుగా నుతియింతు రీవి గలయన్నాళ్ళు
    చక్కఁగా నూరకుండితే చప్పచప్పనే
గక్కనఁ బంపుసేతురు కలిమి గలన్నాళ్ళు
    తక్కుపోనఁ బేదయైతే కొంకైన రెవ్వరును ॥ ఇవి ॥

పను లేమైనాఁ జెల్లు బలిమి గలన్నాళ్ళు
    తన లా పుడిగితేను తడఁబాట్లే
వెనుకొని కొల్చితే శ్రీవేంకటేశుఁడే రక్షించు
    మినుకుల భోగములు మీసాలపై తేనెలు ॥ ఇవి ॥ 306

## కేదారగౌళ

సులభమున నున్నది సుజ్ఞానము
కలఁ దన్నవారికి కామనిధానమవు ||పల్లవి||

విరసించి వెఱచితే వెంటఁ బెట్టు భూతములు
పరగ నీవైతే నభయ మిత్తువు
కెరలి భక్తి సేసితేఁ గిందుపరతు రింతులు
అరసి నీవైతే నీయంతవానిఁ జేతువు ||సులభ||

బంటులైనవారిఁ గంటే పనిసేయింతు రేలికె
లంటివారి భారము నీవైతే మోతువు
జంట మొక్కేవారిఁ గంటే చౌక సేతు రితరులు
కంటులేక నీవైతే ఘనులఁగాఁ జేతువు ||సులభ||

వినయపువారిఁ గంటే వేసరుదురు దొరలు
అనిశము నీ రయితే నాదరింతువు
వొనర శ్రీవేంకటేశ వొద్దిక నీ దాసులు
కనుఁగొని నమ్మితేను కరుణింతువు ||సులభ|| 307

## సాళంగనాట

అనంత మచ్యుత మాశ్చర్యం బిది
సనాతనుఁడ నను సరవిఁ గావవే ||పల్లవి||

బలిమి నసురలకు భయంకరుఁడవు
అలరి యమరులకు నానందకరుఁడవు
తలకొని ఋషులకు తపఃఫలదుఁడవు
పలు నీ మహిమలు పలుకఁగ వశమా ||అనంత||

అరయ వేదముల కాధారంబవు
పరగఁగ జీవుల ప్రాణనాథుఁడవు
పరమయోగులకు పరబ్రహ్మమవు
తిరముగ నీమూర్తి దెలియఁగ వశమా ॥ అనంత ॥

జగముల కెల్లను సర్వబంధుఁడవు
తగిలిన శ్రీకాంతకు నివాసమవు
జిగి శ్రీవైష్ణవులకు శ్రీవేంకటపతివి
తగు నీ కత లివి తలఁచఁగ వశమా ॥ అనంత ॥ 308

సామంతం

నీయంతవాఁడనా నేను నేరము లే మెంచేవు
యీయెడ నిరుహేతుకకృపఁ జూడు నన్నును ॥ పల్లవి ॥

నిరతి నిన్నెఱుఁగను నీవు నన్నెఱుఁగుదువు
ధర యాచకుఁడ నేను దాతవు నీవు
వరుస నీచుఁడ నేను వైకుంఠపతివి నీవ
నరుఁడ నేను నీవు నారాయణుఁడవు ॥ నీయంత ॥

సారె నలసుఁడ నేను సర్వశక్తివి నీవు
ధీరుఁడవు నీవతి దీనుఁడ నేను
కారుణ్యమూర్తివి నీవు కఠినచిత్తుఁడ నేను
మేరతో నీ వేలికవు మీ దాసుఁడ నేను ॥ నీయంత ॥

జననశీలుఁడ నేను జనకుఁడవు నీవు
ఘనవేదాంతనిధివి కర్మిని నేను
అనిశము శ్రీవేంకటాచలేంద్రుఁడవు నీవు
పనుల నీ సంకీర్తనపరుఁడ నేను ॥ నీయంత ॥ 309

నాట

ఆచార్యుఁ డొక్కఁడే యదె నీకు నొప్పగించె
నేచి నన్ను రక్షించేది యిఁక నీ చేతిది ॥ పల్లవి ॥

వరుసఁ బుణ్యము లెల్లా స్వర్గమున కొప్పగించు
సరుసనే చదువులు సంశయముల కొప్పించు
సురలఁ బూజించుపూజ క్షుద్రవిద్యల కొప్పించు
కెరలి నీ కృప కొప్పగించ నెవ్వరు లేరు ॥ ఆచా ॥

ఘనసంకల్పములు భోగములకు నొప్పగించు
పొనిగి కర్మము లెల్లా పుట్టుగుల కొప్పగించు
ధనము లంపటముల తగులున కొప్పగించు
కినిసి నీ సేవ కొప్పగించ నెవ్వరు లేరు ॥ ఆచా ॥

సారె నేర్చిన నేర్పులు సంసారమున కొప్పించు
అరయఁ గోరికె లెల్లా నజ్ఞానమున కొప్పించు
ధారుణి శ్రీవేంకటేశ తగ నన్ను నేలితివి
కేరి నీ దాస్యాన కొప్పగించ నెవ్వరు లేరు ॥ ఆచా ॥ 310

55-వ రేకు భైరవి

కంటి మన్నిటి సత్వాలు కమలాక్ష యిఁక నీవే
యింటి వేలుపవై మమ్ము నీడే(ర్తు)వు గాకా ॥ పల్లవి ॥

తొల్లి లేదా జ్ఞానము తొడరి యాతుమలోన
అల్లన మోక్షము చూపదాయఁ గాక
చల్లఁగా మనసె కాదా చవు లెల్లాఁ జూపినది
వెల్లిగా బ్రహ్మానందము వెదకదు గాకా ॥ కంటి ॥

యిరవై యారుశాస్త్రము లివే కావా చదివేవి
హరి నిన్ను బోధింప వాయఁ గాక
గరిమ నీలోకములే కావా చొచ్చి వెళ్ళేవి
విరక్తిఁ జేసి కర్మము విడ్చుదాయఁ గాకా ॥ కంటి ॥

చెప్పుడు బుద్ధులే కావా చెవులలో నిండినవి
చిప్పిల నీ భక్తునిఁగాఁ జేయవు గాక
యిప్పుడే శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
యెప్పటి నేనే కాదా యిఁకఁ బాయఁ గాకా ॥ కంటి ॥ 311

రామక్రియ

పరతంత్రులు జీవులు బహుస్వతంత్రుఁడవు నీ
వరయ నీ కరుణే యటు మూలధనము ॥ పల్లవి ॥

కదు ననంతాయుష్యము గలిగినఁ గదా నీ సృష్టి
సుడిగొని వొక్కొక్కటె చూడవచ్చును
వడిఁ బెక్కుపాదములవాఁడైనఁ గదా నీ మూర్తి
చిడిముడిఁ బ్రదక్షిణఁ జేయవచ్చును ॥ పర ॥

కప్పి వేవేలు చేతులు గలిగినఁ గదా నిన్ను
నప్పసము పూజలు సేయఁగ వచ్చును
అప్పటి వేవేలు నోరులైనఁ గా మీగుణములు
కుప్పలుగా సారె సారెఁ గొనియాడవచ్చును ॥ పర ॥

యెదుట ననంతుఁడవు ఇటు నే నణుమాత్రము
యిదివో యెట్టు గూడీని యీ యర్థము
అదన నీవే యెఱిఁగి యనంతశక్తి నా కిచ్చి
చెదరక నేవగాను శ్రీవేంకటేశ ॥ పర ॥ 312

రామక్రియ

నను( దెలుప( గదవే నారాయణ నీ మహిమ
జనయంతి యని చాటుచు నున్నది ॥ పల్లవి ॥

తలపోసి చూడ మొదల( బ్రకృతి జడము
యెలమితో గుణత్రయ మేల వచ్చెను
మలసి యందరికిని మనసై నిలువ నే-
యిల నింద్రియవ్యాపార మేమిటికి ॥ నను ॥

ప్రకృతి జడమైతే బహుభాషలు రా నేల
అకట సంసారభోగ మది గా నేల
ప్రకటించి బ్రహ్మాదులపట్టము గానేల
సకలధర్మాధర్మస్వరూప మెట్టాయ ॥ నను ॥

జడమైన ప్రకృతికి జన్మపరంపర లేల
అడియాలాలందు నందు నదెట్టెటి(గె
యెడ చొచ్చిని ప్రేరణ లన్నిటానని యెంచితే
నిడివి శ్రీవేంకటేశ నీవు నిష్క్రియు(డవు ॥ నను ॥ 313

సాళంగనాట

సర్వశబ్దవాచ్యు(డవు సర్వేశ యిన్నిటా నీవే
పూర్వమందునుండి క్రతుభోక్తవు నీవే ॥ పల్లవి ॥

వెస వరుణుని( గూర్చి వేలుతు రాహుతులు
వసుధలోపలి విప్రవరు లెల్లాను
యెసగ నావరుణు(డు యెవ్వరి(గూర్చి వేల్చి
మసలక తానే మంత్రము లుచ్చరించు ॥ సర్వ ॥

యెందైనాఁ గ్రతువులు యింద్రునిఁగూర్చి సేతురు
పొందుగ నానాద్విజపుంగవు లెల్లా
చెంది యెవ్వరిఁగూరిచి సేయుఁ గ్రతువు లింద్రుఁడు
మందలించి తానే మంత్రములు నొడుపు ॥ సర్వ ॥

భూమిసుర లెజ్ఞములు పూని సేయుదురు బ్రహ్మ
కేమంత్రాలఁ జేయు నతఁ డెవ్వరిఁగూర్చి
శ్రీమంతుఁడవైనయట్టి శ్రీవేంకటేశుఁడ నీవే
నామమునఁ దొల్లే యజ్ఞనారాయణుఁడవు ॥ సర్వ ॥ 314

## సామంతం

ఎంతపుణ్యమో నీకు హీనుని రక్షించితివి
యింత సేసితివి భాగ్య మేమి చెప్పే నింకను ॥ పల్లవి ॥

సరుగ నానోర నీవు సంకీర్తన విన్నపుడే
ఆరసి మోక్ష మిత్తు వని నే నమ్మితి
పరుల బంటుఁగాఁ జేయక యప్పటి నన్నేలి నపుడే
నరకమందుఁ బెట్టవు నమ్మితి నేను ॥ ఎంత ॥

కిమ్ముల నీఁక విన నీ కీర్తి గట్టినపుడె
నెమ్మి రక్షింతు వనుచు నే నమ్మితి
పమ్మి నా మదిలోనీ రూపము చూపినపుడే
క్రమ్మరఁ బుట్ట ననుచు గక్కన నే నమ్మితి ॥ ఎంత ॥

యిట్టె యోగక్షేమము వహించుకొని యున్నపుడె
నెట్టుకొనె నీ కృపని నే నమ్మితి
గట్టి శ్రీవేంకటేశ లోకదృష్టాంతమైనప్పుడే
వొట్టి సకలకర్మము లూడె నని నమ్మితి ॥ ఎంత ॥ 315

గుజ్జరి

ఎక్కడి వుపాయముల నే మున్నది
    మొక్కే నీ కొక్కనికే మూలము నీవే ॥పల్లవి॥

పరులను శిక్షించి పనిగొనియెద నా
    సిరుల నా శరీరము శిక్షించ లేను
    వరుస లోకమింతాను వసముచేసుకొనేనా
    పరగ నా మతి స్వస్థపరచుకో లేను ॥ఎక్కడి॥

నిక్కము నన్యదేహము నే ననుభవించేనా
    పక్కన నా యాత్మ ననుభవించ లేను
    అక్కడా నిక్కడా ధన మడిగి కూడపెట్టేనా
    అక్కటా నా విజ్ఞాన మార్జించ లేను ॥ఎక్కడి॥

బట్టబాయిట నే దేవపట్టములు సాధించేనా
    యిట్టి తపోరాజ్య మేలఁగ లేను
    నెట్టన శ్రీవేంకటేశ నీవు నన్ను నేలితివి
    పుట్టుగు లందేనా నీపై బుద్ధి మాన లేను ॥ఎక్కడి॥ 316

56—వ రేకు శుద్ధవసంతం

ఎన్ని లేవు యీ యింద్రజాలములు యెట్టు నమ్మెడిది వో సర్వేశ్వర
    మన్నించి నన్నిటు బోధింపఁ గదవె మాయాతీతుఁడ విన్నిటను ॥పల్లవి

తామసునకుఁ బుట్టిన సుజ్ఞానము తత్త్వవాదమునకే మొదలు
    కాముకునకుఁ దోఁచిన వివేకము కాంతాళములకే శెల వవును
    పామరునకుఁ బొడమిన వైరాగ్యము పరదూషణకే పని యవును
    సామాన్యున కటు వచ్చిన చదువులు సాధింపవు మోక్షముతెరువు ॥ఎ

జగతి నాస్తికున కొదవిన సత్యము శపథంబులకే గుఱి యౌను
మగటిమి దుర్జనుఁ డెఱిఁగిన మంత్రము మారణాదులకే సాధనము
పగటున లోభి యొనర్చిన పుణ్యము ప్రత్యవాయముల కాలయము
వెగటుగఁ గ్రూరుఁడు చేసిన తపమది పీరిడితనముల కాకరము ॥ఎన్ని

సరిఁ బాపికిఁ గల దాక్షిణ్యము జారచోరులకు సహాయము
విరసవర్తనున కాచార మబ్బిన విపరీతంబులే పొరకొనును
దురితచిత్తునకుఁ జిక్కిన యుక్తులు తుచ్ఛంబులపాలుగఁ జేయుఁగా
చిరముగ శ్రీవేంకటేశ మిమ్ముఁ గొలిచినవారలే యిల నతిఘనులు ॥317

గౌళ

ఇదె నీ చిత్తం బింక నాభాగ్యము యిన్ని విన్నపము లిందునే వున్నది
హృదయములోపల నీ వున్నాఁడవు యెఱుఁగని యర్థం బించుక లేదు॥

మొగి నా యుష్యము నూరేండ్లు ఇంత ముందరఁ జేసెదఁ బుణ్యము లనుచును
తగనా యిచ్ఛల వలసినట్లనే దప్పె ననక భోగించితివి
జిగి నొకదేవత ననుచరించను నేసిన ధర్మం బొకటిఁ గానను
విగిడి [1]వృద్ధు నైతి వింతలోనను నీ ముందర నే నిలిచితివి ॥ఇదె॥

అనేక కాలము బ్రహ్మకల్పము వదల యందు నే జన్మించి ముక్తిపదవు నవి
పొనుఁగుచు విహమే కోరుచు నాసల పుట్టుగులకు నొడి గట్టితివి
అనిశము మునులను అవలంబించను అధార మొక్కటి సంపాదించను
తనిసి యిదివో దుర్బలుఁడ నైతి నీ దయాదృష్టినే తగిలితివి ॥ఇదె

శ్రీవేంకటగిరి పరమపావనము చేరి యందు నీ నేవ నేతు నని
త్రోవ చూచుకొని యిన్నాళ్ళ (?) దనేక దొరకొని వేడ్కల మెలఁగితివి
ధావములో నొక యుక్తియు వెదకను పరులు నాకు రక్షకు లవి తలఁచను
చేవమీఱి నిర్భరుఁడ నైతివి శ్రీవేంకటాశ్రితుఁడ నైతివి ॥ఇదె ॥318

1. తే. పా. – ప్రిష్ఠ

శుద్ధవసంతం

నమ్మి కొలువఁగదరో నరులాల శ్రీహరిని
కమ్మి యీతఁడే బ్రహ్మఁగన్నతండ్రి గాఁడా ॥పల్లవి॥

దోసిట మడ్డెత్తేవేళ తోడై వచ్చే దైవము
రాసికెక్కఁ గొలిచితే రక్షింపఁడా
బాసలఁ బాము మంత్రము పంపు సెయించే దేవుఁ
డాసఁ దన్నుఁ దలఁచితే నటు పంపు సేయఁడా ॥నమ్మి॥

నారిక గోసి పెట్టితే నలి మొలపించే దైవ
మేలికని కొలిచితే నీడేర్పఁడా
ఆలించి దారు శిలలఁ దా వహించే దేవుఁడు
వోలిఁ దనమనసులో నూహించితే లేఁడా ॥నమ్మి॥

పడినెడ మొక్కుకొన్నా వర మిచ్చే దేవుఁడు
కడు గరుడగంబముకాడ నియ్యఁడా
వెడ తీర్థయాత్రలకు వెస మెచ్చే దేవుఁడు
అదరి శ్రీవేంకటేశుఁ డండ నుంటే మెచ్చఁడా ॥నమ్మి ॥319

సాళంగనాట

ఏలినవాఁడవు గన యెప్పుడు రక్షించేవే
వేళతోఁ గొలువని వెల్లా లెన నోర్చుకొనవే ॥పల్లవి॥

అంద నూరకే ముదిసి యపచార మౌనో యని
దండములెట్ట నోపక దగ్గరి రాను
చండి పోరి ముదిమి మాన్పఁగ వలెనని కాదు
దండము వెట్టని నా తప్పు సహించుకోవే ॥ఏలిన॥

విలుచుండ సత్వలేక నేరమి వచ్చునో యని
కొలువు సేయక మఱుగున నుంటిని
చలపట్టి నిన్ను నిట్టి సత్వ యిమ్మని కాదు
కొలువని సేవమి కెగ్గులుగాఁ బట్టకువే ॥ ఏలిన ॥

పాట రంజకములేక పక్కన నవ్వేవో యని
మాటలనే పొగడితి మాపటిదాఁకా
సీటున శ్రీవేంకటేశ నే వేసరించుట గాదు
పాటించి పాడని నా యపరాధ మెంచకువే ॥ ఏలిన ॥ 320

శంకరాభరణం

చూడ నొక్కఁడవు గాని సుద్దు లెన్నైనాఁ గలవు
వేడుకలు దైవారె వెలఁదు లిందరికి ॥ పల్లవి ॥

వొక్కని రూపమేకాదా వూరి వా రెల్లాఁ జూచితే
పెక్కులై మనసులోఁ బెనగొనేది
వుక్కున నీ వాడిన మాటొక్కటి కాదా యిందరి
వెక్కసపు వీనులలో వింత వింత లైనది ॥ చూడ ॥

చేసిన నీ సన్నే కాదా చెలుల మర్మములకు
నాస కొలుపుచు మోహ మంటించినది
పోసరించి నీ మోవి తీపులే కావా గొల్లెతల
వాసుల నోరులూరించి వలలఁ బెట్టినవి ॥ చూడ ॥

సెలవి నవ్వే కాదా చిమ్మిరేఁచి యింతులకు
వులకలు మేనులఁ బొడమించేది
వెలయ నన్నేలితి శ్రీవేంకటేశ యిదె కాదా
కలయిక లిందరికి కాంక్షలు రేఁచినవి ॥ చూడ ॥ 321

57-వ రేకు దేసాక్షి

ఇతరము లేమియును నెంచవలదు
తటిఁ దానే మేలువాఁడై తలకొనవలయు ॥ పల్లవి ॥

అన్ని పదార్థము లమ్మ నంగళ్ళలోపల
తిన్నఁగా మంచివే కొని తెచ్చుకొన్నట్టు
పన్ని నానా ధర్మములు ప్రాణుల కెల్లాఁ గలవు
అన్నిటా మంచితనాన కానందించవలయు ॥ ఇతర ॥

తెరువు లెన్ని గలవు దేశములమీఁదికి
సరిఁ బుణ్యతీర్థముల కరిగినట్టు
వొరసితే విప్రులందు నుండు బహుగుణములు
నిరుల మంచితనాలే చేపట్టఁగవలయు ॥ ఇతర ॥

పెక్కుమతములు చెప్పు బెరసి వేదములందు
దక్కు శ్రీవేంకటేశుమతము గన్నట్టు
వక్కణింప ఘను లెటువలెనైనా నడతురు
చక్కని మంచితనమే సంతోషించవలయు ॥ ఇతర ॥ 322

నాట

చూతముగా యిఁకఁ దమ సుద్దు లెల్లాను
యీతల శ్రీపతిదయ నిరవైతి మిపుడు ॥ పల్లవి ॥

కమలాక్షు ప్రతాపము గలిగినయన్నాళ్ళకు
విమతపు వర్గము లే విట నుండీని
సమతతో నితని నామములు మెఱయఁగాను
గములై పాపములు యెక్కడనుండీ నిఁకను ॥ చూత ॥

వాసుదేవుకైదువుల వాఁడి గలంత గాలము
పీసుల యమభటుల కేది దిక్కు
దాసులై యీతనివారు దండి పౌఁజులై యుండఁగా
లాసిభవము లేవంకఁ దఱలు చూపీ నీకను ॥ చూత ॥

మచ్చిక శ్రీవేంకటేశుమహిమ గలంతవడి
బచ్చెనబంధములు యేపాటు వడీని
యిచ్చట నన్నేలి యీతఁ డెదలోన నుండఁగాను
తుచ్ఛపు దుర్గుణాలకు తూరఁగఁ జోటేది ॥ చూత ॥ 323

ముఖారి

ప్రయాసపడవద్దు బయలు వెదక వద్దు
క్రియ యెఱిఁగినఁ జాలు గెలుతు మిందుననే ॥ పల్లవి ॥

శ్రీపతిసులభుఁడు చింతించనేర్చిన
దీపించుమనసు కొని తేవలదు
చేపట్టుఁ గుంచము కడు జిహ్వకుఁ దిరుమంత్రము
దాపగు తులసితీర్థము సఱచేతిది ॥ ప్రయాస ॥

అదే పీనులపండుగ ఆచార్యోపదేశము
ముదమున నొసలనే మొక్కు లున్నవి
హృదయము నిక్షేపము యెఱిఁగితే సుజ్ఞానము
సదరము భుజములఁ జక్రలాంఛనములు ॥ ప్రయాస ॥

తావుగ దేహమందు ద్వాదశనామములకు
సావివోని సంకల్పమే శరణాగతి
శ్రీవేంకటేశుఁడే దిక్కు జీవులకు నెల్లాను
దేవుఁ డితఁడే మనకుఁ దెలుసుకోరో ॥ ప్రయాస ॥ 324

సామంతం

పట్టరాని సంసారము బయలువందిలి యిది
మట్టుతో నీ జీవుఁ డెట్టు మాయ గడచీని ॥ పల్లవి ॥

నేతిబీరకాయ నెట్టనఁ గర్మబంధము
బూతుచిల్లినేస్త మెప్పుడు మనసు
తాతితో గిలిగింత యాఅడిసతుల పొందులు
యేతులను యీ జీవుఁ డెట్టు వేఁగించీని ॥ పట్ట ॥

గొంగడిఁ గట్టిన చద్ది గుటిలేని భోగము
బంగారు గట్టిన పాఁత పాయని యాస
అంగడిగట్టిన యద్ద మాగడమైన బదుకు
పొంగుచు నీ జీవుఁ డెట్టు బుద్ధి యెఱిఁగీని ॥ పట్ట ॥

పున్నిమవెన్నెల పోగు పోలించిరానిసంపద
వన్నె నద్దివట్టి బాయ వలపురతి
యిన్నిటా శ్రీవేంకటేశుఁ డేలెఁ గాక యిన్నాళ్ళు
మిన్నక యీ జీవుఁ డెట్టు మేర దెలిసీని ॥ ॥పట్ట॥ 325

మంగళకౌశిక

దేవదేవోత్తమ నాకు దిక్కు నీవే యెప్పుడును
యేవివరముఁ దెలియ నేమి నేతునయ్యా ॥ పల్లవి ॥

పాపముడిగినఁ గాని ఫలియించదు పుణ్యము
కోపము మానినఁ గాని కూడదు శాంతి
చాపల మడఁచక నిశ్చల బుద్ధి గలుగదు
యేపున నా వసము గా దేమి నేతు నయ్యా ॥ దేవ ॥

ఆస విడిచినఁ గాని యంకెకు రాదు విరతి
రోసినఁ గాని సుజ్ఞానరుచి పుట్టదు
వేసాలు దొలఁగించక వివేకా లెల్లా మెచ్చరు
యీ సుద్దు లేమియు నేర నేమి సేతు నయ్యా ॥ దేవ ॥

కల్లలాడకున్నఁ గాని కడతేరదు సత్యము
వొల్ల నన్నఁ గాని సుఖ మొనఁ గూడదు
యిల్లి దె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టే
యెల్లకాల మీ మేలున కేమి సేతు నయ్యా ॥ దేవ ॥ 326

## దేసాక్షి

[1]దృష్టాంత మిది దప్పదు తెలుసుకోవలెఁ గాని
సృష్టికి మూలమైన శ్రీపతిదాసులకు ॥ పల్లవి ॥

పుటము వెట్టినపైఁడి పొందుగా నెత్తు దరిగి
తటుకున వన్నె కెక్కినటువలెనే
చిటుకన హరిభక్తిచేత మలినము మాని
ఘటన జీవాత్ముఁడు ఘనుఁడై వెలయును ॥ దృష్టాంత ॥

అరయ చిట్టము గట్టినటువంటి మాణికము
సారసానఁ బట్టితే నుజ్జ్వలమైనట్టు
బోరున నాచార్యునిబోధచేత నిశ్చలుఁడై
ధారుణిలో శిష్యుఁడు సంతతపుణ్యుఁడౌను ॥ దృష్టాంత ॥

అట్టే [2]మాఁగుడు గప్పిన యద్దము దోమితేను
గట్టిగా విశ్వ మెల్లాఁ బ్రకాశించినట్టు
గుట్టున శ్రీవేంకటేశుఁ గొలిచి కృతకృత్యుఁడై
దట్టపు హరి భక్తుఁడు ధర్మచిత్తుఁ డౌను ॥ దృష్టాంత ॥ 327

1. తే. పా.—ద్రిష్టాంత 2. తే. పా.—మాఁగుర

58-వ రేకు దేసాళం

కన్నవారి కెల్లా నేల కలుగు వైష్ణవము
వెన్నుని నమ్మఁగవలె వీరవైష్ణవునకు ॥ పల్లవి ॥

పరగఁ బాపముఁ గంటే భయము నొందఁగవలె
నరయ సంసారమందు నరుచి పుట్టఁగవలె
విరివి భోగములందు వెసటు పుట్టఁగవలె
విరతి గలుగవలె వీరవైష్ణవునకు ॥ కన్న ॥

తలపోసి సుజ్ఞానము ధనమని వుండవలె
పొలసి తన నేరా లెప్పుడుఁ దలఁచఁగవలె
కలకాల మాచార్యుఁడే గతి యని యుండవలె
వెలిఁ గోర కుండవలె వీరవైష్ణవునకు ॥ కన్న ॥

ఘనమోక్షమార్గమందు కడు రుచి గల్గవలె
పెనఁగి భాగవతుల[ప్రేమ గలుగఁగవలె
తనర శ్రీవేంకటేశుదాసుఁడై బ్రదుకవలె
వినయము గల్గవలె వీరవైష్ణవునకు ॥ కన్న ॥ 32

నాటి

నీవు లక్ష్మీపతివి నిన్ను నమ్మినవారికి
యేవల నిహపరము లిచ్చు టేమరుదు ॥ పల్లవి ॥

శునక మొకటి ధర్మజునివెంటఁ దిరిగితేఁ
దన పుణ్యగతి యిచ్చె దాని కందురు
మనికి నేకలవ్యుఁడు మంటిబొమ్మఁ గొలిచితే
వెనలేని విలువిద్య విన్ని నిచ్చె నందురు ॥ నీవు ॥

శరనిధికి విప్రుఁ డశితలు నిత్య మిడితే
సరిలేని మాణిక మొసఁగె నందురు
ధరఁ బాముస కొకఁడు తాఁ బంచాంగము చెప్పితే
దరిద్ర మణఁగను రత్నము నిచ్చె నఁదురు ॥ నీవు ॥

చెచ్చెరను వొక గువ్వ శిబిమఱఁగు చొచ్చితే
కచ్చుపెట్టి యంతలోనే కాచె నందురు
యిచ్చల శ్రీవేంకటేశ యిట్టే విభీషణుఁడు
మచ్చిక నీ శరణంటే మన్నించితి వందురు ॥ నీవు ॥ 329

బౌళి

కాదని వాదింప నోప కలఁగ నోప
శ్రీదేవుఁడ నీవే దిక్కయి చేకొంటేఁ జాలును ॥ పల్లవి ॥

వరుస నా నాగతులు వారివారి జ్ఞానములు
యిరవైన గురుతు నీ పిం దొక్కఁడవే
పరగఁ జదువు లైతే బహువిధమతములు
నిరతి భక్తి యొక్కటే నిన్ను సాధించేది ॥ కాదని ॥

తలఁపఁ బెక్కు మూర్తులు ధ్యానము సేసేవారికి
ఫల మిచ్చేయట్టి నీ భావ మొక్కటే
పలుదెఱఁగులై యుండు భజించేటి భజనలు
తలకొని నీవు మెచ్చే దయ వొక్కటే ॥ కాదని ॥

పాటించి సేయఁబోతే తపము లెన్నేఁ గలవు
దాటి రక్షించేది నీ దాస్యం బొక్కటే
గాటపు శ్రీవేంకటేశ కల వన్ని వుపాయాలు
నీటున నాకై తేను నీ శ్రీపాదములే ॥ కాదని ॥ 330

దేసాక్షి

నిను( గొలువవిదెల్లా నీ భాగ్యము
సనకాదు లెఱిఁగిరి సర్వమైన పుణ్యము ॥ పల్లవి ॥

వలెనని పేరుకొంటే వాకున సులభుఁడవు
తలఁచితే మది కెంతే సులభుఁడవు
చెలఁగి పూజించితేను చేతికి సులభుఁడవు
వలసితేఁ జేకొనేటి వారి వారి పుణ్యము ॥ నిను ॥

లాచి వింటేఁ జాలు వీనులకు సులభుఁడవు
చూచితేఁ గన్నుల కెంతే సులభుఁడవు
యేచి మొక్కితే మేనికి నెంతైనా సులభుఁడవు
కాచి యుండి సేవించేటి ఘనులదే పుణ్యము ॥ నిను ॥

నమ్మి శరణంటే యీ జన్మమున సులభుఁడవు
కిమ్ములఁ గోరితే దేహికి సులభుఁడవు
ఇమ్ముల శ్రీవేంకటేశ యిన్నియునుఁ దా మెఱిఁగి
పమ్మిన కృపఁ జేరిన భక్తులదే పుణ్యము ॥ నిను ॥ 331

దేసాళం

విరతి గలుగవలె విష్ణుభక్తుఁడు గావలె
నరవితోనుండవలె సహజయోగికివి ॥ పల్లవి ॥

మంతనాన నుండవలె మనసు శోధించవలె
చింతించవలె హరివి చెలఁగవలె
అంతరంగుఁడు గావలె నాసలు మానఁగవలె
సంతోసాన మించవలె సహజయోగికివి ॥ విరతి ॥

వెరవు గలుగవలె వెఱవు లుడుగవలె
యిరవై యెఱుకవలె యెచ్చరవలె
విరసము మానవలె వివేకించుకొనవలె
సరుగ మౌని గావలె సహజయోగికిని ॥ విరతి ॥

భావించుకొనవలె పదరకుండఁగవలె
కావలెఁ బరిపూర్ణుఁడు కరుణవలె
శ్రీవేంకటేశ్వరుని సేవే కలుగవలె
సావధానుఁడు గావలె సహజయోగికిని ॥ విరతి ॥ 332

## ముఖారి

వేదాంతవిదులాల వివేకులాల
పోదితోడ నే మింక బుద్ధు లడిగేమయ్యా ॥ పల్లవి ॥

తిత్తిలోని కాఁపురపు దేహి నేను నా
చిత్తములోపలివాఁడు శ్రీవిభుఁడు
పొత్తులనా దాఁపరము పూర్వకర్మము
విత్తి విత్తి మొలపించీ వినరయ్యా ॥ వేదాంత ॥

పొదిఁ బంచభూతముల పుర మేలెను నేను
కదిసి న న్నేలేవాఁడు గదాధరుఁడు
యెదిటి నా మై సొమ్ము లింద్రియములు
గుదిగొని మించీ నిదిగో చూడరయ్యా ॥ వేదాంత ॥

కొలఁది జన్మమునకు గుఱి నేను
వెలయ నాకు గుఱి శ్రీవేంకటేశుఁడు
సులభపునాగుణము సుజ్ఞానము
చెలరేఁగి చెలరేఁగి చిత్తగించవయ్యా ॥ వేదాంత ॥ 333

59-వ రేకు   బౌళి

దేవుఁ డొక్కఁడే మఱి జీవులు వేరు
వావాతఁ దెలిసేది వారి వారి భాగ్యము ॥ పల్లవి ॥

పొడమినవారికిఁ బోయినవారికి
గడియ లొక్కటే వారి గతులు వేరు
బడిఁ బుణ్యములు సేయఁ బాపములు సేయఁగ
కడఁగి కాల మొక్కటే కర్మములే వేరు ॥ దేవు ॥

కాకములు సంచరించె కలహంసలు దిరిగె
ఆకాశ మొక్కటే విహారాలు వేరు
మేకొని యెండలు గాయ మించి చీఁకటులు రాయ
లోకపు బయ లొక్కటే జోకలే వేరు ॥ దేవు ॥

అట్టె యేలే రాజులకు నడిగేటి దీనులకు
పట్టి భూమి యొక్కటే బాగులు వేరు
గుట్టున శ్రీవేంకటేశుఁ గొలువఁగఁ దలఁచఁగ
నెట్టన దేహ మొక్కటే నేరుపులే వేరు ॥ దేవు ॥ 334

లలిత

ఏమిఁ జదువ నేల యెవ్వరి నడుగ నేల
వేమారుఁ దనలోఁ దానే విచారించవలెను ॥ పల్లవి ॥

కలలోనఁ జూచినవి కల్ల లౌటా నిజ మౌటాఁ
దెలిసితే నదె వుపదేశము గాదా
ములిగినాఁ బోనిక మోపించే సంసారము
తిలకించితే నుపదేశము గాదా ॥ ఏమీ ॥

నినుపై రాత్రిఁ బగలు నిద్దిరించి మేలుకొనే
దినదినములే వుపదేశము గాదా
కనుమూసి తెఱచితే కలిగి లేని మాయఁ బొం
దిన జగ మిదే వుపదేశము గాదా ॥ ఏమీ ॥

చేవదేర పర మిచ్చే శ్రీవేంకటాద్రిమీఁది
దేవునిఁ గనుటే వుపదేశము గాదా
భావించి వేదము లెల్లాఁ బలుమారుఁ జాటఁగాను
దేవదేవుఁ డితఁ డుపదేశము గాదా ॥ ఏమీ ॥ 335

## మలహరి

పట్టరాని యాసోదము పాలువొంగినట్టు వొంగి
పుట్టి పుట్టి విసిగినాఁ బోనీదు మాయ ॥ పల్లవి ॥

కన్నులెదుట నున్నవి కావలసిన వెల్లాను
యెన్ని గట్టుకొనఁగలఁ డీ జీవుఁడు
వెన్నాడి తిరిగితే విశ్వ మెల్లా మనజాలే
యెన్నఁగఁ జుట్టము లెవ్వ రిందు దనకు ॥ పట్ట ॥

వింత వింత రుచులై వెలసీఁ బదార్థములు
యెంతని వొట్టుకొనీని యీ ప్రాణి
యంతనానఁ దలఁచితే మనసెల్లాఁ గోరికలే
యింత సేసి పెనఁగఁగా నేమి నిజ మాయెను ॥ పట్ట ॥

అముకొని జగమెల్లా నంగజవికారములే
యేమని భోగించీని యీ దేహి
నేమపు శ్రీవేంకటేశ నీవే నాకు గతి యిఁక
పామర బుదులవంకఁ బని యే మున్నది ॥ పట్ట ॥ 336

నా ట

నిన్నడిగే నాన తీవే నే నీ పుట్టుగులకు
పన్నుకొన్న నేరమి నాపై నెట్టు గలిగె ॥ పల్లవి ॥

పూర్వపు నీవు పురాణపురుషుఁడవు గనక
పుర్విపై నీ వెఱుఁగని దొకటి లేదు
పర్విన కోటిసూర్యప్రకాశుఁడవు గనక
సర్వజ్ఞ నీవు గానని చంద మేమీ లేదు ॥ నిన్న ॥

వినుతించ నీవు వేదవేద్యుఁడవు గనక
మనసులో నీ కెక్కడ మఱపు లేదు
అనిశము నీవు సర్వవ్యాపకుఁడవు గనక
యెనయఁగ నీకు విరహిత మెందూ లేదు ॥ నిన్న ॥

పొంత నీవు పంచమహాభూతేశుఁడవు గనక
పంతాన నీవు లేని ప్రపంచము లేదు
అంతర్యామివి శ్రీవేంకటాధిపతివి గనక
చింతాకంత నీవు లేని చేష్ట లేదా లేవు ॥ నిన్న ॥ 337

నా ట

వెదకితే నీవంటి వేల్పు లెవ్వ రున్నారు
అదన నీ దాసుఁడైన యతఁడే పుణ్యుఁ డయ్యా ॥ పల్లవి ॥

యేలేది పరమపద మీశ్వరుఁడ విందరికి
మేలిమి శ్రీభూమీసమేతుఁడవు
పాలింతువు లోక మెల్ల బ్రహ్మంతవాఁడు గొడుకు
వాలాయించి నిన్నుఁ గొల్చువాఁడే ధన్యుఁ డయ్యా ॥ వెదకి ॥

పండేది పాలజలధి పంపు సేసేది చక్రము
నిండుకన్నెపైఁడికోక నీ మేనిది
వుండుదు వందరిలోన యోగమాయ నీ మహిమ
అంద నిన్ను నమ్మినవాఁ డన్నిటాఁ బూజ్యుఁ డయ్యా ॥వెదకి॥

సూరలు నీ యాజ్ఞవారు సూర్యచంద్రులు కన్నులు
బిరుదు టెక్కెములు చూపే వేదములు
వురమున నలమేల్మంగ యొప్పెను శ్రీవేంకటేశ
గరిమ నీ శరణన్న ఘనుఁడే నేర్పరయ్యా ॥వెదకి॥ 338

## నాట

చూచేవారికి ధర్మము సులభమువలె నుండు
కాచి నమ్మి చేకొంటే ఘనునిఁగాఁ జేసును ॥పల్లవి॥

అరయ శ్రీపాదతీర్థ మల్పమువలె నుండు
వరుసఁ బాపములను వక్కలించును
వొరసి నీ నామ మొక్కమాటవలె నుండును
నరకములు తరించి నంటున రక్షించును ॥చూచే॥

మహి నీ పూజ తులసీదళమాత్రమువలె నుండును
యిహపరములు దానే యియ్య నోపును
అహరహము నీ చింత ఆందోళమువలె నుండును
విహితమై నీ కృపకు వెసఁ బాత్రుఁ జేసును ॥చూచే॥

చేరి నీకు మొక్కే మొక్కులు చేష్టలువలె నుండు
ధారుణిలో భవవార్ధి దాఁటించును
వూరకే నీ కిచ్చే కానుక వొక కాసువలె నుండును
యీరీతి శ్రీవేంకటేశ యే వరమైనా నొసఁగును ॥చూచే॥ 339

60–రేకు

నాట

ఇందులో నే నెవ్వఁడనో యేమేమి నేసితినో
ముందు వెనుక లెఱఁగ మురహర కావవే ॥ పల్లవి ॥

పరదూషకునకు పరమనాస్తికునకు
కరుణ లేనివానికి గతి లేదని యందురు
పరవిఁద్రోహునకు సంశయచిత్తునకు
దురితవర్తనునకు దుర్గతియె యందురు ॥ ఇందు ॥

అతినిష్ఠూరభాషికి నన్యకాంతాలోలునకు
యితరాసూయపరున కిహమే లేదని యందురు
పతితుండైనవానికి బ్రాహ్మణనిందకునకును
తతి ననాచారికిని దైవము లేఁడని యందురు ॥ ఇందు ॥

అనృతవాదికిని అర్థచోరకునకు
ఘనహింసకునకు లోకము లేదని యందురు
విని నే నిందులకుఁగా వెఱచి నీకు శరణంటిని
వెనక వేసుకొని శ్రీవేంకటేశ యేలవే ॥ ఇందు ॥ 340

నాట

చెల్లునయ్యా యీ మాట శ్రీహరి
యెల్లవారికి నిది విన నింపౌఁ గాదో ॥ పల్లవి ॥

చేచేత నిన్ను ధ్యానము సేయు కంటెఁ బెద్ద లెల్లా
యేచి నీ గుణానుభవమే యెక్కుడందురు
పూచిన శాఖలతోడఁ బొదలు వృక్షము కంటెను
కాచి పండిన ఫలము ఘనమౌఁ గాదో ॥ చెల్లు ॥

యిన్నిటాను నీకంటేను యెంచి చూచి పెద్ద లెల్లా
చెప్పుగాని దాసులె విశేష మందురు
మిన్నక వనములలో మెఱయుఁ గోవిలకంటెను
వున్నతంబైన నాదమొప్పిదమౌఁ గాదో ॥ చెల్లు ॥

మనసారని నాముతోడి మంత్రముకంటెఁ బెద్దలెల్లా
మునుప నాచార్యుఁడే ముఖ్యమందురు
వొనరి శ్రీవేంకటేశ వుర్వి నిక్షేపముకంటె
కనిపించే యంజనమే వెగ్గలమౌఁ గాదో ॥ చెల్లు ॥ 341

ఛాయనాట

ఏల లోకులకుఁ జూపే వింద్రాదులఁ బితరుల
యీలీల నిన్నుఁ బూజించే దెక్కుడుగాఁ బోలును ॥ పల్లవి ॥

యిక్కువ గొల్లలు చేసే యింద్రయాగము మాన్పి
నిక్కి కొండకుఁ జేయించి నీవే భుజించితివి
వెక్కసమై కిరీటి గావించే శివపూజ మాన్పి
గక్కన మోఁకాలఁ బూజ గావింపించుకొంటివి ॥ ఏల ॥

మించి మీఁదుగాఁ జేసిన మునుల యజ్ఞాన్నములు
కొంచక నీవు దెప్పించుకొంటి వా సతులచేత
పొంచి దూర్వా సడిగిన భోజనము లటు మాన్పి
అంచెఁ బాండవుల బలుసాకునాఁ దృప్తైతివి ॥ ఏల ॥

సారె గోపికలిండ్ల జన్నె వట్టినది మాన్పి
నేరుపుతోఁ బాలు వెన్న నీవే యారగించితివి
ధారుణిలో వేదోక్తధర్మము నీవే నిలిపి
కారణ మింతకు శ్రీవేంకటేశ నీ వైతివి ॥ ఏల ॥ 342

మాళవిగౌళ

వెదకెద నిను నే వేదము చెప్పఁగ
హృదయములోననే యిరవు నీ కటా ॥ పల్లవి ॥

శ్రీనాథా పిలిచితిఁ బలుకఁగదే
పూని యన్నిటా నుందువట
మానితముగ నామాట వినఁగదే
వీనుల సర్వము విందువటా ॥ వెద ॥

పరమాత్మా తప్పక పొడచూపవే
తరుణవయసు మరుతండ్రివటా
పరగ మొక్కెదను పాదము చాఁచవే
సిరుల బ్రహ్మ పూజించినదే యటా ॥ వెద ॥

గోవిందా నీ గుణు తెలిఁగించవే
వేవేలు మహిమల విభుఁడవటా
శ్రీ వేంకటేశా జిగి నలమేల్మంగ
కైవసమై మముఁ గాతువటా ॥ వెద ॥ 343

మాళవిగౌళ

పరాకు సేయక నన్ను భావించి చిత్తానఁ బెట్టు
సిరివంతుఁడు దీనుని జేరిలేను రక్షించుఁ గదా ॥ పల్లవి ॥

నాకూ వీఁడే యనక నాకేమి వచ్చీ ననక
దాకొని వీనివంటి దాను లెంత లేదనకా
యీకడనే నెటువంటి హీనుఁడనైనా ఘనుఁడు
కైకొని మెట్టిన పాదుకలు సంరక్షణ సేయువలదా ॥ పరాకు ॥

నన్నుఁ దప్పులు వట్టక నాతోడ వేసరక
మన్నించఁ గారణమేమి మఱి యింకా ననకా
కన్నులకుఁజూడ బాఁతిగా నీవాఁడ నైనాను
పన్నిన జూదరిసారె పదిలముగాను దాఁచఁడా ॥పరాకు॥

నావోజ చూడక నగుఁబాట్లు సేయక
వేవేలై నానా నేరాలు విచారించకా
శ్రీవేంకటేశ నీకు సేవ సేయకుండినాను
దేవర పూజారితప్పు దేరుచఁడా మొక్కితేను ॥పరాకు॥ 344

## మాళవిగౌళ

భావింప నీ వొక్కఁడవే బహురూపాల నుండుదువు
దేవదేవ నీ మహిమ దెలియఁగ వశమా ॥పల్లవి॥

నిన్నుఁ దలఁచేవారిలో నిజరూపుతో నుండుదువు
అన్ని జంతువులలోన నంతరాత్మవై వుండుదువు
పన్ని పంచభూతములలోపల నాధారమై వుండుదువు
వున్న మూఢులలో మాయ నొనగూడి వుండుదువు ॥భావింప॥

సరుస తరువులలో చైతన్యమవై వుండుదువు
గరిమె రాక్షసులలోన కానరాక వుండుదువు
సురలందు యీశ్వరసూచనతో నుండుదువు
అరయ ముక్తులలోన ఆనందమవై వుండుదువు ॥భావింప॥

జగము లన్నిటిలోన సాక్షివై వుండుదువు
తగిలి వేదములలోన అర్థమై వుండుదు
జిగి మించ సర్వదాను శ్రీవేంకటగిరి నుండుదు
సగుణమై దాసులకు సాకారమవై వుండుదువు ॥భావింప॥ 345

61-వ రేకు

మాళవిగౌళ

నీవు చేసినపనులు నీకే చెల్లెఁ గాక
యీవల నింతేసి చేయ నెవ్వరికిఁ జెల్లదు ॥ పల్లవి ॥

దొడ్డ లేల బ్రహ్మాండము తూఁటవోఁ బొడిచితివి
సడ్డసేయ కొత్తితివి సముద్రమును
అడ్డము లే దంటాను హరువిల్లు విఱిచితివి
వొడ్డారాలే నీ కతలు వొద్దనే వా రెవ్వరు ॥ నీవు ॥

నీరు చట్టు చేసితివి నీవే నీ యాజ్ఞ మీఱి
ధారుణి చక్రవాళము దాఁటితివి
ఆరయ లోకములు మూఁ డడుగులు నేసితివి
దూరులే యివెల్లా నీ సుద్దులు చెప్పనేఁటికి ॥ నీవు ॥

విక్కన కులగిరులు నేలమట్టు చేసితివి
వక్కనఁ దెచ్చితి వింద్రుపారిజాతము
గుక్కక శ్రీ వేంకటేశ గొల్లెతలఁ గైకొంటివి
వెక్కసపు నీ వోజలు విచారించవైతివి ॥ నీవు ॥ 346

మాళవిగౌళ

నే విన్నవించే దేమి నీవే యెఱుఁగుట గాక
శ్రీవల్లభుఁడవు దయసేయవే నామీఁదను ॥ పల్లవి ॥

తన మలిన మద్దము తాఁ దోముకొనునా
కనుఁగొనేటి యద్దము గలవాఁడు దోముఁ గాక
పనివడి నా దోషములు పాపుకొన కర్తుఁడనా
వినుఁ నాలో నుండిన నీవే పాపుట గాకా ॥ నేవిన్న ॥

మహి వెఱ్ఱివాఁడు వెఱ్ఱి మాన మందు తాఁ గొనునా
వహి కెక్క మం దిచ్చేటి వైద్యుఁడు మానుపుఁ గాక
బహుచంచలుఁడను నా భక్తి నీపైఁ బెట్టేనా
మహిమచేతను నీవే మరపుట గాకా ॥ నేవిన్న ॥

ధరలోనఁ బెట్టుఁ జెట్టు తా నీరు వోసుకొనునా
బోరిఁ బెంచేవాఁడు నీరు వోసి పెంచుఁ గాక
నిరతి శ్రీవేంకటేశ నేనే నన్ను బోషించేనా
హరి నీవు వుట్టించితి నటు రక్షింతు గాకా ॥ నేవిన్న ॥ 347

సాళంగనాట

ఇన్నాళ్లు నా యహంకార మెఱుఁగని దాయె నన్ను
సన్నుతించేను నేరమి క్షమియించవే హరి ॥ పల్లవి ॥

దాసుఁడ నంటేఁ గొంత దయ దలఁతువుగాక
నీ సరివాఁడ నంటే నీవు గాచేవా
వేసరక కొలిచితే వెన మన్నింతువు గాక
వాసి వంతు లెంచుకొంటే వశ మయ్యేవా ॥ ఇన్నా ॥

నుతియించితేఁ గొంత పూనక రక్షింతువు గాక
ప్రతి ఘటించితేఁ జలపట్టవా నీవు
గతి నీవే యంటేఁ గొంత కైవస మౌదువు గాక
యితరుల వేఁడుకొంటే నియ్యకొందువా ॥ ఇన్నా ॥

మొక్కితేనుఁ గొంత నీవు మొగమోడుదువు గాక
నిక్కి గర్వాన నుండితే నీవు మెచ్చేవా
దక్కి యలమేల్మంగపతివి శ్రీవేంకటేశ్వర
చిక్కి యిట్టె మఱఁగు చొచ్చితేఁ గావ కుందువా ॥ ఇన్నా ॥ 348

సాళంగనాట

ఐనాఁ గాని నే నోపినంత నిన్నుఁ బొగడేను
వీనుల నీ సంకీర్తన వినవే నారాయణా ॥ పల్లవి ॥

ముప్పదిమూఁడుగోటులై ముంచిన సురల నోళ్లు
విప్పిన శేషుని రెండువేల జిహ్వలు
తప్పులేని యనంతవేదంబుల శబ్దములు
చొప్పుగా నిన్ను నుతించ నోపవు నే నెంతా ॥ ఐనా ॥

రమణ నష్టాదశ పురాణములలో వాక్యములు
తిమురుచుండే సనకాదిమునుల యుక్తులు
అమరిన వ్యాస వాల్మీకాది కవివుపమలు
నెమకి నిన్ను నుతించనేరవు నే నెంతా ॥ ఐనా ॥

మట్టులేని సప్తకోటిమంత్రముల యర్థములు
అట్టె యాఁబదియారు అక్షరాల గుణితాలు
నెట్టన శ్రీ వేంకటేశ నీ గుణ కథనాలు
జట్టిగా నిన్ను నుతించఁ జాలవు నే నెంతా ॥ ఐనా ॥ 349

సాళంగనాట

సాదించరాని దొక్కటే సత్యమైన మోక్షము
సోదించితే శ్రీహరిదాసులకే సులభము ॥ పల్లవి ॥

బొందితో స్వర్గమునకుఁ బొయ్యేది యరుదు గాదు
అంది యర్జునుఁ డుండఁడా అయిదేండ్లు
అందరాదు బ్రహ్మపద మదెవ్వరి కనరాదు
పొందుగా రైవతుఁడదె పోయి వుండి రాఁడా ॥ సాదిం ॥

జనులు సూర్యునొద్దకు చనరా దనఁగ రాదు
ఘనవిక్రమార్కుఁ డేఁగి కని రాఁడా
జునిఁగి మీఁదిలోకాలు చూచివచ్చే దేమి దొడ్డు
యెనలేక యయాతి యిన్నిఁ జూచి రాఁడా ॥ పాదిం ॥

విరజానది దాఁటి విష్ణుపద మంది రాను
సురలందు నరులందుఁ జూచితే నెవ్వరు లేరు
యిరవైన శ్రీ వేంకటేశుని మహిమ లివి
గరిమె నితనినే కని కొల్వవలయు ॥ పాదిం ॥ 350

సాళంగనాట

వలసినట్టు సేయు నావల్లఁ గల గుణ మిది
నలినాక్ష నీ తలఁపు నాకేమిఁ దెలియదు ॥ పల్లవి ॥

యెన్నఁగా నా పురాకృత మెఱుఁగఁ గాని యొక్కట
నిన్ను నేఁ గొలిచితి ననే గర్వ మెఱుఁగుదు
మున్ను నే నుండే స్వభావము దలఁచఁ గాని నీవు
మన్నించే యహంకారము మదిలోఁ దలఁతును ॥ వలసి ॥

నేరవి నా చేఁతలు నే నెంతైనా నెంచఁ గాని
పేరిటివాఁడ ననేటి పెద్దతిక మెంతును
మోరతోపున నా మర్మములు చెప్పుకొనఁ గాని
సారె వైష్ణవుఁడ ననే సలిగ చెప్పుదును ॥ వలసి ॥

యిమ్ముల నేఁ గొంచపడే దెవ్వరికిఁ జూపఁ గాని
నమ్మి నీ మఱుఁగు చొచ్చిన బలిమి చూపుదు
పమ్మి న న్నింతసేసిన పాపముఁ బొగడఁ గాని
నెమ్మది శ్రీవేంకటేశ నిన్నే పొగడుదును ॥ వలసి ॥ 351

62-వ ఱకు సాళంగనాట

నేర మెల్లా నాదే కాక నీకుఁ గడమ వున్నదా
సారె నమ్మితే రక్షించఁ జాలుదువు మఱి యేలుదువు గాకా ॥పల్ల

నీ వెత్తిన వెట్టి మోపునే నడవిఁ బార వేసి
వేవేలు విన్నవించినా విందువా కా దందువు గాక
కావించి నీవు చెప్పిన కర్మఫలము నీ కిచ్చి
యేవి ని న్నడిగినా నీ విత్తువు మఱి మెత్తువు గాక ॥ నేర ॥

చెలఁగి నీవు నియమించిన యానాజ్ఞ దోసి
కొలువుకు వచ్చితేఁ జేకొందువా పొ మ్మందువు గాకా
అల నీవు గల్పించిన యాశ్రమధర్మముననే
కెలన నుండిన బ్రదికింతువూ కృప నింతువు గాకా ॥ నేర ॥

నేరక నీ బంట్లను నిరాకరించి వచ్చి
కూరిమి మొక్కితేఁ గనుఁగొందువా వల దందువు గాక
కోరి పెద్దల సేవించుకొని వారిచేఁ జెప్పించి
చేరితే శ్రీవేంకటేశ చిక్కుదువు మఱి దక్కుదువు గాకా॥ నే॥352

సాళంగనాట

నీ వున్నచోటే నిత్యము నిఖిలమైనవారికి
శ్రీవల్లభ కోరి నిలిచిరి సనకాదులు ॥ పల్లవి ॥

పట్టపగలులోననే పద్నలుగురు దేవేంద్రు
లెట్టు గాఁపురము సేసే దింద్రలోకమున
తెట్టఁ దెరువుననే దిక్కులవారు చూడంగ
చుట్టుకుండు పెట్లు చంద్రసూర్యలోకములా ॥ నీవు ॥

యెంచి చూడ బ్రహ్మదేవుఁ డేండ్లు నూరిటివాండ్లు
పంచల నెట్లుండేది బ్రహ్మలోకమున
పొంచి వుండఁగోరితే నెప్పుడుఁ బాములతోఁ బొత్తు
వంచనఁ బాతళలోకవాస మేమి బాఁతి ॥ నీవు ॥

యీటువెట్టితే నితరు లిందుకంటె దిగ్గుడి
నాటుకొని యెట్లుండేది నానాలోకములా
మేటివి శ్రీవేంకటేశ మేమెల్లా నీ బంట్లము
చాటువఁగొనేటి దండ సత మైతి విపుడు ॥ నీవు ॥ 353

బౌళి

మఱియు మఱియుఁ బలుమారు నీకే శరణు
అఱిముఱి సకలాంతర్యామీ శరణు ॥ పల్లవి ॥

సరుస మూర్తిత్రయశరీరానికి శరణు
నిరుపమపంచభూతనిలయా శరణు
పురిగొన్న చతుర్దశభువనాధారా శరణు
గరిమె నింతకు మూలకారణమా శరణు ॥ మఱి ॥

పలుకఁగరాని పరబ్రహ్మమా నీకే శరణు
అలవి మీఱినట్టి కాలాత్మకా శరణు
విలసిల్లఁ బొడచూపే విశ్వరూపమా శరణు
సలలితబ్రహ్మండజనకా శరణు ॥ మఱి ॥

దినకరకోటికోటి తేజమా నీకే శరణు
సనకాదియోగీంద్ర సన్నుతా శరణు
మనికైన యలమేలుమంగ విభుఁడా శరణు
వనుఁగాచే శ్రీవేంకటనాయకా శరణు ॥ మఱి ॥ 354

బౌళి

నెట్టన నంతమాత్రాన నీ వాఁడె వాఁడు
యెట్టైనాఁ గావకపోదు యీ [1]సంబధమునను ॥పల్లవి॥

చిలుకను రామ తమ్మా పలుకు మను నొక్కఁడు
పిలుచుఁ దిమ్మా యని నీ పేరిటివాని నొక్కఁడు
వెలయ గోవిందా యని వెఱగువడు నొక్కఁడు
అలసినవేళ హరి హరి యను నొక్కఁడు ॥నెట్టన॥

సింగారానకు నొక్కఁడు చిన్ని తిరుమణి వెట్టు
వెంగొంగ నామము వెట్టు వెక్కిరింపుచు నొక్కఁడు
పంగనామముగఁ బెట్టు బహురూపగాఁడొక్కఁడు
సంగాతాలకుఁ బెట్టు వేసాల నామ మొక్కఁడు ॥నెట్టన॥

వరుగ నీ గుడిలోన సాగిలి పండు నొక్కఁడు
వరుస నూరకే తల వంచు సారె నొక్కఁడు
యిరవై శ్రీవేంకటేశ యిన్ని నీ మొక్కులుగానే
అరసి చేకొందువు నీ వంత సులభుఁడవు ॥నెట్టన॥ 355

కన్నడగౌళ

నీ మహిమ దలఁచుకొని నీవే రక్షించుట గాక
స్వామివి మామీఁద నీవు సడి వేయ నేలా ॥పల్లవి॥

నే నొక్క యణుమాత్రము నీవు మహద్రూపుఁడవు
కానీలే నీ ముందర నా కథ యేమి
పూచి చిత్రగుప్తులచే పుణ్యపాపము వ్రాయించి
ఆని లోకాల కెక్కించి ఆఱడిఁ బెట్ట నేలా ॥నీమ॥

1. తే. పా. – సమంధము

నేర నేఁ బరతంత్రుఁడ నీవు స్వతంత్రుఁడవు
యీరీతివాఁడ నను నెంచ నేది
సారెకు రవిచంద్రులసాక్షిగా మా కిటు లెట్టి
కోరి పనులు సేయించి గొరబు సేయ నేలా ॥ నీమ ॥

యెందు నే లక్ష్యము గాను యిన్ని నీవు లక్ష్యము
పొందుగా ని న్నెంచే చోట భువి నే నెంతా
విందుగ నలమేల్మంగవిభుఁడ శ్రీవేంకటేశ
కందువ నా యాత్మ వింత గరిసించ నేలా ॥ నీమ ॥ 356

కన్నడగౌళ

నిన్ను నమ్మి విశ్వాసము నీపై నిలుపుకొని
వున్నవాఁడ నిఁక వేరే వుపాయ మేమిటికి ॥ పల్లవి ॥

గతియై రక్షింతువో కాక రక్షించవో యని
మతిలోని సంశయము మఱి విడిచి
యితరులచే ముందర నిఁక నెట్టౌదునో యని
వెతతోడఁ దలఁచేటి వెఱ పెల్లా విడిచి ॥ నిన్ను ॥

తిరమైన నీ మహిమ తెలిసేవాఁడ ననే
గరువముతోడి వుద్యోగము విడిచి
వెరవున నీ రూపము వెదకి కాన లే ననే
గరిమ వలపు నా స్తికత్వమును విడిచి ॥ నిన్ను ॥

ధ్రువమైన చేఁతలకు తోడు దెచ్చు కొనే ననే
అవల నన్యుల మీఁది యాస విడిచి
వివరించి యలమేల్మంగవిభుఁడ శ్రీవేంకటేశ
తవిలి నా పుణ్యమంతయు నీకు విడిచి ॥ నిన్ను ॥ 357

33-వ రేకు దీపకం

చెల్లఁబో యేమి చెప్పేది జీవుని యజ్ఞానము
తెల్లమైన పను లెల్లా దెలిసీఁ దెలియఁడు ॥ పల్లవి ॥

అప్పిచ్చి వడ్డిలాభాన కా దినము లెంచుఁ గాని
కప్పి సరివచ్చే గతకాల మెంచఁడు
యెప్పుడు నింతులఁ గూడి యింపులే తలఁచుఁ గాని
చిప్పిలి దేహము సమసేది దలఁచఁడు ॥ చెల్లఁ ॥

పంతముతో వేఁటలాడి ప్రతాపమే చూచుఁ గాని
బంతినే చుట్టుకొనే పాపము చూడఁడు
వింతవారి సొమ్ము వేడుక వూహించుఁ గాని
వంతలఁ దిరుగ దిద్దవలయు టూహించఁడు ॥ చెల్లఁ ॥

అన్నిటాఁ గర్త ననే యహంకార మెఱుఁగు గాని
తన్నుఁ బ్రేరించే దైవము తా నెఱుఁగఁడు
యెన్నఁగ శ్రీవేంకటేశ యివి యెల్లా నీమాయలే
మన్నించి బుద్ధి యొసఁగి మనుప నీ భారము. ॥ చెల్లఁ ॥ 358

రామక్రియ

కంబములో వెడలితివి కరిరాజుఁ గాచితివి
పంచి యిన్నిటా నీ కిది పవియవే శ్రీహరీ ॥ పల్లవి ॥

యెవ్వఁడూ మొఱవెట్టునో యిట్టె రక్షించే ననుచు
యెవ్వఁడూ ననుఁబేర్కొనునో యింతటాఁ బలికేననుచు
యెవ్వఁడూ మదిఁ దలఁచునో యిక్కడఁ బొడచూపే ననుచు
వువ్విళ్లూరఁ గాచుకొని వుందువటే శ్రీహరీ ॥ కంబము ॥

ఆపన్నుఁడు శరణంటే నడ్డము వచ్చే ననుచు
యేపొద్దు ధ్యానించువానికి యెదుట నుండే ననుచు
పైపైఁ బూజించేవానికి పాదములు చాఁచే ననుచు
వోపి యెప్పుడు గాచుకొని వుందు వటే శ్రీహరీ ॥కంబము॥

అడిగి వొగడేవానికి నప్పుడే నొసఁగే ననుచు
చిడిముడి నీ దాసునికి చెప్పినట్టు సేసే ననుచు
బడినే శ్రీవేంకటేశ భక్తి సేసే వానికిని
వుడివోక కాచుకొని వుందు వటే శ్రీహరీ ॥కంబము॥ 359

## రామక్రియ

ఇది తుద మొద లని యెఱుఁగ రెవ్వరును
యెదుట నీ మహిమ యెంతని తలఁతు ॥ పల్లవి ॥

తరణిచంద్రుల రథంబుల వెంటను
గరిమలఁ దిరిగీ కాలమూ
పురవడిఁ బ్రాణుల నూర్పులవెంబడి
నరుదుగ మెఱసీ నాయుష్యములు ॥ ఇది ॥

నెలకొని యెండల నీడల దండనె
తెలుపుచుఁ బొదలే దినములు
వెలయఁగఁ జీకటి వెన్నెలమాటున
మలసీ సారెకు మాసములు ॥ ఇది ॥

వానలశీతున వాయుమార్గమున
యీనుచు నున్నవి యేండ్లు
తానక మైనది తలఁపఁగ నీయందు
శ్రీనిధి చూడవే శ్రీవేంకటేశ ॥ ఇది ॥ 360

1. బెంబడి.

దేసాళం

నీవు లోకోన్నతుఁడవు నిన్నెఱుఁగరా యిందరు
వేవేలు నేఁ గెలసిన వెలితా నీకు ॥ పల్లవి ॥

గుట్టునఁ బుట్టుతా బొడ్డు గోయించుకొన్నవాఁడ
యిట్టె జారుఁడవంటే యెగ్గా నీకు
బట్టబయలు సంసారభ్రమ వట్టి
వొట్టి నాటకుఁడ వంటే వొచ్చెమా నీకు ॥ నీవు ॥

అంది యధరపానాన అన్ను వట్టినట్టివాఁడ
చెందిన కపటి వంటే సిగ్గా నీకు
ముందే మాయాశక్తిశవమునఁ బొరలేవాఁడ
విందఁ బడ్డవాఁడ వంటే నేరమా నీకు ॥ నీవు ॥

పలుకుల ప్రల్లదవు బహుభాషివాఁడను
యిల వెన్నదొంగ వంటే హీనమా నీకు
అలరి శ్రీవేంకటేశ అన్నిటా నీ దాసుఁడను
బలుదైత్య హంత వంటే భారమా నీకు ॥ నీవు ॥౹౹361॥

వరాళి

వేవేలు తప్పులు గల్లా వెనక వేసుకొనుమీ
నీవాఁడ నైనందులకు నీవే దయఁ జూడుమీ ॥ పల్లవి ॥

మగనికి నేప్రొద్దుఁ బ్రేమపుటాల నైనట్లు
పగటున నేలికెకు బంట నైనట్టు
నిగిడి యట్టే తండ్రికి నిజపుత్రుఁడ నైనట్టు
తగులాయ మైతిఁ జుమ్మీ దైవమా నీకు ॥ వేవేలు ॥

అన్నిటా భూమేలేవాని కరిగాఁప నైనట్టు
వున్నతి గురునికి శిష్యుఁడ నైనట్టు
కొన్న యజమానునికి కోరి దాసి నైనట్టు
పన్నిన లంకెనేఁ జుమ్మీ పరమాత్మ నీకు ॥ వేవేలు ॥

పెంచుకొన్నవానికి పెంపుడుఁగుఱ్ఱ నైనట్టు
చంచుల దేవతకుఁ బూజరి నైనట్టు
యెంచఁగ శ్రీవేంకటేశ యెందుఁ జూచినా నేను
అంచితానుబంది సుమ్మీ ఆదిమూర్తి నీకు ॥ వేవేలు ॥ 362

భైరవి

నీకే పెలవని నెపమువేయుట యింతే
కైకొని కాచే నీవుపకారమే దక్కినది ॥ పల్లవి ॥

వొట్టి నీ కొఱకుఁగా వుపవాసా లుండేనంటే
అట్టె నీకు లాభము అం దేమున్నది
జట్టిగా నిన్నుఁ గూరిచి సన్న్యాసి నయ్యే నంటే
చుట్టుకొని నీకు గల్గే సుఖమం దేమున్నది ॥ నీకే ॥

కదు నీ పాదతీర్థపు గంగలో నానే నంటే
అదరిన తనివి నీ కం దేమున్నది
అడవిలో ఘోరతప మంది నీకుఁ జేసే నంటే
ఆడియాలమైన ఫల మందు నీ కేమున్నది ॥ నీకే ॥

నిన్నుఁ గనుఁగొన్నదాఁకానే గద్దము పెంచే నంటే
అన్నిటా నీకుఁ గూడేది అందేమున్నది
వున్నతి శ్రీవేంకటేశ వూరకే నీ వాఁడ నైతి
యెన్న నీకుఁ గాక యిఁక నం దేమున్నది ॥ నీకే ॥ 363

64—వ రేకు పాడి

ఏకాలము నామనే యెఱిఁగిన దాసులకు
వాకొనీ శ్రీహరిభక్తి దారణ గలిగితేను ॥ పల్లవి ॥

వుడివాదేకాలము వొక్క తతి రావద్దు
చెడని శ్రీహరిభక్తి చెట్టుకట్టితే
తొడుకు మేయఁగరాదు తూర్పెత్తితేఁ బొల్లు వోదు
బడినే శ్రీహరిభక్తిపంట పండితేను ॥ ఏకాల ॥

వలువ దీసితేఁ బోదు వాడుకొంటే పెత్తి గాదు
కొలచి శ్రీహరిభక్తి కుప్ప చేసితే
యెలుకకు దినరాదు యెన్నాళ్ళున్నాఁ జివుకదు
తలఁచి హరిభక్తిచిత్తపుగాదెఁ బెట్టితే ॥ ఏకాల ॥

కఱవుకు లోఁ గాదు సుంకరవానికి నబ్బదు
యెఱుకతో హరిభక్తి యిల్లు నిండితే
నెఱవై శ్రీవేంకటేశ నీకృపగలవారికి
గుఱిగాఁగ హరిభక్తి కూడపెట్టుకొంటేను ॥ ఏకాల ॥ 364

కాంబోది

ఏమిసేసే దీఁకను యెట్టు నిన్నుఁ దలఁచేది
నీమతకమే కాఁబోలు నీరజనాభ ॥ పల్లవి ॥

ఉఱక మనుజులకు నొక్కొక్కవేళ గుణము
మఱపుఁ దెలివి నేను మరులు గాదు
మఱియు నెంచి చూచితే మనసు నొక్కొక్కవేళ
గుఱి గడవఁగఁ బారు గుణ్ణముఁ గాదుఁ ॥ ఏమి ॥

పన్నుక వొక్కొక్కవేళ పరులపై మచ్చరము
తన్నుఁ దానే వచ్చి పట్టు దయ్యముఁ గాదు
తిన్ననై బత్తిము గొని దీపన మొక్కొక్కవేళ
వన్నెకెక్కిన యప్పులవాఁడుఁ దాఁ గాఁడు ॥ ఏమి ॥

మఁదుకొను మోహము మొనసి యొక్కొక్కవేళ
పొంచి ముందు వెనకల మంచుఁ గాదు
యెంచఁగ శ్రీవేంకటేశ యిందరికి దిక్కు నీవే
నించితి నీ కృప అది నీ కడ్డము గాదు ॥ ఏమి ॥ 365

బౌళిరామక్రియ

అనాథుల రక్షించేది అన్నిటాఁ బుణ్యము గాదా
పెనఁగి నూతికట్ట బిడ్డఁ బట్టవలదా ॥ పల్లవి ॥

నావలె మత్తుఁడవా నానా భోగలోలుఁడవా
కావించి బుద్ధి యెఱుఁగనివాఁడవా
భావించ నే జీవుండను ప్రకృతి యిద్దైతేనేమి
దేవుఁడవు నాలోనుండి తెలుపఁగ వలదా ॥ అనాథు ॥

చంచలచిత్తుఁడవా సంసారబద్ధుఁడవా
పొంచి నావలెనే నీ వకించనుఁడవా
ముంచి తెరువెఱుఁగవి మూఢుఁడ నైతి నేమి
యెంచి సంగడీఁడవు యెచ్చరించవలదా ॥ అనాథు ॥

యేమతేటివాఁడవా హీనగుణమువాఁడవా
పామరపు సేఁతల బాగువాఁడవా
నే మానిసి నైతే నేమి నీవు శ్రీవేంకటేశ్వర
దోమటిచుట్టమవు పొందుగాఁ గావ వలదా ॥ అనాథు ॥ 366

శ్రీరాగం

నీవే వచ్చి ప్రత్యక్షమై నిలుతువు గాక మాకు
భావించి నిన్ను చూపించి పట్ట నెట్టు వచ్చును ॥ పల్లవి ॥

పాలజలనిధిలోన పండేది నీ కొకచోటు
వోలి జీవులలో నెల్లా వుండేది నీ కొకచోటు
తేలగిల సూర్యునిలో తిమ్మట నీ కొకచోటు
తాలిమి ని న్నెందని వెదకఁ గల మీఁకను ॥ నీవే ॥

అనలునిలోపల నారగించే దొకచోటు
గొనకొని వైకుంఠానఁ గొలువు-దే దొక చోటు
పొనుఁగక దాసులిండ్లఁ బూజఁగొనే దొకచోటు
ఘనుఁడ నిన్ను సోదించి కన నెట్టు వచ్చును ॥ నీవే ॥

రతిఁ దులసివనాన రచ్చ సేసే దొకచోటు
కతలుగా లక్ష్మితోడ కాఁపురము లొకచోటు
తతి శ్రీవేంకటాద్రిపైఁ దగఁ గాచా దొకచోటు
యితవుగా నీ చొప్పు లెత్తఁగ మా తరమా ॥ నీవే ॥ 367

శ్రీరాగం

వామన నృసింహ వాసుదేవ హరి
నీ మహిమఁ గదా నిర్మలు లైరి ॥ పల్లవి ॥

సనకసనందన సనత్కుమారులు
సనత్సుజాతాదిసంయములు
వినయముతో ధ్రువవిభీషణాదులు
నినుఁ గొలిచి కదా నిర్మలు లైరి ॥ వామన ॥

నారదశుక శౌనకహనుమంతులు
పారాశర్య ప్రముఖులును
ధారుణి రుక్మాంగద ప్రహ్లాదులు
నీ దాసుఁ గదా నిర్మలులైరి ॥ వామన ॥

కరిపుండరీక గాంగేయవసిష్ఠు
లరిది నంబరీషార్జునులు
యిరవుగ శ్రీవేంకటేశ నీ పాదములు
నిరతిఁ గని కదా నిర్మలులైరి ॥ వామన ॥ 368

రామక్రియ

వెఱవకుఁడీ యిందుకుఁగా విశ్వహితుఁడ నేను
అఱిముఱి నన్ను నమ్మట మేలు హరిదాసుఁడ నేఁ గాన ॥ పల్ల

పరమపదనాథునే భావించి తపము సేసే
వారలలోకము నే నడుగ వో సురలాల
ధరలో లక్ష్మీపతిదాసుఁడ నే నైతిఁ గాని
సిరులకై మిము వేసరించ చింతించకుఁడీ మీరు ॥ వెఱవ ॥

పరగ చక్రాయుధుని బంట నే నై తపము సేసే
వారలఁ బీడించఁ గాదు వో సురలాల
గరుడవాహనుని కడు నుతియించేఁ గాని
తరలి భీతిల్లి యమృతము దాఁచుకోకుఁడీ మీరు ॥ వెఱవ ॥

అమకొని యజ్ఞేశ్వరుఁ డని నేఁ బూజించేఁ గాని
మీమీ భాగము లడుగుట లేదు సుమీ సురలార
యేమఱక శ్రీవేంకటేశుని శరణము చొచ్చితి
కామించినట్లనే నన్ను కరుణించుఁడీ మీరు ॥ వెఱవ ॥ 369

65-వ రేకు

శంకరాభరణం

నానాపుపాయముల నన్నుఁ గాచేవి పాడి
దీన రక్షకుఁడ నాకు దిక్కై నిలువవే ॥ పల్లవి ॥

శరణు చొచ్చినవాఁడు సర్వాపరాధి యైనాను
పరగఁ దప్పులు మఱి పట్టఁ దగదు
సరవిఁ బాఁతవాఁ డెంత సలిగలఁ బొరలినా
అరసి యందుకుఁగా నలుగఁగఁ దగదు ॥ నానా ॥

పంచ చేరి వున్నవాఁడు పనికిరాకుండినాను
వంచనతో వాని విడువఁగఁ దగదు
కొంచెపడి మొక్కేవాఁడు గుణహీనుఁ డైనాను
అంచెల మొగమాడక అదలింపఁ దగదు ॥ నానా ॥

మన్నన బంటైనవాఁడు మందెమేళాన నుండినా
పన్ని మనసున యెగ్గుపట్టఁ దగదు
యిన్ని విధములవాఁడ విటు నే శ్రీవేంకటేశ
నన్నుఁ గాచుట గాని మిన్నక దూరఁ దగదు ॥ నానా ॥ 370

గుండక్రియ

పోలఁ జెప్ప నేమున్నది పుణ్యమువాఁడవు నీవు
యేలే నంటేఁ గానిమ్మని యియ్యకొంట గాక ॥ పల్లవి ॥

బట్టబయ లున్నాఁడ యేపని నేసి వచ్చితి
అట్టే పరమపద మడుగ నో రేది
నెట్టన నీ వాసఁగితే నీ పంగెనవాఁడనై
దిట్ట కూళతనమునఁ దీసుకొంట గాక ॥ పోల ॥

వొడలు మోచు కున్నాఁడ వొక్కనాఁడుఁ దడవను
బడిలి కొలువు సేయఁ బ్రాప్తి నా కేది
చిడిముడితో నీ చెరు గొందినాఁడ నై
బుడిబుడి నటు విట్టు పొలయుట గాకా ॥పోల॥

యిలపైఁ బుట్టుచున్నాఁడ యెప్పుఁడను నీకు నేను
తలఁచి నిన్నుఁ గొసర తగవు నా కేది
అలమేలుమంగపతివైన శ్రీవేంకటేశ్వర
చెలఁగి నీ వాఁడ నని చెప్పుకొంట గాకా ॥పోల॥ 371

సామంతం

ఇన్నిటికి మూలము యిందిరానాయక నీవే
పన్నల నే నెటువలె సాదింతు నయ్యా ॥పల్లవి॥

యెందును బలవంతము యింతుల చుట్టరికము
అందువశంటే వాలాయ మాహారవాంఛ
అందిన పిసిఁడితన మారెంటికంటె విష్టతి
కందువ నే నెవ్వరివిఁ గాద నీ తొత్తునయ్యా ॥ఇన్ని॥

పీతవి సమ్మంధము వెస దేహానకు నాకు
జడి కూడిన సంగాత మహంకారము
తోడిలంకె యెపుడును దురభిమానములు
వాడికేయ నెవ్వరి నీవల కందు నయ్యా ॥ఇన్ని॥

[illegible]క్కలి నేస్తముతొల్లె మించులబంగారము
[illegible]క్కముగా ననుబంధి నిర్దయత్వము
వొక్కటై కనుఁగొనుచు వున్నాఁడవు నాలో నీవే
యిక్కడ శ్రీవేంకటేశ యెవ్వరి రోతు నయ్యా ॥ఇన్ని॥ 372

నారాయణగౌళ

అటువలెనే వుండవలదా హరిపై భక్తియును
పటువై భాగవతుల భాగ్యఫలము గానా ॥ పల్లవి ॥

పడిపోయిన యర్థము పక్కనఁ గనినపుడు
వడిఁ బ్రాయము మగుడఁగఁ దావచ్చినయపుడు
బిడిసిన కార్యము పొందై చేకూరినయపుడు
అడరిన సంతస మింతంతసవచ్చునే మతికి ॥ అటు ॥

అట్టే దేశాంతరగతుఁడగు సుతుఁ గని నపుడు
నెట్టనఁ బొయ్యే ప్రాణము నిలిచినయపుడు
దట్టమై మఱచిన పద్యము దలఁపయిన యపుడు
వొట్టిన సంతస మెంతని వొనగూడును మతికి ॥ అటు ॥

అలిగిన యేలికె తనుఁగ గడు నాదరించినపుడు
చెలఁగుచు దూరపు కాంతను చేరినయపుడు
బలు శ్రీవేంకటగిరిపతి ప్రత్యక్ష మైనపుడు
నెలకొని సంతస మెంతని నిండుకుండు మతికి ॥ అటు ॥ 373

రామక్రియ

తన పాటెంచు కోఁడు దైవమా యీ యాతుమ గాచి
ఘనవివేకంబొసఁగి కాణాచిగా నేలఁ గదే ॥ పల్లవి ॥

బలుకాంక్షలు ముందల పట్టి తియ్యఁగా దుఃఖించఁడు
తొలఁగ క్రోధము రొమ్ముఁ దొక్కఁగా దుఃఖించఁడు
బలిమితో లోభము తన్ను బాధించఁగా దుఃఖించఁడు
వలవంత దేహి చన్నవారికి దుఃఖించును ॥ తనపా ॥

తను నీషణత్రయము దండించఁగా దుఃఖించఁడు
మన నేడకైనాఁ బోయి మరుగఁగా దుఃఖించఁడు
ఘనమోహాంధకారము కలఁచఁగా దుఃఖించఁడు
మును చన్నవారికిఁగా మొనసి దుఃఖించును ॥ తనపా ॥

పట్టి జవ్వనమదము పఱచఁగా దుఃఖించఁడు
అట్టే తాను జన్మించినయందుకు దుఃఖించఁడు
నెట్టన శ్రీవేంకటేశ నీ బంటుఁగాఁ జేసుకొని
గట్టిగా దుఃఖ ముడిపితే కాచుకొని సుఖించును ॥ తనపా ॥ 374

## శ్రీరాగం

ఎవ్వరివంకా నే మున్నది
నవ్వుచు నీశ్వర నను( గావఁ గదే ॥ పల్లవి ॥

ప్రతిబంధములకుఁ బంత మిచ్చితివి
రతి నా తెరు వీఁక రాకు మని
గతిమాలి మాయకు కడు వీఁ పొగ్గితి
మతి నను నేఁపక మన్నించు మనుచు ॥ ఎవ్వరి ॥

చెప్పితిఁ క్రియములా చిత్రగుప్తునకు
తప్పక కవెలలు దాచు మని
ముప్పిరి మొక్కితి మునుపనే మనసుకు
యెప్పుడుఁ గదలకు నేగకు మనుచు ॥ ఎవ్వరి ॥

వూరడించితిని వొడఁబరచి నిద్రను
సారె నేమరించకు మనుచు
యీరీతి శ్రీవేంకటేశ యలసితివి
చేరి నన్నుఁ గృప సేయఁగదే ॥ ఎవ్వరి ॥ 375

66-వరేకు బౌళి

ఆటవానికివలెఁ దో డయ్యీఁ బ్రకృతి
గాటపు జీవుని కెంత కైవసమో ప్రకృతి ॥ పల్లవి ॥

చాటి చదివినవెల్లా సారెఁ దలంపించి యిచ్చు
పాటించి యక్షిణి [1]విద్య ప్రకృతి
తేటగాఁ దొల్లిఁటి జన్మము దెచ్చి యీ జన్మాన నిచ్చు
చీటికి మాటికి యిచ్చిన దిచ్చుఁ బ్రకృతి ॥ ఆట ॥

వొక్కచో నుండినవాని నొక్కచోఁ బొడచూపించును
పక్కన పాసికవిద్య ప్రకృతి
దుక్కినేలఁ జల్లిన విత్తులు కొటారు కెక్కించు
వొక్కటే యనేకముగా నొనరించుఁ బ్రకృతి ॥ ఆట ॥

మనసులోఁ దలఁచితే మర్మములు గరఁగించు
పనివడి యింద్రజాలమై ప్రకృతి ప్రకృతి
యెనలేని శ్రీవేంకటేశ యీ జీవులకు
పనిగొంటివి సంసారఫలము యీ ప్రకృతి ॥ ఆట ॥ 376

బౌళి

అప్పుడుగాని తలఁపు అలవాటై వుండదు
వుప్పతిల్లు తత్త్వజ్ఞానికి వూహింపుచు నుండఁగవలెను ॥పల్లవి॥

సాలీని మతి పదుగు చరిసేనే యందే యుండు
గాలపు బెండుపై వేఁటకాని కుందును
వాలాయించి దృష్టి వింటివానికి గుటిపై నుండు
యీ లీల తత్త్వజ్ఞానికి యెచ్చరికై యుండవలెను ॥అప్పుడు॥

---

1 తే. పా. –విద్యె

దున్నేవానికి మనసు తొలుతఁ జాలుపై నుండు
పన్ని జూజరికి నాటపై నుండును
సన్నలఁ గోమటిచూపు సరకులపై నుండు
యెన్నఁగాఁ దత్త్వజ్ఞానికి యెచ్చరికై యుండవలెను ॥అప్పుడు

భూమిలో దొంగకు చింత పొద్దు ప్రేనే వుండు
కాముకుని తలపోఁత కాంతపై నుండు
ఆముకొని శ్రీవేంకటేశుఁ డంతరాత్మయై యుండును
సాముగా తత్త్వజ్ఞానికి సాధింపుచు నుండవలెను ॥అప్పుడు॥377

బౌళి

ఇటువంటివారల నెట్టు బోధించఁగ వచ్చు
కుటిలపు బుద్ధులచే కుందుదురు తాము ॥పల్లవి॥

పాపపుణ్యకర్మదేహి పసిరికాయపురువు
కూపములోనికప్ప దుర్గుణబద్ధుఁడు
దీపము వేఁటమృగము తెగని యాసోదకాఁడు
దూపము కాకిభక్తి యెందును లేని వాఁడు ॥ ఇటు ॥

మతిచంచలపువాఁడు మద్దెలలోని యెలుక
ప్రతియై కోరెడువాఁడు వలలో మీను
కుతిలపు టహంకారి గుండెమీఁది చింబోతు
అతికాముకుఁడు జిగు రంటుకొన్న పికిలి ॥ ఇటు ॥

దేవతాంతరపరుఁడు తేనెలోఁ బడిన యీఁగ
భావించి కావనివాఁడు బెసి కొక్కెర
శ్రీవేంకటాధీశ్వరు సేవించక మోక్షనకుఁ
బోవల ననేటివాఁడు బూసుగుపై చిలుకా ॥ఇటు॥ 378

లలిత

విచారపరులాల వివేకులాల
  వచరించి తెలిసి యాపగిది నడవుఁడీ ॥ పల్లవి ॥

చేసినపుణ్యమువల్ల చెలఁగి దేవతలైరి
  ఆసరిఁ బాపమువల్ల నసురలైరి
  దాసరితనమువల్లఁ దగ నారదాదులైరి
  వాసి నిందెవ్వ రెక్కుడో వడి నెంచు కొనుఁడీ ॥ విచార ॥

ఘనరాజసగుణాన కలుగు నిహలోకము
  అనిశముఁ దామసాన నధోగతి
  మొనసి సాత్త్వికమున మోక్షము సిద్ధించు
  ననుపమ పదమేదో అది యెంచుకొనుఁడీ ॥ విచార ॥

పరగ దేహమూలము ప్రాకృతమయిన మాయ
  అరాసి యాత్మ నీడేర్చు నలమేల్మంగ
  సిరుల నంతర్యామి శ్రీవేంకటేశ్వరుఁడు
  సరి నిందు మీ బ్రదుకుజాడ యెంచుకొనుఁడీ ॥ విచార ॥ 379

గుజ్జరి

దైవము చేసిన సేఁత తప్పించ రాదు
  కావలసిన పనులు కాక మానవు ॥ పల్లవి ॥

పొంకము గానివానికి బుద్ధు లెన్ని నేరిపినా
  వంకర కొంకరే కాని వశము గాఁడు
  సంతుఁ బూస దెచ్చి యెంతసానఁబట్టి తోమినాను
  సుంకించి ముత్యముతోడి సూటికి రాదు ॥ దైవము ॥

యెలమితోఁ గురూపి నెంత సింగారించినాను
అలయికలే కాని అందము గాదు
మలసి యిత్తడి దెచ్చి మాడలుగాఁ జేసితేను
కల సహజమే కాని కనకము గాదు ॥దైవము॥

యిరవుగా [1]నిగ్గడికి నెంత పెండ్లి సేసినాను
పొరపొచ్చెమె కాని పొందఁగ రాదు
సరుగ శ్రీవేంకటేశ్వరు దాసుఁ డైతేఁ గాని
సరి నేమిటా జ్ఞానము సమకొనరాదు ॥దైవము॥ 380

దేసాక్షి

నీ యుపకారమే మాకు నిలిచే దింతే కాక
యేయెడా నీ యుదారత్వ మేమని నుతింతును ॥పల్లవి॥

నీ కరుణ నాకే పనికివచ్చుఁ గాక మఱి
యీకడ నా భక్తి నీకు నెందు కెక్కును
కైకొని నాకు నీ రక్షకత్వము ఫలించుఁ గాక
నీకు నా సేవల వంక నిండే దేమి ॥నీయుప॥

నీవు నన్ను వెదకి మన్నించేదే యెక్కుప గాక
భావించి నేఁ దలఁచే లాభము నీకేమి
దేవ నీవు చన విచ్చేదే నాకు గుఱి గాక
పూవులనేఁ బూజించఁగ పొందేది నీ కేమీ ॥నీయుప॥

యిట్టే నీవు నాకు వర మిచ్చేదే ఘనత గాక
నెట్టన నేఁ గొలువఁగ నీ కయ్యే దెంతా
గుట్టున శ్రీవేంకటేశ కోరి నీకు శరణంటి
వట్టిన వినయమే కాక వచ్చేది నీ కేమీ ॥నీయుప॥ 381

1. తె. పా. — నెగ్గడికి

67—వ రేకు గుజ్జరి

అంతరంగములో నున్న హరియే గతి గాక
చింతించి మొక్కితేఁ దానే చేకొని రక్షించును ॥ పల్లవి ॥

పుట్టించిన కర్మమే పోషించకుండు నట
బెట్టుగా మనసే మరపించు నట
పట్టయిన దేహమే బతిమాలింపించు నట
చుట్టము లెవ్వరు యెంచి చూచినఁ బ్రాణికిని ॥ అంత ॥

పక్కన విత్తినభూమి పంట వండకుండు నట
యెక్కడా మాయే భ్రమయింపించు నట
అక్కరతోఁ జేసిన పుణ్యమే కట్టివేసు నట
దిక్కుదెస యెవ్వరు యీ దేహిఁ గరుణించను ॥ అంత ॥

ఆసలఁ బెట్టే పాయమే ఆటమట మౌనట
చేసే సంసార మజ్ఞానిఁ జేయు నట
వేసారక యింతకూ శ్రీవేంకటేశుఁ దేలికట
మోసపుచ్చే వారెవ్వరు ముదమే జీవునికి ॥ అంత ॥ 382

శుద్ధవసంతం

ఓడలు బండ్ల వచ్చు నొగి బండ్లోడ లెక్కు
యేడా నహంకార మేల యెఱిఁగినవారికి ॥ పల్లవి ॥

సులువునఁ గొన్నాళ్లకు నరులే సుర లౌదురు
అల సురలే నరులౌదురు మీఁద
జలమయమై యుండు జగమెల్లా నొకవేళ
జలమందే భూమి పుట్టి జగము గాన్పించు ॥ ఓడలు ॥

యీరీతి నొకానొకప్పు డేనుగు దోమయై పుట్టు
అరయఁగా దోమ యేనుగై పుట్టును
చేరి కాలగతులను చీఁకటి వెన్నెల నొత్తు
పేరి వెన్నెల చీఁకటిఁ బెరఁబాయఁజేసును ॥ఓడలు॥

పరగ భాగ్యవశాన బంట్లే దొర లౌదురు
అరుదుగ దొరలే బంట్లౌదురు మీఁద
యిరవై శ్రీవేంకటేశుఁ డేలికని కొల్చితేమ
పరము నిహము నొక్కపగిది కలుగును ॥ఓడలు॥ 383

నాట

అలసితిని పుణ్యపాపముల అకలిఁబడి నేను
గెలిచితిని నిన్నుఁ గొలిచి యింకఁ గీర్తింపుచు నిర్మలుఁడ నైతిని

యింక నేను యీ పదునాలుగు లోకములు చొచ్చి
యెన్నాళ్లు దప్పించుకొనువాఁడ
యింక నేను నేఁ జేసిన దానంబులు చూపి
యెందాఁకాఁ బెనఁగెడువాఁడ
యింక నేను నా పుత్రమిత్రుల నడుమ
నెట్టు దాఁగఁ గలవాఁడ
యింక నేను యిల దివ్యతీర్థముల వెంటవెంట
నెక్కడని పారేడఁ గలవాఁడ ॥అలసితి॥

యింక నేను నానాదేవతల మఱుఁగునను
యేది గొలది దొబ్బఁ గలవాఁడ
యింక నేను బహుజంతురూపములు గైకొని
యేపగిదిని దొంకఁగలవాఁడ

యింక నేను మంత్రములు జపించి
యేరీతి మాయల గెలిచేటివాఁడ
యింక నేను సంసారము చూపి
యేమని నమ్మించఁ గలవాఁడ ॥ అలసితి ॥

యింక నేను నీ దాసుఁడనై ఇటువలె నుండఁ గలవాఁడ
యింక నేను నీవే గతి యని యిహముఁ బరముఁ జేకొనువాఁడ
యింక నేను అలమేలుమంగకు యీశ్వరుఁడవైన శ్రీవేంకటేశా
యింక నేను ఆచార్యననుమతి హృదయము లోపలఁ దలఁచువాఁడ ॥384

బౌళి

పురుషోత్తమా అన్నిటిలో పూసలలో దారమవూ
వెరవెఱఁగి ని న్నెప్పుడును సేవించఁగవలెఁ గాని ॥ పల్లవి ॥

కదలును గాలి నీవు కదలించితే
పొదలును సస్యములు నీవు పొదలించితే
వెదకితే కీలు నీవే విశ్వంబునకు
పదిలముగా విను వెదకి పట్టఁగవలెఁ గాని ॥ పురు ॥

కాలముఁ గర్మములో నీవు కానరాక వుండి
నేలయు మిన్నును నీవే పాలింపుచున్నాఁడవూ
నీ లీలలైన బొమ్మలాట లివి నీచేత నాడీని
కోలుముందుగా నీ సాకారము కోరి చూడవలెఁ గాని ॥ పురు ॥

యిత్తువు వరములు నీవే యిటు శ్రీవేంకటగిరిని
మొత్తమై యలమేల్మంగతో ముద మలరఁగాను
బత్తితో నిను( గొలిచినవారికి పరపవేదివి నీవే
కొత్తలుగా నిన్నే నమ్మి కొలిచి బ్రదుకవలెఁ గాని ॥ పురు ॥385

సౌరాష్ట్రం

మానరాదు నేఁ దప్పులు మఱి యెన్ని చేసినాను
కానిమ్మని నీకు నిట్టే కరుణించవలెను ॥ పల్లవి ॥

వేడుకైన నీ దేవుల విన్నపము విని కాని
యీడులేని నీ బిరుదు లెంచి కాని
పాడికొని నామముల ప్రభావాన నైనఁ గాని
యేడనైనా నీ దాసుఁడ నెంచి కావవలెను ॥ మాన ॥

నమ్మి నిన్నుఁ గొల్చిన నా గురునిఁ జూచి కాని
కమ్మికొని నాదైన్యము కనైనఁ గాని
వుమ్మడి నీకుఁ గలుగు నుదారత్వమునఁ గాని
పమ్మి నన్ను రక్షించి బ్రదికించవలెను ॥ మాన ॥

సరి నాలోపల నున్న సమ్మంధమునఁ గాని
నిరతి నేలికలైన నెపానఁ గాని
పరగ నలమేల్మంగపతి శ్రీవేంకటేశ
హరి నాకుఁ బ్రత్యక్షమై ఆదరించవలెను ॥ మాన ॥ 386

భూపాళం

ఏమి సేయుదును నా యుద్యోగమెంతో నా యాపోదము
కామింతుఁ గాని యిందులో నొకటిఁ గలుగదు వృధా మనోరాజ్యము

ఆకరుషించఁ దలంతును అప్సరోగణములను
కైకొని దేవతాసమితినిఁ గనుఁగొనఁ దలఁతును
యేకముగా బ్రహ్మాదిలోకము లేలఁ దలఁతును
దాకొని నిద్రింతు నంతలోన హరిఁ దలఁచినవాఁడఁ గానైతి ॥ఏ

ఒకపరి యీశ్వరుఁడ నౌదును వూహాపోహలను
ప్రకటపు పట్టణగోపురప్రాకారంబులు సృజింతును
సకలము భోగించినవాఁడ నౌదు చవు లూరకే కొందును
అకటా అంతలో భిక్షన కేఁగుదు హరిఁ గొలిచినవాఁడగానైతి॥

తలఁచినచోటికి నేఁగఁ దలఁతును తగఁ జన్నవారివిబ్రదికింతును
మలసి యంతలోఁ బనులకుఁబిలిచిన నుతియన్నియు నేమఱతును
చెలఁగుచు నలమేల్మంగవిభుఁడ వో శ్రీవేంకటగిరి నిలయా
నెలకొని న న్నిటు రక్షించఁగదవే నిను సేవించేవాఁడఁగానైతి॥

68-వ రేకు గుండక్రియ

ఎంత బలిమి సేసినా నేమి పనికి వచ్చీని
మంతు కెక్క భాగవతమహిమనే కాక ॥ పల్లవి ॥

భవపాశబంధములు పక్కనను దెగునా
వివరించి హరి గొల్చి విన్నవించకా
ధ్రువమైన యనాది దురితములు వాసునా
చవిగాను తిరుమంత్రము జపియించకా ॥ ఎంత ॥

అక్కజపు కామక్రోధము లంతలోనే మానునా
మ్రొక్కుచు గోవిందునకు మొఱవెట్టకా
వెక్కసపు కర్మములు విడిచి తానే పోవునా
మక్కువతో శ్రీవైష్ణవమతము గైకొనకా ॥ ఎంత ॥

కదిమి నా యజ్ఞానాంధకార మడఁగునా
మొదలోన శ్రీ వేంకటేశుఁ గానకా
సదరానఁ బొదిగిన చంచల ముడుగునా
మొదల నలమేల్మంగ [1] ముదలనే కాకా ॥ ఎంత ॥ 388

---

1. తా. ప్ర. – ముదల

నాట

ఎక్కడ దాఁగఁగ వచ్చు నింక నీకును
పక్కన నీ దాసు లెల్లాఁ బదికిరి యింకను ॥ పల్లవి ॥

పంతాన నెక్కడాఁ జిక్కువడని యట్టివాఁడవు
చింతల నీ కథలలోఁ జిక్కుకొంటివి
యెంతైనా నీ మహిమల నెంచరానివాఁడవు
దొంతర సహస్రనామాదుల నెన్నికైతివి ॥ ఎక్కడ ॥

సరుగ నెవ్వరిచేత సాధింపరానివాఁడవు
వొరసి నీ భక్తిచే సాధ్యుండ వైతివి
సురలకు నీ గుఱుతు చూపరానివాఁడవు
బిరుదులచే గుఱుతు పెట్టించుకొంటివి ॥ ఎక్కడ ॥

వేదములచే నీరూపు వెదకరానివాఁడవు
పోదితో శ్రీవేంకటాద్రిఁ బొడచూపేవు
యేదెస నీ వొక్కఁడవే యేలికైన వాఁడవు
మేదిని యలమేల్మంగ మెడఁ గట్టుకొంటివి ॥ ఎక్కడ

సాళంగనాట

దేవ దేవ నీ దివ్యమహిమ లివి
నీ వొక్కఁడవే నిఖిలకర్తవూ ॥ పల్లవి ॥

అనిశము సురలకు నటు రక్షకుఁడవు
దనుజులకు లయాంతకుఁడవూ
దినముఁ బితాళ్లకు తృప్తికరుండవు
జనుల కెల్ల సంసారసుఖమవూ ॥ దేవ ॥

మునులకు సంతతమోక్షప్రదుఁడవు
ఘనగ్రహములకు కాలమవూ
అనయము సిద్ధుల కక్షయ ఘుటికవు
నినుఁ గనువారికి నిధానమవూ ॥ దేవ ॥

బహువేదములకు పరమార్థంబవు
సహజ జగములకు శరీరివీ
మహిమల నలమేల్మంగకు మగఁడవు
యిహమునకు శ్రీవేంకటేశ వరదుఁడవూ ॥ దేవ ॥ 390

## రామక్రియ

పంతముతోడుత మెఱసీ నిదివో ప్రకృతిమూలమైయీ సంసారము
యెంతటివారము నేమిటి గెలువఁగయీశ్వరుఁడే దయఁ జూచేఁగాక

అనాదికాల ప్రవాహము అఖిలజీవులకు యీ సంసారము
వినోదమై జరుగుచున్న దిదె విష్ణులీలయై యీ సంసారము
పనివడి యప్పుడు కల్పకల్పమున బ్రహ్మసృష్టియగు యీసంసారము
పెనగొని పలు చుట్టరికంబులతోఁ బెరుగుచు నుండును సంసారము॥

మాయల కెల్లను వునికిపట్టగుచు మరిగించీ నిదె యీ సంసారము
కాయజుచేతను నానావికార కల్పితమైనది యీ సంసారము
పాయము ముదిసినఁ బోనీక సంతానపరంపరైనది యీ సంసారము
మోయని మోపై అంటుకొన్నదిదె ముందు వెనకలను యీ సంసారము

చిమ్మి రేఁగుచునుఁ బురాకృతంబునఁ జిగిరి చీనిదె యీ సంసారము
తెమ్మలుగా ముందరి కోరికెలను తీగెలు వారీ నీ సంసారము
నమ్మి యింతలో నలమేల్మంగకు పతియగు శ్రీవేంకటేశ్వరు కరుణను
నెమ్మది నితని దాసునిఁగాఁ జేసి నెరవేరిచే నీ సంసారము ॥పంత॥

## ధన్నాసి

ఏ వుపాయము నెఱుఁగ యిదె నీకు విన్నపము
శ్రీవల్లభ నీవే రక్షించుకోనీ బంటను ॥ పల్లవి ॥

కొందరు తపోమహిమఁ గోరి దొడ్డవా రవుదురు
పొందఁ జదివి కొందరు పూజ్యు లౌదురు
కందువ పుణ్యమున స్వర్గ మేలుదురు కొందరు
మందే నేనైతే నీ ధర్మమున నుండేవాఁడను ॥ ఏవు ॥

తమ యాత్మనే తలఁచి ధన్యు లౌదురు గొందరు
తిమిరి దానాలు చేసి దివ్యు లౌదురు గొందరు
నెమకి కాయసిద్ధిచే నిత్యు లౌదురు గొందరు
ప్రమదాన నే నైతే నీ ప్రభావమువాఁడను ॥ ఏవు ॥

గట్టిగా సత్యమే ఆడి ఘను లౌదురు గొందరు
పట్టిన వ్రతములను బ్రదుకుదురు గొందరు
యిట్టె యలమేలుమంగ నేలిన శ్రీవేంకటేశ
పట్టి నే నైతే నిన్నుఁ బాడేటివాఁడను ॥ ఏవు ॥ 392

## లలిత

ఎంతప్రతాప మూ నిది యెంచి చూచితే
వింతలేల నిన్ను సేవించు టింతె కాక ॥ పల్లవి ॥

ముప్పిరి నీ సంకల్పము మించి బ్రహ్మేంద్రాదులైన
తప్పించలేరు మఱి దాఁటా లేరు
యెప్పుడైనా దైత్యులపై యెత్తిన నీ చే చక్రము
తిప్పలేరు నీ మహిమ తెలియా లేరు ॥ ఎంత ॥

ఆముక నీవు మన్నించే నంటే ననాది కర్మాలు
యేమిటా మానుప లేవు యిప్పించా లేవు
నేమించక లోకాలపై నీవు పరాకై వుండితే
ప్రేమం బెడరేఁచలేవు పెనఁగా లేవు ॥ ఎంత ॥

చేరి నీవు మమ్మేలితే చేసిన యపరాధాలు
మారుకొన లేవు మఱి మలయా లేవు
గారవాన నలమేల్మంగపతి శ్రీవేంకటేశ
యీ రీతి నీవే కాక యితరులు లేరూ ॥ ఎంత ॥ 393

69_వ రేకు సాళంగనాట

విన్నవించ నేల నీ దాఁకా నేల
మన్నించని వారికి నీ మహిమలే చాలు ॥ పల్లవి॥

హరి నీ నామమే చాలు నందరిపాపాలు మాన్ప
నరి నాపద లడంచ చక్రమే చాలు
ఆరులఁ దెగటారుచునట్టి నీ స్మరణే చాలు
పర మొసంగను నీపై భక్తియే చాలు ॥ విన్న ॥

దేవ నీ కథలే చాలు తెగి దుర్గుణాలు మాన్ప
మూ వంక కర్మము దీర్ప ముద్రలే చాలు
భావించి దుఃఖ ముడుప పాదతీర్థమే చాలు
కైవసమై రక్షించ నీ కైంకర్యమే చాలు ॥ విన్న ॥

సంతతసుఖ మియ్య నీ శరణాగతియే చాలు
చింత లెల్ల మానుప నీ సేవే చాలు
బంతినే యలమేల్మంగపతి శ్రీవేంకటేశుఁడ
అంతటికి నీ యభయహస్తమే చాలును ॥ విన్న ॥ 394

గౌళ

ఇంత సేసినవాఁడవు యిఁక న న్నేలక పోదు
చింత దీర నీవే రక్షించుకొంట గాకా ॥ పల్లవి ॥

మక్కువ నీతో నేను మాటాడి యెఱుఁగుదునా
చొక్కపు నీవైన రూపు చూపితివా
నిక్కము నీ వుండేటి నెలవు దెలిసితినా
చిక్కి నీవే నా మది నిల్చితి వింతే కాక ॥ ఇంత ॥

కోరి నీ యవతారాల కూడిమాడి యాడితినా
యేరీతి నైనా సేవ సేయించుకొంటివా
నేరిచి వొకనాఁడైనా నిన్ను నేఁ దలఁచితినా
వూరకే నీ కృప నాపై నుంచితివి గాకా ॥ ఇంత ॥

యెన్నఁడైనా నిన్ను నేను యెనసి కొలిచితినా
విన్ను దేవ రనుచు నెమకితినా
పన్నుగా నలమేల్మంగపతి శ్రీవేంకటేశ
తిన్నఁగా న న్నుద్ధరించితివి నీవే కాక ॥ ఇంత ॥ 395

లలిత

అందుకే నాపై దయ దలఁచు మాతురబంధుఁడవు
యిందరిలో నా దైన్య మేమని చెప్పే నిఁకను ॥ పల్లవి ॥

నేను వచ్చినచోట నీ మొగమే చూతుఁ గాని
యేరీతిఁ బరిహరింప నే నోపను
తీరని పాపము లంటితే నారాయణ యందుఁ గాని
పేరుకొని యది విడిపించుకొన నెఱుఁగ ॥ అందుకే ॥

పరులు నాపయిఁ గినిసితే భావింతుఁగాని నిన్నే
విరుద నే నై మలసి తప్పించుకో లేను
సరి నాపదైతే నీకే శరణంబు చొత్తుఁగాని
వొరులకుఁ జెప్పియట్టే వొడ్డించుకోఁజాలను ॥ అందుకే ॥

కడుఁ జింతైతే నీవు గలవని వుందుఁ గాని
దిడముగా నా బుద్ధి తిప్పఁగ లేను
అడరి శ్రీవేంకటేశ అలమేలుమంగపతి
బడివాయకుందుగాని బయపడనేవికను ॥ అందుకే ॥ 396

మధ్యమావతి

ఏపాటివారికి నాపాటివాఁడవు
చేపట్టినవారిని చేకొని రక్షింతువు ॥ పల్లవి ॥

విన్నపములు సేయువారి విన్నపములు విందువు
సన్నుతించే వారిని సార మెంతువు
కన్నులఁ జూచేవారిఁ గడఁగి నీవు చూతువు
వున్న వారి కెల్లా నీవు వూరకే వుందువు ॥ ఏపాట ॥

కొలిచినవారల కొలువు లీడేరింతువు
తలఁచినవారల దండ నుందువు
వలసినవారికి వరము లొసఁగుదువు
తెలియనివారల తెరువు నీ వొల్లవు ॥ ఏపాటి ॥

శరణు చొచ్చినవారి సరవితోఁ గాతువు
సరుగ నీ వారికిఁ జన విత్తువు
యిరవై యలమేల్మంగ నేలిన శ్రీవేంకటేశ
మరుగనివారికి మట్టుతో నుందుదువు ॥ ఏపాట 397

మా ళ వి గౌ ళ

ఈశ్వరా నా భావ మిది యెట్టున్నదో నీ తలఁపు
శాశ్వతుఁడ నీ చిత్త మేసంగతో నా భాగ్యము ॥ పల్లవి ॥

కతలలో నిముఁ జెప్పఁగా వినుటే కాని
క్షితి నెట్టివాఁడ వౌతా చేరి తెలియఁగ లేదు
...సీన్న గలవన్నఁగా వెదకుదుఁ గాని
నీమూర్తి దరిసించ లేదు ॥ ఈశ్వరా ॥

గంగ నీ తీర్థ మనఁగా మునిఁగి లేతుఁ గాని
ముంగురులు నీ పాదము మోవఁగా మోపుట లే...
అంగపు వేదము నీ మా టనఁగాఁ జదివెఁగాని
కంగున నీవు మాటాడఁగా వినుట లేదు ॥ ఈశ్వరా ॥

అల వైకుంఠము గల దనఁగాఁ గోరుట గాని
యిల నీ వేంకటాద్రిపై వలె మెలఁగుట లేదు
అలమేలుమంగపతివైన శ్రీవేంకటేశ్వర
కలిగె నీ కృప నాకుఁ గడమ లేదు ఈశ్వరా ॥ 398

గుం డ క్రి య

ఎంత మందెమేళము యే మనఁగ వచ్చు నాకు
చెంత నీవు నాకుఁ బని చేప్పవలెఁ గాక ॥ పల్లవి ॥

నే నీకు బంటను నీవు నా కేలికవు
అనుకొని హద్దు నుందుమవి యెట్టు వియమింతు
నానాఁటికిఁ బేరుకొని వంటున నే రీతిఁ బిలుతు
కానీలే నీ వేళ తెలుఁగక యెట్టు దలఁతు ॥ ఎంత ॥

యేదైనా నానపడి యెట్టు ని న్నడుగవచ్చు
సోదించి నీ భావ మెట్టుఁ జూడవచ్చును
పాదుగా సంపదలకై పను లెట్టు గొనవచ్చు
యేదెసఁ జిత్త మెఱుఁగ కేగతి విన్నవింతు ॥ ఎంత ॥

యెప్పుడైనా నెట్టు వచ్చి యెదుట నిలువవచ్చు
చిప్పిల ని న్నంటి యెట్టు సేవ సేతును
అప్పఁడ శ్రీ వేంకటేశ అలమేలుమంగపతి
కప్పి న న్నేలితివి కాదన నెట్టువచ్చు ॥ ఎంత ॥ 399

70—వ రేకు గుండక్రియ

ఇంచుకంత ధర్మములో నున్నది యిందరి మేలునుఁ గీడును
వంచనతోడుతఁ గైకొనఁ దలఁచిన వారలనేరుపు లింతేకాని ॥పల్లవి॥

నరకము లనుభవించితి నని తలఁచిన నలిఁజెడుఁ బ్రారబ్ధకర్మములు
పరదారాదులఁ గలయఁ దలఁచిన పాపములెల్లనుఁ జుట్టుకొను
సురల చరిత్రము వినినయంతలో సుకృతియై వెలయుఁ బురుషుఁడు
దురితచిత్తుల విధంబులు వింటే దుష్కృత్యములకునుగుఱియగును

వచ్చినబావమె బ్రతికిన యప్పుడు శరీరసుఖములు మఱచిన ముక్తుఁడు
యిచ్చల మృతునకు విభవము సేసిన యేడకు నెక్కుడువృథా వృథా
మెచ్చుగ నొరులకు నిచ్చిన యర్థము మీఁదమీఁద ఫలియించు
తెచ్చి లోభమున దాఁచిన ధనములు తీరక భూగతమైయుండు

యిలువేలుపైన శ్రీవేంకటేశ్వరు నెఱిఁగి కొలిచినను భవ మీ దేరును
పలుకర్మంబుల నెంత దొరలినా ప్రయాసములే కడు ఘనము
అలమేల్మంగపురుషాకారమున ఆచార్యునను మతి మెలఁగును
వలవని లావుల వశగతుఁడైనను వానిచందములు హరియే ॥ఇం॥400

### మంగళకౌశిక

ఇంతకంటె మఱి నీవు యేమి సేతువు
పంత మారుకో రాదు నా భావము నీ చేతిది ॥ పల్లవి ॥

పిలిచితే నాలికపైఁ బెనగొని వున్నాఁడవు
తలఁచితే మదిలోన దక్కి వుందువు
యెలమిఁ జూచితే కన్నులెదుటనే వున్నాఁడవు
కొలిచి బ్రతికేవారికొలఁది భాగ్య మిఁకను ॥ ఇంత ॥

చేరి నిన్నుఁ బూజించితే చేతిలో నున్నాఁడవు
ఆరగించుమంటే కళ్ళందుకొందువు
నేరుపుతో మొక్కుకొంటే నీపై భక్తి చేకొందువు
కూరిమిఁ గొలిచే వివేకుల భాగ్య మిఁకను ॥ ఇంత ॥

వత్తుగాఁ జదివితేను చదువులందున్నాఁడవు
వొత్తి నిన్నుఁ బొగడితే వొద్ద నుందువు
హత్తి శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
చిత్తము రా సేవించే జీవుల భాగ్య మిఁకను ॥ ఇంత ॥ 40

### గుండక్రియ

జగమెల్లాఁ జూచితిని చనవరులై యున్నారు
అగపడి యెవ్వరిఁ గా దనవచ్చును మాకును ॥ పల్లవి ॥

అందరి భ్రమయించేది అదిగో నీ విష్ణుమాయ
పొందుగా సృష్టి యెల్లా నీ పుత్రుఁడైన బ్రహ్మదే
యెందును సంసారము సేయించేవాఁడు మన్మథుఁడు
చెంది యెవ్వరిఁ గా దని చెప్పవచ్చు మాకును ॥ జగ ॥

సర్వము నీ యాజ్ఞ యని సంకల్పము చెప్పేరు
పుర్వి నెత్తిఁ బెట్టుకొని వున్నాఁడు నీ శేషుఁడు
పర్వి నీ మహిమ విష్ణుపాద మట ఆకాశము
నిర్వహించి యెవ్వరితో నెట్టు కొనే మిఁకను ॥ జగ ॥

జలధి పాన్పు రవిచంద్రులు కన్నులు
నెలవు బ్రహ్మాండము నీ కింతా నటే
యెలమి శ్రీవేంకటేశ యలమేల్మంగపతివి
తలఁప నెవ్వరు నీ చిత్తము పట్టి రిఁకను ॥ జగ ॥ 402

భూపాళం

జగన్నాథా నీ కొక్కనికి శరణు చొచ్చితిమి కావఁ గదే
అగపడి మాలో నున్నాఁడ వనుచు నానతి యిచ్చెను మా గురుఁడు ॥ప॥

కలదు లోకాలోక యదృష్ట మందురు కనుఁగొనలే రెవ్వరును
తొలుత జనించిన జన్మము లెంతురు తెలియ నశక్యములు
యెలమివి స్వర్గము గలదట ముందర కెక్కడ నున్నదో మిన్నులపై
వెలుపల నిట్టి విశేషంబులు నే వెతకఁగ నా తరమా ॥ జగ ॥

పొదుగుకొన్న దిదే కర్మమె యందురు పొడచూపుట లే దెక్కడను
యెదిటిది మాయాకల్పితమే యట యెట్లు గురుతుపడు మాకును
కదిసి చరాచరములకు నెప్పుడును కాచుకొన్నది విధియని చెప్పేరు
విదితములైనవి యెక్కడెక్క డని వెతకఁగ నా తరమా ॥ జగ ॥

అనుభవించువాఁ డాత్మఁడే యందురు అణురూపం బని తలఁచఁగరాదు
తనువు సాధనము సర్వంబున కట తగు లిదె కంటిమి దృష్టముగా
ననయంబును శ్రీవేంకటేశ్వరా యలమేల్మంగవిభుఁడా
నిన్నుఁ గొలిచితి నిన్నిటికి నెలవుగా నీ మహి మెఱుఁగఁగ నా తరమా ॥

దేసాళం

అతనిఁ బాడెదను ఆది వ్రతము
చతురుని శేషాచలనివాసుని ॥ పల్లవి ॥

సనకాదులు యే సర్వేశుఁ గొలిచిరి
అనిశము శుకుఁ డెవ్వనిఁ దలఁచె
మును ధ్రువుఁ డేదేవుని సన్నుతించె
ఘననారదుఁ డేఘనునిఁ బొగడెను ॥ అతని ॥

యెలమి విభీషణుఁ డేదేవు శరణనె
తలఁచె భీష్ముఁ డేదైవమును
బలు ప్రహ్లాదుని ప్రాణేశుఁ డెవ్వఁడు
యిలలో వసిష్ఠుఁ డేమూర్తిఁ దెలిసె ॥ అతని ॥

పురిగొని వ్యాసుఁ డేపురుషునిఁ జెప్పెను
తిరముగ నర్జుని దిక్కెవ్వఁడు
మరిగిన యలమేల్మంగపతి యెవ్వఁడు
గరిమల శ్రీవేంకటేశుఁ డితఁడు ॥ అతని ॥ 404

మేచబౌళి

సేవించుఁడీ మొక్కుఁడీ శ్రీపతి యితఁడు
భావించుఁడీ మదిలోనఁ బట్టుఁడీ యీరూపు ॥ పల్లవి ॥

అదివో గంగ పుట్టినయిల్లు అహల్యాశాపవిమోచనము
యెదుట సీతవిపాదము లివె వున్నవి
సదరావ నూర్వశికి జన్మభూమి భూకాంతకును
కుదురై కూచుండే నెలవు కోమలంపుఁ దొడలు ॥ సేవించు ॥

అలరఁగా గమలమును అందునే పితామహుని
కలిగించిన నాభిబిల మదివో
అలమేలుమంగకు నటు కౌస్తుభమునకు
నెలవై సొమ్ములచేత నిండుకొన్న వురమూ ॥ సేవించు ॥

వరము లిచ్చే హస్తము వరుసఁ గటిహస్తము
అరుదయిన శంఖచక్రహస్తా లవిగో
సరి మకరపత్రాలు శశిసూర్యనేత్రములు
శిరసుపైఁ గిరీట మదే శ్రీవేంకటపతికి ॥ సేవించు ॥ 405

71-వ రేకు కేదారగౌళ

నీ వున్నచోటే వైకుంఠము [1]నెరసులు మఱి చొరరాదు
పావన మది చెప్పేది వేదము పాటింపఁగవలెను ॥ పల్లవి ॥

దేవుఁడా నా దేహమె నీకు తిరుమలగిరిపట్టణము
భావింప హృదయకమలమె బంగారపు మేడ
వేవేలు నా విజ్ఞానాదులు వేడుకపరిచారకులు
శ్రీవల్లభా యిందులో నితరచింతలు వెట్టకువే ॥ నీవున్న ॥

పరమాత్మా నా మనసే బహురత్నంబుల మంచము
గరిమల నా యాత్మే నీకు కడు మెత్తని [2]పఱపు
తిరముగ సుజ్ఞానదీప మున్నది దివ్యభోగమె ఆనందము
మరిగితి నీ వున్నయెడల నిఁక మాయలఁ గప్పకువే ॥ నీవున్న

ననిచిన నా వూరుపులే నీకు నారదాదుల పాటలు
వినయపు నా భక్తియె నీకును వినోదమగు పాత్ర
అనిశము శ్రీవేంకటేశ్వర అలమేల్మంగకుఁ బతివి
ఘనుఁడవు నన్నేలితి విఁక కర్మము లెంచకువే ॥ నీవున్న ॥406

1. తే. పా. — నెరసులు 2. తే. పా. — వరపు

## రామక్రియ

మఱి నే నేమి సేయఁగలను మాధవ నా శక్తిగల దిదియే
నెఱవుగ భువిలోఁ గలిగిన వెల్లా నీ సొమ్ములే కలవి ॥ పల్లవి ॥

ధరణీధరా నా తపమనఁగా నేఁటిది
యిరవుగ నా మనసు మీఁదెత్తుట యింతే నీకు
పరగఁగ నాలోని భక్తి యనఁగా నేఁటిది
సరుగన నా యాతుమ నీకు సమర్పణ యనుటే ॥ మఱి ॥

సుడిగొని నీపై నా స్తుతి యనఁగా నేఁటిది
నుడిగిన నా నుడుగులు నీకు నోరనే యర్పించితి ననుటే
వడిగా నేఁ గైకొన్న వ్రత మనఁగా నేఁటిది
జడియక నీవాఁడ ననుకొనుచు శరణనుటే కలది ॥ మఱి ॥

శ్రీవేంకటేశ నా శీలం బనఁగా నేఁటిది
దావతిపడక నీ దాసులకు దాసుఁడ నే ననుటింతే
వేవేలుగ నేఁ బూజించే విధ మనఁగా నేఁటిది
భావమున నలమేలుమంగపతివి నీపాదములకు మొక్కుటయింతే ॥

## బౌళి

నే నెంతవాఁడను నిన్ను నడిగే నంటే
పిమ్మట నీ కత లెల్లా వినుటే కాకా ॥ పల్లవి ॥

అడిగిన నలుగక యన్యులు మఱి తూరఁ
బలికినాను మారువలుకకా
కలఁచినఁ [1]గలఁగక కసరికొట్టినాను
ములుగనివాఁడు గదా ముక్తికి నర్హుఁడు ॥ నేనెంత ॥

1. తే.పా. — గలక

నగిననుఁ దా నగక నాతు లెవ్వరైనాఁ
దగిలి పెనఁగినాఁ దగులకా
వగచినా వగవక వ్రతము చెఱిచే మంచే
మొగమోడకున్నవాఁడే ముక్తికి నర్హుఁడు ॥ నేనెంత ॥

విఱిచినా విఱుగక విష్ణుభక్తి యుడాటాన
వెఱపించినా మఱివెఱవకా
నెఱవై శ్రీవేంకటేశ నీ పాదములే నమ్మి
మొఱఁగు లేనివాఁడే ముక్తికి నర్హుఁడు ॥ నేనెంత ॥ 408

## రామక్రియ

సకలదేవతలు నీ శరీరమని సర్వేశ్వర నిను దలఁచుట మేలు
వికట మేల నిను యేకాగ్రబుద్ధిని వేడుకతో సేవించే వేఁకను॥ప

శివదుర్గారవిగణాధిప క్షేత్రపాలకసహితముగా
భువిలో మిమ్మును పంచపూజగాఁ బూజింతురు కొందరు
తివిరి యిందరును బంతినే పొత్తుల దేవరలై పొరి చూపు నేతు రవి
వివరముగా నిన్నేఁ గొలిచితి నీ వే వహించుకొని రక్షించవే ॥సక॥

బహువిద్యాధరభేతాళ బ్రహ్మరాక్షసగణాదుల
సహచరుఁగా మిమ్ముఁ గామ్యకర్మముల సారెభజింతురు కొందరు
మహిమలు చూపుచు వేల్పులదండై మనసులవంతులు వెదకుదురనుచును
విహితధర్మమని నిను శరణంటిని వెలయఁగ నను దయఁజూడఁ గదే ॥

అతిమాయాయంత్రతంత్రమంత్రాంతరసాధనయుక్తముగా
యితరులు గొందరు చిల్లరతెరువుల యెనయించి మిమ్ము నర్చింతురు
తతి నివి తమలో నన్యోన్యవిరుద్ధము లని యపాయసహితము లనియును
గతి యంటిని యలమేలుమంగకును పతి శ్రీవేంకటేశుఁడ కావవే॥ 409

## దేసాక్షి

ఇది నీ మాయో యింద్రజాలమో యేమియు నెఱుఁగను
సదరపు నా కర్మవశంబున నే సంకల్పించెదనో యెఱుఁగను ॥పల్లవి

నరకము లనుభవించే యప్పుడు నా యాతనాదేహంబు
వరములతో నఱకుదురు యమభటులు నలియ దప్పటిఁ బరుగును
సరి నసిపత్రములు నాఁటు సమయ దెంతైనాఁ జిగిరింపుచుండు
వరుసఁ దప్తలోహ తైలంబులలో వైతురు పోవదు వెను తగులు ॥

అంతట నొకతల్లి కడుపునఁ బుట్టుదు అతికోమలమగు మేను మోచుకొని
వంతుల బాల్య కౌమారయౌవన వయసులఁ బెక్కు భావము కాదు
కాంతలఁ గవయుదు రక్తమాంసములఁ గమ్మటి నూరును యేమిటాఁ
వింతగా నాహారంబులు గొందును వెస నాఁకలియునుఁ దీరదు ॥ఇది॥

మెఱయఁగఁ గలలోన నన్నియుఁ గందును మేలుకాంచితే సటలౌను
మఱచితిఁ దలఁచితి సర్వాపరాధములు మతి యన్నియునేఁ జేసితిని
తఱితో శ్రీవేంకటేశ నాపాలిటి దైవమ యలమేల్మంగపతి
గుఱిగా నా విన్నప మవధరించు గోవింద గోవింద గోవిందా ॥ఇది॥ 410

72-వ రేకు సాళంగనాట

వెదకి వెదకి చొప్పు లెత్తుచును విచారించితి నిన్నాళ్లు
యిదివో కంటిని శ్రీవేంకటగిరి యెదుటనే నీ శ్రీపాదములు ॥పల్లవి॥

ఘనతులసీకాననంబులో కాఁపురము సేతు వనఁగాను
అనిశమ్ముఁ బద్మవనంబునను ఆడుచు నుందుదు వనఁగాను
నిను నీ దాసులు పాడేచోట్ల నెలవై యాలింతు వనఁగాను
యినమండలమున నుందుదు వనఁగా యీమాట విని నేను॥ వెదకి॥

పైకొని క్షీరాంబుధిలో నెప్పుడు పవళించి వుందు వనఁగాను
వైకుంఠంబున వెలుఁగొందుచు సర్వము భావించే వనఁగాను
దాకొని జీవులలో నెప్పుడు నంతర్యామివై వుందు వనఁగాను
లోకము నీవై వుండుదు వనఁగా లోలత నీమాట విని నేను ॥వెదకి॥
పరమయోగీంద్రులు తలపోయుచునున్న భావముతో నుందు వనఁగాను
పరిపరివిధముల పుణ్యకర్మము పాయక చరింతు వనఁగాను
గరిమల నెప్పుడు అలమేల్మంగ కాఁగిటిలోవాఁడ వనఁగాను
యిరవుగ శ్రీవేంకటేశుఁడ వనఁగా యీమాట విని నేను ॥వెదకి॥ 411

లలిత

ఎంతటివాఁడవు నిన్ను నేమని నుతింతుము
చింతలు నీ కమరకుండఁగా విచారించే నేను ॥పల్లవి॥

పాలసముద్రములోనఁ బవళించివుండే నీకు
బాలుఁడవైతేనే వెన్న బాఁతాయెనా
కాలమెల్లను శ్రీకాంత కాఁగిటనుండే నీకు
గోలవైతే గొల్లెతలఁ గూడ వేడు కాయెనా ॥ఎంతటి॥

పరమపదమునందు బ్రహ్మమై వుండే నీకు
పెరిగి రేపల్లె నాడఁ బ్రియమాయెనా
సురల నెల్లాఁ గావ సులభుఁడవైన నీకు
గరిమెతోఁ బసులఁ గాన వేడు కాయెనా ॥ఎంతటి॥

యేపొద్దు నిత్యముక్తుల నెనసివుండే నీకు
గోపాలులతోఁ గూడుండఁ గోరి కాయెనా
బాపురే యలమేల్మంగపతి శ్రీవేంకటేశ్వర
యేపొద్దు నిట్టి లీలలె యితవాయెనా ॥ఎంతటి॥ 412

శ్రీరాగం

తెలియదు నీ మనసు దేవోత్తమా
సులభుఁడవని విని చొరఁబారీ మనసు ॥ పల్లవి ॥

చూతును నీ మూరితిని చొప్పుగాఁ గన్నులెదుట
ఆతుమలోఁ దలపోసే ననుచును అలవరచుకొందును
నీతి యెంచి చూచితేను నీ వెంత నే నెంత
యీతల నా యగ్గలికెకు నే మనుచున్నాఁడవో ॥ తెలి ॥

నెట్టుకొనఁ బూజింతు నీవు నా వాఁడవే యంటా
పెట్టెలోన నుంచి చక్కఁబెట్టుకొందును
యెట్టిది నా సాహసంబు యేమిట నిన్ను మెప్పించితి
నట్టనడుమ నన్నెట్టు నవ్వుతా వున్నాఁడవో ॥ తెలి ॥

నాడిగి నిన్నుఁ బిలుతు నోరునిండాఁ బేరుకొని
యెడయ కెందున్నాఁడవో యెక్కడెక్కడ
అడరి శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
వడి నన్నేలితి వెటువంటి సుకృతివో ॥ తెలి ॥ 413

పాడి

సందేహ మెక్కడా లేదు సంతోషించు కొంటి నేను
కందువ బ్రహ్మానందము గైకొంటి నేను ॥ పల్లవి ॥

సన్నఁగా సంకీర్తన నా నోరి కిచ్చితి గనక
నన్ను రక్షింతువే యనుచు నమ్మితి నేను
పిన్ననాఁడె నీవు నన్నుఁ బేరుకొంటివి గనక
యెన్నఁగ నీదేర్తు వని యియ్యకొంటి నేను ॥ సందేహ ॥

శ్రీకాంతుఁడ నీ మూర్తి నా చిత్తములో నిల్వఁగాను
నాకు నీవు గలవని నమ్మితి నేను
దాకొని లోకములో నీ దాసుఁడనిపించఁగా
యీకడ నేలితివని యెఱిఁగితి నేను ॥ సందేహ ॥

కైవసమై నీవు నాకు కలలో సానతియ్యఁగా
నావద్ద నున్నాఁడ వని నమ్మితి నేను
యేవేళా శ్రీవేంకటేశ యెదుటనే వుండఁగాను
పావనమైయిన్నిటాను ప్రబలితి నేను ॥ సందేహ ॥ 414

సాళంగనాట

గెలిచితి భవముల గెలిచితిఁ గామాదుల
యిల నీ వేలికనైతి నింక నేడ వెఱపు ॥ పల్లవి ॥

హరి నీకు నే దాసుఁడ ననే దొక సలిగ
వొరసి యచ్చు మోచిన దొక సలిగ
అరయఁ బ్రసాదజీవి ననేటి దొక సలిగ
యిరవాయ నన్నిటా నా కింక నేడ వెఱపు ॥ గెలిచి ॥

అట్టే నాలోన నున్నాఁడవనేటి దొక బలిమి
వొట్టి నిన్నుఁ బాడేటి దొక బలిమి
గట్టిగా నీ భాగవతకరుణ యొక్క బలిమి
యెట్టు నే నేమి నేసినా యింక నేడ వెఱపు ॥ గెలిచి ॥

వొట్టి నీవే గతి యని వుండే నేమ మొక్క దాపు
వుప్పతిల్లు నీపై భక్తి వొక్క దాపు
నెప్పున శ్రీవేంకటేశ నీ సేవ లొక దాపు
యెప్పుడు నీవే దిక్కు యింక నేడ వెఱపు ॥ గెలిచి ॥ 415

కుంతలవరాళి

మానరాదు నీ కింక మముఁ గావవలెను
పేనిపట్టి నీకు నీవే బిరుదులై వున్నవి ॥ పల్లవి ॥

నరవి నిన్ను భక్తరక్షకుఁ డని నారదుఁడు
పరువడి లోకములఁ బాడి పాడి చాటినాఁడు
సరగ నీ యర్థములకు శాసనాలై వేదములు
మొరయుచు బ్రహ్మనాల్గు మొగముల నున్నవి ॥ మాన ॥

శరణాగతవజ్రపంజరుఁ డని వాల్మీకి
సురలకు రామకథ చూపి చెప్పె గుఱిగాను
పోరి నీ సుద్దు లివే పురాణపత్రికలై
పెరుగుచు వ్యాసుల పెట్టెలలో నున్నవి ॥ మాన ॥

తారకబ్రహ్మ మవని తగఁ గాశిలో శివుఁడు
యేరుపరచి ప్రాణుల కెప్పుడుఁ జెప్పుచున్నాఁడు
యీ రీతి శ్రీవేంకటేశ యిందులకు సాక్షులు నీ వరాలు
ఆరూఢి గరుడగంభ మందె నేఁ డున్నవి ॥ మాన ॥ 416

73-వ రేకు లలిత

పురాణపురుషా నా మనోరథము పొందుగ నీడేర్పవే
నిరుహేతుకదయానిధివి నీ వనఁగా విందూ ॥ పల్లవి ॥

యెపుడు ప్రసన్నుఁడ వౌదువా యనుచు యెదురుచూతు నీకు
అపురూపంబగు నీ సూక్తులు విన నాలింతు లీనులను
వుపమల నిన్నును వశముచేసుకొన నూహింపు చుందుదును
చపలుఁడనై నీ మన్ననలే యిటు సారెకుఁ గోరుదును ॥ పురాణ ॥

సతతము నీ భావము దెలుసుకొనఁగ చదువులలో వెదకుదును
తతి నీ శ్రీపాదతీర్థము గొనఁగ తమకింతు నేను
హితవరులగు నీ దాసులలో న న్నెంచుకొనఁగఁ దగుదును
అతిమోదంబున నిన్ను నుతించే యందులకే నే నోరూరుదును ॥పురా॥

యేడనైన నీభక్తి గలుగుటకు యేప్రొద్దును నేఁ బ్రార్థింతు
వేడుకతో నీ సేవ సేయుటకు వేళ గాచి యుండు
జోడుగా నలమేల్మంగకుఁ బతివై చూపట్టిన శ్రీవేంకటేశ్వర
జాడతోడ మము రక్షించేవని సంతస మందుచు నుండుదును ॥పురా॥417

సామంతం

ఆహా యేమి చెప్పేది హరి నీ చిక్కు
ఊహాపోహలచేత వుడివోవు వయసు ॥ పల్లవి ॥

చేతఁ జిక్కినట్టుండు చెప్పినదాఁకా జ్ఞానము
ఆతలఁ గడచితేను అట్టటు వోవు
ఆతఁ జేసినట్టుండు నాఁటి దేహ మాయుష్యముతో
ఆతుమ యెడసితేను అదవదలవును ॥ ఆహా ॥

నిక్కమువలెనే వుండు నిద్రించుదాఁకాఁ గల
వక్కన మేలుకొంటేను బట్టబయలు
దక్కిన యట్లనే వుండు ధనధాన్యములు యింట
చక్క ననుభవించితే సరికి సరి యౌను ॥ ఆహా ॥

సులభమువలె నుండు చూచేటి యీ లోకము
యిలఁ జేకొనఁ గోరితే నెల యించును
యెలమి శ్రీవేంకటేశ యిది నీ కల్పితమే
తలపోసి మెలఁగ నీదాసు లెఱుఁగుదురు ॥ ఆహా ॥ 418

## శుద్ధవసంతం

కాదని తొలఁగ రాదు కరుణించఁ బాడి నీకు
వేదములు చాటి చెప్పే విశ్వవ్యాపకుఁడవు ॥ పల్లవి ॥

కాచేనన్న చరమశ్లోకము నాకుఁ బూఁట కాఁపు
చూచి నీ వేదనుండినాఁ జూపి ఇచ్చీని
కాచి నమ్మించే యభయకరమే నాకుఁ బూఁటకాఁపు
యేచిన నాలోని భయ మెల్లాఁ దేర్చీని ॥ కాదని ॥

నీవు నన్నుఁ బుట్టించిన నిమిత్తమే పూఁటకాఁపు
పోవక రక్షించు మని బుద్ధి చెప్పీని
దేవుఁడవై నిలిచిన నీ దీమసమే పూఁటకాఁపు
కేవలమై బిరుదు లెక్కించి రక్షింపించీని ॥ కాదని ॥

పోనీక నీ బంట్లు చెప్పే బోధే నాకు పూఁటకాఁపు
యే నెపాన నైనా నిన్ను యింటఁ బెట్టీని
పూని శ్రీవేంకటేశ్వర పూఁటకాఁపు లిందరును
పీనులతో నీకుఁ దామే విన్నవించేరు ॥ కాదని ॥ 419

## వరాళి

అట్టె పెంచితేఁ బెరుగునడఁచితే నడఁగును
దిట్టలై వివేకులాల తెలుసుకోరో ॥ పల్లవి ॥

త[illegible]కుండఁగవలె తలఁచితేఁ గామాదులు
పొంచు నిప్పుల నేయి పోసినట్లూ
కలఁగకుండఁగవలె కలఁగితేను మనసు
చెలఁగి చీమలపుట్టచిమ్మి రేఁగిన ట్టుండు ॥ అట్టె ॥

యెడ మియ్యకుండనలె యెడమిచ్చితేఁ గోపము
విడివడ్డకోఁతికి వె త్తెత్తినట్లు
వొడిగట్టకుండవలె వొడిగట్టితే నాసలు
కడళ్లతో సముద్రము కడతేరనట్టు ॥ అట్టే ॥

తగలకుండఁగవలె తగిలితే భోగములు
జిగురుగండెఁ బక్షులు చిక్కినట్లు
తగు శ్రీవేంకటేశ్వరు దాను లిందు భ్రమయరు
జిగి మించే నమృతము చేతి కబ్బినట్లు ॥ అట్టే ॥ 420

## శ్రీరాగం

ఇంత సేయకుండితే నే నేడ నుందును
యెంతపుణ్యమో నీకు యేమి చెప్పే దింకను ॥ పల్లవి ॥

అట్టె న న్నుద్ధరించినయదె నీ ప్రతాపము
వొట్టి సంపన్నుఁ జేసె నీ వుదారత్వము
గుట్టున వెనకవేసుకొనెను నీ పంతము
యిట్టి నా భాగ్యము నేఁడు యేమి చెప్పే దింకను ॥ ఇంత ॥

నరకము వెళ్లఁదీసె నన్ను నీ సాహసము
సరగ జ్ఞానిఁ జేసె నీ చాతుర్యము
మరిగించుకొనె నన్ను మతి నీ వాత్సల్యము
యిరవాయె నా వేడుక యేమి చెప్పే దింకను ॥ ఇంత ॥

నన్ను లోకపూజ్యుఁ జేసె నాఁడే నీ దొరతనము
విన్నపము లాలించే నీ విచారము
మన్నించె శ్రీవేంకటేశ మమ్మ నీ పట్టపుదేవి
యిన్నిటా బ్రదికించితి వేమి చెప్పే దింకను ॥ ఇంత ॥ 421

రామక్రియ

నేనే తలఁచ నిన్ను నేరమి యేమి చెప్పేది
శ్రీనాథ నన్నుఁ గృపసేసి వోర్చుకొనవే ॥పల్లవి॥

పరగఁ గన్నులకు రెప్పలు దాపై వుండినట్టు
దరిదాపై వున్నాఁడ వింతటా నాకు
అరసి దేహానకు ముంజేయి అడ్డమై వున్నయట్టు
వరుస నాకు సహాయమై వత్తువు నీవు ॥నేనే॥

వీనులకు నెప్పుడు వినికే లంకై వున్నట్టు
పూనుకొని చుట్టమవై పోషింతువు
మానక జీవునికి మనసు దోడై వున్నట్టు
అనుకొనెప్పుడుఁ దగులై నీ వున్నాఁడవు ॥నేనే॥

మలసి నాలికెకు నీ మంత్రము ఫలమైనట్టు
అలరి నా కిటు దాతవై వున్నాఁడవు
తలకొన్న బిడ్డలకు తలిదండ్రివై వున్నట్టు
సులభపు శ్రీవేంకటేశుఁడవై వున్నాఁడవు ॥నేనే॥ 422

74-వ రేకు మధ్యమావతి

నాయంతనే వుద్దండంబున నీ నగరు చొచ్చి సోధించఁగ లేదు
పాయక నను మన్నించి యేలుకో నీ ప్రకాశ మౌట మేలు ॥ప

ధరలో నీ రూపము నీవే దాఁచుకొని యుండఁగను
గరుడధ్వజమే నీ గుఱుతు కనుపించెను నాకు
బిరుదులు వొగడే శ్రుతులచేతనే [1] పరరేఁగితి నేను
పరగిన నీ ప్రతాపతేజమె బయలుసేసె నిన్ను ॥నాయంత॥

1. వే. పా. -పెరతేఁగి

యెవ్వరికి నసాధ్యుఁడవై నీవు యేకతమున నుండఁగాను
రవ్వసేసి నిను నాకుఁ దెలిపెను రచనల నీ మహిమె
చువ్వన నీ విచ్చు పరదహస్తమె చొప్పుచూపఁగాఁ గంటిని
నివ్వటిల్లు నీ కరుణ యిందరికి ని న్నిటువలెనే ముంగిటఁ బెట్టె ॥నా॥

శ్రీవేంకటగిరిపై రహస్యమునఁ జెలఁగుచు నుండఁగాను
భావింప నలమేల్మంగ సంపదలె పట్టిచ్చెను నీ ప్రభావము
దైవికమునఁ బ్రకటించిన తొంటి వుదారగుణము విని శరణు చొచ్చితిమి
యీవల నావల మీ చిహ్నములే యింత సేసె మిమ్ము ॥నాయ॥ 423

### శంకరాభరణం

అటువలెనె సుజ్ఞాని యన్ని పుణ్యములుఁ జేసి
తటుకున హరి కిచ్చి తా నుండవలెను ॥పల్లవి॥

వూరి పసులను మేపి వొప్పగించి యిండ్లకు
చేరి జంగిలివాఁడు నిశ్చింతుఁడై వుండు
తేరకాఁడు మోపి మోచి తెచ్చి నగరి కొప్పించి
నేరుపుతో వెట్టి వాఁడు నెమ్మది నిద్రించును ॥అటు॥

ఆంటి బూరెలు వండినయాపె చేతులట చూపి
యింటివారి కొప్పగించి యేఁగినయట్టు
వంటుతోడఁ బేరటాలు నాగవల్లియైనమీఁద
వొంటిఁ దన నెలవున నూరకున్నయట్టు ॥అటు॥

కూటమి వచ్చినవాఁడు గుంపులెల్లా విచ్చిపోతే
యేఁటివాఁడుఁ గాక తన యిచ్చనే వుండు
పాటించి శ్రీవేంకటేశుబంటు యేలికెపనులు
గాటాన నవ్విఁ జేయుఁ గర్త యేమీ గాఁడు ॥అటు॥ 424

### సౌరాష్ట్రం

ఇందరికంటె నెక్కుడు యెంచఁగ యోగీశ్వరుఁడు
అంది కనుఁగొను తన యంతరాత్మ నెపుడు ॥ పల్లవి ॥

చూడఁగల వన్నియును చూడని యోగీశ్వరుఁడు
బూడిదెలో గచ్చకాయై[1] పొరయఁ డెందు
యేడనైనా నుండనీ యిచ్చైన యోగీశ్వరుఁడు
వాడలో కుమ్మరిపురువువలె నెందు నంటఁడు ॥ ఇందరి ॥

చేనంటి యే పుణ్యమైనాఁ జేయని యోగీశ్వరుఁడు
నూనె గొల్చిన కుంచమై నుశికేలును (?)
వీనుల నేమైనాను వినని యోగీశ్వరుఁడు
నానేటి తామరపాకై నడుమఁ దా నుండును ॥ ఇందరి ॥

వొడ్డి చవులుఁగొనని ఉత్తమయోగీశ్వరుఁడు
జిడ్డంటని నాలికై నిశ్చింతాన నుండు
యెడ్డవలె మెలఁగని యెదలో యోగీశ్వరుఁడు
దొడ్డ శ్రీవేంకటేశ్వరుతోనే రమించును ॥ ఇందరి ॥ 425

### పాడి

ఏమిటివంకసుఖము యెంచి చెప్పఁగా వచ్చు
కామించక మానుటే అక్షయసుఖము గాకా ॥ పల్లవి ॥

వెలలేని పదార్థాలు వేడుకవలెనే వచ్చు
చెలఁగి నాశమునొంది చింత పుట్టించు
పలు లంపటము లెల్లా పనికివచ్చినట్టుండి
తలఁచినట్టు పడక తడఁబాటు సేసును ॥ ఏమిటి ॥

1 తే. పా. —కచ్చకాయై

సరి నాహారనిద్రలు సహజమువలె నుండి
అరుదై వేళలఁ దప్పి యలయించును
పరుల సంగాతములు భక్తితోనే వొనగూడి
పెరిగి తగులములై పెనఁపులఁ బెట్టును ॥ఏమిటి॥

వుపకారి దానధర్మా లొదఁ బొసై మించి
విపరీతమై బలసి వేసరింపించు
యెపుడు శ్రీవేంకటేశ యివి యెల్లా నీ చేష్టలు
వుపమించి తెలిసితే వొద్దికతో నుండును ॥ఏమిటి॥ 426

మలహరి

పరమాత్ముఁడవు నీవు పరతంత్రుఁడ నేను
హరి నీవు సర్వజ్ఞుఁడవు జ్ఞానము దెల్పవే ॥పల్లవి॥

సంతతము సర్వలోకసాక్షివి నీవు గనక
యెంతనే నెఱుఁగకున్నా నెఱిఁగింపవే
యింతటా నింద్రియముల నేలేవాఁడవు గనక
చెంతనే లోలుఁడనైనా చేరి బుద్ధిచెప్పవే ॥పర॥

జడియని బంధమోచనుఁడవు నీవు నే
విడువకున్నా మమత విడిపించవే
తడయక నీవే సూత్రధారివి గనక నే
నడుమఁ దెరువు దప్పినాఁ దప్ప నీకువే ॥పర॥

అవి విశ్వలోచనుఁడ వైనాఁడవు గనక నేఁ
గానని యర్థము లెల్లాఁ గనిపించవే
జానుగ శ్రీవేంకటేశ జగత్కుటుంబివి గనక
నానావిధములను నన్నేలి పోషించవే ॥పర॥ 427

సాళంగం

ఇవియే తొల్లిటివారు యెంచి నడచిన శాంతి
వివరించి కొలిచితే విష్ణుఁడే శాంతి ॥ పల్లవి ॥

సకలవుద్యోగములుఁ జాలించుటే శాంతి
సుకదుఃఖములు విడుచుటే శాంతి
వొకరేమి యిచ్చినాను వొల్లకుండుట శాంతి
ప్రకటించి రచ్చలకుఁ బాయుటే శాంతి ॥ ఇవి ॥

మహిమీఁది పసులెల్లా మానియుండుటే శాంతి
సహజబాంధవములు జారుటే శాంతి
బహుకుతర్కములకుఁ బారకుండుటే శాంతి
విహితవిషయముల విడుపాటే శాంతి ॥ ఇవి ॥

వూరకే నిశ్చింతమున నుండఁగలదే శాంతి
కోరకుండే సాత్వికగుణమే శాంతి
భారము శ్రీవేంకటేశుపైఁ బెట్టుటే శాంతి
ధీరతతోడుత గుణాతీతుఁ డౌటే శాంతి ॥ ఇవి ॥ 42

75—వ రేకు సామంతం

భక్తవత్సలుఁడవుగా భావించ నీ కిది దగు
శక్తి నీ కెంతైనాఁ గద్దు సర్వేశ్వరా ॥ పల్లవి ॥

నా వాఁడవే యని వుందు నవి నీ వెవ్వరికైనా
అవల నందరివాఁడవై వుందుదువు
భావించనిందుకొరకా బహురూపుఁడ వైతివి
వేవేలు శిరసులతో విశ్వమూరితీ ॥ భక్తి ॥

నీపేరు నా నాలికెపై నెఁకొనె యీ రీతినే
దాపై యందరినోళ్ల దగి లున్నవి
యేపునఁ బెక్కు నామము లిందుకా పెట్టుకొంటివి
వోపి నానాశబ్దములతో నుర్వీధరా ॥ భక్త ॥

యేలికెవు నాకని యెంచుకొందు నేపొద్దు
యీలీల నందరికీ నేలిక నట
తాలిచితి వనంతావతారాలు నీ పీ పనికా
వేళతో నానాగతి శ్రీవేంకటేశ్వరా ॥ భక్త ॥ 429

## సామంతం

భావించ నేర్చినవారి భాగ్యముకొలది ముక్తి
శ్రీవల్లభుఁడే జీవన్ముక్తి ॥ పల్లవి ॥

చూచి తలఁచేవారికి సులభాన నుండు ముక్తి
కాచుకున్నవారికిఁ గలదు ముక్తి
చేచేత నందుకొంటే చేరువనే వుండు ముక్తి
యేచి కొలిచితేఁ దనయింట నుండు ముక్తి ॥ భావించ ॥

తగిలి సొము సేసితేఁ దనలో నున్నవి ముక్తి
పగ లేకుండితే భూమిపైదే ముక్తి
నొగులక నుడిగితే నోరనే వున్నది ముక్తి
బిగివాయకుండితే బట్టబయటనే ముక్తి ॥ భావించ ॥

ధరియించుకుండితేను తనువుపై నుండు ముక్తి
అరసితే గురుస్మరణందుండు ముక్తి
యిరవై శ్రీవేంకటేశు నెప్పుడు సేవించితేను
దొరకి పుణ్యులకు నెదుట నుండు ముక్తి ॥ భావించ ॥ 430

## గుజ్జరి

ఈ యీ యీ యీ యీ యీ
యీ యీ యీరీతి నాగుణము నాయందే తగిలెను ॥ పల్లవి ॥

మనస్సుననే నిను దలచి మాటల గొసరుదును వొక్కొకపరి
వినయముతో నీకు వేవేలు మొక్కులు మొక్కుదును వొక్కొకపరి
ఘనంబగు భక్తిని బయలుకౌగిట నలముదును వొక్కొకపరి
తనియక వేడుకతోను దైవమా నిను బొగడుదును ॥ ఈయీ ॥

జగత్తున నే నిను వెదకి సారెకు నవ్వుదును వొక్కొకపరి
పగటున నీ నామములు పాడుచు జెలగుదును
తగులుచు నిను బూజించి తగ బ్రియమున జొక్కుదును వొక్కొకపరి
నిగమములను నిన్ను విని నీరజనాభా వెఱగందుదును ॥ ఈయీ ॥

అంతట నీ మహిమ గని అటు నీ దాస్యమె కోరుదును వొక్కొకపరి
చెంతల నీ దాసుల జూచి సేవ సేసి నిను నడుగుదును వొక్కొకపరి
అంతరంగము శ్రీవేంకటేశ అలమేల్మంగతో బొడచూపితివి
సంతసమున నే నీ పాదములకు శరణుచొచ్చి నే బ్రదికితిని ॥ ఈయీ ॥ 431

## లలిత

కొసరి నీతో బెనగి గునిసి మోహ మడుగ
వెస నీబంట నింతే నీవే దిక్కు నాకు ॥ పల్లవి ॥

బలిమి నీ బిడ్డడైన బ్రహ్మంతవాడనా
అల సముద్రుడు మామ యంత వాడనా
చలువైన నీ మఱది చంద్రునంతవాడనా
సొలిమి నీతో బుట్టిన యింద్రునంతవాడనా ॥ కొసరి ॥

చనువున మీ తండ్రి కశ్యపునంతవాఁడనా
అనుజుఁడైన లక్ష్మణునంతవాఁడనా
మనవికి మీ బావ ధర్మజునంతవాఁడనా
అనఁగు దాతయైన భీష్మునంతవాఁడనా ॥ కొసరి ॥

మనికైన యల్లుఁ డభిమన్యునంతవాఁడనా
అనిరుద్ధుఁడు మనుమఁడంతవాఁడనా
ఘనుఁడ శ్రీవేంకటేశ కల్పించి నీ వాడించఁగా
పనిపూని మెలఁగేటి [1]ప్రతిమను నేను ॥ కొసరి ॥ 432

సాళంగనాట

కావకుంటే నేదీ గతి కమలాక్ష యిందరికి
నీవు వుపకారివై నిలిచితి గాకా ॥ పల్లవి ॥

జీవు వీడేరే కొఱకు శ్రీరంగవెంకటాద్రి
దేవభూములందు నీ దివ్యమూర్తులు చూపి
వేవేలు నీ గుణములు వేదశాస్త్రములఁ దెల్పి
యీవలా రక్షించేవు నిన్నేమని నుతింతుము ॥ కావకుం ॥

అంతటాఁ బాదతీర్థములైన గంగాదినదులు
బొంతనే యాడాడకు పుణ్యపురుషుల నిల్పి
వంత దీర నేకాదశివ్రతాచారాలు గల్పించి
యెంతెంత ప్రయాసపడే విదే పనై నీవు ॥ కావకుం ॥

నానావిధమంత్రపు నీ నామజపము గల్పించి
ధ్యానము యజ్ఞము మొదలైన పూజలు గడించి
యీ నెపాన శ్రీవేంకటేశ బ్రదుకు మనుచు
కానుకగొని యిచ్చేవు ఘనపదములను ॥ కావకుం ॥ 433

1. వే. పా. — ప్రతిమేను

గౌళ

వెడవిచారాలు వద్దు విష్ణుఁ డితఁడే
నెడయని వరము లిచ్చీ నీ దేవుఁడే ॥ పల్లవి ॥

మున్ను బలభద్రునికి మూర్తియై నిల్చినవాఁడు
నన్నిదై మునులచేఁ బూజ గొన్నవాఁడు
చెన్నుమీఱ శేషాద్రిశిఖరమై యున్నవాఁడు
యిన్నిటి కెక్కుడైనవాఁ డీ దేవుఁడే ॥ వెడ ॥

చదువులలోఁ జెప్పి స్వయంవ్యక్తమైనవాఁడు
కదిసి గుహానీసేవ గైకొన్నవాఁడు
వెదకఁగా సురలకు విశ్వరూపై యున్నవాఁడు
యెదుట గానఁగవచ్చీ నీ దేవుఁడే ॥ వెడ ॥

తొండమాంజక్రవర్తితో మాటలాడినవాఁడు
నిండుకొని పెద్దలకు నిధైనవాఁడు
అండనే శ్రీవేంకటేశుఁ డలమేలుమంగతోడ
యెండనీడకన్నులవాఁ డీ దేవుఁడే ॥ వెడ ॥ 434

76-వ రేకు కాంబోది

అటుగాన శరణంటి నపరాధము లెందుకు
తటుకున బ్రదికించి దయఁ జూడవే ॥ పల్లవి ॥

యెంచరాని నేరములు యిన్నిఁ జేసి యేలికకు
వంచనతో మొక్కితే భావము గరఁగు
పొంచి పొంచి వెగటుగాఁ బోరినవాఁ డైనాను
మంచిమాట లాడితే సమ్మతి హితుఁ డౌను ॥ అటు ॥

ఆనాజ్ఞ దోసినట్టే యాతఁడైనా యేలికకు
కావిక చేతి కిచ్చితేఁ గరుణ వుట్టు
మోసముతో సొమ్మెల్లా ముచ్చిలించి తిని వచ్చి
దీనతతో లెంక యైతే దిగులెల్లాఁ బోవును ॥ అటు ॥

వాలాయించి దూరుచేసి వచ్చియైనా యేలికెకు
వేళ గాచి కొలిచితే వేడుక పుట్టు
యీలీల శ్రీవేంకటేశ యేజాతివాఁ డైనాను
మూల నీముద్ర మోచితే మునుపే రక్షింతువు ॥ అటు ॥ 435

బౌళి

ఇతఁడే బ్రహ్మస్వరూప మితఁడే పరతత్వము
యితఁడే స్వయంవ్యక్త మిటని తలఁచుఁడీ ॥ పల్లవి ॥

హరి వేంకటాద్రి నుండు నని పురాణములు చెప్పు
పరమేష్ఠికి విశ్వరూపము చూపినందుకు
సరుసనే జనులకు స్వప్నములో మాటలాడి
పరుషలకు వరాలు పైపై నిచ్చీని ॥ ఇతఁడే ॥

మునులు పూజించి రట మున్నే యీ మూర్తిని
సనకాదియోగీంద్రు లిచ్చటనే వెదకిరటా
యెనలేని మహిమలు యెప్పుడునుఁ గలవట
ఘనదివ్య జ్ఞానసిద్ధిగలవాఁడట ॥ ఇతఁడే ॥

అలమేల్మంగ పురమందుఁ గాఁపుర మున్నది
యిల శ్రీవేంకటేశుఁ డితఁడై వున్నాఁడు
తలఁప నితని పేరే ధరించిరి లోకు లెల్లా
తెలుసుకొంటేఁ దానే దృష్టదేవుఁడు ॥ ఇతఁడే ॥ 436

## గుజ్జరి

ఎక్కడ వోయెనో జాతస్మరత్వము యేమి సేయఁగలవాఁడను నేను
దిక్కు నీవె హరి నన్నుఁ గాచుటకు దేవదేవ యిఁక బోధించవే ॥ప॥

తిరముగ జన్మాంతరమున సంపాదించిన సుజ్ఞానంబున
స్మరించి యీ పుట్టుగునఁ గడమ నే సాధించెద నని యంటినా
అరయఁ దల్లి గర్భంబున వెడలినయపుడే అన్నియు మఱచితిని
ధరలోపల నే విడువక ద్రావిన మరులుఁ బాలు నను మంకుఁజేసెను ॥

అంతట నేఁ బెద్ద వెరిగి బుద్ధెఱిఁగి అటు నీ మాయా ప్రపంచమునను
చెంతల బహువిధసృష్టిలోఁ దగిలి చిక్కువడుచు నే భ్రమసితిని
చింతించినే మఱి పెక్కులు చదువుచు చిత్తములో బహుసంశయములఁబడి
అంతట సంతట జరగి జరగి కడు నజ్ఞానముపాలైతిని ॥ ఎక్కడ ॥

ముదిసినపిమ్మట లోభమోహములు ముంచుకొనఁగ నటు లోలుఁడనైతి
వదలక భువిపై బ్రహ్మదేవుఁ డటు వ్రాసిన వ్రాతలు నిజమాయె
చెదరక యలమేల్మంగ విన్నపము చేకొని శ్రీవేంకటేశ కాచితివి
బ్రదికితి నిఁక సూచార్యునియానతి ఫలియించెను నా భాగ్యమువలన॥ 437

## బౌళి

సంగరహితుఁడైనఁ గాక శాంత మాత్మ కేల కలుగు
సంగ తెలుఁగనట్టివారి జాడ లూరకుండునా ॥ పల్లవి ॥

వెలయ నగ్నిపొంతనున్న వెన్న గరఁగ కేల మాను
పెలుచఁ జల్లతోడిపాలు పేరకుండునా
అలరి యరదు (?) వద్ది తీగె అంటఁబార కేలమాను
చెలులసరస మున్నవారిచిత్త మూరకుండునా ॥ సంగ ॥

బెరసి యినుముతోడియగ్ని పెట్టుపడక యేలమాను
విరులతేనె చూచి తేఁటి విడువ నేర్చునా
వొరసి యుల్లిఁ గూడి కప్ర మ్మ్రుగగంధ మేల మాను
సిరులతోడ మెలఁగువాఁడు చింత లేక వుండునా ॥ సంగ ॥

వూరిచవుటనేల జలము లుప్ప నుండ కేల మాను
వూరుగాయకడవ బేట్లు వురుల కుండునా
కోరి శ్రీవేంకటేశుకొమ్మ యలమేలుమంగఁ
జేరకున్నవారికతలు చెప్ప నెట్టువచ్చును ॥ సంగ ॥ 438

## మలహరి

మఱవఁగ నియ్యదు రేఁచును మాయాప్రపంచమిదివో
తెఱఁ గిఁక నేదో తెలియదు దేహము మోచినను ॥ పల్లవి ॥

యెక్కడి మనోరథంబులు యెన్నో తలఁపునఁ బాయను
తక్కక భుజించి యేకాంతంబున నున్నపుడు
చొక్కపు చుట్టరికంబులు చుట్టుక యింటికి వచ్చును
గక్కన సంసారబంధము కట్టుకొనినయంతా ॥ మఱవ ॥

పెనగొని పంతపుమాటలు వెక్కులు నోరను వెడలును
గొనకొని నలుగురిలోపలఁ గూచుండినవేళ
వనితలు వద్దనె వుండిన తావులు తానే కూడును
మన సొడఁబడి తనలోఁ గామము మిక్కుటమైనా ॥ మఱవ ॥

చేతులఁ బెనగొని కర్మము చేతలు యేమో సేయించు
యేతుల రాజ్యమదంబున నెనసిన సమయమునా
యీతల శ్రీవేంకటేశ్వర యేలితి విటు నను నీవే
కౌతుకముగ శరణాగతి కాచును మమ్మెపుడు ॥మఱవ॥ 439

సామంత

నే నే భాగ్యవంతుఁడను నీ కృప గలిగె నాకు
జ్ఞాన మిచ్చితివి నే సంసారము సేయఁగాను ॥ పల్లవి ॥

పుట్టుదరిద్రుఁడై వున్నప్పుడు వచ్చిన సంపద
లట్టే నేఁపచేఁదు దాగేయప్పటి తీపు
దట్టమై యాఁకలిగొన్నతటిఁ గల యాహారము
గట్టిగాఁ జవియైనట్టు గలిగె నీ భక్తి ॥ నేనే ॥

చిక్కులేక భీతివాసినమీదిసంతోషము
యెక్కువ రోగము మానిన సౌఖ్యము
మిక్కిలి యప్పులు దీని మెఱసే దొరతనము
గక్కన నా కబ్బినట్టు గలిగె నీ భక్తి ॥ నేనే ॥

జడిసి యెండదాఁకిన సమయమందలి నీడ
అడవిలోపల సహాయమైన తోడు
అడరి దొరకినట్టు లట్టే శ్రీవేంకటేశ
కడఁగి నీ కృపవల్లఁ గలిగె నీ భక్తి ॥ నేనే ॥ 440

77-వ రేకు వరాళి

ఆ మూరితియే యీ మూరితి అందు నిందు భేదము లేదు
సోమార్కనేత్రుఁడ విశ్వరూపములు చూచినవారమే మును నేము

బలిమితోడ వత్సాపహరణమున బ్రహ్మకు నీ మాయ చూపితివి
విలసిల్లఁగ రణభూమిని నరునకు విశ్వరూప మటు చూపితివి
అలరిన నీ రూపు జలమధ్యంబున అక్రూరున కటు చూపితివి
చెలఁగి కుమారస్వామికి నా రూపు శ్రీ వేంకటగిరిఁ జూపితివి

దైవికముగ దుర్యోధనుసభను ప్రతాపము నీ రూపు చూపితివి
ఆ విధముననే నీరూప ముదంకు నా శ్రమమున నీటు చూపితివి
నీవిధ మెఱుఁగని భీష్మకునకు మఱి నిర్మలరూపము చూపితివి
శ్రీవేంకటగిరి నారూపంబే చేరి పరుషలకుఁ జూపితివి

పుట్టినపుడే వసుదేవునకు చతుర్భుజముల నీ రూపు చూపితివి
జట్టిగ గొల్లెతలకు రూపము రా సక్రీడలలోఁ జూపితివి
యిట్టే నారదునకు ద్వారకలొ యింటింట నీ రూపు చూపితివి
పట్టుగ శ్రీవేంకటేశ్వర అ రూపమె మాకివ్వుడు చూపితివి ॥441

## సామంతం

దైవమా నీతప్పు లేదు తలఁచేవారి భాగ్యమే
వేవేలుగా మతియించీ వేదములే నిన్నును ॥ పల్లవి ॥

నీవు గలవనేచోట నీ గుణములు గలవే
నీవు లేని చోట నిర్గుణ మౌను
భావించితే మనసులోఁ బరగు నీ సాకారము
ఆవల నిన్నుఁ గానని దది నిరాకారము ॥ దైవమా ॥

యెఱిఁగి కనుఁగొంటేను యీ జగ మెల్లా నిజము
యెఱుఁగక మఱచితే నింతా మిథ్యా
వుఱక భక్తి సేసితే నుండు నందు భేదము
నెఱియా నొల్లకుండితే నిలుచు నభేదము ॥ దైవమా ॥

తపము ఫలించెనంటే దంత నుండు మోక్షము
యెపుడు నిష్ఫలమంటే యెన్నఁడు లేదు
కృప నలమేల్మంగ కధిప శ్రీవేంకటేశ్వర
కపటము లేక నేల కావవే యిందఱిని ॥ దైవమా ॥ 442

## లలిత

కటకటా యీ యాత్మ లేగతి నీదేరఁ గలరు
యిటు నీకు శరణంటే యిట్టే రక్షింతువు ॥ పల్లవి ॥

చేరి నీ మహిమ చిరజీవుల నడిగే మంటే
ఆ రీతి జీవులు బ్రహ్మాది దేవత లింతే
వారూఁ దమపుట్టిన యవ్వలగాని తొల్లింటి
నీ రూప మింతింతని నిశ్చయింప లేరు ॥ కటకటా ॥

అందరికి శ్రుతులే ఆధార మనాదినుండి
పొందుగా నడిగే మంటే పొడచూప వదియును
కందువ ఋషులపాఠక్రమముల వచ్చె నింతే
అందరియర్థములు నిశ్చయము సేయ లేరు ॥ కటకటా ॥

అదిగాన యెంచి సనకాదులు శుకాదులును
మొదలనే నినుఁ గొల్చి ముక్తు లనిపించుకొనిరి
అదనఁ జిక్కిన వుపాయముల నింత వున్నదా
పదిల మలమేల్మంగపతి శ్రీవేంకటేశా ॥ కటకటా ॥ 443

## బౌళిరామక్రియ

ఇంత మాత్రము మా సేవ మిందు నీ కేమి గూడీని
యెంత ధర్మమునకు రక్షించేవు నీవు నన్ను ॥ పల్లవి ॥

పిడికెడు బియ్యమే పెద్దరికంబగు చెలిమి
[illegible]దీఁబడ సంధ్య మూఁడుదోసిళ్ల నీళ్ల
నుడిగే జపము పేళ్ల నూఁటయెనిమి దెంచేది
ఒడుపుకొనేది తీర్థస్నానము లన్నియును ॥ ఇంత ॥

వూరక యాఁకలి గొని వుండేది మా వ్రతములు
నీరసపు టాహారాలు నిష్ట లెల్లాను
వూరఁ దోఁటల పువ్వు లొగి దేవపూజలు
గోరమైన బతుకులు కోరేటి తపములు ॥ ఇంత ॥

బలసాకు తిలలు దర్భలు పితృపూజలు
పలుకకుండేది మా బలు మోనము
యిలపై శ్రీవేంకటేశ యిందు నిన్ను మెప్పించే మా
కలిగినది మాకు నీఁక మణి కాకా ॥ ఇంత ॥ 444

సామంతం

ఎట్టు దోయవచ్చు వీని నెంతటివాని కైనాను
పట్టి నీకు శరణంటే బ్రతికింతువు గాక ॥ పల్లవి ॥

మాలతనమువంటిది మదిఁ దగులుఁ గామము
ఆలరి ముట్టువంటిది యటుఁ గ్రోధము
కేలి నొడిగించు నెంగిలివంటిది లోభము
వాలాయించి యెందుండైనా వచ్చును లోకులకు ॥ ఎట్టు ॥

చుట్టి మద్యమువంటిది చొక్కించు మోహము
దట్టి మాంసమువంటిది పయోమదము
పుట్టిన భ్రమవంటిది పొదిగిన మచ్చరము
వుట్టిపడి నోహరించు నూరకే ప్రాణులను ॥ ఎట్టు ॥

గోడమఱఁగువంటిది గుట్టుతోడి సంసారము
వీడని కట్టువంటిది వేడుక యాస
యీడనే శ్రీవేంకటేశ యేలితివి నీ దాసుల
జాడ దప్ప నియ్యవు యీ చందము జీవులది ॥ ఎట్టు ॥ 445

## శంకరాభరణం

తనమననే తనకు తారుకాణవచ్చుఁగాక
వినుకలి పరబుద్ధివీసులఁబట్టినా ॥ పల్లవి ॥

చుట్టమైనవాఁడు తనచోటికి నమ్మికె గాక
వెట్టివాఁడు సత మౌనా వేగినంతతాను
అట్టే తనయింటి యన్న మాఁకటి కొదగుఁ దాక
పొట్టఁబొరుగు విందులు పొద్దు దప్పకుండునా ॥ తన ॥

వాడియైన యిల్లాలు వంశమున కెక్కుఁగాక
కూడగొట్టుకాంత తనకుల మయ్యీనా
వాడలో మంచిగుణము వాసి వన్నెఁ దెచ్చుఁగాక
యేడనైనా యపకీర్తి హీనమే కాదా ॥ తన ॥

యెక్కువ హరిఁ గొల్చితే నిహపరము నిచ్చుఁ గాక
తక్కిన దేవత లింతటి కోపేరా
చక్కని శ్రీవేంకటేశుఁటు సర్వాంతరాత్మకుఁడు
తక్కక మనుజులాల తలఁచి బ్రదుకరో ॥ తన ॥ 446

## అనుబంధము – ౧

[శ్రీరంగమునుండి తెప్పించిన. రాగి రేకులయం దీక్రింది సంకీర్తనలు నూతనముగా లభించినవి.

శ్రీ తిరువెంగళనాథదేవునికి తాళ్లపాక అన్నమాచార్యుల కొమారుఁడు తిరుమలాచార్యులు విన్నపము చేసిన అధ్యాత్మసంకీర్తనలు.

18–వ రేకు కీ. 15. సాళంగనాట

ఆదినారాయణ నాకు నభయ మీవె
కాదని తప్పు లెంచక కరుణానిధీ ॥ పల్లవి ॥

తుదకెక్క నింద్రియపు దొంగలకుఁ దాపిచ్చితి
యెదుటికి రాఁగా నీ వే మందువో
మదించి నాలో నుండఁగా మఱచితి నే నిన్ను
యిదె కాను కియ్యఁగా నీ వేమందువో ॥ ఆది ॥

పక్కన నీ యాజ్ఞ దోసి పాపము లెల్లాఁ జేసితి
యిక్కడనే మొక్కఁగా నీ వేమందువో
దిక్కు నీ వుండఁగాఁ బరదేవతలఁ గొలిచితి
నెక్కొని రక్షించు మంటే నీ విఁక నేమందువో ॥ ఆది ॥

తొట్టి కామక్రోధాలతో దూరు లెల్లాఁ గట్టుకొంటి
యిట్టె ముద్ర మోచే నంటే నేమందువో
నెట్టన శ్రీవేంకటేశ నీకు నలమేల్మంగకు
గట్టిగా నే లెంక నైతి కరుణిం చేమందువో ॥ ఆది ॥ 447

18–16 దేసాళం

నీ వెంత నే మెంత నీ కృప యెంచుట గాక
భావింప స్వతంత్రుఁడవు పరమేశ్వరుఁడవు ॥ పల్లవి ॥

పాదించరానివాఁడవు సకలోపాయములను
సాదించరానివాఁడవు చొచ్చి వెదకి
సాదించరానివాఁడవు వాకుచ్చి యెవ్వరికిని
పాదుకొనఁ గొలిచితే భక్తసులభుఁడవు ॥నీవెంత॥

మించరానివాఁడవు మేటిసురలకు నైనా
యెంచరానివాఁడవు యిట్టట్టనుచు
వంచరాని వాఁడవువడిఁ బ్రతాపములను
పంచనుండి నుతించితే భక్తసులభుఁడవు ॥నీవెంత॥

పట్టరానివాఁడవు బలిమి నేరుపులను
ముట్టరానివాఁడవు మొక్కలాననను
నెట్టన శ్రీవేంకటేశ నీ వెదుట నున్నాఁడవు
బట్టబయలు మొక్కితే భక్తసులభుఁడవు ॥నీవెంత॥ 448

18-17 రామక్రియ

ఎట్టు మన్నించేవో నన్ను యిటువంటి వాఁడను
దట్టపుటాసల నిన్నుఁ దడవుచున్నాఁడను ॥పల్లవి॥

పలుమారు మొక్కఁగాను పరాకు సేసిన ట్టానో
మలసి జపించఁగాను మతి యెంత గరఁగునో
కొలువఁగాఁ గొలువఁగా కొసరిన ట్టానో
తల పెఱుఁగక నిన్నుఁ దగులుచున్నాఁడను ॥ఎట్టు॥

చేరి పూజించఁగా నిన్నుఁ జిక్కించు కొన్న ట్టానో
సారె నారగింపించఁగా చవి మరపిన ట్టానో
వూరకే సేవ సేయఁగా వొలవేసినట్టానో
నోరఁగొలఁదుల నిన్ను నుతించుచున్నాఁడను ॥ఎట్టు॥

ఆటలాడి నవ్వించఁగా నలయించి నట్టానో
పాటించి శరణనఁగా పట్టి వెనఁగిన ట్టానో
వాటమై శ్రీవేంకటేశ పరదుఁడవు నీ వైతే
మేటి నా యాసల నిన్ను మెప్పించుచున్నాఁడను ॥ ఎట్టు ॥ 449

19-వ రేకు. 19. కీ. గుజ్జరి

విన్నప మిదియే వేవేలకు గోవిందా గోవిఁదా
సన్నుతించెదను నావలనఁ గలుగు సర్వాపరాధము లెంచకుమీ ॥పల్లవి

యెఱఁగమినాది యెఱుక నీపని యేమరి సంసారినైన యిన్నాళ్లను
మఱతును నేను మఱవవు నీవు మదమున నిరు లుప్పతిల్లఁగా
కొఱగాను నేను కొఱగలవు నీవు కామ్మలవలపులఁ దగిలితిఁ గనక
మఱి నీవే గతి రక్షింపుము నా మర్మము నీచేత నున్నది సుమ్మీ ॥విన్న

నేరమి నాది నేరుపు నీది నేఁబుట్టుగులకు లోనైనయపుడే
కోరుదు నేను కోరవు నీవు గొనకొని యాపదలు పైకొనఁగా
దూరుదు నేను దూరవు నీవు తొరలి పురాకృతకర్మము లప్పుడు
యేరీతినైనా నీవే దిక్కింక యిదె నీకు శరణు చొచ్చితిఁ జుమ్మీ ॥వి

తలఁచమి నాది తలఁపు నీది యిటు తగ నంతర్యామివి గలకాలము
కొలుచుట నాది కొలువుగొనుట నీది కూరిమితో నే నీకు మొక్కఁగా
ఫలము నాది నా ఫలదుఁడవు నీవు పరికింపఁగా శ్రీవేంకటేశ్వర
బలువుఁడవు నీవు నన్ను నేలు నాపాలిదైవమవు నీవే సుమ్మీ ॥విన్న 459

20-వ రేకు. కీ. 6. సాళంగనాట

హరిదాసుల మహి మల్లదివో
నరులు యిదే నమ్మట గాక ॥ పల్లవి ॥

పెక్కు తపస్యులు పెద్దలు [1]ఋషులు
చుక్కలై యున్నారు చూచితిరా
యెక్కడి ముగితి యెవ్వరి కున్నది
వొక్క శుకునకే యొనరెఁ గాక ॥హరి॥

తీరని యమృతపు దేవత లిందరు
మేరువం దున్నారు మెచ్చితిరా
యీరీతి వైకుంఠ మెవ్వరి కున్నది
నారదాదులకే ననిచెఁ గాక ॥హరి॥

అందు నీకాకాతమసటి (?) బ్రహ్మముఁ
బొంది యెవ్వరైనఁ బొడగంటిరా
విందువలెనే శ్రీవేంకటేశ్వరునిఁ
జెంది పరమ్ములు చేకొంటిరా ॥హరి॥ 451

20-18 వరాళి

బుద్ధి చెప్పఁగదవే పురుషోత్తమా
శుద్ధముగా నీ శరణు చొచ్చితిమి నేము ॥పల్లవి॥

చదివినాఁ దెలుపని శాస్త్రముఁ గోపించరాదా
కొదవెట్టుక రేఁచేటి కోపముఁ గోపించరాదా
పదరి తొల్లి సేసిన పాపాలఁ గోపించరాదా
యెదటివారిపై జీవుఁ డేల కోపగించీనో ॥బుద్ధి॥

పలుమారు వచ్చే కోపమునే కోపించరాదా
మ........మట్టుపడని మనసుఁ గోపించరాదా
అలయించి తన్నుఁ దిప్పే ఆసలఁ గోపించరాదా
తలఁపక జీవుఁ డేల తాఁ గోపగించీనో ॥బుద్ధి॥

వేఁడుకొన్నా డాఁగి పొయ్యే విరతిఁ గోపించరాదా
వాఁడిమి సంగాతవోషవర్గముఁ గోపించరాదా
పోఁడిమి శ్రీవేంకటేశ పొంచి నాలో నున్నాఁడవు
నేఁ డెవ్వరితో జీవుఁడు నిక్కి కోపగించీనో ॥బుద్ధి॥

1. తే. పా. – ఋషులు (మునులు అనియు నుండఁదగు)

## అనుబంధము — 3

[శ్రీరంగమునుండి తెప్పించిన రాగిరేకులయందీ క్రొత్త సంకీర్తన లన్నమాచార్యుల పేరఁ గలవు.]

శ్రీ తిరువేంగళనాథదేవునికి తాళ్లపాక అన్నమాచార్యులు విన్నపముచేసిన అధ్యాత్మసంకీర్తనలు

7—వ రేకు కీ 9 గుండక్రియ

జీవాత్మని దీమముగాఁ జేసుక యిందరిఁ గూడుక
కావలి దిరిగెద రిందుకుఁ గర్తలి దెవ్వరొకో ॥ పల్లవి ॥

పంచేంద్రియములి దెవ్వరు పంచభూతము లెవ్వరు
పంచప్రాణములనియెడు ప్రభువు లి దెవ్వరొకో
పంచమహాపాతకములఁ బాల్పఁబడువా రెవ్వరు
పంచత్వంబునఁ బొందఁగ భారకు లెవ్వరొకో ॥ జీవా ॥

తప్పక తిరువేంకటపతిఁ దలఁచెడివా రది యెవ్వరు
వొప్పగు సౌఖ్యము వొడగవ యోగ్యు లి దెవ్వరొకో
వొప్పుల తప్పుల చేఁతల నొడఁబడ నొల్లక సకలముఁ
దప్పించుక పుణ్యులు గాఁదగు వా రెవ్వరొకో ॥ జీవా ॥ 453

7—10 కాంబోది

మక్కువ వలర జేసులైన మంచిపండు చూచి నోరు
గుక్కిళ్లు మింగఁ జొచ్చె కొమ్మ యేమి సేతమే ॥ పల్లవి ॥

పేరులేని రూపులేని పెద్దగురువు నొకనిఁ దలఁచి
వూరులేని యింటిలోన నుండఁ దలఁపఁగా
కూరలేని కూడు మిగులఁ గుడువఁ దలఁచి యాసపడెడు
నీరజాక్షి యొకతె దీని నేలఁత యేమి సేతమే ॥ మక్కువ ॥

అడుగులేని కడువలోన వధికమైన నీట నగ్గి
కరఁగి రవులుకొలిపి లోన గాలి చేతఁ గాఁగఁగా
వుడుకుదెరఁగ కందులోన నుడుకకుండు చెఱుఁగరాదు
వెదలిపోవు చెఱుఁగరాదు వెలఁది యేమి సేతమే ॥మక్కువ॥

మాఁకులేని పువ్వులందు మంచిమంచి రేకు లెల్ల
వేఁక పడక చేకొనియ వేంకటాద్రినాథుఁడు
తోఁకవంక పెద్దతెరువు తోవ గానరాక పోయె
కాఁకదేర దీ తలఁపు కాంత యేమి సేతమే ॥ మక్కువ ॥ 454

## సామంతం

మంచం బెక్కినపిమ్మట మరి వావియు లేదు
చంచల ముడిగినపిమ్మట శంకకుఁ బనిలేదు ॥ పల్లవి ॥

పదిలంబుగ సర్వాత్మకభావము దెలిసిన పిమ్మట
మనమున నెవ్వరిఁ జూచిన మొక్కక పోరాదు
హృదయము పరమేశ్వరునకు నిరవై పోయిన పిమ్మట
యెదిరిని కెలఁకులఁ జూడను ఇతరము పనిలేదు ॥ మంచం ॥

సకలేంద్రియములు హరిపై చయ్యనఁ బెట్టిన పిమ్మట
వాకటియు నోరికిఁ జవియను వొద్దిక పనిలేదు
వికసించిన పరిణామము వెల్లువ ముంచిన పిమ్మట
చికురము ముడువనుఁ గట్టను చీరకుఁ బనిలేదు ॥ మంచం ॥

పరమాత్ముఁడు తిరువేంకటపతి యని తెలిసిన పిమ్మట
పరిపరి చదువుల లంపటములఁ బడఁ బనిలేదు
హరియే చైతన్యాత్మకుఁ డని తెలిసినపిమ్మట
దురితములకుఁ బుణ్యములకు త్రోవే పనిలేను ॥ మంచం ॥

7—12 సామంతం

మానని వుండ్లు మానిన
అనుమానము తన కేమీ ॥ పల్లవి ॥

పడరానిపాట్ల నెల్లఁ బరచి పోయిన తపులు
విడిచి యెవ్వరిఁ బట్టి వెంచినఁ దన కేమి
కడఁగి తన్నుఁ బట్టి గాసి నేసిన భూత
మెడప కెవ్వరిఁ బట్టి యేఁచినఁ దన కేమి ॥మానని ॥

కాడువద్ద తన కాలి సంకెల కీలు
వూడి యెవ్వరికాల నుండినఁ దన కేమి
పాడు వరచి తన్నుఁబట్టి కట్టిన పెద్ద
తాడు యెవ్వరిమెడఁ దగిలినఁ దన కేమి ॥ మానని ॥

తిరువేంకటాచలాధీశుని కృపచేత
దురిత కంటకములు దొలఁగినఁ దన కేమి
పరివోని దురితకూపములైన దుష్ట
పరవశములు దన్నుఁ బాసినఁ దనకేమి ॥ మానని ॥ 456

8—వ తేకు కీ 2 బౌళి

నిలువు నా నుడిలోన నిజముగా నిపుడు
తలఁగఁ జెల్లదు నీ దాసుల యెడలను ॥ పల్లవి ॥

బలిమి గద్దని మిట్టిపడినఁ బోనియ్య
తల దూర్చుకొని లోన దాఁగినఁ బోనియ్య
వెలుచుఁదనమున గిపెట్టినఁ బోనియ్య
చెలఁగి నూరు మోము నేసినఁ బోనియ్య ॥ నిలువు ॥

కొంచెపడి యెంత వేఁడుకొనినాఁ బోనియ్య
    పించెపుఁగైదువ జళిపించినఁ బోనియ్య
    వంచించి రాజవైన నవ్వలికిఁ బోనియ్య
    మించిన ముసలిపై మీఱినఁ బోనియ్య ॥ నిలువు ॥

పడఁతులలోన భంగపడినఁ బోనియ్య
    కడుఁ గరాళించిన కదలి పోనియ్య
    విడువ నీ పాదారవిందము నా తలపై
    నిడుకొందు వేంకటేశ యేమైనాఁ బోనియ్య ॥ నిలువు ॥ 457

8—3 సాళంగనాట

కామక్రోధవికార జలనిధికి కలశభవుఁడు మీ నామము
    భీమగుణత్రయ బిసకాండములకు బిరుదుహంస మీ నామము

బహుళదురిత పటుపటల మను ఘన
    గహన దావశిఖి గణుతింపఁగ మీ నామము
    సహజ కలుషతమిస్రముఁ దొలగింపఁగ నహ
    రహముల వెలిఁగెడి రవి [1]బింబమైనది మీ నామము ॥ కామ ॥

జననబంధదోషములను గిరులకు
    ననుపమ మగు నిష్ఠుర నిర్ఘాతం బరయఁగ మీ నామము
    ఘనసంసారం బను పెనుసర్పం
    బునకును మదమున గరుడుఁడు మీ నామము ॥ కామ ॥

తీరని పంచేంద్రియ మేఘములకు
    ఘోరమారుతవిహారం బైనది మీ నామము
    శ్రీ రమణీశ్వర శ్రీ వేంకటపతి
    ధారుణిఁ బొగడఁగఁ దగినది మీ నామము ॥ కామ ॥ 458

1 —జేపా బింబైనది

8–4 శంకరాభరణం

ఏమి చెప్పేది దిందు నేమి గలదు
సామజముతోఁ బెనఁగ సమకొనెడు మనికి ॥ పల్లవి ॥

బొంతవలపులతోడఁ బొరలాడు మనికి
దొంతి యాపదలె తనతొడవైన మనికి
ముంతలోపలినీట మునిఁగేటి మనికి
సంతలో కూటములె చవియైన మనికి ॥ ఏమి ॥

కొనకొన్న దురితములె కూడైన మనికి
కను మాయసంపదలఁ గాఁగేటి మనికి
పనిలేని[2] విషయముల బంటైన మనికి
వెనక ముందర చూడ వెలియైన మనికి ॥ ఏమి ॥

యేవగింతల యాట నెదురీఁదు మనికి
చావుతో సరియైన జగడంపు మనికి
శ్రీవేంకటేశునిఁ జింతసేయని మనికి
యీవలావలఁ దిరిగి యిట్లైన మనికి ॥ ఏమి ॥ 159

9–స తేకు. కీ. 1. భూపాళం

కొండా చూతము రారో కొండుక తిరుమలకొండా
కొండని యడిగిన వరము లొసఁగు మా కొండలతిమ్మయ కొండా ॥ప

మేరువు మును స్తుతియింపఁగను వారిజసంభవుఁడా
పేరు కలుగు నవరత్నంబులు బంగారము కల్పతరువూ
మేరకు మీఱఁ గని నెలవున నారుగ నిదెనొకో యనఁగా
దారుణి బ్రహ్మాండములకు నాధారంబగు మా కొండా ॥ కొండా ॥

గరుడాచలం బనఁగా శ్రీవేంకటశైలం బనఁగా
గిరులకు నేలికె యగు ననంతగిరి దా నీ గిరి యనఁగా
సిరులాయఁ జనమగు యంజన శబరి యనెడి నామములా
పరగఁగ నాలుగు యుగముల వెలసిన ప్రబలంబగు మా కొండా ॥

2 తేఫా–విషముల

పొదలూ సొంపగు నింపుల పూఁబొదలూ వాసననదులూ
కొదలూ గల తామరకొలఁకులపై మెదలఁ దుమ్మెదలూ
కదలి ఫలయానిలు పలపులపస కదళీవనములనూ
మొదలుగా నెల్లప్పుడు నీ సంపదలు గల మా కొండా ॥ కొండా ॥

జంతువు లెల్లను మునులూ సకలమైన దేవతలూ
జంతువుల యెలుఁగులు వేదసారంబగు హరినుతులూ
చింతామణులట రాళ్లెల్లను సిరులనెలవు లా గుహలూ
సంతతసౌభాగ్యంబుల నొప్పెను సందడిగల మా కొండా ॥ కొండా ॥

వొకచో బ్రహ్మాదులు మునులును వొకచో నింద్రాదులునూ
వొకచో భాగవతులు యతులు శ్రుతులు వొకచోఁ జంద్రార్కులు
వొకచో తీర్థంబులు గిరులును వొకచో యోగీశ్వరులూ
అకలంకత తనుఁ గోరి తపము సేయ నాస లెఱుఁగు మా కొండా ॥ కొ ॥

శుకములతోఁ జదువుదురా శుకబ్రహ్మాదులు శ్రుతులూ
తకదిమ్మని యాడించు మయూరతతిని యోగీశ్వరులూ
సకలపురాణంబులు విందురు మఱి పికశారికలచే మునులూ
ప్రకటితముగ నీ విద్యల నొప్పెడు భాగ్యముకల మా కొండా ॥ కొ ॥

స్వామితీర్థములకును స్వామిపుష్కరణియునూ
పామరులా యమపులఁ జేయును పాపవినాశనమూ
తా మహిఁ గోరిక లిచ్చుఁ గుమారధారయు పాండవపరసీ
కామితఫలగాయిని ఆకాశగంగయుఁ గల మా కొండా ॥ కొండా ॥

యిదియె క్షీరాంబుధి యనుచు మరి యిదియె ద్వారక యనుచు
యిదియె నందవ్రజ మనుచును మరి యిది దా నయోధ్య యనుచూ
యిదియె వైకుంఠం బనుచును యిది పరతత్త్వంబనుచు
యిదియె పరమపదం బనుచు వేదములు యెన్నఁగఁ గల మా కొండా ॥

చలఁచిన శుకశౌనకాదులకు తలఁచిన తలఁ పొసఁగినా
తలఁపులోపల నెలకొన్నా దయతో న న్నేలినా
చెలువుఁడు మా వెంకటరాయఁడు సిరులనెలవు చేకొన్నా
కలియుగవైకుంఠం బను నామము గలిగి వెలయు మా కొండా ॥కొ॥ 460

9-5 సామంతం

తరి విధానము గన్నదాఁకా దరిద్రంబు
స్థిరముగా కివి గవిన సిరు లేమి బ్రాఁతి ॥పల్లవి॥

మొదల గోవింద యను మూడక్షరంబులును
పదిలముగ నోరఁ బనుపడు దాఁకానె
కదియఁగా కాపదలు కలుషములు జీవులకు
చెదరుగా కివి గవిన సిరు లేమి బ్రాఁతి ॥తరి॥

నారాయణా యనెడి నాలుగక్షరములు
పేరుకొని నోరి కచ్చిన దాఁకానె
భూరిదుఃఖములు సలపులు సదా జీవులకు
చేరినా యవి గవిన సిరు లేమి బ్రాఁతి ॥తరి॥

వేంకటేశ్వర యనెడి వేదపంచాక్షరము
అంకురంబయి నోరి కవుదాఁకానె
జంకెనలు నలవు నలజడి గాక జీవులకు
యింక నివి గవిన సిరు లవి యేమి బ్రాఁతి ॥తరి॥ 461

9-8 బౌళి

విడువదు తన్ను విడువఁ జూచిన తన్ను
విడిచినఁ గాని విడువ దెన్నఁడును ॥పల్లవి॥

మానని పుంటికి మందు మంతరము లేని సంది
గోనెఁ బట్టినట్టి బెంక గోడమీఁది మన్ను
జ్ఞానము లేని యెఱుక సందుగిందు లేని యిల్లు
రానిపోనిచోటి యాస రాజులేని కొలువు ॥ విడువదు ॥

చిత్తములోపలివాఁడు చిత్తములవెలివాఁడు
చిత్తము మేన గూడఁ జేసినవాఁడు
చిత్తజజనకుఁడైన శ్రీవేంకటాద్రీశుఁడు మద
మత్తసమోహముఁ దన్ను నెడ ఇయ్యఁడైనా ॥ విడువదు ॥ 462

9-3 శ్రీరాగం

ఘనసుఖము జీవుఁ డెఱుఁగఁడు గాక యెఱిఁగినను
అనవరతవిభవంబు లప్పుడే రావా ॥ పల్లవి ॥

విసుగ కెవ్వరికైన వేఁడ నేర్చిననోరు
దెసలకును బలుమారుఁ దెరచునోరు
వసుధాకళత్రుఁ దడవదుగాక తడవినను
యెసఁగఁ గోరికలు తన కిప్పుడే రావా ॥ ఘన ॥

ముద మంది యెవ్వరికి మొక్కనేర్చినచేయి
పొదిగి యధముల నడుగఁ బూనుచేయి
అదన హరిఁ బూజసేయదు గాక సేసినను
యెదురెదురఁ గోరికలు యిప్పుడే రావా ॥ ఘన ॥

తడయ కేమిటికైనఁ దమక మందెడిమనసు
అడియాస కోరికల నలయు మనసు
వడి వేంకటేశుఁ గొలువదు గాక కొలిచినను
బడిబడినే చెదనిసంపద లిట్లు రావా ॥ ఘన ॥ 463

# సూచిక ౧

## సంకీర్తన రాగముల ఆకారాది సూచిక


| రాగములు | సంకీర్తన సంఖ్యలు |
|---|---|
| అహిరి | 236, 256, |
| కన్నడగౌళ | 282, 274, 356, 357. |
| కాంబోది | 94, 264, 283, 286, 365, 435, 454. |
| కుంతల వరాళి | 416. |
| కేదార గౌళ | 300, 307. 406. |
| కొండమలహరి | 48. |
| గుండక్రియ | 2, 49, 79, 87, 93, 98, 114, 224, 239, 278, 371, 388, 399, 400, 402, 453. |
| గుజ్జరి | 5, 10. 11, 32,, 50 52, 53, 57, 64, 65, 80, 103 113, 152, 165, 212, 226, 272, 284, 298, 316, 380, 382, 431, 437, 450 |
| గౌళ | 54, 140, 210, 214, 229, 237, 249, 261, 299, 318, 395, 434. |
| ఛాయానాట | 342. |
| దీపకం | 358. |
| దేవగాంధారి | 1, 31, 102, 183, 190, 195, 207, 275, |
| దేశాక్షి | 101, 123, 128, 131, 146, 148, 170, 173, 182, 198, 297, 322, 327, 331, 381, 410. |

| | |
|---|---|
| దేసాళం | 14, 30, 35, 68, 180, 199, 201, 240 328, 332, 361, 404, 448. |
| ధన్నాసి | 40, 42, 125, 281, 392. |
| నాట | 96, 99, 107, 119, 132, 191, 218, 251, 291, 292, 310, 323, 329, 337, 338, 339, 340, 341, 384, 389. |
| నారాయణి గౌళ | 373. |
| పాడి | 23, 139, 142, 150, 151, 171, 187, 209, 244, 273, 277, 289, 306, 364, 414, 426. |
| బంగాళం | 252. |
| బౌళి | 3, 6, 13, 16, 17, 20, 26, 38, 39, 44, 46, 58, 60, 66, 72, 76, 95, 100, 108, 115, 124, 158, 159, 168, 169, 221, 225, 233, 235, 259, 267, 268, 290, 293, 294, 330, 334, 354, 355, 376, 377, 378, 385, 408, 436, 438, 457, 462. |
| బౌళిరామక్రియ | 366, 444, |
| భూపాళం | 25, 127, 129, 144, 155, 161, 164, 189, 200, 201, 205, 215, 216, 254, 387, 408, 460. |
| భైరవి | 61, 248, 262, 266, 279, 305, 311, 363. |
| మంగళకౌశిక | 4, 12, 106, 326, 401. |
| మధ్యమావతి | 265, 397, 423. |

| | |
|---|---|
| మలహరి | 69, 74, 82, 126, 130, 145, 157, 184, 193, 196, 202, 203, 230, 302, 336, 427, 439. |
| మాళవి | 253. |
| మాళవిగౌళ | 8, 231, 343, 344, 345, 346, 347, 398. |
| ముఖారి | 86, 91, 104, 111, 143, 172, 186, 217, 243, 301, 324, 333, 405 |
| రామక్రియ | 37, 71, 112, 116, 118, 163, 219, 222, 242, 271. 312, 313, 359, 360, 369, 374, 391, 407, 409, 422, 449. |
| లలిత | 15, 21, 27, 63, 73, 75, 78, 81, 88, 92, 120, 121, 141, 177, 178, 185, 238, 257. 260, 280, 287, 288, 335, 379, 393, 396, 412, 417, 432, 443. |
| వరాళి | 223, 239, 362, 420, 441, 452. |
| శంకరాభరణం | 36, 83, 105, 135, 153, 154, 162, 166, 174, 179, 206, 234, 247, 255, 321. 370, 424, 446. 459. |
| శుద్ధదేశి | 77, 258. |
| శుద్ధవసంతం | 18, 19, 24, 29. 51, 55, 56, 70, 90, 181, 188, 270, 276, 295, 317, 319, 383, 419. |
| శ్రీరాగం | 138, 147, 194, 227, 241, 245, 285, 367 368, 375, 413, 421, 463. |

| | |
|---|---|
| సామంతం | 84, 85, 110, 117, 122, 133, 136, 137, 149, 167, 176. 197, 220, 228, 246, 282, 296, 309, 315, 325, 372, 418, 429, 430, 440, 442, 445, 455, 456. 461. |
| సాళంగం | 428. |
| సాళంగనాట | 7, 9, 28, 34, 41. 43, 45, 47, 59, 62, 67, 89, 97, 109, 134, 156, 160, 175, 192, 208, 211, 213, 250, 263, 303, 304, 308 314, 320, 348, 349, 350, 351, 352, 353, 390, 394, 411, 415, 433, 447, 451, 458, |
| సౌరాష్ట్రం | 33, 386, 425. |
| హిజ్జిజ | 22. |

# సూచిక - ౨

## సంకీర్తన అకారాది సూచిక

★


| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| అంతరంగములో నున్నహరి | గుజ్జరి | 382 |
| అంతా నీకులోనే | నాట | 251 |
| అందుకే నాపై దయ | లలిత | 396 |
| అందుకే వెరఁగయ్యీని | శంకరాభరణం | 36 |
| అందులకుఁ గాదు | దేవగాంధారి | 1 |
| అందులోనె వున్నవాఁడు | సామంతం | 133 |
| అక్కటా ప్రాణికిని | భైరవి | 262 |
| అక్కటా లోకోన్నతుఁడు | రామక్రియ | 71 |
| అచ్చముగా శ్రీహరింక | సామంతం | 167 |
| అజ్ఞాన జంతువ | బౌళి | 124 |
| అటమీఁద మరియేమి | గుండక్రియ | 79 |
| అటు యెవ్వరికిఁ గొర | గుజ్జరి | 212 |
| అటుగాన శరణంటి | కాంభోది | 435 |
| అటుగానా యేమిసేసినా | శుద్ధదేశి | 258 |
| అటువలెనె సుజ్ఞాని | శంకరాభరణం | 424 |
| అటువలెనే వుండవలదా | నారాయణగౌళ | 373 |
| అట్టివాఁడఁ గనకనే | సాళంగనాట | 9 |
| అట్టె నీ సుకృతము | లలిత | 287 |
| అట్టె పెంచితేఁ బెరుగు | వరాళి | 420 |
| అతఁడే గతి యంటి | సామంతం | 110 |
| అతనిఁ బాడెదను అది | దేసాళం | 404 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| అతిసులభుఁడవు నీ వని | బౌళి | 95 |
| అదియెవో శ్రీహరి | శ్రీరాగం | 147 |
| అనంత మద్భుత మాశ్చర్యం | సాళంగనాట | 308 |
| అనాదిజగములు | నాట | 107 |
| అనాదిసంసారి వటు గాన | లలిత | 121 |
| అనాథులఁ గాచుట | మలహరి | 193 |
| అనాథుల రక్షించేది | బౌళిరామక్రియ | 366 |
| అనుచు రావణసేనలటు | బౌళి | 158 |
| అన్నిటికి మూలము | శుద్ధవసంతం | 295 |
| అప్పటప్పటి వేళలు | కన్నడగౌళ | 232 |
| అప్పుడుగాని తలఁపు | బౌళి | 377 |
| అప్పుడే కృతార్థుఁడు | గౌళ | 54 |
| అయ్యో యేమరి నేనా | బౌళి | 6 |
| అలసితిని పుణ్యపాప | నాట | 384 |
| అల్లనాఁడే కంటి వింటి | మాళవి | 253 |
| ఆచార్యుఁడొక్కఁడే | నాట | 310 |
| ఆటవానికివలెఁ | బౌళి | 376 |
| ఆతుమ సంతోసపెట్టు | లలిత | 81 |
| ఆదినారాయణ నాకు | సాళంగనాట | 447 |
| ఆమూరితియే యీ | వరాళి | 441 |
| ఆసలు చెరుచకుమీ | లలిత | 238 |
| ఆహా యేమి చెప్పేది | సామంతం | 418 |
| ఇంచుకంత ధర్మములో | గుండక్రియ | 490 |
| ఇంతకంటె మటి నీవు | మంగళకౌశిక | 401 |
| ఇంతమాత్రము మానేమ | బౌళిరామక్రియ | 444 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| ఇంత సేయకుండితే | శ్రీరాగం | 421 |
| ఇంత సేసినవాఁడవు | గౌళ | 395 |
| ఇంతే మరేమి లేదు | లలిత | 75 |
| ఇంతేసి వారల కంటే | దేశాక్షి | 297 |
| ఇందరి కంటె నెక్కుడు | సౌరాష్ట్రం | 425 |
| ఇందుఁగల పస యెల్ల | పాడి | 187 |
| ఇందు నందు నెంచ | శంకరాభరణం | 153 |
| ఇందులోనే నెవ్వఁడను | దేవగాంధారి | 207 |
| ఇందులోనే నెవ్వఁడనో | నాట | 340 |
| ఇందు సాధించని యర్థ | పాడి | 273 |
| ఇందే కలిగె నీకు | సామంతం | 228 |
| ఇచ్చితివి తొల్లే నాకు | లలిత | 15 |
| ఇటువంటి దుర్గుణి | గుజ్జరి | 103 |
| ఇటువంటి వారల | బౌళి | 378 |
| ఇట్టివాని నన్ను దైవ | లలిత | 177 |
| ఇట్టే నా సేవలును | సామంతం | 282 |
| ఇతఁడే బ్రహ్మస్వరూప | బౌళి | 436 |
| ఇతని చందము | బౌళి | 115 |
| ఇతరము లేమియును | దేశాక్షి | 322 |
| ఇదిగాదు తెరువు | మంగళకౌశిక | 106 |
| ఇది తుద మొదలని | రామక్రియ | 360 |
| ఇది నీకు నుపకార | గుజ్జరి | 32 |
| ఇది నీ మాయో యింద్ర | దేశాక్షి | 410 |
| ఇదియె నాకు మతమిది | శంకరాభరణం | 166 |
| ఇదియే కామనివాన మిది | సాళంగనాట | 45 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| ఇది యొక్కటి వివేకులకు | మాళవిగౌళ | 231 |
| ఇదివో మా యజ్ఞాన | దేసాళం | 35 |
| ఇదె నీ చిత్తం బిక | గౌళ | 318 |
| ఇద్దరము నిద్దరమే | సామంతం | 246 |
| ఇద్దరు దేహసంబంధ | దేశాక్షి | 148 |
| ఇన్నాళ్లు నందు నిందు | గుండక్రియ | 114 |
| ఇన్నాళ్లు నాయహం | సాళంగనాట | 348 |
| ఇన్నిటికి మూలము | సామంతం | 372 |
| ఇన్నిఁ దమ కల్పితము | గుజ్జరి | 298 |
| ఇన్ని యుపాయము లింక | గుజ్జరి | 10 |
| ఇప్పుడు నమ్మినవారి | మధ్యమావతి | 265 |
| ఇవి నమ్మి గర్వించ | పాడి | 306 |
| ఇవియే తొల్లిటివారు | సాళంగం | 428 |
| ఈతని కెదురు లేదు | సాళంగనాట | 156 |
| ఈ దేహికి నింకాను | మంగళకౌశిక | 4 |
| ఈపాటి సుఖమూ | కాంబోది | 283 |
| ఈ యీ యీ యీ | గుజ్జరి | 431 |
| ఈశ్వరా నా భావ మిది | మాళవిగౌళ | 398 |
| ఉన్నతోన్నతుఁడు | సామంతం | 220 |
| ఉన్నమాట లింక నేల | లలిత | 27 |
| ఊరకే పాట్లఁబడి | బౌళి | 66 |
| ఎంచఁ బోతే మావల్ల | సామంతం | 176 |
| ఎంత గాలంబైనఁ దప్పదు | దేవగాంధారి | 295 |
| ఎంత గాలమైనా విట్టె | బౌళి | 259 |
| ఎంతటివాఁడవు నిన్ను | లలిత | 412 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| ఎంతపరమబంధుఁడవు | శుద్ధవసంతం | 29 |
| ఎంత పుణ్యమో నీకు | సామంతం | 315 |
| ఎంత బలిమి సేసినా | గుండక్రియ | 388 |
| ఎంత ప్రతాపమో నిది | లలిత | 393 |
| ఎంత మందెమేళము | గుండక్రియ | 399 |
| ఎంత లేదు లోకము | పాడి | 150 |
| ఎందలి వాఁడవో | లలిత | 63 |
| ఎందునుఁ బొందని | సామంతం | 117 |
| ఎక్కడ దాఁగఁగ వచ్చు | నాట | 389 |
| ఎక్కడ వోయెనో జాత | గుజ్జరి | 437 |
| ఎక్కడి జాలి యేఁటికి | ఆహిరి | 256 |
| ఎక్కడి పురాకృతము | సాళంగనాట | 7 |
| ఎక్కడి మాటలు యేఁటి | మలహరి | 302 |
| ఎక్కడి మానుషజన్మం | బౌళి | 38 |
| ఎక్కడి వుపాయముల | గుజ్జరి | 316 |
| ఎక్కువ తక్కువ లేవి | ముఖారి | 143 |
| ఎచ్చరి బ్రదుకవలె | సామంతం | 296 |
| ఎటువలె సిద్ధించు నీ | గుజ్జరి | 11 |
| ఎట్టు గడించె దైవము | సాళంగనాట | 47 |
| ఎట్టు దోయవచ్చు వీని | సామంతం | 445 |
| ఎట్టు మన్నించేవో నన్ను | రామక్రియ | 449 |
| ఎట్టు రక్షించేవో కాని | రామక్రియ | 222 |
| ఎదురా రఘుపతికి | సాళంగనాట | 213 |
| ఎన్నఁడు దేవునిఁ గనే | కొండమలహరి | 48 |
| ఎన్ని లేవు యీ యింద్ర | శుద్ధవసంతం | 317 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| ఎఱుఁగుకోలేని జీవి | శంకరాభరణం | 154 |
| ఎవ్వరివంకా నే మున్నది | శ్రీరాగం | 375 |
| ఎవ్వరు న న్నుద్ధరించే | బౌళి | 58 |
| ఎవ్వరు నాకు దిక్కు | గుజ్జరి | 284 |
| ఎవ్వ రేమి సాధించే | పాడి | 139 |
| ఏకాలము నామనే | పాడి | 364 |
| ఏఁటికి నీ కితర | గుజ్జరి | 65 |
| ఏఁటి వివేకము | శంకరాభరణం | 105 |
| ఏది యిందులో సుఖ | శుద్ధవసంతం | 55 |
| ఏపాటివారికి నాపాటి | మధ్యమావతి | 397 |
| ఏమని చెప్పుట మా | లలిత | 257 |
| ఏమని తలఁచవచ్చు | పాడి | 277 |
| ఏమని వున్నదో యీ | గుజ్జరి | 80 |
| ఏమఱఁ జనదు బ్రది | బౌళి | 267 |
| ఏమఱకు జీవుఁడా | శుద్ధవసంతం | 270 |
| ఏమి చిత్రం బేమి | భూపాళం | 216 |
| ఏమి చెప్పేది దిందు | శంకరాభరణం | 459 |
| ఏమి చెప్పేది నీ | భైరవి | 305 |
| ఏమిటఁ గడమ యింక | శుద్ధవసంతం | 70 |
| ఏమిటాఁ బోరాదు దేహి | శంకరాభరణం | 255 |
| ఏమిటికి వట్టి చింత | దేశాక్షి | 101 |
| ఏమిటి వంక సుఖము | పాడి | 426 |
| ఏమిటి వాఁడ నేను | శ్రీరాగం | 194 |
| ఏమి నేముదును నాయుద్యో | భూపాళం | 387 |
| ఏమి సేయుదును నే నేమి | గుజ్జరి | 152 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| ఏమి నేనే దిఁకను యెట్టు | కాంభోది | 365 |
| ఏమీఁ జదువ నేల | లలిత | 335 |
| ఏమీ నడుగ నొల్ల | శుద్ధవసంతం | 24 |
| ఏ యాజ్ఞ అయినఁ బెట్టు | దేసాళం | 30 |
| ఏల చెప్పేని సుద్దు | సాళంగనాట | 211 |
| ఏల లోకులకుఁ జూపే | ఛాయానాట | 342 |
| ఏలినవాఁడవు గన | సాళంగనాట | 320 |
| ఏలినవారికిఁ జోదు | సౌరాష్ట్రం | 33 |
| ఏలిక బంటు వరుస | ముఖారి | 91 |
| ఏ విచారములు నొద్దు | దేసాళం | 180 |
| ఏ వుపాయము నెఱఁగ | ధన్నాసి | 392 |
| ఏ వుపాయములు యెక్కుడి | లలిత | 88 |
| ఐనాఁ గాని నే నోపినంత | సాళంగనాట | 349 |
| ఒండె లౌకికమూ | బౌళి | 225 |
| ఒకటి కొకటి లంకే | గుజ్జరి | 272 |
| ఒరుల కొప్పించరాదు | కేదారగౌళ | 300 |
| ఓడలు బండ్ల వచ్చు | శుద్ధవసంతం | 383 |
| ఓపికగలవారికి వొడి | దేవగాంధారి | 195 |
| ఒహోహో యనరో | రామక్రియ | 118 |
| కంటి మన్నిటి సత్వాలు | భైరవి | 311 |
| కంటి మిదె యీ యర్థము | నాట | 291 |
| కంబములో వెడలితివి | రామక్రియ | 359 |
| కటకటా యీ యాత్మలే | లలిత | 443 |
| కతగాదు దృష్ట మిది | సామంతం | 122 |
| కన్నవారి కెల్లా నేల | దేసాళం | 328 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| కరుణానిధివి గాఁగ | గుజ్జరి | 165 |
| కరుణించి నీవు గాఁగా | బౌళి | 3 |
| కర్మమంటా మాకు | మాళవిగౌళ | 8 |
| కలకాలము యిందు | మలహరి | 82 |
| కలకాల మెవ్వరికి | శుద్ధవసంతం | 51 |
| కాదని తొలఁగరాదు | శుద్ధవసంతం | 419 |
| కాదని తోయఁగ | బౌళి | 268 |
| కాదని వాదింప నోప | బౌళి | 330 |
| కాదని వేరే నేయ | సామంతం | 149 |
| కాదు వివేకము యిది | కాంబోది | 264 |
| కానని యజ్ఞానులాల | లలిత | 141 |
| కాఁపులము నేము నీకు | దేశాక్షి | 128 |
| కామక్రోధవికార | సాళంగనాట | 458 |
| కాయ పండు నేయఁ | భూపాళం | 127 |
| కాలమందే నీ దాసులై | సాళంగనాట | 304 |
| కావకుంటే నేదీ గతి | సాళంగనాట | 483 |
| కిందుపడి మొక్కుకుమీ | బౌళి | 233 |
| కైకొనవయ్యా కరివరదా | లలిత | 178 |
| కొండా చూతము రారో | భూపాళం | 460 |
| కొత్తబంట పాఁతబంట | బౌళి | 39 |
| కొల్లవలపులు చల్లే | దేసాళం | 240 |
| కొసరి నీతోఁ బెనగి | లలిత | 432 |
| కోరి ధర్మము చాలు | శంకరాభరణం | 185 |
| కోరి నీ యీవికి దొడ్డ | రామక్రియ | 271 |
| గోవింద కేశవ నీకు | బౌళి | 76 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| గోవింద ముకుంద | ముఖారి | 186 |
| గోవిందా నే నిట్టివాఁడ | పాడి | 171 |
| గోవిందా శ్రితగోకుల | లలిత | 260 |
| గెలిచితి భవముల | సాళంగనాట | 415 |
| ఘనసంసారుల కెల్ల | గౌళ | 210 |
| ఘనసుఖము జీవు | శ్రీరాగం | 463 |
| చతురుఁడ వన్నిటాను | వరాళి | 239 |
| చదివేవి వేదములు | బౌళి | 13 |
| చాలుఁ జాలుఁ దొలఁగ | లలిత | 73 |
| చిత్తగించు మా మాటలు | శ్రీరాగం | 227 |
| చిత్తజగురుఁడ నీకు | లలిత | 185 |
| చీచీ నరుల దేఁటిజీవన | ముఖారి | 86 |
| చూచేవారికిఁ గలిమి | కాంభోది | 286 |
| చూచేవారికి ధర్మము | నాట | 339 |
| చూడఁగఁ జూడఁగ | దేశాక్షి | 123 |
| చూడ నొక్కఁడవు గాని | శంకరాభరణం | 321 |
| చూతముగా యిఁకఁ | నాట | 323 |
| చెప్పఁబోతేఁ బని లేదు | గుజ్జరి | 57 |
| చెప్పరాని మహిమల | శ్రీరాగం | 245 |
| చెల్లఁబో యేమి చెప్పేది | దీపకం | 368 |
| చెల్లునయ్యా యీ మాట | నాట | 341 |
| చెల్లుబడి కల్లలట చేఁత | శుద్ధవసంతం | 188 |
| చేతు లెత్తి మొక్కరో | రామక్రియ | 163 |
| చేరి మొక్కరో నరులు | నాట | 182 |
| జగన్నాథ నీ కొక్కనికి | భూపాళం | 405 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| జగమెల్లాఁ జూచితిని | గుండక్రియ | 402 |
| జనించె నిదిగో శ్రావణ | నాట | 191 |
| జపియించరె సర్వజనులు | సాళంగనాట | 43 |
| జీవాత్ముని ధీమముగాఁ | గుండక్రియ | 453 |
| జీవుఁడు ప్రకృతియును | బౌళి | 290 |
| తక్కినవెల్లాఁ దహతహలే | శుద్ధదేశి | 77 |
| తగులు వీరికి గుటి | దేశాక్షి | 182 |
| తతిగొని యేమఱక | ధన్నాసి | 281 |
| తనపా టెంచు కోఁడు | రామక్రియ | 374 |
| తనమనసే తనకు | శంకరాభరణం | 446 |
| తనివి లేక చీఁకటి | లలిత | 280 |
| తపముల బడలఁగ | బౌళి | 108 |
| తప్పని బొంకని యట్టి | భైరవి | 248 |
| తప్పుఁ జదువులవారీ | దేవగాంధారి | 190 |
| తమతమ యంతటికి | బౌళి | 100 |
| తమ వుద్యోగము లేల | శంకరాభరణం | 162 |
| తమ సత్త్వ మెఱిఁగియు | సాళంగనాట | 263 |
| తరితీపులఁ బెట్టిని | గౌళ | 261 |
| తరి నిధానము గన్న | సామంతం | 461 |
| తలఁచి చూడ పర | శంకరాభరణం | 234 |
| తలఁపులోననే దైవము | శంకరాభరణం | 206 |
| తల మేల కుంమేల | శ్రీరాగం | 285 |
| తల్లికిఁ గలుగుముద్దు | గుండక్రియ | 98 |
| తాము దెలియరూ తగ | సామంతం | 136 |
| తెలియదు నీ మనసు | శ్రీరాగం | 413 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| తెలిసి చూచిన వేళ | గుండక్రియ | 278 |
| తెలిసినవారికితెరువిది | బౌళి | 60 |
| తెలిసినవారికి తేటాయె | ముఖారి | 104 |
| తెలిసి బదుకరో | గుజ్జరి | 52 |
| దాఁట లేను యీ మాయ | మలహరి | 69 |
| దానికిఁ గల గుణము | దేశాక్షి | 198 |
| దృష్టాంత మిది దప్పదు | దేశాక్షి | 327 |
| దేవదేవ నీ దివ్యమహిమ | సాళంగనాట | 390 |
| దేవదేవోత్తమ నాకు | మంగళకౌశిక | 326 |
| దేవ నా వలన గుణము | మంగళకౌశిక | 12 |
| దేవశిఖామణి కామధేను | భూపాళం | 201 |
| దేవుఁడు గలఁడు గా | లలిత | 92 |
| దేవుఁ డొక్కఁడే ఘటి | బౌళి | 334 |
| దేవునిప్రసాదము తెరళ | భూపాళం | 189 |
| దైవమా నన్నిందులో తగు | బౌళి | 44 |
| దైవమా నిన్ను దొర దగవు | దేశాక్షి | 173 |
| దైవమా నీ తప్పు లేదు | సామంతం | 442 |
| దైవము చేసినచేత | గుజ్జరి | 380 |
| దైవమూ నొక్కఁడె తాను | సామంతం | 197 |
| ధన మెంత గలిగినా | పాడి | 209 |
| నడచీ లోకము బ్రహ్మ | ముఖారి | 217 |
| ననుఁ దెలుపఁ గదవే | రామక్రియ | 313 |
| నన్ను నింతగా గడించి | దేసాళం | 14 |
| నన్ను నిన్ను నెంచు | గుండక్రియ | 224 |
| నన్ను నెంచుకొన నయ్యో | మలహరి | 203 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| నన్ను నేనే అహహా నవ్వు | బౌళి | 72 |
| నమామ్యహం మానవసింహం | సాళంగనాట | 160 |
| నమ్మి కొలువ( గదరో | శుద్ధవసంత | 319 |
| నాకొలికే గడించెనో | గుజ్జరి | 226 |
| నా గుణాలు దల(చక | బౌళి | 16 |
| నానామహిమల శ్రీ | నాట | 119 |
| నానా వుపాయముల | శంకరాభరణం | 370 |
| నాయంత జ్ఞానము లేదు | గౌళ | 299 |
| నాయంతనే వుద్దండంబు | మధ్యమావతి | 423 |
| నారాయణ నీవే | ముఖారి | 111 |
| నారాయణుని దివ్య | సామంతం | 84 |
| నాలోనే నీ వున్నా(డవు | బౌళి | 293 |
| నిను( గొలువని దెల్లా | దేశాక్షి | 331 |
| ని న్నడిగే నానతీవే | నాట | 337 |
| నిన్ను( గొలిచితే( జాలు | నాట | 292 |
| నిన్ను నమ్మి విశ్వాసము | కన్నడగౌళ | 357 |
| నిన్ను వేసారించ నేల | సాళంగనాట | 394 |
| నిలువు నా నుడిలోన | బౌళి | 457 |
| నీకు నీవే వలసితే నీవు | శుద్ధవసంతం | 181 |
| నీకు సరిలే దీ నిఖిల | గౌళ | 214 |
| నీకే నెలవని నెపము | భైరవి | 363 |
| నీ కేమిటికే గడమ | దేవగాంధారి | 183 |
| నీ దయాధర్మమునకు | దేవగాంధారి | 102 |
| నీ దా(క వలెనా విధి | భూపాళం | 164 |
| నీ దాసుల వంచ నీధ | గౌళ | 229 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| నీ మహిమ దలంచు | కన్నడగౌళ | 358 |
| నీ మహిమ లన్నిటికి | రామక్రియ | 116 |
| నీ యంతవాఁడనా నేను | సామంతం | 309 |
| నీ యుపకారమే మాకు | దేశాక్షి | 381 |
| నీ వల్లఁ గడమ లేదు | సాళంగనాట | 97 |
| నీ వాఁడనై నేను | సాళంగనాట | 28 |
| నీవు చేసిన పనులు నీకే | మాళవిగౌళ | 346 |
| నీ వున్నచోటే నిత్యము | సాళంగనాట | 363 |
| నీ వున్నచోటే వైకుంఠ | కేదారగౌళ | 406 |
| నీవు లక్ష్మీపతివి నిన్ను | నాట | 329 |
| నీవు లోకోన్నతుఁడవు | దేసాళం | 361 |
| నీ వెంత నే నెంత | దేసాళం | 448 |
| నీవే ఘనుఁడవు నే నొక | గుండక్రియ | 2 |
| నీవే తెలుసుకొమ్మీ | ముఖారి | 172 |
| నీవే నను గరుణింతు | మలహరి | 202 |
| నీవే నియామకుఁడవు | పాడి | 289 |
| నీవే బోధించి నన్ను | శంకరాభరణం | 174 |
| నీవే వచ్చి ప్రత్యక్షమై | శ్రీరాగం | 387 |
| నెట్టన నంతమాత్రాన | బౌళి | 362 |
| నెమ్మది నిన్నే గెలిచి | సాళంగనాట | 35 |
| నేఁడే హరిసేవ లయితే | సాళంగనాట | 59 |
| నే నన్నిటాఁ గ్రూరుఁడ | లలిత | 288 |
| నే నిఁకవెఱవను నీవు | ముఖారి | 301 |
| నే నెంత నీచుఁడనైనా | కన్నడగౌళ | 274 |
| నే నెంతవాఁడను నిన్ను | బౌళి | 408 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| నేనే తలచ నిన్ను | రామక్రియ | 422 |
| నేనే భాగ్యవంతుడను | సామంతం | 440 |
| నే నైతే నీదేరుదు | హిజ్జిజి | 22 |
| నేము నీ కన్యలమా | శుద్ధవసంతం | 19 |
| నేర మెల్లా నాదే కాక | సాళంగనాట | 352 |
| నే విన్నవించే దేమి | మాళవిగౌళ | 347 |
| పంతముతోడుత మెఱసీ | రామక్రియ | 391 |
| పంతము దప్పదు నీకు | సాళంగనాట | 250 |
| పట్టరాని యానోదము | మలహరి | 336 |
| పట్టరాని సంసారము | సామంతం | 325 |
| పట్టినవారల భాగ్య | మలహరి | 126 |
| పనిగొన నేర్చువారి | శుద్ధవసంతం | 276 |
| పని లేదు పాట లేదు | శంకరాభరణం | 179 |
| పరతంత్రులు జీవులు | రామక్రియ | 312 |
| పరమలాభము శ్రీపతి | శుద్ధవసంతం | 90 |
| పరమ[illegible]ష్ణులకు | బౌళి | 46 |
| పరమాత్ముడవు నీవు | మలహరి | 427 |
| పరము వేరొకచోట | ధన్నాసి | 42 |
| పరాకు సేయక నన్ను | మాళవిగౌళ | 344 |
| పరిపూర్ణుడవు నీకు | భైరవి | 275 |
| పర[illegible]సేవలు నేసి | గుండక్రియ | 87 |
| పలుయోనులందు పుట్టి | సామంతం | 85 |
| పా[illegible]ము చేరువ ప్రాణునికి | గుజ్జరి | 50 |
| పుట్టు[illegible] పుట్టంగ పొద్దోక | మలహరి | 74 |
| పురాణపురుషా నా | లలిత | 417 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| పురుషోత్తమ నీవే | రామక్రియ | 37 |
| పురుషోత్తమా అన్నిటి | బౌళి | 385 |
| పోకు పోకు మంత నీవు | బంగాళం | 252 |
| పోయిన బంధము లటు | భూపాళం | 129 |
| పోలఁ జెప్ప నే మున్నది | గుండక్రియ | 371 |
| ప్రయాసపడవద్దు బయలు | ముఖారి | 324 |
| బందుగుఁడ వన్నిటాను | శంకరాభరణం | 247 |
| బలవంతుఁడవు నీవు | గుజ్జరి | 5 |
| బళిబళి దేవుఁడా | మలహరి | 130 |
| బుద్ధి చెప్పఁ గదవే | వరాళి | 452 |
| బుద్ధిమంతుఁ డవు పెన్నుఁడు | సాళంగనాట | 67 |
| బ్రహ్మ పూజించే రఘు | ధన్నాసి | 125 |
| భక్తవత్సలుఁడవు గా | సామంత | 429 |
| భారము నీపై వేసి | భూపాళం | 25 |
| భావించ నేర్చినవారి | సామంతం | 430 |
| భావింప నీ వొక్కఁడవే | మాళవిగౌళ | 345 |
| భోగము నాయందు నీకు | సామంతం | 137 |
| మంచం బెక్కినపిమ్మట | సామంతం | 455 |
| మంచి వయసుకాలము | దేసాళం | 204 |
| మక్కువలర జేరువైన | కాంబోది | 454 |
| మచ్చకూర్మవరాహ | బౌళి | 168 |
| మరిగితి మిదె బ్రహ్మ | మలహరి | 196 |
| మఱఁది యనుచు ధర్మ | శుద్ధవసంతం | 18 |
| మఱవఁగ నియ్యదు | మలహరి | 439 |
| మఱి నేనేమి సేయఁగలను | రామక్రియ | 407 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| మఱియు మఱియుఁ బలు | బౌళి | 354 |
| మానని పుండ్లు మానిన | సామంతం | 456 |
| మానరాదు నీ కింకమంచి | కుంతలవరాళి | 416 |
| మానరాదు నేఁ దప్పులు | సౌరాష్ట్రం | 386 |
| మానరాని చుట్టమవు | రామక్రియ | 242 |
| మాయలోఁ బడి మాపాటు | దేసాళం | 68 |
| మాయింటికి రావోయి | ఆహిరి | 236 |
| మిన్ను నేల మోచె నదె | సాళంగనాట | 208 |
| మీరు సేసే పనులకు | సాళంగనాట | 34 |
| ముందరఁ బారెడి దేరు | కాంబోది | 94 |
| ముందరి కేది తెరువు | నాట | 99 |
| మునుకొని పయిఁడికి | మలహరి | 230 |
| మునులాల జనులాల | సాళంగనాట | 192 |
| మేలుకొనవే నీలమేఘ | భూపాళం | 200 |
| మేలురో శృంగారరాయ | భూపాళం | 215 |
| మొక్కేటి గోపాంగనల | బౌళి | 221 |
| మోపు మోయనే కాని | దేసాళం | 199 |
| రాజు బౌజుఁగై గాజు | గుజ్జరి | 64 |
| రామచంద్రా రామభద్రా | పాడి | 23 |
| రామ రామ రామకృష్ణ | బౌళి | 26 |
| రెంటికినిఁ గొరగాని | గుండక్రియ | 93 |
| లేరా దేవతలూ లేరా | గౌళ | 237 |
| వందేహం జగద్వల్లభం | బౌళి | 235 |
| వట్టి యాసలఁ జిక్కువడి | సాళంగనాట | 62 |
| వట్టి లంపటము వదల | భూపాళం | 155 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| వద్దు వద్దు సటలింక | పాడి | 244 |
| వలసి నట్టు సేయు | సాళంగనాట | 351 |
| వాడికలాయె నీ సొందు | గౌళ | 249 |
| వాదము లేఁటికి వలసిన | మలహరి | 157 |
| వాదమేల సారె సారె | రామక్రియ | 112 |
| వానివాని స్వభావము | భైరవి | 266 |
| వామన నృసింహ | శ్రీరాగం | 368 |
| విచారపరులాల | లలిత | 379 |
| విచారించుకొనేవారి | బౌళి | 294 |
| విచారించుకోనివారి | సాళంగనాట | 109 |
| విడువదు తన్ను విడువ | బౌళి | 462 |
| విదురుని విందా విజయీా | బౌళి | 159 |
| విన్నప మిదియే వేవేలకు | గుజ్జరి | 450 |
| విరతి గలుగవలె విష్ణు | దేసాళం | 332 |
| వివరించి చూడఁ బోతే | గుండక్రియ | 42 |
| వెట్టి వలపు చల్లకు | శ్రీరాగం | 241 |
| వెదవిచారాలు వద్దు | గౌళ | 434 |
| వెదకితే నీవంటి వేల్పు | నాట | 338 |
| వెదకి వెదకి చొప్పు | సాళంగనాట | 411 |
| వెదకెద నిను నే | మాళవిగౌళ | 343 |
| వెన్నలు దొంగిలునాటి | బౌళి | 20 |
| వెఱవకుఁడీ యిందుకు | రామక్రియ | 369 |
| వేగిర మేఁటికిని | పాడి | 151 |
| వేగిరించ కంతేసి | ముఖారి | 243 |
| వేదములే నీ | దేశాక్షి | 131 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| వేదాంతవిదులాల | ముఖారి | 333 |
| వేరొక్కరూ లేరు | పాడి | 142 |
| వేవేలు తప్పులు గల్గా | వరాళి | 362 |
| వేవేలు విన్నపాలేల | నాట | 96 |
| వైకుంఠపతి నిన్ను | వరాళి | 223 |
| వోవో రాకాసులాల | గౌళ | 140 |
| శంకమ నీవు సాక్షి | బౌళి | 166 |
| శరణంటేఁ జాలు | సాళంగనాట | 134 |
| శరణంటేఁ నీవు దిక్కు | భూపాళం | 205 |
| శరణాగతినే యెంచఁగ | దేవగాంధారి | 31 |
| శరణాగతుఁడను | దేశాక్షి | 170 |
| శరణు శరణు నీకు | రామక్రియ | 219 |
| శిర సుండ మోకాల | లలిత | 120 |
| శిర సెత్తఁ గదవయ్య | భూపాళం | 254 |
| శునక సూకరాదులు | సాళంగనాట | 41 |
| శ్రీసతికరుణచే దిక్కు | గుండక్రియ | 256 |
| శ్రీపతియె రక్షించుఁగాక | శ్రీరాగం | 138 |
| సంగరహితుఁడైనఁ గాక | బౌళి | 438 |
| సందేహ మెక్కడా లేదు | పాడి | 414 |
| సకలదేవతలు నీ | రామక్రియ | 409 |
| సర్వశక్తివి నీవే | భూపాళం | 144 |
| సర్వశబ్దవాచ్యుఁడవు | సాళంగనాట | 314 |
| సర్వేశ్వరుఁడవు | లలిత | 21 |
| సాదించరాని దొక్కటే | సాళంగనాట | 350 |
| సిగ్గుమాలిన జీవుఁడు | గుజ్జరి | 53 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
| --- | --- | --- |
| సురలకు నరులకు | నాట | 218 |
| సులభమున నున్నది | కేదారగౌళ | 307 |
| సులభము యిదియే | దేశాక్షి | 146 |
| సేవించుఁడీ మొక్కుఁడీ | మేచబౌళి | 405 |
| సేవే భావే శ్రీబృందం | సాళంగనాట | 175 |
| హరిఁ గొలువనిఫల | శంకరాభరణం | 83 |
| హరిదాసుఁ డగుటే యది | మలహరి | 145 |
| హరిదాసుల మహిమల్ల | సాళంగనాట | 451 |
| హరి నారాయణ ఆదిమ | మలహరి | 184 |
| హరి నీ దాస్యమునకు | ధన్నాసి | 40 |
| హరి నీవు నాకు అంచ | బౌళి | 17 |
| హరి నీవే దిక్కు గాని | సాళంగనాట | 303 |
| హరిబంట హరిబంట | లలిత | 78 |
| హరిభక్తి గలిగితే | శుద్ధవసంతం | 56 |
| హరిముద్ర ధరించక | గుజ్జరి | 113 |
| హరి విశ్వాత్మకుఁడు | భూపాళం | 161 |
| హరి శరణాగతి యందుల | భైరవి | 61 |